గిరిజనుల హక్కులు కాపాడాలంటే ట్రైబల్స్‌కే యూజ్· ఇతర పెద్ద కులాల వారు గిరిజన ప్రాంతాలలో ఉండి వారి భూములు అన్యాక్రాంతం చేయడం జరుగుతోంది· ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియాస్‌లో కూడా గిరిజనులను పి·ఎ·ఓ·లుగా పెట్టడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ టి దేవేందర్ గౌడ్:– ట్రైబల్ ఏరియాలో నాన్ ట్రైబల్స్ ఎవరూ పని చేయడం లేదు· వారిని పిత్‌డ్రా చేశాము· గౌరవ సభ్యులు చెప్పినట్లు సేఫ్ ఉంది· కొత్తవారిని అపాయింట్ చేయడానికి ఇబ్బంది ఉంది· వీలైతే వారికి పక్క గ్రామాలు అడిషనల్‌గా ఇవ్వడానికి వీలుంటుందేమో పరిశీలన చేస్తాము·

శ్రీ పి· పురుషోత్తమ రావు:– ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియాస్‌లో పి·ఎ·ఓ·లుగా ట్రైబల్స్‌ను పెట్టడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

మిస్టర్ స్పీకర్:– సేఫ్ ఉంది· గవర్నమెంట్ వీల్ లుక్ ఇన్‌టు ఇట్·

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– ట్రైబల్ ఏరియాస్‌లో ట్రైబల్స్ అని చాలా స్పష్టంగా చెప్పాను·

శ్రీ పి· పురుషోత్తమ రావు:– ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియాస్ వేరు· ఏజెన్సీ ప్రాంతం వేరు· ఏజెన్సీ ఏరియాలలో మీరు ఇచ్చారు· ట్రైబల్ సబ్ ప్లాన్ కు కూడా దీనిని వర్తింప చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– షెడ్యూల్ ఏరియాలో ఉండే ట్రైబల్ ఏరియాస్‌కు కూడా··

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– నాకు అర్థం అయింది సర్· సబ్ ప్లాన్ ఏరియాలో ఓన్లీ ట్రైబల్స్‌ను పెట్టాలని· అది కూడా పరిశీలనలో ఉంది·

శ్రీ కె· చిట్టి నాయుడు (పాడేరు):– అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా పాడేరు డివిజన్‌లో అర్హులైన గిరిజనులున్నా వారిని నియమించలేదు· గిరిజన ప్రాంతం చాలా పెద్ద ఏరియా అక్కడ రవాణా సౌకర్యాలు లేవు·ఒక్కొక్క పి·ఎ·ఓ· కు రెండు మూడు ఏరియాస్ గ్రూపులుగా ఇస్తున్నారు· వారికి గవర్నమెంట్ రెమ్యూనరేషన్ ఏమయినా ఇస్తుందా?

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– డెరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేయడానికి ఇప్పుడు ఎ·పి· అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో కేసు పెండింగులో ఉంది· అది తేలేవరకు ఏమీ చేయడానికి లేదు· దానికి ఇమీడియట్‌గా ఎ·జి సి అపియర్ కమ్మని చెప్పము· అది తేలగానే ఇమీడియట్‌గా అపాయింట్ చేస్తాము·

శ్రీ ఎస్. వెంకటేశ్వర రావు (ఎల్లవరం):– ఈ గ్రామాధికారుల వేసయింట్లో కోర్టులో కేసు ఉండంటున్నారు. ఆ కేసు ఎవరు వేశారు? కేసు వేసి ఎంత కాలం అయింది? గిరిజన ప్రాంతంలో పని చేసే గిరిజన గ్రామాధికారులు రెండు, మూడు సంవత్సరాలుగా పని చేస్తున్నారు. పని భారం పెరుగుతోంది. గిరిజనం చెప్పుకోవడానికి కష్టంగా పడుతున్నారు. ఎకౌంట్స్ తెలడం లేదు. ఆ విధంగా పని చేసే వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారా? శిక్షణ జిల్లా కేంద్రంలో ఇస్తారా, డివిజన్ కేంద్రంలో ఇస్తారా? ఎప్పటిలోగా శిక్షణ ప్రారంభం చేస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– గౌరవ సభ్యులు అడిగిన దానికి క్వెస్టు 5.4 92 కింద పెండింగులో ఉంది. ఈ కేసు విత్‌డ్రా అయితే తప్ప మనం కొత్తగా ఒకరికి ఇంక్రిమెంట్ చేయడానికి లేదు. అడిషనల్ అలవెన్స్ గురించి పాజిబిలిటీస్ పరిశీలన చేస్తాము. పరిశీలించి తగు చర్య తీసుకుంటాము.

శ్రీ ఎస్. వెంకటేశ్వర రావు:– చాలా పని భారం పెరిగి బాధపడుతున్నారు. వారు ఎంత కాలం నుంచి పని చేస్తున్నారో అంత కాలం నుంచే అలవెన్సు ఇవ్వడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అది చూసి పరిశీలన చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– క్వ నెం. 30 (2282) పోస్ట్‌పోన్డ్ ఎట్ ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్. క్వశ్చనవర్ అయిపోయింది.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు–వ్రాతపూర్వక సమాధానములు
(అనుబంధము–I)

జీరో అవర్

శ్రీ ఎం. కోదండ రెడ్డి.– స్పీకర్ సర్. ఇది హోం మెనిస్టర్‌గారికి సంబంధించిన సమస్య. వారి జిల్లాకు సంబంధించిన సమస్యే. ఇది చాలా బాధాకరమైన విషయం 29.1 96 న నల్గొండ జిల్లా చిరుమర్తి అనే గ్రామంలో ఆ రోజు సాయంకాలం కొంతమంది, తెలుగు దేశం కార్యకర్తలు, కమ్యూనిస్ట్ పార్టీ, మార్క్సిస్ట్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు కలసి ఒడుగు వర్ధాల, హరిజన, గిరిజన ఇళ్లపైన దాడి చేయడం జరిగింది. తద్వారా సుమారుగా 37 కుటుంబాలు ఈ దాడిలో కట్టుబట్టలు కూడా అస్థులు పోగొట్టుకున్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో ఉన్నారు. కాబట్టి మినిస్టరుగారు పూర్తి సమాచారం తెప్పించుకుని ఉండాలి. ఆ గ్రామంలో కాంటి నెలకొనివుంది– దీని విషయంలో. బాధాకరమైన సంఘటన. ఏ కారణం చేకుండా ఒక ఎం.ఐ.బి.సి మెంబర్ అనాడు పోలీసు జీపు తీసుకుని నెంబరు లేదు ఆ నెంబరు లేని జీపులో కూచ్చుని స్పెషల్ మోగిస్తూ ఆ గ్రామంలో విచ్చలవిడిగా తిరిగి అహింసా పద్ధతిలో ఎక్కడ దొరికితే అక్కడ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రతి ఇల్లు సోదా చేసి, ఎంక్వయిరీ చేసి మరీ వారి

10.00 ఉ. ఇళ్లన్నైన దాడి చేయడం జరిగింది. దాడి చేసిన తరువాత, మా కాంగ్రెస్ పార్టీ పక్షాన పి.ఎల్.పి. నాయకుడు జనార్దనరెడ్డిగారు, నేను ఆ గ్రామాన్ని సందర్శించి చాల వివరాలు సేకరించి, మొన్న ముఖ్యమంత్రిగారితో కూడ చెప్పడం జరిగింది కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. రోశయ్యగారు, ఆ లోకాల్టీకి సంబంధించిన మాజీ ఎం.పి.గారు పర్సనల్‌గా ముఖ్యమంత్రిగారితోనూ, డి.జి.పి. గారితోనూ కలసి చెప్పడం జరిగింది. అయితే నేను ఆ గ్రామానికి పోయే వరకు, ఆ గ్రామానికి సంబంధించిన నియోజకవర్గంలో శాసనసభ్యులు రాఘవరెడ్డిగారు అయినా కనీసం ఆ గ్రామాన్ని సందర్శించి, శాంతియుత పరిస్థితులు నెలకొల్పేటట్లు చూడటానికి, అక్కడ ఉన్న బాధితులను ఆదుకోవడానికి ఏదైన ప్రయత్నించి, ప్రభుత్వాన్ని కోరి ఉండవచ్చును అనుకొన్నాను. కాని నేను ఎంక్వయిరీ చేసినపుడు తెలుసుకొన్నది ఏమిటంటే, ఫిబ్రవరి 29వ తేదీన సంఘటన జరిగితే, వారం రోజుల తరువాత కూడ జిల్లా కలెక్టరు గాని, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు గాని రాలేదని తెలిసింది.

(బెల్)

సార్, చెప్పనీయండి. నేను ఎక్కువగా డీటేల్స్‌గా పోను, చాల విషయాలు ఉన్నాయి, కాని కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకొనిరావాలనుకొన్నాను. హోమ్‌మినిస్టర్‌గారు దానిని పరిశీలించాలి. ఈ సంఘటనలో ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయి. ఆస్థులు పోగొట్టుకొన్నారు. వివక్షలషిడిగా అక్కడ దాడులు జరిగింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తి ఫోటోను కూడ పోనీ, బంగారం, విలువకు మించిన వంటలను అమ్ముకొని దాచుకొన్న డబ్బును కూడ దొంగలించడం జరిగింది. తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే.——

(సి.పి.ఎం. పార్టీ గౌ. సభ్యుల నుండి అంతరాయం)

దయచేసి నన్ను చెప్పనీయండి. మీరు కూర్చోండి.

శ్రీ జక్కా వెంకయ్య:– మా పార్టీ మీద నిందారోపణలు చేశారు. వాటిని ఉపసంహరించుకోవాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఈ సంఘటన పట్ల హోమ్ మినిస్టర్‌గారు వెంటనే ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నాను; ఇప్పటివరకు బాధితులను ఆదుకోలేదు; మీరు (సి.పి.ఎం. గౌ. సభ్యులనుద్దేశించి) అడ్డురాకండి. మీరు ఏదైనా చెప్పుకోవాలంటే చెప్పుకోండి కాని నాకు అడ్డురాకండి.

(ఈ దశలో శ్రీ జక్కా వెంకయ్య, వి. రామయ్య, శ్రీ ఎన్. నర్సింహారెడ్డిలు తమ తమ స్థానాల వద్ద నిలబడి శ్రీ ఎం. కోదండరెడ్డి అన్న మాటలను ఉపసంహరించుకోవాలని కోరారు.)

మిస్టర్ స్పీకర్:– మిస్టర్ వంకా సత్యనారాయణ

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఇప్పటివరకు బాధితులను అదుకోలేదు . తమరితో ఒక రిక్వెస్టు.

(సి.పి.ఎం. పార్టీ గౌరవసభ్యుల నుండి అంతరాయం)

తమరితో ఒక రిక్వెస్టు చేస్తున్నాను. ఇందులో సమగ్రమైన విచారణ జరిపించండి. చట్ట ప్రకారం చర్య తీసుకోండి. ఎవరైతే దాడి చేశారో, వారిపైన నాన్–బెయిలబుల్ క్రింద కేసులు పెట్టినా, వారిని విడుదల చేయడం జరిగింది. తమరి ద్వారా హోమ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

(శ్రీ జక్కా వెంకయ్య, శ్రీ పి. రామయ్య, శ్రీ డి. రాజగోపాల్‌ల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఐ కాల్ మిస్టర్ వంకా సత్యనారాయణ.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా...

శ్రీ డి. రాజగోపాల్:– సార్, కోదండరెడ్డిగారు వాస్తవాలు చెప్పడం లేదు. అన్నీ అబద్ధాలు చెప్పారండీ.

మిస్టర్ స్పీకర్:– ఐ కాల్ వంకా సత్యనారాయణ.

శ్రీ జక్కా వెంకయ్య:– "మార్క్సిస్ట్ పార్టీ కార్యకర్తలు" అని అయన అన్నారండి. బుజువు చేయమనండి. లేకపోతే ఆ మాటల్ని ఉపసంహరించుకోమనండి. అనవసరమైన నిందారోపణలు చేశారు.

(మిస్టర్ స్పీకర్:–) శ్రీ ఎం. కోదండరెడ్డి నుద్దేశించి మీరు అంతా డిబేట్‌గా చెప్పనవసరం లేదు. అక్షేప చేయండి. షీట్‌లో అవర్‌లో మెన్షన్ మాత్రమే చేయాలి. డిస్కషన్ కాదండీ.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నేను ఎవరి పేరును చెప్పలేదండి.

మిస్టర్ స్పీకర్:– ఐ యామ్ పర్టిటింగ్ యు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– సార్. ఈ సంఘటనకు సంబందించిన బాధితులను అదుకోవాలని, ఎవరైతే ఈ దాడులకు పాల్పడ్డారో వారి మీద చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని మీ ద్వారా హోమ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ ఒక్క వెంకయ్య:– మా మీద చేసినే నిందారోపణలను వారు ఉపసంహరించుకోవాలి.

శ్రీ పి. రాజగోపాల్:– అన్నీ అబద్ధాలే చెపుతారు.

మిస్టర్ స్పీకర్:– మీ చాన్స్ వచ్చినపుడు మీరు చెప్పండి. ప్లీజ్ లెట్ యువర్ సీట్.

శ్రీ ఒక్క వెంకయ్య:– మా మీద నిందారోపణలు చేశారండి.

మిస్టర్ స్పీకర్:– ఐ కాల్ వంకా సత్యనారాయణ.

శ్రీ ఒక్క వెంకయ్య:– మా పార్టీ మీద నిందారోపణ చేశారు

మిస్టర్ స్పీకర్:– మీ చాన్స్ వచ్చినపుడు మీరు ఖండించండి. దిస్ ఈజ్ నాట్ ప్లీజ్ లెట్ యువర్ సీట్. దీస్ ఈజ్ జీరో అవర్.

శ్రీ ఒక్క వెంకయ్య:– జీరో అవర్ అయితే నిందారోపణ చేయవచ్చా?

మిస్టర్ స్పీకర్:– ఐ కాల్ వంకా సత్యనారాయణ.

(ఈ దశలో సి.పి.ఎం. సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మీకు చాన్స్ వస్తుంది. అప్పుడు చెప్పండి. మీరు కూర్చోండి. ఐ కాల్ వంకా సత్యనారాయణ. యు హావ్ టు అండర్‌స్టాండ్.

శ్రీ వంకా సత్యనారాయణ:– అదుక్కా...

శ్రీ పి. రామయ్య:– మా మీద నిందారోపణలు చెబ్తారండి. అంటే ఆ ఇష్యూ పోవాలనుకుంటున్నారా?

మిస్టర్ స్పీకర్:– వంకా సత్యనారాయణగారు చెప్పిన తరువాత. ఆ ఇష్యూ మీదనే మాట్లాడండి.

శ్రీ వంకా సత్యనారాయణ:– అదుక్కా.. 12-3-1996వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా ఇష్యూ మీద ఆక్సెప్టెన్స్ ప్రకటన చేయించింది. మీరు గతంలో...

శ్రీ ఒక్క వెంకయ్య:– మాకు చెప్పే అవకాశం ఇవ్వండి. మీరు ఇంకో సబ్జక్ట్‌లోకి పోతున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ:– పార్టీ పేరు చెప్పి విందారోపణలు చేయడాన్ని నేను కూడ ఖండిస్తున్నానండి. యు (సి.పి.ఎం. పార్టీ సభ్యులనుద్దేశించి) పీడ్ అలో మీ టు స్పీక్.

(ఇంకా సి.పి.ఎం. పార్టీ సభ్యుల నుండి అంతరాయం కలుగుతుండగా)

మిస్టర్ స్పీకర్:– వాట్ ఈజ్ దిస్? వెడూ యు సౌండ్ ఆఫ్. పీడ్ టెక్ యువర్ సీట్స్.

శ్రీ జక్కా వెంకయ్య:– మా మీద నింద వేస్తే. మేము భరించి ఉండాలా? మేము ఊరుకోవాలా?

మిస్టర్ స్పీకర్:– దిస్ ఈజ్ జీరో అవర్. పీడ్ టెక్ యువర్ సీట్స్. అదర్‌వైజ్ ఐ విల్ కాల్ ది జీరో అవర్.

శ్రీ ఎన్. నరసింహా రెడ్డి:– సార్. నల్గొండ జిల్లా, వేములపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామంలో ఎం.పి.టి.సి. సభ్యుడైన సలీం అనే అతనిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొట్టారు. ఆ సందర్భంగా పుర్రణ జరిగింది. వారే సి.పి.ఎం. తెలుగుదేశం పార్టీలకు చెందిన హరిజన ఇండ్ల మీద దాడిచేశారు. కాంగ్రెస్ నాయకులైన వందరపాల్ రెడ్డి. జయపాల్‌రెడ్డిలు ఆ గ్రామానికి వచ్చి బీభత్సం చేయడమే కాకుండా. ఆ గ్రామం పక్కనే ఉను సత్తునూరు అనే మరో గ్రామంలో కూడ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విపరీతంగా దాడులు చేసి. దౌర్జన్యాలు చేసి...

(కాంగ్రెస్ పార్టీ గౌ. సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– వంకా సత్యనారాయణ

(సి.ఎం. పార్టీ గౌ. సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఐ కాల్ వంకా సత్యనారాయణ. పీడ్ టెక్ యువర్ సీట్స్.

10.10 ఉ. శ్రీ వంక సత్యనారాయణ (పెనుగొండ) :– అధ్యక్షా మహాశయా. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది కార్మికులు ఇసుకను తవ్వే వారు బాగా అభివృద్ధి చెందుతును సందర్భంలో గవరుమెంటు ఒక నిర్ణయం తీసుకుంది. వ్యక్తులకు ఆక్షను పెట్టాలని నిర్ణయించారు. ఫలితంగా మొన్నటి వరకూ సారా వ్యాపారం చేసుకువేవారు రింగుగా ఏరుడి లక్షలాదిమంది కార్మికులు నష్టపోయేలా పాడుకున్నారు. గవర్నమెంటు ఆశించింది రూ. 50 కోట్లు అయితే రూ. 12 కోట్లు వచ్చింది. ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే లక్షల కొలదీ వున్న కార్మికుల పొట్టకొట్టి. వారు

వ్యక్తి విరమింపుకునేలా చేస్తున్న ఈ అక్షరాన్ని విత్‌డ్రా చేయమని కోరుతున్నాను. సెప్టెంబర్‌కి మీ దృష్టికి ఒక కేసు తెస్తున్నాను. తమరు ఏలూరు వచ్చినపుడు పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ నియోజకవర్గం సిద్ధాంతంలో యిసుకను తెచ్చుకునే కుటుంబాల కోఆపరేటివ్ సొసైటీవారు విజ్ఞప్తి చేశారు. వారు కాంట్రాక్ట్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీ వారు రూ 25 లక్షలు కడతానని, మాకు యివ్వాలని కోరారు. కాని పాడుకున్నవారు మాత్రం వెయ్యి నూటొక్క రూపాయలు అగ్రిమెంగా వేసి పాడుకున్నారు. 660 మంది ఎగ్జిక్యూటివ్ సొసైటీ వారు రూ. 25 లక్షలు తామే కడతామని చెప్పడంకు మేం నిరాకరించి పాట పెట్టడం వల్ల కాంట్రాక్టరు రింగయిపోయి వెయ్యి నూటొక్క రూపాయలు వచ్చాయి. నా మనసని ఏసిబిటుడే 660 మంది ఎన్ని ఆ సొసైటీ వారు ఆక్షన్‌లో ఎంత డబ్బయితే వచ్చిందో దానిని కట్టడానికి సిద్ధంగా వున్నారు కాబట్టి వారికి యివ్వాలని వారు హైకోర్టు నుంచి తెచ్చారు వారు సీజ్ చేసుకుంటారు. అడ్డు వేస్తే అది దొంగతనం వేరు కానీ ప్రభుత్వం నష్టపోతోంది. ఎందుకన్న ముందు ఒక్కొరి మంది కడుపై కొట్టడం ఏం న్యాయం? ప్రభుత్వం నిర్ణయించిన సొసైటీలు యిస్తామంటే నిరాకరించడం ఎందుకు? ఇది సీరియస్ విషయం. దీనిపై సరైన పోలీసు నిర్ణయం తీసుకోవాలి ఎక్కడైతే కోఆపరేటివ్ సొసైటీ ముందుకు వచ్చిందో అక్కడ అప్లికేషన్ రేట్‌కి యివ్వాలని, యిప్పుడు ఈ 25 లక్షల వెయ్యినూటొక్క రూపాయలూ షేరు కడతారు కనుక షేరికి యిప్పించాలని మనవి చేస్తున్నాను. ఏలూరు వచ్చినప్పుడు ఆ కార్మికులు తమకు విన్నవించుకున్నారు; ఈ విషయాన్ని అర్జంటుగా పరిష్కరించాలని, వారు హైకోర్టు నుంచి కేసు విత్‌డ్రా చేసుకుంటారని మనవి చేస్తున్నాను;

డా|| ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్):- అధ్యక్షా, గత వారం పదిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా మాదిగ పోరాటసమితి వారు నిరాహారదీక్షలు చేస్తున్నారు; దయచేసి ప్రభుత్వం వారి విషయంలో;;

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ విషయం మా సోదరుడు చెబితే మాకు అభ్యంతరం లేదు; ఇది అందరి సమస్య; ఈ సమస్య గురించి మేము ముఖ్యమంత్రిగారితో నివేదించుకున్నాము; మాకు కూడా అవకాశం యివ్వండి; ముఖ్యమంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాం; వారు హౌస్ యిస్తే బాగుంటుంది;

Mr. Speaker:- You can also speak. I have received slips from different persons. But I have not received from you. If all the Members want to speak on the subject, you can also speak on the same subject.

డా|| ఎ చంద్రశేఖర్:- అధ్యక్షా, మాదిగ పోరాటసమితి వారు నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. హరిజన కులాలలో ఎ.బి.సి డి లుగా విభజించాలని డెమ్యాయిన్‌గా కోరుతున్నాను రాష్ట్రంలో గల 78 లక్షల జనాభా యొక్క సమస్యను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను దయచేసి వెంటనే స్పందించి, ప్రభుత్వం – వారి యొక్క కోరికను మన్నించి, నిరాహారదీక్షలను విరమింపచేలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, ఈ విషయం హోం మినిష్టరుగారికి సంబంధించింది. జూన్ నెల 2వ తేదీన కర్నూలులో, న్యూ టౌన్షిప్ కాలనీలో గఫూర్ బాషా అనే యంగ్ టీచర్ కిడ్నాపుకు గురైనాడు. రాత్రిపూట కిడ్నాప్ జరిగింది. పోలీసు స్టేషనులో కంప్లెంటు చేశాం. ఎస్.పి.ని కలసి చర్యలు తీసుకోమని చెప్పాను. స్కూటరు 40 కిలోమీటర్ల దూరంలో రక్తపు మరకలతో దొరికింది. ఆ తర్వాత కేసు ఒక అంగుళం కూడా కదల లేదు. దీని వెనుక చాలా పెద్ద హస్తం వుంది. ఆ టీచర్ పనిచేస్తూ చాలా పాపులారిటీ సంపాదించాడు. ఆల్మర్నేట్గా స్కూల్ పెడితే ఇనాగరేషన్కు నేను, కర్నూల్ మేయరు కూడా వెళ్ళాం. సాధనిక పోలీసులను, ఆప్పటి హోం మినిస్టరు ఇంద్రారెడ్డిగారిని రిక్వెస్టు చేసి సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేయాలని కోరాం. ప్రస్తుత హోం మినిస్టరుగారిని రెండు మూడుసార్లు రిక్వెస్టు చేశాం. సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేస్తామన్నారు గాని మాత్రం కదలడం లేదు. ఒక మైనారిటీకి చెందిన కుర్రవాడు అజాపజా లేకుండా పోలే, అతని తల్లిదండ్రులు రోడ్డు వెంట బాధతో తిరుగుతున్నారు. ఎస్.పి.గారికి, హోం మినిస్టరుగారికి రాస్తే జవాబు లేదు. ఈ కేసు సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– సంవత్సరం అయిందాక కూడా రిప్లయి రాలేదంటే.

శ్రీ ఎం. ఎ. గఫూర్ :– రిప్లయి యింత వరకూ రాలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు గతంలో కూడా చెప్పారు. నోట్ చేసుకున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం ఎంత స్పందించింది మిత్రపక్షాల వారికి తెలుసు. దీని మీద చర్య తీసుకుంటాం.

శ్రీ సివాజీ. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు సి.ఓ.సి.ఐ డి. ఎంక్వయిరీ అడిగే విషయాలు కూడా మిత్రపక్షాల వారికి తెలుసంటున్నారేమిటి?

10.20 ఉ. అధ్యక్షా, రాష్ట్ర శాసనసభలో మనం అందరం ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఇదివరలో పాస్ చేయడం జరిగింది. హరిజన పదానికి బదులు దళితులు అని ఉపయోగించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశాము. సమాజంలో ఉన్న అట్టడుగు ప్రజలకు సామాజికన్యాయం కావలసిన అవసరం ఉంది. వర్టికల్గా, హారిజెంటల్గా వారు మాదిగ కులానికి చెందినా, రిజర్వేషన్ ప్రకారం మాదిగ అని చెప్పడం తప్పు అవుతుంది. అయినా ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో కూడా మాదిగ కులానికి చెందినవారు ఉద్యమం చేస్తున్నారు కాబట్టి, ప్రస్తుతం దళితులకు సంబంధించి 54 కులాలు వున్నాయి. వాటిని ఎ.బి.సి.డి.గా విభజించి వారికి సామాజిక న్యాయం కలుగజేయాల్సిన అవసరం ఉంది. షి.సి.లను ఎ.బి.సి.డి.లుగా విభజించినందున స్కూలు ఎడ్మిషన్లలో సెవెంత్ క్లాస్‌గాని, ఇతర ఎడ్మిషన్లలో గాని విద్యార్థులు బెనిఫిట్ పొందుతున్నారు. కాని ఈ దళితులకు సంబంధించి ఎ-బి-సి-డి-గా విభజన కాకపోవడం వలన అన్యాయం జరుగుతోంది. విభజన అనేది సామాజిక న్యాయం కోసం గాని, దళితులలో విభజన తీసుకురావాలనే ఉద్దేశ్యం కాదు. వారి హక్కులు పదిరక్షింపబడడమే ఇందులో

ముఖ్యోద్దేశ్యం. షెడ్యూల్డ్ కులాలలో మాదిగలకు సంబంధించి 60 శాతం మంది ఉన్నారు. వారిలో ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. శాసనసభ ఎన్నికలు మొదలైన విషయాలలో అణగదొక్కబం జరుగుతోంది. కేవలం 20 శాతం మంది మాత్రమే బెనిఫిట్ పొందుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా మద్యపాన నిషేధం అమలు గురించి కూడా మనం చర్చ చేశాము. నేను ఈ రోజు తప్పకుండా ఈ విషయంలో షీడ్యూషింని ఆకర్షించాలని నిర్ణయించుకున్నాను.

Mr. Speaker:- You are already attracting everybody. There is no Question about it. But, this is Zero Hour Please.

శ్రీ సిపాష్. విద్యాసాగర రావు:- షెడ్యూలు కులాలలో ఎ.బి.సి.డి.గా ఇప్పటికే పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లలో విభజించడం జరిగింది. దీనివలన ఖచ్చితంగా సామాజిక న్యాయం జరగడానికి అవకాశం ఉంది కాబట్టి ముఖ్యమంత్రిగారు వచ్చి, వారు ఈ శాసనసభకు నమ్మకం కలిగిస్తే తప్ప – మంత్రిగారికి చెయ్యాలనే ఉద్దేశ్యం ఉండవచ్చు, మంత్రిగారు అనుకున్నంత మాత్రాన జరగదు. కాబట్టి మంత్రిగారు ముఖ్యమంత్రిగారిని సంప్రదించి ఇందుకు సంబంధించిన స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్న అబ్బడుగు కులాలలో మాదిగ కులం కూడా ఒకటిగా ప్రతి గ్రామంలోనూ గుర్తింపు ఉంది. ప్రతి గ్రామంలోనూ, ఎవరు చనిపోయినా, ఎవరు పుట్టినా, ఏ రాజకీయ నాయకుడు ఎన్నికయినా డప్పులతో అభ్యసించేది మాదిగలే. మారు మూల ప్రాంతాలలో కూడా మంచివాడు ఎవరు అంటే మాదిగ అంటారు. ఎటువంటి పనినయినా వెనుకకు పోకుండా చేస్తారు కాబట్టి మంచివాడు మాదిగ అనే అభిప్రాయం ఉంది. గ్రామాలలో ఉదయం పొద్దున్నే మాదిగ ముఖం చూడాలనే అభిప్రాయం కొన్ని ప్రాంతాలలో ఉంది. అయినా చట్టం నుండి, గాని ప్రభుత్వం నుండి గాని, ఆ శాఖ నుండి గాని వారికి పోత్సాహం లేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికీ మనవి చేసేది ఏమిటంటే, వారికి అన్యాయం జరిగింది. ఇప్పటికే ఈ విషయంలో మాదిగలు రాష్ట్రవ్యాప్తంగా 'దండోరా' చేసి ఉద్యమం చేస్తున్నారు. మేము రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి స్పష్టంగా చూచాము. కాబట్టి వారికి నమ్మకం కలిగించడం కోసం ముఖ్యమంత్రిగారు వెంటనే సభకు వచ్చి స్పష్టమయిన విధానాన్ని ప్రకటించాలని తమద్వారా కోరుతున్నాను.

Mr. Speaker:- It is a collective responsibility. The Hon'ble Minister is on his legs.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, క్వీరో అవర్లో చంద్రశేఖర్‌గారు, విద్యాసాగర రావుగారు, పురుషోత్తమ రావుగారు కూడా ఈ సమస్యను చేవనెత్తారు. ఎన్.సిలకు మన భారతరాజ్యంగం ప్రకారం 15 శాతం రిజర్వేషన్ అమలుచేస్తున్నాము. ఇందులో మాదిగలు "మాకు రిజర్వేషన్ అమలు చేయడంలేదు. మాకు అన్యాయం జరుగుతోంది కాబట్టి పాపులేషన్ ప్రాతిపదికన రిజర్వేషన్ అమలుచేయాలని" ఈ మధ్యకాలంలో ఆందోళన

చేస్తున్నారు. ప్రభుత్వం వద్దకు వచ్చి విజ్ఞాపన పత్రం కూడా ఇచ్చారు. అది పరిశీలించడం జరుగుతోంది. ఈరోజు మధ్యాహ్నం నా ఛాంబర్‌కు 'మాదిగ హక్కుల పోరాట సమితి' నాయకులు చర్చలక్కై వస్తున్నారు. ఈరోజు క్వీరో అవర్లో ఈ ఇస్యూ వస్తుందని వాకు తెలియదు. ఈరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు సమావేశం ఏర్పాటు చేశాము. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుంది. తగురీతిలో దీనిని తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సివెూన్. విద్యాసాగర్ రావు:– ప్రభుత్వంలోని వివిధ శాఖలలో హరిజనులు అనే పదానికి బదులు దళితులు అని ఉపయోగించాలని ఏకగ్రీవంగా అడిగాము. మాదిగలకు సంబంధించిన 59 కులాలలో ఎ.బి.సి.డి. విభజనకు సంబంధించి రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఇందులో ఇబ్బంది ఏమిటి? శాసనసభ జరుగుతోంది కాబట్టి దీనిమీద చర్చించండి. ముఖ్యమంత్రిగారు దీనిమీద ప్రకటన చేయాలి. మీరు ముఖ్యమంత్రిగారితో చెప్పించండి. ప్రకటన చేస్తే బాగుంటుందని కోరుతున్నాము.

Mr. Speaker:– Your demand is still alive.

శ్రీ కడియం శ్రీహరి:– ఈ 6 మాసాల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ఎస్.సిల సంక్షేమం కొరకు ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాము. ప్రభుత్వం వైపు నుండి ఎన్నో నిధులు ఇచ్చాము. కార్యక్రమాలు అమలు చేశాము. చేస్తున్నాము. We are more committed to the welfare of the Schedules Castes. ఈ సమస్య కూడా ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలిస్తుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణగుట్ట) :– స్పీకర్ సార్, పొలిటికల్ సినారియో అన్ రిఫార్మ్డ్ సివిక్‌కోడ్ అనే ఒక బుక్‌ను కె.ఎస్.ఆర్.సి ప్రసాద్ అనే వారు రాశారు. ఈ బుక్ ది లా బుక్ హౌస్, హైదరాబాదు – 36 నుండి జారీ అయింది. ఇందులో ముస్లిం మహిళలను చాలా కించపరిచే విధంగా రాయడం జరిగింది కాబట్టి దీనిని వెంటనే బ్యాన్ చేసి తగుచర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను. ఇందుకు సంబంధించి 'వుమెన్ వెూబిలైజేషన్ కమిటీ'నుండి రిప్రజెంటేషన్ వచ్చింది. దీనిని మీ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను.

Mr. Speaker:– I will send it to the concerned Minister.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:– జవాబు ఎవరు ఇస్తారు.

మిస్టర్ స్పీకర్:– జవాబు ఇప్పుడు రాదులెండి.

Sri Bashiruddin Babu Khan:- Sir, Sri Mohd. Amanullah Khan has already shown me that representation. That has also come from Women Protection Committee and if there is anything the Government will certainly get it examined.

Mr. Speaker:- Yes, I will send it to you.

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Speaker Sir, as it has been rightly pointed out by my predecessor speaker, there is a text book in the First year Intermediate course, called "Kathasagar" consisting of short stories and in that the author has knowingly used offending remarks about Prophet Muhammad and I request the Minister through you i.e., the Minister for Education is here and it concerned his department that this particular chapter of this book should be withdrawn immediately. Sir, that author has cast derogatory remarks in that and now they are having examination. Sir, this is a copy of that page I am submitting to the Minister for Education through you. I totally agree 10 30 with regard to the law book also. I read the contents ఉ of that book. These people, they do not know anything about muslim personal law. There are limits to the freedom of expression. I request the Hon'ble Minister to see that. It is derogatory. That particular chapter should be withdrawn.

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి (గద్వాల):- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతపు ప్రాజక్టులలో ఒకటైన జూరాల ప్రాజక్టు 11 ఫీళ్ల నుంచి నడుస్తున్నది. కనీసం ఈ సంవత్సరంలోనైనా నీరు ఇచ్చే పరిస్థితులలో ప్రభుత్వం ఉందా? లేదా? ఎందుకంటే ముఖ్యంగా మైజర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారు అంధ్రకు సంబంధించిన వారు. తెలంగాణా మీద ఏ అభిప్రాయం ఉందో తెలియడంలేదు. వారు మేము ఏమి చెప్పినా పట్టించుకోవడంలేదు. జూరాల ప్రాజక్టు దేట్ల గురించి ఎన్ని రకాలుగా 'రిప్రజెంటేషన్స్', చేసినా అడిగే నాధుడు లేదు. రాయలసీమ నాయకులు రాయలసీమ గురించి అలోచిస్తున్నారు. ఇరిగేషన్ మోర్సెస్ ఉన్నా, తెలంగాణా గురించి పట్టించుకునే వారు లేరు. జూరాల ప్రాజక్టు నెట్ల గురించి పట్టించుకుని ఈ సంవత్సరం నీరు ఇచ్చే ఉద్దేశ్యం ఉందా, లేదా అనేది ఏదో ఒకటి చెబితే, అయకట్టుదారులు, రైతుల జీవితాలను బాగు చేయడానికి అస్కారం ఉంటుంది. దాని గురించి ఆలోచించమని మీద్వారా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we have made a note of it. Even in the Budget Speech also, the Government has made a commitment to this House that this year water will be impounded in Jurala Project and released for irrigation. This Government will definitely live upto its commitment. The rest of the issues. I will definitely take up.

శ్రీ పి. నాగేశ్వర రావు:- సర్, ఇది స్పెషిఫిక్ మెన్షన్. అగ్రికల్చర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు సంబంధించిన సమస్య. When they were here, all of us fought together. ఆనాడు కాంగ్రెసు గవర్నమెంటుకు వ్యతిరేకంగా అగ్రికల్చర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు న్యాయం చేయాలని వారూ, మేమూ కలసి పోరాడాము ఇప్పుడు వారు అధికారంలోకి వచ్చారు తెలుగు తల్లి విగ్రహం దగ్గర అమరణ నిరహార దీక్ష చేస్తున్నారు. 1983లో ఎన్ టి. రామారావుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్లలో అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజీ పెట్టారు. అగ్రికల్చర్ కాలేజీలోనే ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను ఏటా 25, 30 మందిని 'టై్రయిన్' చేయడానికి ఏర్పాటు చేశారు వారు బయటకు వచ్చిన తరువాత ఏమీ చేయాలి? రిక్రూట్‌మెంట్ పాలసీ లేకుండా పోయింది దురదృష్టవశాత్తు బజారులో పడిపోయారు దగ్గర దగ్గరగా ఒక 300 నుంచి 400 మంది వరకు. ఒక హై లెవెల్ కమిటీని అపాయింట్ చేసిన తరువాత, the Committee has given a report. ఆ రిపోర్టు ఇంప్లిమెంటు చేస్తే, వారి బాధలు పరిష్కారం అవుతాయి. ఇది ఎవరు నోట్ చేసుకుంటున్నారో తెలియదు. మినిష్టర్‌గారిని ఎవరో డిస్టర్బ్ చేస్తున్నారు. ఎలక్షన్ మూడ్ అందరికీ ఉంది. పీపుల్స్ ప్రాబ్లమ్ ఇది. సమస్య పరిష్కారం కావాలి గవర్నమెంటు ఆర్డరు ప్రకారం, they should be absorbed not only in the Department of Agriculture and APAU but also in the State AGROS in 2:1 ratio and in the Andhra Pradesh State Seed Corporation in 1:9 ratio ఈ రేషియోలలో కూడా, సీడ్ కార్పొరేషన్‌లో లేకపోతే, ఆగ్రో ఇండస్ట్రీస్‌లో వాళ్లను అబ్జార్బ్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వమని గవర్నమెంటు డెసిషన్ తీసుకుంది. హై లెవెల్ కమిటీ మరింత ముందుకు పోయి రికమెండ్ చేసింది "The Agriculture engimeering graduates shall be appointed in CADA. All posts of Agriculture Engineers in AP AGROS shall be filled up with agriculture engineers. The posts in the processing units of Seed Corporation shall be reserved for agriculture engineers. Irrigation Department and Minor Irrigation Department where water management and crop management activities are predominant" వాటిలో కూడా రిక్రూట్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వమని అన్నారు. ఇన్ని అవకాశాలు ఉన్నాయని హై లెవెల్ కమిటీ రిపోర్టు ఇచ్చినతరువాత, sleeping over the matter for so many years by successive Government has created this problem

ఎన్నికల ప్రకటన వచ్చిన తరువాత వార్డ్‌ను ఎన్ని రోజులు నడుపుకోవాలనే మనం ఆలోచన చేస్తున్నాము. తెలుగు తల్లి విగ్రహం దగ్గర వరుసగా 'టెంట్స్' వేశారు. మీ దగ్గరకు, మా దగ్గరకు వస్తున్నారు. అనేక ఇస్యూలున్నాయి. ఒక్కొక్క ఇస్యూ మీద ఈ 3 రోజులలో స్పెషల్ మెన్షన్ ఇచ్చి, ఎండా కాలంలో వారికి ఏమీ ఇబ్బంది జరగకుండా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలి. అగ్రికల్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ యొక్క సమస్యల గురించి మీద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో మీరు ఇక్కడ ఉన్నపుడు అందోళన చేశారు. Let us recruit them. హై లెవెల్ కమిటీ రిపోర్టు ప్రకారం, let them be absorbed in several Departments. దయచేసి మంత్రిగారు స్పందిస్తే, I think there will be some solution.

Sri P. Ashok Gajapathi Raju:- There are no rules governing a special mention. If you want an answer...

Mr. Speaker:- I have permitted. If you want to say, you can say.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, ఘట్టమనేని నాగేశ్వర రావుగారు చెప్పినట్టు, అగ్రికల్చర్ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్ అమరణ నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. అటు తరువాత, వారు వచ్చి నన్ను కూడా కలిసి వెళ్ళారు. వారికి ఏ రకంగా న్యాయం చేయాలనేటువంటి విషయాన్ని దీర్ఘంగా పరిశీలిస్తున్నాము. హై లెవెల్ కమిటీ రిపోర్టును అమలు పరచడానికి ప్రయత్నిస్తున్నాము. 2, 3 రోజులలో సమస్య పరిష్కరిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ మీద్వారా గౌరవనీయులైన అశోక్ గజపతిరాజుగారికి మనవి చేస్తున్నాను. ఘట్టమనేని నాగేశ్వర రావుగారు చెప్పినట్టు---

(అంతరాయం)

అగ్రికల్చర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ గురించి మంత్రిగారు అస్యూరెన్స్ ఇచ్చారు. వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. దానితో పాటు కేవ్‌మెన్ ఇంకొక విషయాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాను ఆ 'టెంట్' ప్రక్కనే గ్రూప్-4 అభ్యర్థులు అమరణ నిరాహార దీక్షకు కూనుకున్నారు. వారికి అశోక్ గజపతిరాజుగారి మీద మమ్మకం ఉంది అందుచేత వారికి ఏమైనా ప్రమాదం జరిగితే మంత్రిగారు బాధ్యత తీసుకోవాలి. గతంలో ఈ ఇస్యూ రెయిజ్ చేశాము. వారి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వారి పిల్లాపాపలను క్రేసుకొచ్చి ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళన 4వ రోజుకు చేరుకుంది. మంత్రిగారు వారి 'టెంట్' కు వెళ్ళి 'కన్‌సల్ట్' చేయవలసిన అవసరం ఉంది వారు మా దగ్గరకు వచ్చి వారి బాధలు చెప్పుకున్నారు.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, with regard to Group-IV service people, there was a discussion under Rule 304 during the previous session. After that I invited the floor leaders for a meeting and that meeting was inconclusive because of some legal hitch. It is not that they are not aware of it. We have told them that if they are able to make some suggestion by which we can overcome those legal problems those suggestions can be examined by the Government. We are sympathetic to their cause because we would like a solution to their problem. We are also human beings. We don t like to compound the problem. We would like to find a solution.

శ్రీ పి నాగేశ్వర రావు:- మీ ఛాంబరులో ఒక మీటింగు పెట్టండి

Sri Ch. Vidyasagar Rao:- Let a meeting be convened.

Sri P. Ashok Gajapathi Raju:- Anyting that stands the legal scrutiny if they suggest, we will definitely examine. If they want another meeting, I will convene another meeting.

అర్జీల సమర్పణ

10 40 శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఇందుర్తి నియోజక వర్గంలో సముద్రాల గ్రామంలో కోహెడ మండలంలో నోమ క్షేత్రం, నోమ లక్ష్మి అనే వ్యక్తులు క్షీరభద్రస్వామి అటుకుల గిరీష్ పెట్టుకున్నారు దానిక్ పర్మిషన్‌కోసం ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కి వెళ్ళారు వారికి కావలసినవి చెప్పించారు మంజూరు ఇప్పించారు ఆ తరువాత ట్రాన్స్‌ఫార్మర్ తెచ్చి పెట్టారు....

మిస్టర్ స్పీకర్:- పిటీషన్ పంపించండి

(సభాపతిగారికి పిటిషన్‌ను అందజేసిరి)

Dr. G. Vijayarama Rao:- Sir, the prevailing agitation by the Panchayat Raj Engineers in the entire Andhra Pradesh is causing inconcenience to the public...

Mr. Speaker:- Send the petition.

(Petition submitted to the Hon'ble Speaker)

శ్రీ కె. సుబ్బరాజు:– రాష్ట్రంలో ఉపాధ్యాయులందరూ ఈనెల 18వ తేదీ నుండి ఫలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఉపాధ్యాయులతో చర్చిస్తామని అన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(సభాపతిగారికి పిటిషన్‌ను అందచేసిరి)

శ్రీమతి వి. భారతి (సత్తెనపల్లి):– అధ్యక్షా, ఇది సాధారణమయినది కాదు. పిల్లలతోసహా కుటుంబాన్నంతా తీసుకుని వచ్చారు. నలుగురు మహిళలు, ఎనిమిది మంది పురుషులు అక్కడ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ప్రతీ శాసనసభ్యుల దగ్గరకు వచ్చి తిరుగుతున్నారు శాసనసభ జరుగుతూఉండగా ఒక తీర్మానం ఏదయినా చేయాలి. వారికి న్యాయం జరిపించాలి సర్వీస్ కమీషన్‌కి సంబంధించింది. వేలాది మంది ఉన్నారు. ఆ సమస్యని ఏమయినా పరిష్కరిస్తారా చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అక్కడ ఎవరయినా నోట్ చేసుకుంటున్నారా? ఏమి అన్యాయం?

మిస్టర్ స్పీకర్:– పిటీషన్ కమిటీకి పంపడం జరుగుతుంది.

శ్రీ పి అశోక గజపతి రాజు:– తమ ద్వారా బోడేపూడి వెంకటేశ్వరరావుగారికి మనవి చేస్తున్నాను. పిటీషన్‌కి సంబంధించి గవర్నమెంట్ నోట్ చేయదు. పిటీషన్ కమిటీకి పంపడం జరుగుతుంది. వారు పరిష్కరిస్తారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఏదయినా మంత్రులు ఊరికే కూర్చోకూడదు శాసనసభలో పనిలేక పిటీషన్స్ చదవము. కనీసం వారు వినాలి కదా. ఇందాకటి నుండి తమరు మాడలేదు అసలు విన్నవారు లేరు నేను ఆ మాటలు అన్నాక వారు గబా గబా చెప్పారు.

శ్రీ పి. అశోక గజపతి రాజు:– తమరి ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను అందరూ చెప్పిన మాటలు వింటున్నాము. వినకుండా పోవడం లేదు. గౌరవ సభ్యులను అగౌరవ పరచడం మా అభిమతం కాదని వారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– పిటీషన్ రూల్స్‌కి తగినట్లు ఉంటే నేను పిటీషన్ కమిటీకి పంపుతాను. లేనట్లయితే రిప్రజెంటేషన్ మాదయితే కన్‌సర్న్డ్ మినిస్టర్‌కి పంపుతాను.

శ్రీ గాదె లింగప్ప (గుత్తి).- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో జరిగింది ఎలక్షన్ కమీషన్ 19వ తేదినాడు అనౌన్స్ చేయడం జరిగింది నిన్న రాత్రి 12 గంటలకు ఎస్.పి.ని రిలీవ్ చేయవలసిందిగా ఉత్తర్వు జారీ చేసి ఈ ప్రభుత్వం చాలా బదిలీ చెయ్యడం జరిగింది, అంత అత్యవసరం ఏమి వచ్చింది ఎలక్షన్ కమీషన్ డేట్ అనౌన్స్ చేసిన తరువాత క్లియర్‌గా చెప్పడం జరిగింది ప్రభుత్వం ఎలాంటి బదిలీలు చెయడానికి వీలు లేదని చెప్పింది అయినా కూడా ఎస్ పి ని అర్ధాంతరంగా బదిలీ చేశారు. ఇక్కడే ఎంతో మంది మినిస్టర్‌గారు ఉన్నారు దానిని నిలుపుదల చెయమని చెప్పమనండి ఫిల్మ్‌లో స్క్రీన్‌లో డిస్‌ప్లే అందోళన చెందుతున్నారు.

(సభాపతిగారికి ప్రివిలేజెస్ కమిటీ)

సభాకార్యక్రమము

శ్రీ వి పురుషోత్తమ రావు.- మొన్న అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు అది ముఖ్యమయిన ఇష్యూ, 12 గ్రామాలకు సంబంధించింది మీరు చెబితే వారున్నాయి.

మిస్టర్ స్పీకర్.- సీరియస్ అర్జంట్ ప్రకారం ఒకటి రెండు మోషన్స్ ఉన్నాయి. The notice given by Sri M. Yerran Naidu and others is postponed to tomorrow. I request all the members to cooperate with the Chair so that we can complete all the issues under Rule 304.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకురాబడిన విషయములు
(1) కర్నూలు జిల్లా, దోణవలం మండలం, ఓబులాపురం గ్రామంలో మార్చి 19 తేదీన జరిగిన ఇంటి హత్యలను గూర్చి

శ్రీ వి నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈనెల 20 తేదీన కర్నూలు జిల్లా దోణవలం మండలం, ఓబులాపురం గ్రామంలో పట్టపగలు ఉదయం 10 30 గంటలకు నేపనలే పొవే నం: 7 మీద మా పార్టీ సానుభూతిపరులు ఇద్దరిని అత్యంత దారుణంగా హత్య చేశారు పార్టీల పేర్లు అనవసరం వారు హత్యం కాంగ్రెస్ ముసుగులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది జయరాముడు, రామకృష్ణ వీరిరువురు మా పార్టీ కార్యకర్తలు వీరిని హత్య చేయడం జరిగింది. కొద్దిగా బ్యాక్‌గ్రౌండ్ చెప్పవలసిన అవసరం ఉంది లా అండ్ ఆర్డర్ పరిస్థితి చెప్పదలచాను. ప్రభుత్వం ఏ విధంగా ఉందో చెప్పాలనుకున్నాను ఎంత నీరసక వ్యవహరిస్తో అవలంభిస్తుందో మనవిచేస్తాను Even according to the statement of the Minister, there is a long standing dispute. ఇది ఎండోమెంట్ ల్యాండ్‌కి సంబంధించిన ఒక డిస్‌ప్యూట్ కొంత మంది మధ్య ఇది నడుస్తోంది 70, 80 సంవత్సరాల నుండి ఈ వాతుల కుటుంబానికి సంబంధించిన వారు ఎండోమెంట్ ల్యాండ్‌ని

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన విషయములు:

(1) కర్నూలు జిల్లా, శ్రీశైలం మండలం, ఓబులాపురం గ్రామంలో మార్చి 14వ తేదీన జరిగిన జంట హత్యలను గూర్చి.

సేద్యం చేసుకుంటున్నారు. హైకోర్టు తీర్పు వారికి అనుకూలంగా వచ్చింది. ఎండోమెంట్స్ వారు కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకొని కోర్టు తీర్పును అమలు పరచినా 'ఈ డబుల్' మర్డర్ జరిగేది కాదు. ఊళ్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. షేరీ మీద దౌర్జన్యం చేసే పరిస్థితి ఉంది. ఆ ఊళ్లో ముందు జరిగిన ఘటనల ద్వారా పోలీసులకి ఇచ్చిన రిపోర్టు ద్వారా శాంతిభద్రతల విభాగంవారు జాగ్రత్తలు తీసుకున్నా ఆ హత్య జరిగేది కాదు. ఇంకొక దురదృష్టమయిన విషయం చెబుతాను, ముఖ్యమంత్రిగారు 29న పత్తికొండకు వెళ్ళారు. ఈ హత్యలు వారికున్న గ్రివెన్సెస్ దృష్టిలో పెట్టుకొని ఆనాడు అక్కడ ముఖ్యమంత్రిగారికి మెమోరాండం సమర్పించుకున్నారు. హైకోర్టు తీర్పు వచ్చినా, ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇచ్చినా శాంతి భద్రతల విభాగం వారికి తెలియజేసినా ఇలా జరిగింది. ఆ ఊర్లో ఘర్షిత వాతావరణం సృష్టిస్తున్నారని, ప్రక్క ఊరి నుండి బాంబులు తెప్పించారన్న విషయం తెలిసినా ఈ డిపార్ట్‌మెంట్ కళ్ళు మూసుకుని ఉండడం వల్ల శాంతిభద్రతల విభాగం కాపాడవలసినవారిని కాపాడలేకపోయింది. వారు కుమ్మక్కవ్వడం వల్ల ఈనాడు రెండు హత్యలు జరిగాయి. నేను వెళ్ళి చూసాను. ఓబులాపురం నుండి హైవేకి రావడానికి ఒకటిన్నర కి.మీ. దూరం ఉంటుంది. వారు గ్రామం నుండి డోన్‌కి వెళ్లడానికి సిద్ధమయ్యారు. కుట్ర జరిగిందని అనిపిస్తోంది. పోలీసువారు వీరిని పిలిచారన్నారు. పోలీసువాళ్లే వచ్చి తీసుకువెళ్లవచ్చు కదా. ఇంత ఉద్రిక్త వాతావరణంలో కంప్లయింట్ ఇచ్చిన వారు ఉన్నప్పుడు వారిని మీరు రండి అని అనకుండా ఉండవలసింది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

10·50 ఉ. అక్కడ ఆ రకమైన వాతావరణం ఉందని చెప్పిన తరువాత కూడా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల, ముద్దాయిలకు విషయం తెలియజేయక పోవడం వల్లనే హత్యలు జరిగాయి. సేషనల్ హైవే ప్రక్కనే, ఒక స్కూల్ ఉంది. కర్నూల్ జిల్లా హత్యా రాజకీయాలకు పెద్ద కేంద్రం. కొంత మంది కోర్టుకు వెళుతుంటే బాంబులు వేసి హత్యలు చేసిన సంఘటనలు కూడా గతంలో జరిగాయి. మా పార్టీ లీడర్స్‌కి కూడా చంపారు. రవి అనే అతనికి బ్యాక్ గ్రౌండ్ ఉంది. బాంబులు తెప్పించి సంఘ విద్రోహశక్తులను ప్రోత్సహిస్తాడనీ, అతను కాంగ్రెస్ పార్టీ ముసుగులో ఉన్నాడని ఓబులాపురం గ్రామం వారు అంటున్నారు. శాంతిభద్రతలకు విఘాతం జరుగుతూ ఉంటే ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోంది? ఈ జంట హత్యలు జరిగి దాదాపు 15 రోజులకుపైనే అయినా ఏ ఒక్కరిని అరెస్ట్ చేయలేదు. Is it not connivance of the Police Department with the accused, Sir? Why is your Department keeping quiet?

పోలీస్ డిపార్ట్‌మెంటు ఏమి చేస్తున్నది? చాలా బాధాకరమైన పరిస్థితులు చెపుతున్నాము. ప్రభుత్వం వారు రాయలసీమలో బాంబులను ఏరివేస్తామన్ని, చెప్పారు. ఆ హత్య సంఘటనలో చెయ్యికి దెబ్బతగ్గిలిన వ్యక్తి తప్పించుకొని బయటపడి అరగంటలో పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ ఇశాడు. వారు 10 కిలో మీటర్లకంటే ఎక్కువ దూరం పోయి ఉండరు అయినా పోలీసు వారు పట్టుకోలేదు. నేను చాలా బాధాకరమైన పరిస్థితులలో చెపుతున్నాను. నేను ఆ ప్రాంతానికి వెళ్ళి వచ్చిన సమయంలో చాల ఉద్రిక్తంగా ఉంది. మీ పార్టీ సెక్రెటరీ, మేము వెళుతూ ఉంటే ఇద్దరు కానిస్టేబుల్స్ మాత్రమే అక్కడ ఉన్నారు. ఇంకో ఇద్దరు తరువాత వచ్చారు. ప్రజల దయాదాక్షిణ్యాలకే వారి బ్రతుకులు వదిలివెట్టి పరిస్థితిలో సాంఘికదర్శకుల విభాగంలో వారుంటే రాబోయే ఎన్నికలు ప్రశాంతముగా జరుగుతాయా అన్న అనుమానం ఉంది. ఇప్పటికైనా మా కార్యకర్తలకు నష్ట పరిహారం ఇవ్వండి. ఆ భూముల సమస్య పరిష్కారం చేయండి. దుండగులను అరెస్ట్ చేయండి. ఎల్లుండి కల్లా శాసనసభకు రిపోర్ట్ తెప్పించండి. ఏ పార్టీకి సంబంధించినా ఇమ్మీడియట్ చేయండి. చనిపోయిన వారికి నష్టపరిహారం అందించి వారి తల్లి తండ్రులను ఆదుకోండి. మేము 304 క్రింద నోటీస్ ఇస్తే కాంగ్రెస్ బెంచీల నుంచి వారి పేరును కూడా జత చేయించారు. I do not mind for it. But our purpose is ఎదా పార్టీల మధ్య మధ్య ఘర్షణ మూడాలి. అయిన సరే నాకు తెలిసింది ఒకవేళ వారు పార్టీకి సంబంధించిన వారై ఉంటే అటువంటి సంఘ విద్రోహకశక్తులను దూరముగా పెట్టడానికి ప్రయత్నం చేయాలని శ్రీ కోదండరెడ్డి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. బాంబులు తయారుచేసే వారివీ అలాగే రవి అన్న అతనిని అరెస్ట్ చేయని పక్షంలో ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించ వలసి వస్తుందని మీ ద్వారా నివేదిస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, మార్చి రెండవ తేదీన ఓబులాపురం గ్రామంలో జరిగిన జంట హత్యల గురించి రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చాను. ఈ హత్యకు సంబంధించి రాజకీయ కారణాలు ఏమైనా ఉన్నాయా అని హత్య జరిగిన వెంటనే శ్రీ నాగేశ్వర రావుగారితో సంప్రదించడం జరిగింది. వారినే కాకుండా కర్నూల్ జిల్లాలో ఉన్న మా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులతో కూడా మాట్లాడడం జరిగింది. వాకు తెలిసిన సమాచారం ప్రకారం ఎండోమెంట్ భూమికి సంబంధించి చాలా కాలంగా తగాదా జరుగుతోందని, ఈ హత్యలో చనిపోయిన వారు ఆ భూమిని కబ్జా చేసుకోవడం, ఆడిశర కిషయాలలో వల్ల కక్షలు కార్పణ్యాలు పెరిగినాయి. ఈ తగాదా చాలా కాలం నుంచీ జరుగుతోంది. ప్రభుత్వం న్యాయ పరంగా, చట్ట పరంగా సమస్యకు పరిష్కారం చేసి ఉంటే ఈ హత్యలు జరిగేవి కావు. ఇటువంటి అన్నులు భూముల తగాదాలకు రాజకీయ రంగులు బలవంతముగా పులమడం కూడా జరుగుతోంది. పట్ట పగలు నేషనల్ హైవే మీద ఇంత హత్య జరిగితే అసలు ప్రభుత్వం ఉందా అని అడుగుతున్నాను. లా అండ్ ఆర్డర్ కాపాడడానికి,

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన విషయములు:

(1) కర్నూలు జిల్లా, శ్రీశైలం మండలం, ఓబులాపురం గ్రామంలో మార్చి 1వ తేదీన జరిగిన ఐదు హత్యలను గూర్చి.

నీటి భూముల విషయం వచ్చినప్పుడు ప్రభుత్వం చాలా నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నది. భూమి తగాదాలు, గుట్ట తగాదాలు, ఆస్తి తగాదాలు వచ్చినప్పుడు ప్రాణాలు పోతున్నాయి. ఈ హత్యా విషయమ్మీ కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం సంబంధం లేదని అక్కడ ఉన్న నాయకులను అడిగి తెలుసుకొన్నాను. ఇంతకు ముందు శ్రీ పి. నాగేశ్వరరావుగారు చెప్పినట్లు ఈ హత్య కేసులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలనే, న్యాయం చేయడమే కాకుండా మళ్ళీ ఈ తగాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎవరెవరి బాధితులు ఉన్నారో వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని మా కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నాను. ఈ హత్య విషయంలో వెంటనే మీరు విచారణ జరిపించి ఎవరెవరి దీనికి కారకులో వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, యింకో మాట చెపుతాను. మొన్న 11.03 మార్చి 10, 1996న కుంటి రాములు (అవిటివాడు) అలియాస్ అనే అతనిని ఉ.... హాండ్రీక్నేరివాడి అనే గ్రామంలో, గోనెగుండ్ల మండలంలో, కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గంలో కూడా యిద్దరిని హత్యచేశారు. అయితే యిప్పటివరకూ ఇవేసు విషయంలో విచారణ జరిగిందే. ఎవరినీ అరెస్టు చేయలేదు. అందువల్ల మరి అక్కడ జరిగిన హత్యగాని, యిక్కడ జరిగిన హత్యగానీ, కర్నూలు జిల్లాలో, మరి రాష్ట్రంలో ఎక్కడయినా హత్యలు జరిగినా ప్రభుత్వం మెదలకుండా వుంటే, యిందుకు కారకులెవరినీ యిప్పటివరకూ అరెస్టు చేయకండా, చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంవల్ల లా అండ్ ఆర్డరు ప్రాబ్లం వస్తుంది. అందువల్ల ఈ రెండు విషయాలలోనూ ప్రభుత్వం అదేశాలు జారీచేసి వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధితకుటుంబాలవారిని ఆదుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపురం):- అధ్యక్షా, ఇంతకు ముందు మా పార్టీ నాయకులు శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుగారు చెప్పినట్లు డోన్ నియోజకవర్గంలోని ఓబులాపురంలో జరిగిన సంఘటన అన్నది ఎదో స్థానిక భూమి తగాదాకాదు. దురదృష్టవశాత్తు ఈ విషయమ్మీ అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా, ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఇది పూజారులు చేసుకుంటున్న భూమికి సంబంధించినది. వారు వేదవారు. ఈ విషయంలో హైకోర్టు తీర్పుయిచ్చిన తరువాత కూడా వార్కికి ఆ భూమిని యివ్వడంలో ప్రభుత్వం వారు తగిన శ్రద్ధ తీసుకోలేదు. 5 నెలల క్రితం ఈ విషయమ్మీ పనిచేయిన ఈ ఇద్దరు నా దగ్గరకు వచ్చారు. నేను దేవాదాయశాఖ మంత్రి శ్రీ సింహాద్రి సత్య నారాయణగారి దగ్గరకు తీసుకు వెళ్ళి రిప్రజెంటేషన్ యిప్పించాను. అయినా ఎటువంటి చర్య తీసుకోలేదు. మొన్న మార్చి 1వ తేదీన ప్రత్తికొండకు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఆయనకు మరో రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. ఆ మరుసటిరోజే

(1) కర్నూలు జిల్లా, దోణచలం మండలం, ఓబులాపురం గ్రామంలో మార్చి 14వ తేదీన జరిగిన ఇంటి హత్యలను గూర్చి:-

ఆ ఇద్దరూ చనిపోవడం జరిగింది. ఇదొక్కటే కాదు డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న అనేక హత్యలు, దోపిడీలు, ఇతరత్రా తగాదాల్లో డోన్ నియోజకవర్గ జడ్.పి.టి.సి. సభ్యుడు, ఆర్.ఇ. రవి కుమార్ అనే వ్యక్తికి సంబంధం వుంది. అతను కాంగ్రెసు పార్టీకి కావలసిన వ్యక్తి కల్లో కల్లు అమ్మించడంలోనూ.. ఇంకా యితర దౌర్జన్యకర సంఘటనలోనూ అతనికి ప్రధాన పాత్ర వుంది. ఇది అందరికీ తెలుసు. మరి దీనిని ఏదో 'స్థానిక తగాదాగా మార్చి అతనిపై చర్య తీసుకోకపోతే మాత్రం అక్కడిప్రజలలో ప్రశాంతత వుండదు. ధైపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలూ, అసెంబ్లీ ఉప ఎన్నికలూ సక్రమంగా జరగవు. అలాకాకుండా వుండాలంటే ఈ ఆర్.ఇ. రవి కుమార్‌ను అరెస్టు చేయాల్సి వుంటుంది. శ్రీ కోదండ రెడ్డిగారంటున్నారు, ఇది ఏదో స్థానిక సమస్య అని. కానీ అతడు స్వయానా మాజీ ముఖ్యమంత్రిగారి అనుచరుడు. నేనా విషయం ఖచ్చితంగా చెప్పగలను. చెప్పాలంటే యింకా చాలా వున్నాయి...

(అంతరాయం)

డోన్ నియోజకవర్గం గూర్చి నేను చెప్పగలను, నేనా ప్రాంతం వాణ్ణి. కల్లో కల్లు అమ్మితే, అది త్రాగి ఇద్దరు రైల్వే ఎంప్లాయీస్ చనిపోయారు. అందుక వ్యతిరేకంగా అక్కడ పెద్ద ఉద్యమం కూడా కొనసాగింది. అయితే....

(అంతరాయం)

శ్రీ కె. బాపి రాజు:- అధ్యక్షా, వారి పేరు తీసివేయాలి.

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ:- కల్తీకల్లు త్రాగి ఇద్దరు రైల్వే కార్మికులు చనిపోయారు. ఆరోజుల్లో కాంగ్రెసు పార్టీ అధికారంలో వుంది. ఆరోజు మా పార్టీ కార్యకర్తలు నిరశన ప్రదర్శనను కూడా వారికి వ్యతిరేకంగా చేయడం జరిగింది. అయితే మేమలా చేశామని కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుపై బాంబులతో దాడి చేసి, అరుగురు వ్యక్తులను అనుపత్రి పాలు చేశారు. కావాలంటే మీరు రికార్డులను పరిశీలన చేయండి. ఇది పోయేది కాదు. ఈరోజు మీరు ఏదో...

(అంతరాయం)

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకురాబడిన విషయములు:

(1) కర్నూలు జిల్లా, ద్రోణచలం మండలం, ఓబులాపురం గ్రామంలో మార్చి 1వ తేదిన జరిగిన ఇంటి హత్యలను గూర్చి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:- మాజీ ముఖ్యమంత్రిగారి ప్రస్తావన చేయకూడదు. అందులో వారికి సంబంధం వుందని కాదు. కానీ నా దొక విజ్ఞాపన. మీరు యిద్దరూ వెళ్ళి అక్కడ విచారణ చేయండి. ఇప్పుడు రామకృష్ణ చెప్పినట్లు రవి కుమార్ అన్నే అతను మీ పార్టీకి చెందిన వారనడం అన్‌ఫార్చ్యునేట్. కొన్ని సార్లు అలా జరగవచ్చు. అది మీకు, మాకు, ఇంకోరికీ, ఎవరికైనా జరుగవచ్చు. అయన మీ పార్టీ తరఫున చెలామణీ అవుతున్నాడు. ఇటువంటి దౌర్జన్యకర సంఘటనలలో ఇన్వాల్వ్ అయివున్నాడో, లేదో పరిశీలన చేయండి. మీరూ, మేమూ యింకెవరం చేర్చుకున్నా నష్టపడేది మాత్రం వీడం. మేము కోదండ సంఘ విద్రోహకశక్తులను సపోర్టు చేసిన వారిని శిక్షించాలని ఇందాక కోదండ రెడ్డిగారు అడిగారు. అలాగే అనుకుందాం. ఫ్లాకోర్టు తీర్పు యిచ్చిన తరువాత కూడా వారు కోర్టు ఆర్డర్సును ఇంప్లిమెంట్ చేయలేదు. దానిని మనం సీరియస్‌గా తీసుకోవాలి. ధేవాదాయ శాఖమంత్రి శ్రీ సింహాద్రి సత్యనారాయణగారి దగ్గరకు ఎం.ఎక్స్-ఫై గారు పోయి రిప్రజెంటేషన్ ఇచ్చి 5 నెలలు అయింది. ఎటువంటి చర్య తీసుకోలేదు. తరువాత మొన్న సి.ఎం.కు రిప్రజెంట్ చేశారు. దాని ఫలితమే ఈ డబుల్ మర్డర్. అదీ నేషనల్ హైవేమీద. మరి యిది ఆంధ్రోళన కలిగించే సంఘటన కాదా? కనుక లా అండ్ ఆర్డరును కాపాడాలని అడిగాము. దానికి యింకేదో సంఘటన గూర్చి చెప్పారు. మనగుండ్లపల్లి ప్రక్కన జరిగిన హత్యలగూర్చి చెప్పాము. అది ఈనాడు 304లో వచ్చిందికనుక. మాకు వ్యక్తుల ఫీద, పార్టీలపైనా ఏమీలేదు. ఎవరిపైన ఆదేశాలు వున్నాయో వారి వరకు పరిమితం చేయండి. ఇందులో ఇన్వాల్వ్ అయిన వారి గూర్చి చెపుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ:- కోదండ రెడ్డిగారు ఉలికిపడుతున్నారు. నేను చెపుతున్నాను. నేమ ఛాలెంజ్ చేస్తున్నాను. ఈరోజు ఈ హత్యకేసులోని ముద్దాయిలుగా వున్నవాళ్ళు లద్దగిరిలో వున్నారు. పోలీసులను పంపమనండి అక్కడ వారు దొరుకుతారు. సత్యాన్ని కప్పత్వం చేయడానికి ప్రయత్నం చేయకండి. కర్నూలు జిల్లాలో ఎవరినైనా అడగండి. ఈకేస్ డోన్‌లో వున్న జడ్-షి-టి-సి. సభ్యుడు ఆర్.ఇ.ధర్వి కుమార్ ఎవరు? అతనిని ముందు అరెస్టు చేయండి. లేదంటే అక్కడ ఉప ఎన్నిక సరిగా జరగదు. పార్లమెంటు ఎన్నికలు సరిగా జరగవు. 1994 అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికలలో 96 బూతులలో పికెంటు కూడా ఎన్నికలు జరిపారు. అది ఎవరు చేశారు? మాట వినే అడ్డం రావడం కాదు. న్యాయాన్యాయాలు విచారించండి. నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదు? లద్దగిరి ఎవరి వూరు? రవి కుమార్‌ని గుండా యాక్ట్ క్రింద అరెస్టు చేయాలి. లేకపోతే

అక్కడ ప్రశాంత పరిస్థితులు ఏర్పడవు. అలాగే ఈరోజు ఉంగరానీగొండ అనేది ఒక కర్నూల్ జిల్లా, డోన్ నియోజక వర్గమునకు సంబంధించింది కాదు. అనంతపురం జిల్లాలో కూడా హంతకులు వున్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:– గౌరవ సభ్యులు రామకృష్ణగారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రిగారి గూర్చి అన్నారు. దానికి సమాధానం చెపుతున్నాను. అయినకు ఈ క్లేసుతో ఏ మాత్రం సంబంధం లేదు. మీరు రాములు అన్నారు మీరు ఏవిషయమ్మైనా ప్రభుత్వానికి చెప్పండి. వర్యలు చేపట్టమనండి. అంతేగానీ చట్టపరంగా కాంగ్రెసుకు ఏవిధమ్మైన సంబంధంలేదు. *** గారి పేరును రికార్డులనుంచి తొలగించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అట్లాగే.

శ్రీ కె. రామకృష్ణ:– ఈ హత్యలకు సంబంధించి భూములు ఏవైతే వున్నాయో అవి పూజారులకు సంబంధించినవి. వారు పేదవారు. వాళ్ళ నుండి భూమిని గత కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో లాక్కోవడం జరిగింది. అతరువాత హైకోర్టు తీర్పు వచ్చింది అది వచ్చినా కోర్టు తీర్పును అమలు పేసి వారికి భూములు యివ్వలేదు. ఇప్పుడు అక్కడ హత్యారాజకీయాలు పేయడం ద్వారా ఒకరకంగా ప్రజలను భయభ్రాంతులను పేయడం అన్నది రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పేయడం మాత్రమే. కర్నూలు జిల్లాలో ఈ విధంగా హత్యలు జరగడం యిదే మొదటిదీ, వివరిదీకాదు. డోన్ నియోజకవర్గంలో కప్పట్రాల, గుండ్లగూడ, డికొలకొండ, లక్కసాగరం, చెరుకులపాడు వంటి గ్రామాలు చాలా వున్నాయి. మీరు కూడా ఆ జిల్లాకు సంబంధించిన వారే కనుక ఆ విషయం మీకూ తెలుసు అక్కడ ఎన్నోహత్యలు జరిగాయి. ఈ రెండు హత్యలకు మాత్రమే పరిమితమ్మైన సమస్య కాదు ఇది. ప్రజల ప్రాణాలకు, శాంతి భద్రతలకు సంబంధించిన సమస్య. ఈ 11.10 ఉ. ఆర్. వి. రవికుమార్‌ను గుండా యాక్టు క్రింద అరెస్టు పేసి లోపల పెట్టాలని నేను మనవిపేస్తున్నాను. ఇప్పటికైన సరే వారి భూములు వారి దగ్గర కుటుంబానికి ఇవ్వాలని వారికి నష్టపరిహారం కూడా చెల్లించాలని కూడా నేను మనవిపేస్తున్నాను. మీరు వెంటనే చర్యలు తీసుకోకపోతే ముగ్గురి ప్రాణాలు హిట్ లిస్టులో ఉన్నాయి. కాగ్ మండలం పార్టీ, సెక్రటరీ ఎల్లయ్య, రామకృష్ణ, రామచంద్రారెడ్డి ఈ ముగ్గురినీ రాబోయే ఎన్నికలలోగా చంపడానికి వారు కుట్ర పన్నుతున్నారు తప్పకుండా ముగ్గురిని హత్య చేస్తారు. ఆర్. వి. రవికుమార్‌ను గుండా యాక్టు క్రింద అరెస్టు చేసి లోపల పెట్టాలని ఈ ముగ్గురి ప్రాణాలు కాపాడుకోవాలి. కనీసం 100 బూతులలో రిగ్గింగ్ పేయడానికి పథకం సిద్ధం పేశారని మనవి పేస్తున్నాను.

*** Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకురాబడిన విషయములు:
(1) కర్నూలు జిల్లా, దోణాచలం మండలం, ఓబులాపురం గ్రామంలో మార్చి 14వ తేదిన జరిగిన ఐంట హత్యలను గూర్చి.

హోం శాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- 2-3-1996 తేదీన ఉదయం 10.30 గంటల సమయంలో ఓబులాపురం గ్రామానికి చెందిన నిందితుడు గొల్లపెద్దన్న, మరో పదకొండుమంది వ్యక్తులు చట్ట విరుద్ధంగా సమావేశమై, వేటకొడవళ్లు, బాకులు, నాటుబాంబులు ధరించి, ఫిర్యాదుదారు, బోయగిడ్డయ్య నంబి జయరాముడు, నంబి రామకృష్ణులు ధోన్ వెళ్లటానికి బస్సుగురించి ఓబులాపురం మెట్టవద్ద ఎదురు చూస్తుండగా వారిపై దాడి చేశారు. ఫలితంగా, ఫిర్యాదుదారు, బోయ గిడ్డయ్యకు బాంబు దాడిలో రక్తపుగాయాలు తగిలాయి. మిగిలిన ఇద్దరు అంటే, నంబి జయరాముడు, రామకృష్ణ ఆ ప్రదేశం నుండి పారిపోయారు. కాని నిందితులు వారి ఇద్దరిని వెంటాడి, మారణాయుధాలతో దాడిచేసి గాయ పరచారు. ఫలితంగా ఆ ఇద్దరూ అక్కడి కక్కడే మరణించారు. ఓబులాపురంలో శ్రీ జెర్రికొండ నరసింహస్వామి దేవాలయ భూముల పంటను అనుభవించటానికి సంబంధించి, నిందితుడు, మృతులకు మధ్యగల వైషమ్యాలే, ఈ దాడిచేయటానికి కారణం. 1995 నుండి డోన్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో సదరు భూములకు సంబంధించిన సివిలు పెండింగులోవుంది.

ఈ సంఘటన జరిగినప్పటి నుండి ఈ కేసులోని నిందితులందరూ పరారీలో వున్నారు. నిందితులను అరెస్టుచేయటానికి వెల్దుర్తి ఎస్.ఐ.ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. సివిలు పోలీసుకు చెందిన ఒక హెడ్‌క్వానిస్టేబులు ఒక పోలీసు కానిస్టేబులు, సాయుధ రిజర్వు పోలీసుకు చెందిన ఒక హెడ్ కానిస్టేబులు, నలుగురు పోలీసు కానిస్టేబుళ్లతో కూడిన సాయుధ పికెటును శాంతిభద్రతల నిర్వహణ నిమిత్తం ఆ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో పరిస్థితి ప్రస్తుతం అదుపులో వుంది. ధోన్‌లోని పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు పర్యవేక్షణ క్రింద ధోన్‌లోని పోలీసు ఇన్‌స్పెక్టరు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో వుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- హోం మంత్రిగారి రిప్లయి విన్న తరువాత మరింత నిరుత్సాహం కల్గింది. వెల్దుర్తి ఎస్.ఐ. 15 రోజులు ఆపారు. They failed in their duty. మీ ద్వారా వారి నోటీసుకు తేసుకొచ్చాము. ఎక్కువ్జును అరెస్టు చేయడానికి ఏమీ ఆలోచిస్తున్నారు? ఎన్ని రోజులో అరెస్టు చేస్తారో ఏమన్నా చెప్పారండీ? సివిల్ డిస్‌ప్యూట్ విషయంలో హ్వాకోర్టు కంటే మేజిస్ట్రేట్ కోర్టు పెద్దదండి. హ్వాకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత, ఎండోమెంటు డిపార్టుమెంటు లా అండ్ ఆర్డర్ డిపార్టుమెంటు వారు కోల్యూడ్ అయిన తరువాత వారి మర్డర్లు జరిగాయి. హ్వాపర్ టెమ్ములో చర్యలు తీసుకొంటే కనీసం ముఖ్యమంత్రిగారికి రిప్రజంటేషన్ ఇచ్చిన తరువాత అయినా చర్యలు

తీసుకొంటే మర్డర్లు జరిగేవి కావు. మీ నిర్లిప్త భావం వల్ల మర్డర్లు జరిగాయి. ఇప్పటిక్కూడా డిస్ప్యూట్ ఉంది అంటున్నారు. ఎవరి డిస్ప్యూట్ అండ? But 78 years of long period. మీ అధికారులను పంపించండి వాళ్లు వ్యవసాయం చేసినట్లు ఋజువు చేస్తాము. హైకోర్టు తీర్పు ఉంది పరిశీలన చేయండి. ఎందుకంటే మధ్యవెళ్ళే సెంటుమెంటు వదవడం. సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉంది. హైకోర్టు ఆర్డరును ఇంప్లిమెంట్లు చేయండి. ఎక్యూజ్డును ఎప్పటి లోపల అరెస్టు చేస్తారు? మీ నిర్లిప్తా భావం వల్ల 15 రోజులు ఎన్‌లార్జ్ అయి ఉన్నారు. వారు కూడా రిక్వెస్టు చేశారు. Let that particular person who is behind this gang be booked under TADA.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్ష, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా సివిల్ డిస్ప్యూటికి దీనికి సంబంధంలేదు. ఒక టీము ఏర్పాటు చేశాము. వాళ్లను ఖచ్చితంగా అరెస్టు చేస్తాము. తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము అందులో ఏమీ సందేహంలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్ష, వారికి నష్టపరిహారం ఇవ్వాలి.

శ్రీ షేక్. అప్పయ్యదొర (పెక్కలి):- అధ్యక్ష, త్వరలో చేస్తాము అతిత్వరలో చేస్తామని మంత్రిగారు చెప్పారు. త్వరగా అంటే 25 సంవత్సరాలు, అతిత్వరగా అంటే 50 సంవత్సరాలు అని రాజకీయ పరిభాషలో ఉందా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్ష, చనిపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వమని మేము కూడా కోరినాము. ఓబులాపురం హత్య సివిల్ డిస్ప్యూట్ అని మనం ఉరుకోవద్దు. దానికి రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధం ఉన్నది. కాని అసలు ఎవరు హక్కుదారులో కలెక్టరు నిర్ణయం చేయవలసిన అవసరం ఉంది. లేకపోతే ముందు ముందు తగాదాలు వస్తాయి. మార్చి 10వ తేదీనాడు కుంటి రాములు అనే ఆవిటి వాడ్ని, అలిపిరా అనే ఇంకొక వ్యక్తిని వాండ్రి క్వెర్వాడి గ్రామం గోనెకల్లు మండలంలో కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గంలో హత్య చేయడం జరిగింది. ఈ క్షేసులో ఇంతవరకు నిందుతులను అరెస్టు చేయలేదు. చట్ట ప్రకారం చర్య తీసుకోవాలి. వాళ్లకి కూడా ఆర్థిక సహాయంచేయాలి. మీరు నిర్లక్ష్యం చేయవద్దు తగాదాలు పెరిగి పెరిగి పెద్దవి అవుతాయి. ఈ విషయంలో చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వన్ని కోరుతున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకురాబడిన విషయములు:

(1) కర్నూలు జిల్లా, ద్రోణాచలం మండలం, ఓబులాపురం గ్రామంలో మార్చి 14 తేదిన జరిగిన జంట హత్యలను గూర్చి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, కాంపన్‌సేషన్ విషయంలో ఆలోచిస్తాము. 1994లో, పాజ్యం ఎన్నికలప్పుడు రవికుమార్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడు, ఇప్పుడు ఏపార్టీలో ఉన్నాడో తెలియదు. అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిగారి తరుపున ఎంతోమంది ఏజెంట్సును కిడ్నాప్ చేశారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, హోంమంత్రిగా . ఉండి ఆ విధంగా మాట్లాడడం సబబు కాదు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆ విధంగా మాట్లాడారు. బాధ్యతగల హోంమంత్రిగా ఆ విధంగా వ్యాఖ్యానించడం మంచిది కాదు. మాధవరెడ్డిగారు హోంమంత్రి, అన్నే మాట మరచిపోతున్నారు ఇక్కడ తప్పించుకోవడం, ఒకరిపైన నేరాలు మోపడం, ఒకరినీ కించపరచడం మంచిది కాదు. మీ నల్గొండ జిల్లాలో దారుణంగా ఇళ్ల మీద దాడులు జరిగాయి దాని మీద చర్యలు తీసుకోలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, రామకృష్ణగారు అడిగారు చెప్పాను. 1994లో రవికూమార్ మీద కంప్లైంట్సు కూడా ఉన్నాయి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, వారిని హుందాగా ఉండమనండి. ప్రభుత్వంలో ఉన్నారు, రవికూమార్ షీద చర్య తీసుకోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, తప్పకుండా తీసుకొంటాము. ఎవరిన్నైనా క్షమించేదిలేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మేము అటువంటి వాళ్లను దరిదాపుల్లోకి రానీయం.

11.20 ఉ- శ్రీ కె. రామకృష్ణ:- మాకు అవన్నీ అక్కరలేదు, రెండు విషయాలు మాత్రమే. ఇప్పుడు ఇద్దరు చచ్చారు, ఇంతకుముందు అనేకమంది చచ్చారు. చచ్చిన వారిని ఇంక ఎవరూ కాపాడలేరు. ప్రస్తుతం కనీసం ముగ్గురిని చంపడానికి వారు ప్లాన్ వేశారు. యెల్లయ్య, రామకృష్ణ, రామచంద్రారెడ్డి-వీరిని ముగ్గురిని కాపాడతారా, లేదా? ఈనాడు నేను ఛాలెంజ్ చేసి చెపుతున్నాను. లద్దగిరిలో ఉన్నారు వంతకులు, మీరు దమ్ముంటే అరెస్ట్ చేయండి. మీరు అది విడిచిపెట్టి, ఏదో చెపుతున్నారు ఏమిటి? ప్రతిసారి వారికే ఇస్తారు మెన్ మేము చస్తే, చచ్చిన వారి బాధ చెప్పుకోకుండా అడ్డం వచ్చిన వారికి ఇస్తారా? ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని లద్దగిరికి పోలీసులను పంపి వంతకులను

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకురాబడిన విషయములు:
(1) కర్నూలు జిల్లా, దోణాచలం మండలం, ఓబులాపురం గ్రామంలో మార్చి 14 తేదీన జరిగిన ఇంటి హత్యలను గూర్చి.

21 మార్చి, 199

అరెస్ట్ చేయండి. అదే విధంగా ఎవరినీ అయితే వారు చంపాలని అనుకుటున్నారో వారికి రక్షణ ఇవ్వండి. తరువాత, రవికుమార్ రికార్డు తీయండి. మీ పోలీసు వారికి తెలుసు – గత నాలుగైదు సంవత్సరాల్నుగా వాడు ఏమిచేసిందీ. కత్తి కల్ను తాపారు, ఇద్దరినీ చంపారు. ఆ కేసులో ఏమీ చేశారు? అదే విధంగా బేలట్ బాక్సులు ఎత్తుకు పోయారు, అనేక ఊళ్ళలో దాడులు చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు పైన దాడులు చేసి అరు మందినీ దాడులకు గురిచేస్తే వారిలో ఇద్దరిని కర్నూలు హాస్పిటల్‌కి తరలించి తక్షణ సహాయం ఇవ్వడం వల్ల వారు ప్రాణాపాయం నుంచి కాపాడబడ్డారు. కాబట్టి ఆ రికార్డు తీయండి. తీసి వాడిని గుండా యాక్ట్ క్రింద అరెస్ట్ చేస్తేనే అక్కడ ఎలక్షన్ జరుగుతుంది తప్ప లేకపోతే ప్రశాంతముగా ఎన్నిక జరగదు. నేను పదే పదే మనవి చేస్తున్నాను. ప్రభుత్వ రికార్డు పరిశీలించి చేయండి. మేము ఏదో ఊసుపోక చెప్పడం లేదు. పది మంది ఉన్నారు. అందరి మీద చెప్పడం లేదు. రవికుమార్‌మీద మాత్రమే చెపుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఇప్పుడే గౌరవసభ్యులు రామకృష్ణగారు సిందితులు లద్దగిరిలో ఉన్నారని చెప్పారు. ఇప్పుడే నేను ఇమ్మీడియెట్‌గా అక్కడికి టీమ్‌ను పంపిస్తాను. తప్పకుండా అక్కడ ఉన్నట్టయితే వెంటనే తగు చర్య తీసుకొని అరెస్ట్ చేయిస్తాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఇవి అవాస్తవమైన మాటలు. సిందితులను మా ఇళ్ళలో పెట్టుకొన్నే నెలరోజులు కాలేదు...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీరు భయపడుతున్నారని మమ్మల్ని అంటున్నారు. ముఖ్యమంత్రి కాని, మాజీ ముఖ్యమంత్రికి కాని, ఇంకా ఎవరికీ కాని భయపడేది లేదు. ఇప్పుడే పంపిస్తాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. కోదండరెడ్డి:– సూర్యప్రకాశరెడ్డి అని ఈ మాట మాట్లాడితే ఎట్లాగ? సరే ప్రజలే చూస్తున్నారు..

(ఇంటరప్షన్)

శ్రీ డి. నాగేందర్:– హోం మినిస్టర్‌గారు అక్కడ అడుగుతూ ఉన్నారు ప్రక్క వారిని. వాళ్ని ఇయ్యి పంపిస్తాము అంటున్నారు. వారు లద్దగిరిలో ఉన్నారు అంటున్నారు. ఇది వ్యక్తిగతముగా చెపుతున్నారు. నిజముగా వారికి దమ్ముంటే చెప్పమనండి..

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నాగెందర్‌గారు, శాసన సభ్యులు మాట్లాడితే వారి అడ్రస్ చెపుతూ ఉంటే ఎక్కడ ఉన్నారో అడ్రస్ కూడా ఇవ్వండి ఏమీ భయం లేదని చెపుతున్నాను...

(ఇంటరప్షన్స్)

సరిగానే ఉంది. మీరు అడిగిన దాని కంటె ఎక్కువ సమాధానం ఇచ్చాను. తమరు మొదటిసారి శాసన సభ్యులు. ఇంకా చాలా ట్రెమ్ ఉంది. ఇప్పుడు మొదటి సంవత్సరం అవుతోంది ఇంకా అనుభం రావాలి. మీరు అడిగిన దాని కంటె ఎక్కువే సమాధానం ఇచ్చాను.

(2) వ్యవసాయదారులకు విత్తనాలను సరఫరాచేయుట గూర్చి.

శ్రీ ఎం. కోదండరెడ్డి.– అధ్యక్షా, 304వ నిబంధన క్రింద ఈరోజు రైతులకు సరఫరా చేసే విత్తనాల గురించి చర్చకు మీరు అనుమతించారు, చాలా సంతోషం. గతములో కూడా క్వశ్చన్ అవర్‌లో కాని, జీరో అవర్‌లో కాని చాలా సందర్భాలలో రైతులకు సప్లయి చేసే స్పూరియస్ విత్తనాలు, డూప్లికేట్ విత్తనాల గురించి, అంతేకాకుండా దీని వల్ల రైతులు పెద్ద మొత్తములో నష్టపోతున్నారని చాలా బాధాకరంగా, ఆందోళనగా ఈ హౌస్‌లో ఈ సమస్యను ప్రస్తావనకు చాలా సందర్భాలలో తీసుకురావడం జరిగింది. అయినా కూడా ఈరోజు మనము చూస్తే వాస్తవానికి రైతు చాలా ఇబ్బందులలో ఉన్నాడు. తగిన గిట్టుబాటు ధర లేక – మీకు తెలియనిది కాదు, మీరు కర్నూలు జిల్లా రాయలసీమ నుంచి వచ్చిన వారు – రైతు సమస్యలు మీకు తెలియంది కాదు. విత్తనాల విషయంలోనే కాకుండా గిట్టుబాటు ధర లేక, పోయినా నమ్మకంతో ముందు పంట వేసుకొని తరువాత వివరకు వచ్చేటప్పటికి సరయిన ధరలేక చాలా ఇబ్బందుల్లు పడిన సందర్భాలు ఉన్నాయి. కేంద్రాన్ని అర్థించిన సందర్భాలు ఉన్నాయి. ఈ విత్తనాల సప్లయి విషయములో చాలా అవకతవకలు జరుగుతూ ఉన్నాయి నేను మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రిగారితో మనవి చేస్తున్నాను. వ్యవసాయ శాఖ మంత్రిగారు కొన్ని వివరాలు మా ముందు పెట్టడం జరిగింది. విత్తనాలే కాదు, వివరకు క్రిమిసంహారక మందులు కూడా స్పూరియస్ మందులు అమ్మడం వల్ల మొన్ననే, నాకు తెలిసినంతవరకు, గుంటూరు జిల్లాలో ఒక రైతు పురుగుల మందు, విషం తీసుకొని చనిపోవడం జరిగింది. గతములో కూడా ఈ

రాష్ట్రములోని గుంటూరు జిల్లాలో ప్రత్యేకంగా రైతులు ఇబ్బంది పడితే తగిన విధంగా ప్రభుత్వం ఆదుకోలేని పరిస్థితులలో చాలా కుటుంబాలు నాశనం అయిపోయాయి. చివరకు మంగళసూత్రాలు కూడా క్రుదవపెట్టుకొని, కుటుంబాలు అప్పులపాలయి నాశనం అయిపోయాయి. ఇట్లాంటి పరిస్థితులలో అందోళనకరమైన విషయం ఏమిటంటే, మీకు తెలుసు, గత సంవత్సరం ప్రైవేటు ఎవరైతే పండించారో ఆ రైతులకు కొంత లాభాలు వచ్చాయి. ఈ సంవత్సరం కూడా లాభాలు వస్తాయనే నమ్మకముతో, విశ్వాసంతో పోయిన సంవత్సరం కంటె ఈసారి కాస్త ఎక్కువ పంటలు వేసుకొన్నారు. కాని ప్రైవేటు విత్తనాల సరఫరా విషయములో పెద్ద స్కాండల్స్, గోల్‌మాల్స్ జరుగుతూ ఉన్నాయి. ఆ వివరాలు అన్నిటిలోకి సమయం లేదు కాబట్టి నేను పోవడం లేదు. మమ్మకు ఒక ఎగ్జాంపుల్ ఇవ్వదలచుకొన్నాను. ప్రైవేటు విత్తనాలు స్టోర్ చేయడానికి కామన్ గోడౌన్స్ ఉన్నాయి ఆంధ్రప్రదేశ్‌లో. అందులో ముఖ్యంగా కర్నూలు జిల్లాలో ఒకటి, మహబూబ్‌నగర్‌లోని గద్వాల్‌లో ఒకటి, రెండు గోడౌన్స్ ఉన్నాయి. చాలా సంవత్సరాల నుంచి కొంతమంది ఉన్నతాధికారుల సహాయసహకారాలతో కర్నూలు జిల్లాలో ఉన్న గోడౌన్‌లో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగుతూ ఉంది. ఆ గోల్‌మాల్ విషయములో ఎన్నో సార్లు ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయినా ఈ నాటివరకు ఎవరి మీద కూడా తగిన చర్య తీసుకోలేదు. ఎంత ఘోరమైన విషయం అంటే కర్నూలు జిల్లాలో ఆ గోడౌనికి సంబంధించి ప్రభాకర రావు అనే అటెండర్ ఉన్నతాధికారులతో కుమ్మక్కయి రు. 17 లక్షలు ఈ స్పూరియస్ విత్తనాలు ద్వారా వచ్చిన డబ్బును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో డిపాజిట్ చెసుకొన్నాడు జూన్ నుంచి ఆగష్టు వరకు. మీరు ఇప్పటికి కూడా ఎంక్వయిరీ చేస్తే తెలుస్తుంది. ఒక అటెండర్ రు. 17 లక్షలు ఏకమొత్తంగా ఒక బ్యాంకులో డిపాజిట్ చేసుకోడానికి అస్కారం ఉంటుందా? దీని వల్ల ఏమి అర్థం అవుతోంది అంటే చాలా ఏళ్ల నుంచి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో కుమ్మక్కయి ఈ రకంగా కోట్ల రూపాయలు ప్రభుత్వం నష్టపోవడమే కాకుండా రైతులకు స్పూరియస్ విత్తనాలు సప్లయి కావడమే కాకుండా ఇందులో పెద్ద ఎత్తున ధనం ఈ రకంగా కన్సరన్డ్ డిపార్ట్‌మెంట్‌కు ధారాదత్తం

11.30 ఉ.

అవుతూఉంది. గతంలో కంప్లయింట్లు యివ్వడం కూడా జరిగింది. జూలై 1995లో డైరెక్టర్ అగ్రికల్చర్‌కు శాంపిల్స్‌తో సహా యిచ్చి కంప్లయింటు యిస్తే యిప్పటివరకూ దాని మీద సమగ్ర విచారణ జరపకపోగా, పెద్దఎత్తున గోల్‌మాల్ జరుగుతున్న విషయాన్ని పట్టించుకోలేదు. నేను మనవి చేసేది ఈ విత్తనాల విషయంలో నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకోవాలని, సమగ్రమైన విచారణ జరిపించాలనీ, రూ. 17 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేశాడా లేదా అన్నది విచారణ చేస్తే తెలుస్తుంది. ఎంతమంది భాగస్తులు, ఉన్నతాధికారులు యిందులో వున్నారో బట్టబయలవుతుంది. రైతు బాధపడుతున్నాడు. పంట పెట్టేనాటికి ఒక పరిస్థితి, చేతికొచ్చేనాటికి ఒక పరిస్థితి. రాష్ట్రంలో మరొకపక్క కరెంటు యిబ్బంది. నీటి యిబ్బంది. పెట్టుబడులు లేక యింకో

(2) వ్యవసాయదారులకు విత్తనాలను సరఫరాచేయుట గూర్చి.

యిబ్బంది. ఇప్పుడు కల్తీ విత్తనాలు. ఈ విధంగా రకరకాల యిబ్బందులున్నాయి రైతుకు. కుమిలిపోతున్నాడు. చనిపోతున్నారు కొందరు. దీనిమీద తొందరగా విచారణ జరిపి నేరస్థులపై తీసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాను. డిపార్ట్‌మెంటులో వున్న వాళ్ళు తెలివిగా మంత్రులను పట్టుకుని అక్కడ నుంచి షిఫ్ట్ కాకుండా చాలా ఏళ్ళుగా వుంటున్నారు. కీలకమైన పదవులలో, గోడౌన్సులో వుంటున్నారు. వీరిపైన తీవ్రమైన చర్య తీసుకోవాలి. ఫ్లైయింగ్ స్క్వాడ్ కమిటీ అడగటం లేదు. దీని రిజల్ట్ బయటకు రావాలి. త్వరగా రావాలి. ఎన్నికలకు పోతున్నాం. గతంలో డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ పెట్టినప్పటికీ ఫలితం రాలేదు. మీకే వదలిపెడుతున్నాము. రైతుల యెడల ప్రేమ, అభిమానం వున్నాయి కనుక తగిన విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించండి. బాధ్యులైన నేరస్థులను శిక్షించండి. రైతులను కాపాడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, 304లో నా పేరు లేకపోయినా, మినిస్టరుగారి దృష్టికి తేవాలనే ఉద్దేశంతో చెబుతున్నాను. కోనసీమ ప్రాంతంలో ఒకటి రెండు పంటలకు యిటువంటి విత్తనాలు నాసిరకమైనవి రావటం వల్ల రైతులు చాలా యిబ్బంది పడుతున్నారు. తగిన నిర్ణయం తీసుకోమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారిని, జిల్లాపరిషత్ ఛైర్మనుగారిని కోరాం. ఎరువులు దారుణమైన పరిస్థితిలో వున్నాయి. రైతులు పురుగులను చంపలేని స్థితిలో వున్నారు. అన్నీ కల్తీ అయిపోయాయి. ప్రైవేటు డీలర్సుకు యివ్వడం వల్ల విత్తనాలు ఈ విధంగా వున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. డి.సి.ఎం.ఎస్.ల ద్వారా రైతులకు విత్తనాలు సప్లయి చేస్తే వీలుగా వుంటుంది. ప్రైవేటు కాంట్రాక్టర్లు మస్తు. వారు విత్తనాలు సరఫరా చేస్తే రైతులకు మంచివి దొరకడం లేదు. తూర్పుగోదావరి జిల్లాలో ఉడ్డులు కూడా ఆలస్యం కావడం వల్ల, కల్తీ మందుల వల్ల పంటలు చేతికి రావడం కష్టమయ్యే పరిస్థితి వుంది. మంత్రిగారిని కోరేదేమంటే సీడ్ కార్పొరేషను ద్వారా విత్తనాలు సరఫరా చేయించాలని.

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:-) కోదండరెడ్డిగారు చెప్పినట్లు, అధ్యక్షా, రైతులకు కొంత స్పూరియస్ సీడ్ అందుతోంది. ఇంతకంటే మంచి సీడ్ అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాజేంద్రనగర్, తాడేపల్లిగూడెంలలో సీడ్ టెస్టింగ్ లేబరేటరీలను పెట్టి ప్రతి సంవత్సరం యిలాంటి స్పూరియస్ సీడ్స్‌ను టెస్ట్ చేసి, బాధ్యులైనవారిపై చర్య తీసుకోవడం జరుగుతోంది. ఈ విషయమై గత అసెంబ్లీలో కూడా కోదండరెడ్డిగారు, మరో మిత్రుడు ప్రశ్న అడగటం సమాధానం చెప్పడం జరిగింది. ఈనాడు ప్రభుత్వం రైతును అన్నిరకాలుగా ఆదుకోవాలని, సరైన సీడ్ అందించాలని చిత్తశుద్ధితో చర్యలు తీసుకొంటోంది. గుంటూరు జిల్లాలో ప్రతిక్రి సరైన గిట్టుబాటు ధర లభించక రైతు చనిపోయాడు కానీ స్పూరియస్ సీడ్ వల్ల మాత్రం కాదు. ప్రతిక్రి గిట్టుబాటు ధర యివ్వాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వం పైన వుంది. అలాగే సి.సి. కార్పొరేషన్ ప్రతిరైతును ఆదుకోవాలి. ఇలాంటి సందర్భాలలో రైతు చనిపోతున్నాడు.

రైతుకు మంచి విత్తనాలు అందించడానికి బాధ్యత తీసుకుంటాము. ప్రతికి గిట్టుబాటు ధర సి.సి. కార్పొరేషను ద్వారా అందించడానికి కోదండరెడ్డిగారు ప్రయత్నం చేయాలి. సూరియస్ సీడ్ విషయమై 1994-95లో 7 కంపెనీలకు వార్నింగ్ యివ్వడం జరిగింది. 1996లో 11 కంపెనీలకు వార్నింగ్ యివ్వడం జరిగింది. అలాగే స్టాప్ షేల్ ఆర్డర్స్ 1994-95లో 166 కంపెనీలకు యిష్యూ చేశాం. అలాగే 1995-96లో 138 కంపెనీలకు యిచ్చాం. ప్రాసిక్యూషన్ 1994-95లో 7 కంపెనీలకు, 1995-96లో 17 కంపెనీలకు వుండగా కోర్టు 3 కేసులలో తగిన చర్య తీసుకోవడం జరిగింది. ఈరోజు కోర్టులో పెండింగు వున్న కేసులు 1994-95లో 4, 1995-96లో 14. కొన్ని కంపెనీలకు ప్రభుత్వం లైసెన్సులు క్యాన్సిల్ చేయడం జరిగింది. ఇట్లాంటివి 1994-95లో 12, 1995-96లో 38 వున్నాయి. ఒక కంపెనీని పూర్తిగా మూసివేయించాము. నంద్యాలలో ప్రభాకర్ అనే అటెండరు ప్రతిత్విత్తనాలు రూ. 17 లక్షల విలువైనవి అమ్మినట్లు ఎంక్వయిరీలో వుంది. ఎవరు మద్దతు యిచ్చినా ఎంక్వయిరీలో తేలితే అతనిపై కఠినచర్య తీసుకోవడం జరుగుతుంది. క్వాలిటీ కంట్రోల్ ద్వారా సూరియస్ సీడ్స్, పెన్నసీడ్సును కంట్రోల్ చేస్తాం. తగిన చర్యలు తీసుకుని రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 11.40 వుంది. ఇప్పటి నుంచి మనకు ఎంత సీడ్ కావాలి, ఎంత సీడ్ సప్లయ్ చేయాలి అన్న ఆలోచనలో ఉండి దానికి తగు విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కోదండ రెడ్డిగారికి మనవి చేస్తున్నాను. ఉ.

శ్రీ ఎం కోదండ రెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారికి స్పెసిఫిక్‌గా మనవి చేస్తున్నాను. నా ఎలిగేషన్ ఏమంటే ప్రైవేట్ వారు కాదు. ప్రభుత్వ ఏజెన్సీవే కామన్ గోడౌన్స్ క్రింద కర్నూలు, గద్వాల్‌లో నిర్వహిస్తున్నది. కర్నూలు గోడౌన్‌లో జూలై 1995న శాంపుల్స్ తీయడం జరిగింది. ఆ శాంపుల్స్ టెస్ట్ చేస్తే అవి బోగస్ అని ఎంక్వయిరిలో తేలింది. ఆ ఎంక్వయిరీ మీ డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీనే అయింది. 5 మంది ఆఫీసర్లు ఇన్వాల్వ్ అయి ఉన్నారు. అటెండర్‌తో బాటు వారున్నారని నిర్ధారణ అయింది. ఇవన్ని జరిగిన తరువాత జూలై 1995 నుంచి ఈరోజు వరకు డిపార్ట్‌మెంటు కాని, ప్రభుత్వం కాని ఏమీ చర్య తీసుకోలేదు. నిర్ధారణ జరిగిన తరువాత ఇంత ఆలస్యం జరిగింది. 5 మంది ఆఫీసర్లు, అటెండర్ ఇందులో ఇన్వాల్వ్ అయి ఉన్నారు. టెస్ట్ చేసి నిర్ధారణ చేసిన తరువాత యాక్షన్ తీసుకోకపోతే, ప్రభుత్వమే నిర్వహిస్తున్న ఏజెన్సీ పైన చర్యతీసుకోకపోతే ప్రైవేటు వారి పైన ఏ విధంగా చర్య తీసుకుంటారో మాకు అనుమానంగా ఉంది. దీని విషయంలో ఏం చేస్తారు? జులై 1995లో జరిగిన తరువాత మీ డిపార్ట్‌మెంటు ఎంక్వయిరీ చేసి వివరాలు తెప్పించుకుని షేల్స్ చెప్పింది. శాంపుల్స్ సీజ్ చేశారు. బోగస్ అని తేలింది. మీరు ఇప్పుడు ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- కర్నూలు గోడౌన్‌లో సూరియస్ సీడ్ విషయంలో గోల్‌మాల్ జరిగిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చింది. ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకోవడానికి సిద్ధంగా ఉందని కోదండ రెడ్డిగారికి మనవి చేస్తున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకురాబడిన విషయములు:
(3) అదిలాబాద్ జిల్లాలోని 14 సరిహద్దు గ్రామాలను మహారాష్ట్ర ప్రభుత్వము బలవంతంగా స్వాధీనం చేసుకొనుటను గూర్చి.

Mr.Dy. Speaker:- The matter under rule 304 on 'Entrusting the printing of Intermediate Text Books to Telugu Academy' is postponed.

(3) అదిలాబాద్ జిల్లాలోని 14 సరిహద్దు గ్రామాలను మహారాష్ట్ర ప్రభుత్వము బలవంతంగా స్వాధీనం చేసుకొనుటను గూర్చి.

శ్రీ పి. పురుషోత్తమ రావు (సిర్పూర్):- అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాలోని 14 గ్రామాలకు ఈ మధ్య కాలంలో మహా రాష్ట్ర ప్రభుత్వం తమవేనంటూ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. చంద్రపూర్ జిల్లా కలక్టరు సంబాందిత సబ్ కలక్టర్, పోలీసు బలగంతో వచ్చి 14 గ్రామాలు అన్ని మావే నంటూ అక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి వీలు లేదంటూ తామే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామంటూ వస్తున్నారు. ఈ గ్రామాలకు ఎప్పుడో 1983లో బౌండరీస్ ఫిక్స్ చేసుకుని లీగల్‌గా ఇవ్వన్ని మా గ్రామాలని మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహారాష్ట్ర నుంచి ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పుడు మహారాష్ట్ర ప్రబుత్వం అవన్ని తమ గ్రామాలంటూ వచ్చి ఆక్రమించుకున్నాయి. అంతే కాకుండా అక్కడి గ్రామస్థులకు రిజర్వ్ ఫారెస్ట్ అయినా కూడా పట్టా సర్టిఫికేట్స్ ఇచ్చారు. మనం మద్యపాన నిషేధం చేశాము. అక్కడకు అవి మా గ్రామాలేనంటూ మద్యాన్ని పంపించి డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతోంది. పరందోళి, కోట, లక్కాపూర్, అనార్‌పల్లి, జనకపూర్, కరంజీవాడ, అంతాపూర్, భోలాపత్తర్, పరశ్వాడ ఆర్.డి. పరశ్వాడ, గౌర, ఖైరి, అరెపల్లి వీటి గురించి 1982 ముందు కూడా ఇదే డిస్‌ప్యూట్ ఉంటే మహారాష్ట్ర ప్రభుత్వం, మన ప్రభుత్వం ఇప్పందం కుదుర్చుకుని బౌండరీస్ ఫిక్స్ చేసుకుని ఈ 14 గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌వి అన్నారు. అప్పటి నుంచి అవి మన అధీనంలో ఉన్నాయి. అక్కడ డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ కూడా జరుగుతున్నాయి. స్కూల్ బిల్డింగ్స్ కట్టించారు. ఇ.ఎ.ఎస్., టి.ఆర్ వె పోగ్రామ్స్ కూడా చేపట్టారు. గ్రామపంచాయతీ ఎలక్షన్స్ కూడా చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలు మనం చేస్తున్నాము. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో మనకు వోట్లు చేశారు. అయినా కూడా ప్రభుత్వంలో దీని మీద సరయిన శ్రద్ధ వహించడం లేదు. నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆ పరిస్థితుల్లో మహారాష్ట్రకు ఎన్నికలు జరిగినప్పుడు అక్కడ వోటు చేశారు. మనకూ వోటు చేశారు. అక్కడ ఒక గ్రామానికి ఇద్దరు సర్పంచులున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్నికలప్పుడు ఒక సర్పంచ్‌ను గెలిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఎన్నికలప్పుడు ఒక సర్పంచ్‌ను గెలిపించారు. సరిహద్దు కాబట్టి, గిరిజన ప్రాంతం కాబట్టి మన అధికారులు అక్కడికి పోవడం లేదు. ప్రభుత్వమూ పోవడం లేదు. ఏ కార్యక్రమాలు ఏమవుతున్నాయో ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎలక్షన్లు వచ్చినప్పుడు మాత్రం 4 వేల వోట్లు మనం ఉపయోగించుకుంటున్నాము. మహారాష్ట్ర

(3) అదిలాబాద్ జిల్లాలోని 14 సరిహద్దు గ్రామాలను మహారాష్ట్ర ప్రభుత్వము బలవంతంగా స్వాధీనం చేసుకొనుటను గూర్చి.

ప్రభుత్వం కూడా ఓట్లు వెయించుకుంటున్నారు. గ్రామ పంచాయతీ ఎలక్షన్లప్పుడు మన వారూ కండక్ట్ చేశారు. మహారాష్ట్ర వారు కండక్ట్ చేశారు. ఇవన్నీ చేస్తున్నా కూడా వారు ఆక్రమించుకోవడం ఈ మధ్యలో జరిగింది. మనం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తున్నాము. వారు మన దగ్గర మద్యపాన నిషేధం ఉన్నా వారు మద్యం తెప్పి ఇస్తున్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి ఇదంతా జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా మాస్తూ ఉంది. జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం ఏమి జరుగుతోంది, ఎందుకు జరుగుతోంది అన్న ఆలోచన చేకుండా కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రజలు అయోమయంలో ఉన్నారు. అక్కడ డిస్ప్యూట్స్ ఉన్నాయి. రెండు వర్గాలున్నాయి. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఉంది. కొంతమంది మహారాష్ట్ర ప్రభుత్వం క్రింద ఉంటామంటున్నారు ఎందుకంటే సారా దొరుకుతుందనీ. 1988 రిజర్వ్ ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం మనం పట్టా సర్టిఫికేట్స్ ఇవ్వడానికి లేదు. చంద్రాపూర్ కలక్టర్, రాజూరా సబ్ కలక్టర్, రాజూరా ఎం.ఎల్.ఏ 3, 4 వేల ఎకరాలకు పట్టా సర్టిఫికేట్లు డిస్ట్రిబ్యూట్ చేస్తామన్నారట. మన వాళ్లు గత 7, 8 సంవత్సరాల నుంచి ఫారెస్టు ఏరియా అని ఇవ్వలేదు. మన గ్రామాలు రిజర్వ్ ఫారెస్టు ఏరియాలో ఉన్నా కూడా 4, 5 వేల ఎకరాలకు వారు పట్టా సర్టిఫికేట్లు ఇచ్చారు. ప్రజలందరూ కూడా పట్టా సర్టిఫికేట్లు తెచ్చుకున్నారని అన్నారు. మనం కట్టే స్కూల్ బిల్డింగ్స్ ఆక్రమించారు. ఇవి ఏ రాష్ట్రానికి చెందిన గ్రామాలని పార్లమెంటులో నిర్ణయం చేయాలి. మేము ఆ ఊరికి పోతే అక్కడ రెండు వర్గాలు ఉన్నాయి. కొంతమంది ఎ.పి.లో, కొంతమంది మహారాష్ట్రలో ఉంటాము అంటున్నారు అక్కడకు ఆ జిల్లా మంత్రి కానీ, రాష్ట్ర మంత్రి కాని, సంబంధించిన మంత్రి కాని ఎవరూ పోరు. మన కలక్టర్ గారు, సబ్ కలక్టర్ చంద్రాపూర్ వద్దకు పోయి అవి మన గ్రామాలని చెప్పారు. 1982 లో డిస్ప్యూట్ ఉండి సాల్వ్ అయిన గ్రామాలను మనం వదిలిపెట్టడానికి తయారుగా ఉన్నామా? మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఎన్ని హంగులున్నా సరిహద్దు ప్రాంతంలో ఏమి జరుగుతున్నదీ తెలియకపోవడం వల్ల అవి షోగొట్టుకుంటామా? తక్షణమే ఆలోచన చేయండి. మహారాష్ట్ర పకడ్‌బందిగా కబ్జా చేస్తుంటే మన ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా? దీనిలో ఏమి కొంటున్నప్పుడు చాలా ఆశ్చర్యపోయే విషయం. మంత్రిగారు చెప్పారు. హైకోర్టుకు పోతాము, ఇంజంక్షన్ ఆర్డర్స్ తెస్తాము అని మన గ్రామాలను వారు ఆక్రమించుకొంటున్న కూడ మనం స్పందించవలసిన అవసరం ఉంది. మేము అడ్వర్టిజ్‌మెంట్ మోషన్ ఇచ్చి అరగంటపైపు స్పీచ్ చేసిన తరువాత ఇప్పుడు మాకు అనుమతి నివ్వడం జరిగింది. 1982 నుంచి అవి మన గ్రామాలుగా ఉన్నా మళ్లీ వాటిని వెంబెక్ట్ చేసుకోవడానికి ఏమైనా ఆలోచన చేస్తున్నాడా? వాళ్లు సుప్రీం కోర్టుకు పోవడం లేదు. హైకోర్టుకు పోవడం లేదు. మన వాళ్లు హైకోర్టుకు పోతాము అంటున్నారు. హైకోర్టుకు వారు పోవడం

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన విషయములు:
(3) అదిలాబాద్ జిల్లాలోని 14 సరిహద్దు గ్రామాలను మహారాష్ట్ర ప్రభుత్వము బలవంతంగా స్వాధీనం చేసుకొనుటను గూర్చి.

చేదు. సేమ్ తీసుకురావడం చేదు. వారు కోర్టుకు పోయినప్పుడు కౌంటర్ పోతే అర్థం ఉంది కాని ఇప్పుడెందుకు? మనకు అడ్మినిస్ట్రేషన్ ఉంది. వాళ్ళు పోలీసును తెచ్చి, పాకిస్తాన్ మన భూ భాగాన్ని దురాక్రమణ చేసినట్లు వారు దురాక్రమణ చేస్తుంటే గ్రామాలు మావి అంటే, పంచాయతీ ఎలక్షన్లు చేసుకుంటామంటే మనం వ్యాకోర్టుకు పోదాము అన్నది కాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇమీడియట్‌గా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడాలి. మీరు ఏ విధంగానయినా చేసి ఆ 14 గ్రామాలను మన ఆంధ్రప్రదేశ గ్రామాలుగా చేయండి. వాటి సర్వహక్కులు మనవి అని నిర్ధారణ చేయండి. జిల్లా దృష్టిలోను, రాష్ట్రం దృష్టిలోనూ ప్రభుత్వం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఉంది అనే నమ్మకం ప్రజలకు ఏర్పడుతుంది. అధ్యక్షా, ఈ గ్రామాలు మనవి అనే విషయం మంత్రిగారు గట్టిగా చెప్పాలని కోరుతున్నాను. ఈ 14 గ్రామాలు మనవి. ఈ గ్రామాలలో 11.50 ఎటువంటి పరిస్థితుల్లో కూడా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంబర్ కాషేయము అని, వారిని ఎంక్రోచ్ చేసుకోనేయము అని మంత్రిగారు స్టేట్‌మెంట్ యిస్తేనే ఆ ప్రజలకు మేలు చేకూరుతుంది. ఇంకో విధంగా వెళ్తే కార్యక్రమాలకు పోతాము అంటే అక్కడి ప్రజలు సంతృప్తిచెందరు.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్):- అధ్యక్షా, ఇది అత్యంత ప్రధానమైనటువంటి సమస్య. ఇది ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలకు సంబంధించిన సమస్య. ఇది అదిలాబాదు జిల్లాలో అతి ప్రధానమైన సమస్యగా మారిపోయింది. ఇందాక మాట్లాడిన గౌరవసభ్యులు చెప్పినట్లుగా మా జిల్లాలో ఈ 14 గ్రామాలకు సంబంధించిన సమస్య జిల్లాప్రజలందరూ ఎంతో ఆసక్తిగా చూసే సమస్యగా మారిపోయింది. తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేది ఏమంటే, 1956లో రాష్ట్రాల పునర్వీకీకరణ ఏర్పడిన సందర్భంలో కొన్ని మార్పులు జరిగాయి. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినంతవరకు, నైజాం ప్రభుత్వ పరిపాలనలో, 1952కు పూర్వం 'రాజూరా' కూడా ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా వుండేది. దానికి సంబంధించిన అవశేషాలు, విశేషాలు అనేకం అక్కడ యింకా మిగిలే వున్నాయి. రాజూరాలోను, పరిసర ప్రాంతాలలోను కట్టబడిన అనేక ప్రభుత్వ గెస్ట్‌హౌస్‌లు, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కట్టబడిన గెస్ట్‌హౌస్‌ల నమూనాలోనే కట్టబడి వున్నాయి. ఆనాడు భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన సందర్భంగా మనం కొంతభాగం వదులుకోవడం జరిగింది. దానిలో భాగంగానే రాజూరాలో కొంత ప్రాంతం పోయింది. ఈ 14 గ్రామాలకు సంబంధించిన సమస్య 1982కు పూర్వమే ఒక రకంగా పరిష్కారం అయివుండవలసింది. మహారాష్ట్ర ప్రభుత్వం అవి తమ గ్రామాలే అనే పరిస్థితి ఎందుకు ఏర్పడుతోంది? ముఖ్యంగా నాందేడ్, పర్భని ప్రాంతాలకు చెందిన లంబాడీ వారు యిక్కడకు వచ్చారు. ఈయొక్క లంబాడీ వారు మహారాష్ట్రలో టిసిల క్రిందకు వస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో వారు యస్.టిల క్రిందకు వస్తారు. అందువల్ల వారు మన సరిహద్దు

గ్రామాలలోకి ప్రవేశించడం జరుగుతోంది. ఆ విధంగా వారు మన సరిహద్దు గ్రామాల్లో స్థిర నివాసం ఏర్పరచుకొని కాలం గడుపుతున్నారు. వారు ఈ సరిహద్దు గ్రామాలలో రెండు విధాలైన లాభాలన్ను పొందుతున్నారు. ఒకటి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన సబ్సిడీలు వారు అనుభవిస్తున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పోదుతున్నారు. మహారాష్ట్రలో మద్యనిషేధం లేదు కనుక సంపూర్ణంగా మద్యం త్రాగుతున్నారు. అంతే కాకుండా రెండు రాష్ట్రాల తరఫునా ఒకే గ్రామానికి యిద్దరిద్దరు సర్పంచ్‌లు కూడా వున్నారు. ఇది చాలా అసక్తికరమైన విషయం. ఖానాపూర్ నియోజక వర్గంలోని ఒక మండలంలో ఈ సమస్య ఏర్పడింది. ఈ పరిస్థితి 'ఒక స్త్రీకి యిద్దరు భర్తలు' అన్నట్లుగా వుంది. ఇటువంటి సమస్యలను దాటవేసే పద్ధతి కాకుండా, పరిష్కరించండి. మహారాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్న జాయింట్ ఎగ్రిమెంట్‌లో వున్న అంశాలను విస్మరించి ఏకపక్షంగా, వుద్దేశపూర్వకంగా, తమ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని, అక్కడి ఫారెస్టు భూములో పట్టాలు యిచ్చే కార్యక్రమానికి పూనుకొని, అక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పాఠశాల భవనం కడుతూ వుంటే దాన్ని నిరోధించే పద్ధతుల్లో ప్రవర్తించడం చాలా అక్షేపణీయం. ఈ గ్రామాలు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినవి అనడానికి అనేక అధారాలు వున్నాయి. ఈ గ్రామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంతర్భాగం అనే విషయం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వానికి నా సలహా ఏమంటే ఉన్నత స్థాయి అధికారులతో పై పవర్ కమిటీ వేయండి. వారు ఈ యిస్యూ అంతటిని పరిశీలించి, మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ముఖ్యమంత్రితోను, చీఫ్ సెక్రటరీతోను – లెటర్ మాత్రమే వ్రాసినందువల్ల సరిపోదు – సంప్రదింపులు జరిపి, సరిహద్దు వివాదాన్ని శాంతియుత పద్ధతుల్లో పరిష్కరించాలని, మరొక ప్రాంతీయ ఉద్యమం రాకుండా చూడాలని, తమ ద్వారా కోరుతున్నాను.

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్):- అధ్యక్షా, అదిలాబాదు జిల్లాలోని 14 గ్రామాలకు సంబంధించి మన ప్రభుత్వానికి, మహారాష్ట్ర ప్రభుత్వానికి 1962 నుండి వివాదం వుంది. చాలా సందర్భాలలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని 18-2-83న ఒక అంగీకారానికి రావడం జరిగింది. హైదరాబాదులో ఆ అంగీకారం కుదిరింది. దాని ప్రకారం 14 గ్రామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వుంటాయి. ఇందులో మహారాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి హక్కు గాని, ఇతర బెనెన్సీ అధికారాలు గానీ వుండవు అని చాలా స్పష్టంగా ఎగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. దురదృష్టవశాత్తు వారు దాన్ని డీవియేట్ కావడం జరిగింది. 7-7-90లో కూడా ఆ ఎగ్రిమెంట్‌ను యాక్సెప్ట్ చేస్తున్నట్లుగా మహారాష్ట్ర వారు కన్‌ఫర్మేషన్ పంపించారు. కానీ 5-8-93న దీన్ని తాము యాక్సెప్ట్ చేయడం లేదని, ఇది యింటర్ స్టేట్ డిస్‌ప్యూట్ కావడం వల్ల, కేంద్రం

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన విషయములు:

(3) అదిలాబాద్ జిల్లాలోని 14 సరిహద్దు గ్రామాలను మహారాష్ట్ర ప్రభుత్వము బలవంతంగా స్వాధీనం చేసుకొనుటకు గూర్చి.

పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయవలసి వుంటుందని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిస్మెడ్ చేయవలసి వుంటుందని తెలుపడం జరిగింది. తాము ఆ ఎగ్రిమెంట్‌ను యాక్సెప్ట్ చేయడం లేదని 1993లో మహారాష్ట్ర ప్రభుత్వం స్వయంగా తెలియజేసిన సంగతి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను; ప్రభుత్వం ఏమి చేస్తోంది అని గౌరవ శాసనసభ్యులు అడిగారు; ఆ 14 గ్రామాలలో మహారాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన కార్యక్రమాలు చేస్తున్నదో, ఏయే కార్యక్రమాలు చేయబోతున్నారో, ఏ విధంగా వారు మనకు సంబంధించిన గ్రామాలలో ఇంటర్‌ఫియర్ అవుతున్నారో మనకు తెలుసు; ఒక యిన్సిడెంట్ చెబుతాను; 18;1;96 నాడు, గౌరవశాసనసభ్యులు శ్రీ పురుషోత్తమరావు పెప్పినట్లు, చంద్రాపూర్ కలెక్టరు, రాజూరా సభ్ కలెక్టరు, రాజూరా ఎం;ఎల్;ఏ; అందరూ వచ్చి, 14 గ్రామాల్లో తాము పట్టాలు యివ్వనున్నట్లుగా తెలుపడం జరిగింది; అసలు సమస్య ఏమిటంటే అది రిజర్వ్ ఫారెస్ట్. రిజర్వ్ ఫారెస్టులో పట్టాలు యివ్వడం కుదరదు. మహారాష్ట్ర ప్రభుత్వం వారు అక్కడకు వచ్చి 14 గ్రామాల ప్రజానీకంతో సమావేశం ఏర్పాటు చేసుకొని 'మేము మీకు పట్టాలు యిస్తాము. మీరు మహారాష్ట్ర ప్రభుత్వంలో వుండి పోండి' అనే విధంగా ప్రకటన చేయగానే, తెల్లవారగానే 19వ తేదీనాడు మన జిల్లా కలెక్టరుగారు యింటిమేషన్ యిచ్చారు. వారు యిష్టంగా మన గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కలెక్టర్‌గారు తెలుపగానే, మన ప్రభుత్వం వెంటనే స్పందించడం జరిగింది. మన రెవిన్యూ సెక్రటరీ, మహారాష్ట్ర రెవిన్యూ సెక్రటరీకి, చంద్రాపూర్ జిల్లా కలెక్టరుకు యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. 'మా గ్రామాల్లో మహారాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టడం మంచి పద్ధతి కాదు' అని మన ప్రిన్సిపల్ సెక్రటరీ మహారాష్ట్ర ప్రభుత్వానికి యింటిమేషన్ యివ్వడం జరిగింది తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రిగారు యిమిడియేట్‌గా 18.3.96 నాడు కేంద్ర హోంశాఖమాత్యులు చవాన్‌గారికి చెప్పారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎగ్రిమెంట్ చేసుకున్న తరువాత దాన్ని ఆనర్ చేయకుండా మహారాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా చేయడం మంచిది కాదు. వారు ఎట్టి పరిస్థితుల్లో యింటర్ ఫియర్ కాకూడదు. ఆ 14 గ్రామాలు ఈ రాష్ట్ర ప్రభుత్వానివి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికే పరిపూర్ణ అధికారాలు వుంటాయి అని మన ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది అని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మహారాష్ట్ర వారు మరలా ఒక లెటర్ వ్రాశారు. 16.2.96 నాడు పోలవరం కమిటీ వేశాము. మహారాష్ట్ర రెవిన్యూ మినిష్టర్, కోఆపరేటివ్ సివిల్ సప్లయిస్ మినిష్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ సభ్యులుగా వుంటారని, వారు గ్రామాలలో తిరిగి గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారని వారు మనకు లెటర్ ద్వారా యింటిమేషన్ యిచ్చారు. ఇది చాలా అన్యాయం. వారు స్వయంగా ఒకసారి అగ్రీ అయ్యాక, రెండు రాష్ట్రాల మధ్య ఎగ్రిమెంట్ కుదిరిన తరువాత తిరిగితోడడం, పోలవరం కమిటీ వేసి ప్రజల

అభిప్రాయాలను తెలుసుకుంటామని అనడం, ఆ విధంగా ప్రవర్తించడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని తమ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. దీనిలో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు. ఆ 14 గ్రామాలు మనస్థ్రీదానికి సంబంధించి లా సెక్రటరీతోను, ఉన్నతాధికారులతోను సమావేశం ఏర్పాటు చేశాము. ఆర్టికల్ 6 ప్రకారం యిమీడియేట్‌గా హైకోర్టుకు వెళ్లవచ్చునని లాపార్ట్‌మెంట్ చెప్పింది. త్వరలో రిట్ పిటిషన్ యిస్తాము అవసరం అయితే సుప్రీంకోర్టుకు కూడా వెడతాము. కేంద్రప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లాము. ఆ గ్రామాల ప్రజానీకం ఏ ప్రభుత్వం నుండి అయినా తమకు అనుకూలమైన కార్యక్రమాలు వస్తే వాటిని అనుభవించడానికి ప్రయత్నం చేస్తున్నారు. మన ప్రభుత్వం నుండి రెండు రూపాయలకు కిలో బియ్యం, సబ్సిడీలు తీసుకుంటున్నారు. అక్కడ మన ప్రభుత్వం, ఆ ప్రభుత్వం కూడా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. మహారాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అంగీకారానికి వచ్చిన తరువాత, ఈ రకమైన కార్యక్రమాలు చేపట్టడం మంచిది కాదని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఇందులో వెనక్కుపోయే ప్రసక్తి లేదు. ఇవి మన గ్రామాలు. వాటిని తప్పనిసరిగా రక్షించుకుంటామని తెలియజేస్తున్నాను.

12.00 గం.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, యిప్పుడు మంత్రిగారే చెప్పారు, రెండు ప్రభుత్వాల వారు ఎలక్షన్స్ నిర్వహించినప్పుడు, గ్రామ పంచాయతీల ఎలక్షన్స్ జరిగాయి. అసెంబ్లీ ఎలక్షన్స్ జరిగాయి. ఇవన్నీ జరుగుతున్నప్పుడు మన ప్రభుత్వం ఏమి చేసింది? గత నాలుగు సంవత్సరాలుగా ఎందుకు ఫీనియెన్స్ యిచ్చింది? ఆ ఫీనియెన్సును బట్టి వారు ఈ విధంగా చేస్తున్నారు. వీటన్నింటినీ అరికట్టడానికి ఏమి చేయబోతున్నారు? గ్రామ పంచాయతీల ఎలక్షన్స్ మనం పెట్టిన తరువాత వారు పెట్టారు. అనాడు మన జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి ఏమి రిపోర్టు వచ్చింది? అక్కడ అసెంబ్లీ ఎలక్షన్స్ కూడా జరిగాయి. ఓటర్ లిస్టు, సెన్సస్ లిస్టు మన దగ్గర, వారి దగ్గర కూడా ఎన్‌రోల్ అయింది. ఇప్పటికన్నా హైకోర్టుకు పోతామని అన్నందుకు సంతోషం. మన గ్రామాలను సేవ్ చేసుకుంటామని చెప్పినందుకు సంతోషం, రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవలసి వుంది. మన ప్రజా ప్రతినిధులు సక్రమంగా పని చేయాలి. ఆ గ్రామాల మీద కంట్రోల్, వుండడంకోసం డిసిప్లిన్ ఎడ్మినిస్ట్రేషన్‌కు ఆదేశాలు యివ్వండి. అవసరమైతే ఒక ఉన్నతాధికారిని అక్కడికి పంపించి ఆ గ్రామాలను ఈ నిమిషం నుండి మన పరిపాలనలోకి తీసుకోవాలి. ప్రస్తుతం అక్కడ మన ఎడ్మినిస్ట్రేషన్ లేదు. గ్రామాలు మనవి, పరిపాలన మహారాష్ట్ర ప్రభుత్వానిది వుంది. ఆ గ్రామాలను మన ఎడ్మినిస్ట్రేషన్ లోనికి తీసుకు రావడానికి వీలు యివ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన విషయములు:
(3) అదిలాబాద్ జిల్లాలోని 14 సరిహద్దు గ్రామాలను మహారాష్ట్ర ప్రభుత్వము బలవంతంగా స్వాధీనం చేసుకొనుటను గూర్చి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యుని అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. మరలా ఎగ్రిమెంట్‌ను తిరగదోడే ప్రసక్తి లేదు. స్పష్టంగా ఒకసారి ఎగ్రిమెంట్ జరిగి 14 గ్రామాలు మనవేనని వారు ఒప్పుకోవడం జరిగింది. మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిందిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రికి, కేంద్ర హోం శాఖ మంత్రిగారికి మనం యింటిమేషన్ యిచ్చాము. అదే విధంగా మన అడ్మినిస్ట్రేషన్ ఎక్కడా వెనక్కి పోవడం లేదు. మొన్న జరిగిన ఎన్నికలను కూడా చాలా పకడ్బందీగా నిర్వహించాము. వారు పోలింగ్ స్టేషన్‌గా వున్న స్కూలుకు తాళాలు వేసినప్పటికీ, పోలింగ్ కండక్ట్ చేశాము. ఎట్టి పరిస్థితుల్లోను మనం వెనక్కుపోయే ప్రసక్తి లేదు. సభ్యులు చెప్పినట్లుగా కావాలంటే సీనియర్ అఫీసర్‌ను అక్కడ డెప్యూట్ చేస్తాము. అక్కడి కార్యక్రమాలను పూర్తిగా మన అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ జి. మల్లేష్:- అధ్యక్షా, మహారాష్ట్ర ప్రభుత్వంలో ప్రత్యక్షంగా మన ప్రభుత్వానికి సంబంధించిన ఉన్న స్థాయి అధికారి మాట్లాడడం అవసరం. అందుకు మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- నేను యింతకుముందే గౌరవసభ్యులకు తెలియజేశాను. ఒకసారి ఎగ్రిమెంట్ అయిపోయింది. 14 గ్రామాలు మనవేనని మహారాష్ట్ర ప్రభుత్వం ఎగ్రి అయింది. తరువాత తాము వెనక్కుపోతున్నట్లుగా వారే తెలియజేశారు. డిస్‌ప్యూట్ రిఓపెన్ చేయడం మంచిది కాదు. ఇంటర్‌ఫియర్ కావద్దని మేము స్పష్టంగా తెలియజేయదలచుకున్నాము. ముఖ్యమంత్రిగారు యిదే విషయమ్మె లేఖ వ్రాశారు. నేను కూడా యిదే విషయం తెలియజేశాను.

Sri K. Yerrannaidu:- Speaker Sir, When are we going to take up 304 regarding "Entrusting the printing of Intermediate text books to Telugu Academy"?

Mr. Speaker:- The above 304 is posted for day-after-tomorrow.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయము: నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద గోరంట్ల ఎర్రపాలెంవద్ద పగిలిపోయిన స్లూయిస్ తదితర వాటిస్థానంలో కొత్తవాటి ఏర్పాటుకు సంబంధించి

భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (డా॥ కోడెల శివప్రసాదరావు):- అధ్యక్షా, గోరంట్ల, యర్రపాలెం మేజర్ల క్రింద అట్టి స్లూయిస్‌లు పనిచేయక పోవడంగాని, ఆయకట్టు దెబ్బతినడంగాని జరుగలేదు అయినప్పటికి, చింతపల్లి మేజరులోని 16-6-91 ఎం. వద్ద ఒక స్లూయిస్‌కు సంబందించిన తూములలో చెత్త చెదారం అడ్డుపడిన కారణంగా, ఆ స్లూయిస్ పనిచేయనట్లు తెలిసింది. నీరు ప్రవహిస్తున్నపుడు ఈ విషయాన్ని గమనించడానికి వీలుపడలేదు అందువలన, డిజైనులో, ఉద్దేశించినదాని కంటే ఎక్కువ వత్తిడితో నీరు ఎగదన్నింది. ఈ విధంగా నీరు ఎక్కువ వత్తిడితో ఎగదన్నడంతో, స్లాబు పైకి లేచిపోయింది చెత్తా చెదారం మున్నగువాటిని తొలగించిన తరువాత, స్లాబుమీద రాళ్లను వుంచడంద్వారా, ఆ స్లాబును క్రిందకుదించి, ఆయకట్టు వివరనవున్న భూములకు అంతరాయం కలుగకుండా, స్లూయిస్ దిగువనుంచి నీటిసరపరాను కొనసాగించడమయింది. అయినప్పటికి, లీకేజిలద్వారా సుమారు 30 నుండి 40 క్యూసెక్కుల నీరు వృధా అయిపోతున్నది స్లాబుకూడ పగిలిపోయింది ఆ స్లాబును మరమ్మతులు చేయడానికి వీలుపడకుండావుంది. అందువల్ల, స్లూయిస్‌ను తిరిగి నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది ఈ పునర్‌నిర్మాణానికి రూ 18 లక్షలు వ్యయంకాగలదని అంచనా వేయడమయింది. ఈ పనులకు టెండరును ఇప్పటికే పిలువడమయింది ఈ పనిని 1996, ఏప్రిల్‌లో చెపట్టి, సాగునీటి కాలం ప్రారంభానికి ముందే పూర్తిచేయడం జరుగుతుంది దీనికి తోడు, చింతపల్ల మేజరుపై మరో రెండు స్లూయిస్లు, గోరంట్ల మేజరుపై ఒక స్లూయిస్, యర్రపాలెం మేజరుపై ఒక స్లూయిస్ విషయంలో, స్లాబు జాయింట్లు, అబట్‌మెంట్ (దన్ను) ద్వారా కొద్దపాటి లీకేజీలు వున్నట్లు కనుగొనడమయింది. వీటినికూడ ఈ సంవత్సరంలో మరమ్మతుచేయాలని ప్రతిపాదించడమయింది డ్రైయినులద్వారా నీటిని తీసుకోవడంకోసం స్లాబులో రంధ్రాలుచేసెందుకు శాశ్వీయ సిబ్బంది చొత్సహించారంటూ గౌరవనీయ సభ్యులు చేసిన ఆరోపణ నిజంకాదు. డ్రెయిన్ మార్జిన్‌లవద్ద అనధికార ఆయకట్టుకు నీటిని తీసుకోవాలన్న ఉత్సాహోత్సర ఉద్దేశ్యంతో, రైతులే రంధ్రాలు చేస్తూ, నీటిని తీసుకొంటున్నారు అయినప్పటికి, ప్రధాన కాలువ, బ్రాంచీలు, మేజర్లు మున్నగు వాటిపై అవసరమయినచోట్ల క్రాస్ డ్రైయినేజి పనులలో లీకేజిలను అరికట్టేందుకు మరమ్మతులు చేపట్టడం కొసం ఈ ముగింపు కాలంలో చర్యలు తీసుకోవడం అవుతున్నది

శ్రీమతి పి. భారతి:- అధ్యక్షా, బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్ గురించి నేను అడగదలచుకున్నాను. ఇది నాగార్జునసాగర్ కుడి కాలువ క్రింద వున్న బ్రాంచ్ కెనాల్ 11/3, 27వ మైలు రెగ్యులేటర్ నుండి ప్రారంభమయ్యే ఈ కాల్వ 10 మైనర్స్ వరకు నీరు అందించవలసి వున్నది.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చనైజేషన్స్ మాత్రమే అడగాలి.

శ్రీమతి పి. భారతి:- ఈయొక్క స్లూయిస్ పగిలిపోయిన మాట వాస్తవం, రిపెయిర్స్ గురించి నేను సంబంధిత అధికారిని అడిగినప్పుడు రు. 63 లక్షలు కేటాయించినట్లుగా

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాజాప్రాముఖ్యముగల విషయము: నాగార్జునసాగర్ కుడి కాలువ క్రింద గొరంట్ల, ఎర్రపాలెం వద్ద పగిలిపోయిన స్పిల్‌వేను తక్షణ ప్రత్యామ్నాయంగా, క్రొత్తవాటి ఏర్పాటుకు సంబంధించి.

చెప్పడం జరిగింది. మంత్రిగారు రు. 10 లక్షలతో రిపేయిర్స్ జరుగుతాయని చెప్పారు. రు. 10 లక్షల్లో జరుగుతుందనేది వాస్తవమా? ఈ సంవత్సరం రిపేయిర్స్ కొరకు ఎన్ని కమిటీలను వేస్తామని మంత్రిగారు చెప్పారు. కంబ్యాక్వర్స్ ఎన్ని కమిటీల పేరుతో ఖర్చునామ పేర్లతో వస్తే ఎం.ఎల్.ఏ.గారి దగ్గర మంత్రిగారి దగ్గర సంతకాలు తీసుకుంటున్నారు. ఈ సంవత్సరమైనా రిపేయిర్స్ పనులు ఎన్ని కమిటీలకు యిస్తారా? గతంలో డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన సూపర్‌వైజర్స్, లస్కర్స్ రిపేయిర్స్ పేరుతో, ఫుల్లులు పాస్ చేసుకున్నారు. ఈ సంవత్సరమైనా అటువంటి వాటికి తావు లేకుండా ఎన్ని కమిటీలకు యిస్తారా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

12.10 మ. డా।। కొడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, ఇప్పుడే చింతపల్లి మెజర్ రిపేర్ గురించి మనవి చేశాను అక్కడ ఆ కాలువల చెవరలో ఉన్న భూములకు నీరు అందడం కోసం తాత్కాలిక ఏర్పాట్లు చెయడం జరిగింది. అక్కడ మీకు (శ్రీమతి పి. భారతి) ఏమి చెప్పారో నాకు తెలియదు కాని, అవసరమైన మెరకు స్పిల్‌వే రిపేర్‌కొరకు కేటాయించిన మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. ఈ పంట సీజన్‌లోనే కాలువలు రిపేర్లు పూర్తి చేస్తామని మీ ద్వారా తెలియజేసుకొంటున్నాను. రిపేర్ల విషయంలో అవకతవకలు జరిగాయని, లోటుపాట్లు జరిగాయని చెప్పారు. గతంలో కెనాల్స్‌కు రిపేర్ చేసే సమయంలో కాలువలు తవ్విన తరువాత ఏ యే పనులు చేపట్టాలనే విషయం అలోచించి, ఖర్చు చేయడం, ఆ తరువాత ఎస్టిమేట్స్ వేయడం, టెండర్లు పిలవడం, వారు మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్ చేసుకోవడం, పనులు మొదలుపెట్టిన తరువాత కాలువల్లోకి నీరు వదలడం జరిగేది. ఇప్పుడు అలా కాకుండా చేయవలసిన పనులను ముందుగానే ఐడెంటిఫై చేయడం, ఎస్టిమేట్స్ తయారుచేయడం జరిగింది. గ్రామస్థులు కొంత మంది ముందుకు వస్తే, నామినేషన్ పద్ధతిలో వారికి కూడ పనులు అప్పజెప్పడం జరిగింది. రాబోయే రోజుల్లో, అటు రైట్ కెనాల్ కానివ్వండి, ఇటు లెఫ్ట్ కెనాల్ కానివ్వండి, ఒక్కొక్క దానికి 10 కోట్ల రూపాయల కేటాయించడం జరిగింది. కాబట్టి వాటి రిపేర్ల విషయంలో ఎక్కడ షోరపాట్లు జరిగినా, మా దృష్టికి తీసుకొని వస్తే, యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని, కెనాల్స్ రిపేర్‌కు ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిత్యశుభ్రతో పనిచేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేసుకొంటున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన వివరణలోనే స్పిల్‌వే పనిచేస్తున్నది, కాకపోతే స్లూయీ పెట్టి లేపిపోవడం వల్ల నీటి సరఫరాల్లో అంతరాయం కల్గిందని చెప్పారు. అయితే స్లూయీ పెట్టి లేపిపోవడం వల్ల, లీకేజీ ఏర్పడి 30, 40 క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్నది. దాని వల్ల పెద్ద నష్టం లేదా? దాని వల్ల పంట నష్టం జరగలేదా? అది ఒకటి. రెండవది, స్పిల్‌వేకు రైతులే రంధ్రాలు చేసి నీటిని వాడుకొంటున్నారని చెప్పారు. మీరు నియమించిన లస్కరు సవ్యంగా పనిచేస్తే ఇది

జరగడానికి అవకాశం ఉందా? లస్కర్లు రంధ్రాలు చేయలేదు, రైతులే చేస్తున్నారని చెపుతూ, మీరు మంత్రిగా ప్రశ్నుత్వాన్ని సమర్థించవచ్చును గానీ, వాస్తవానికి ఈ లస్కర్లు సక్రమంగా పనిచేస్తున్నారా? ఏది ఏమైనా, యుద్ధప్రాతిపదిక మీద మీరు చర్య తీసుకొంటామన్నారు, కాబట్టి అవసరమైన చర్య తీసుకొని, టెయిల్ ఎండ్ ప్రాంతాల వరకు నీరు పోవలసి ఉంటుంది కాబట్టి దయచేసి వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. దయచేసి, నేను అడిగిన వివరాలన్నింటికి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

డా।। కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు వెంకటేశ్వరరావుగారికి కూడ తెలుసు. ఇప్పుడు అక్కడ స్పెషన్ పగిలిన తరువాత లీక్ అయిన నీరు డ్రెయిన్స్‌లోకి వెళ్లిపోయి, తరువాత టెయిల్‌ఎండ్ ప్రాంతాల వరకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టడం జరిగింది.

శ్రీమతి పి. భారతి:- కాలువల్లోకి నీరు పోవడం లేదు. 30, 40 క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్నది.

డా।। కోడెల శివప్రసాదరావు:- భారతిగారు మీకూ తెలుసు. నేను కూడ చూశాను. అక్కడ అనారర్నెష్ట్ ఆయకట్టు రైయిజ్ చేయడం జరిగింది. ఒక్కొక్క మైజర్ క్రింద 200, 300, 400 ఎకరాల వరకు అనారర్నెష్ట్ ఆయకట్టు రైయిజ్ చేశారు. అయితే రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, అనారర్నెష్ట్ ఆయకట్టు అభ్యంతరం అయినప్పటికీ, వేసిన పంట పాడైపోకూడదని చెప్పి, మొత్తం పంటకు నీరు ఇవ్వాలని చెప్పి నీరు ఇవ్వడం జరిగింది ఇక లస్కర్ల పనితీరులో కొన్ని లోటుపాట్లు ఉండవచ్చు. వారంతా బాగా పనిచేస్తున్నారని చెప్పలేను గాని షీల్డెనంతవరకు వారిని అలర్ట్ చేయడం జరిగింది. మంచి ఫలితాలు వచ్చాయి ఇంకా లోపాలు ఉంటే వారి మీద చర్య తీసుకొని, వారు సరిగా పనిచేసేటట్లు చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారి సస్పెన్షను రద్దు చేయుట గురించి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker, Sir, consequent to the discussions in the Business Advisory Committee held today, we are **sue-motto** lifting the suspension of Sri P. Janardhan Reddy, Hon'ble Floor Leader of the Congress Party in an attempt to uphold the highest traditions of Parliamentary practices. We appeal to Sri P. Janardhan Reddy

and other Members to uphold the established Parliamentary traditions relating to personal accusations and desist from making personal derogatory remarks, Thank you, Sir.

సభాసమక్షములో ఉంచిన పత్రములు

Mr. Speaker:- All the papers are deemed to have been laid on the table of the House.

1. A copy of 33rd Annual Report and Accounts on the working and affairs of A.P. Mineral Development Corporation Limited, Hyderabad for the year ended 31st March, 1994 and the Audit Report with the comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with Section 619-A of the Companies Act, 1956.

2. A copy of the Annual Report on the working of A.P. Forest Development Corporation Limited for the year 1992-93 in pursuance of Section 619-A of the Companies Act, 1956.

3. A copy of the Administration Report of the A.P. State Electricity Board for the year 1994-95 as amended by the Electricity (Supply) Amendment Act, 1966 (Act 30 of 1996) read with the Rule 39 of the A.P. Electricity (Supply) Rules, 1958 as required under Section 75(1) of the Electricity (Supply) Act, 1948.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 1995 No.2 (Revenue Receipts), Government of Andhra Pradesh, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

ప్రభుత్వబిల్లులు:

(1) 1996, ఆంధ్రప్రదేశ పంచాయత్‌రాజ్ (రెండవ సవరణ) బిల్లు.

Sri K. Vidyadhar Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Second Amendment) Bill, 1996."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Second Amendment) Bill, 1996."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1996. ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక (సవరణ) బిల్లు.

Sri T. Seetharam:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Town Planning (Amendment) Bill, 1996."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Town Planning (Amendment) Bill, 1996."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(3) 1996. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు:

Sri T. Seetharam:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1996."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1996."

The motion was adopted and the Bill was introduced.

(4) 1996, ఆంధ్రప్రదేశ్ పట్టణప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు.

Sri T. Seetharam:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1996."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1996."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(5) 1996, తెలుగు విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు.

Sri Bashiruddin Babukhan (Minister for Higher Education):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telugu University (Amendment) Bill, 1996."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telugu University (Amendment) Bill, 1996."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(6) 1996, ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధం (సవరణ) బిల్లు.

Dr. N. Janardhan Reddy (Minister for Prohibition):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1996."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1996."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

1995-96వ సంవత్సరమునకు అదనపు వ్యయం అంచనాల సమర్పణ

Sri P. Ashok Gajapathi Raju (Ministerfor Finance):- Sir, with your permission, I present the Supplementary Estimates of Expenditure for 1995-96.

ప్రకటన
కార్యక్రమ సలహాసంఘం నిర్ణయముల గురించి

Mr. Speaker:- I am to announce to the House that the Business Advisory Committee has finalised the following programme for the current meetings of the Assembly in place of the programme circulated already: Today, the House will sit continuously and discuss motion of thanks on Governor's Address and there will be reply by the Chief Minister. On 22nd the House will sit both morning and evening and discuss Budget (Vote on Account) for 1996-97 and there will be reply by the Minister for Finance. On 23rd the Appropriation Bills will be taken up for consideration and passing.

ప్రభుత్వ తీర్మానము
ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి:

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (ముఖ్యమంత్రి):- అధ్యక్షా, మీ ద్వారా అత్త ముఖ్యమైన విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను

ప్రభుత్వ తీర్మానము: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి.

మన రాష్ట్రం ఇప్పటివరకు వ్యవసాయ రాష్ట్రంగా ఉన్నది. వ్యవసాయ రాష్ట్రంగా ఉండి రాష్ట్రంలో 2746 టి.ఎం.సి.ల నీటిని మొత్తం ఉపయోగించుకొనే విధంగా గోదావరి, కృష్ణా మొదలైన ఎన్నో నదులు మన రాష్ట్రంలో ఉన్నాయి. గోదావరిలో 1495 టి.ఎం.సి నీరు, కృష్ణా నదిలో 811, పెన్నార్‌లో 98 టి.ఎం.సి.లు వంశధారలో 48, ఎర్రకాలువలో 32, గుండ్లకమ్మలో 20, ఉప్పుటేరులో 17, పాలేరులో 16, స్వర్ణముఖిలో 17, శారదలో 12, తాండవలో 10, మున్నేరులో 11 టి.ఎం.సి.ల నీరు మొత్తం 2746 టి ఎం.సి.ల నీరు మనకు ఉంది. అదే విధంగా ఈ రోజు మీరు చూసినట్లయితే ఆ మొత్తం నీటిని ఉపయోగించుకోగలిగితే 2092 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకొని రావచ్చునని మీకు తెలియచేసుకొంటున్నాను. అయితే ఈ రాష్ట్రంలో మొత్తం 121 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉంది. 171 లక్షల ఎకరాలను ఇంకా అభివృద్ధిలోకి సాగులోకి తెచ్చుకొనే అవకాశం ఉందని కూడ మీకు నేను తెలియచేసుకొంటున్నాను.

ఈ సందర్భంగా అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టులను గనుక మీరు ఒకసారి చూస్తే, సుమారు 17 మైజర్, 10 మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇంతవరకు ఈ విషయంలో, .. గౌరవసభ్యులంతా ఇక్కడే ఉన్నారు ... ఈ దేశాన్ని 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్నది. మన రాష్ట్రంలో చూస్తే 40 సంవత్సరాల నుండి ... బాపిరాజుగారు మీకు కూడ వివరిస్తూ వచ్చేస్తున్నాను... ఎందుకంటే అయన నన్ను చూసి నవ్వుతున్నారు... నేను చెపుతున్నది వాస్తవం. అవునా, కాదా మీరు ఆలోచించుకోవాలి అని కోరుతున్నాను. 40 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని, 45 సంవత్సరాలుగా ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీయే పరిపాలిస్తున్నది. 1978వ సంవత్సరం నుండి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఆ విధంగా రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని చెప్పి కూడ నేను మీకు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా మీకు తెలియచేస్తేదేమిటంటే, నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ఢిల్లీకి ఆరు సార్లు వెళ్లి, ఈ పెండింగ్ ప్రాజెక్టుల విషయమై మాట్లాడటం జరిగింది. అక్కడకు మైజర్ ఇరిగేషన్ మినిస్టర్‌ను, అధికారులను పంపించాం పోలవరం ప్రాజెక్టు విషయమై 71 సార్లు రిప్లయ్ ఇచ్చాం. తెలుగుగంగకు 43 సార్లు, వంశధార స్టేజ్-II కు 41 సార్లు, ఏలేరు ప్రాజెక్టుకు 25 సార్లు, జూరాల కు 23 సార్లు, ఎస్.ఆర్.ఎస్.పి. సెకండ్ స్టేజ్‌కు 9 సార్లు, ఎస్.ఎల్.బి.సి.కి 6 సార్లు రిప్లయ్ ఇవ్వడం జరిగింది అయితే ఈ రోజు మీరు చూస్తే నేను ముఖ్యమంత్రి అయిన వెంటనే ఒక టీమ్‌ను ఢిల్లీలో పెట్టడం జరిగింది. నెలకు 20 రోజులు పాటు ఒక సెక్రటరీ అక్కడే ఉంటున్నాడు, ఆయన అసోసర్స్ అంతా అక్కడే ఉంటున్నారు. సి.ఇ. (ఇన్వెస్టిగేషన్) ఎస్ ఇ ఇ.ఇ లు వారందరూ కూడ ఢిల్లీలోనే ఉంటున్నారు. సీరియస్‌గా చెప్పేది, ఈరోజు 12 20 మ్.| ఢిల్లీలో 12 మంది సీనియర్ అధికారులు వున్నారు. ఈవెన్ టుడే. ఇవన్నీ కూడా మానిటర్ చేస్తున్నాం ఇంతకు ముందు చెప్పినట్లు, 6 నెలల నుంచి అధికారులను ఢిల్లీలో పెట్టాం. ఈ సభలో మిమ్మల్ని కోరేది, ప్రధానమంత్రి ఆంధ్ర నుంచి ఢిల్లీ

వెళ్లారు, ఇక్కడే ఆయన ఎం.పి. అయ్యారు, వాటర్ రిసోర్సెస్ మినిస్టర్ రంగయ్య నాయుడుగారు యిక్కడే ఎం.పి. అయినారు సెక్రటరీ ఎం.ఎస్. రెడ్డిగారు కూడా అందాని నుంచి వెళ్లినవారే ఈరోజు ఈ పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ కాకపోతే ఎప్పుడవుతాయి? ఈ విషయాన్ని సభ దృష్టిలో వుంచుకోవాలి అలోచించాలని కోరుతున్నాను. ఈ ముగ్గురూ అందాకకు చెందినవారే వుండి యిటీవల నేషనల్ వాటర్ రిసోర్సెస్ కౌన్సిల్‌లో దురదృష్టవశాత్తు ఒక ప్రతిపాదన పెట్టారు నేను అబ్జెక్ట్ చేశాను గోదావరి, కావేరి రివర్ బేసిన్‌లను రెంటినీ కలుపుతామని అన్నారు నేను అబ్జెక్ట్ చేశాను గంగా, కావేరి కలపండి కాని గోదావరి, కావేరిలను కలపడానిక వీల్లేదని అబ్జెక్ట్ చేశాను. అండర్‌గ్రౌండ్ వాటర్‌ను కన్సిడరేషనులోకి తీసుకుని సర్వేస్ వాటర్ ఎల్లొకేట్ చేస్తున్నారు. కృష్ణా, గోదావరి జిల్లాలలో అండర్‌గ్రౌండ్ వాటర్ వుంది 4 లేక 5 జిల్లాలలో వుండే అండర్‌గ్రౌండ్ వాటర్‌ను తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ పూర్తిగా నష్టపోతుందని తెలియజేసుకుంటున్నాను. ఇంతేకాకుండా రివర్ బేసిన్ అర్గనైజేషన్‌ను ఫార్మ్ చేస్తామని అడిగారు. బచావత్ అవార్డు ప్రకారం 2000వ సంవత్సరం వరకూ మనకు వాటర్ వాడుకునే హక్కు వుంది. ఈరోజు గోదావరిలో 800 టి.ఎం.సి వాటర్ మనం ఉపయోగించుకోడానికి వీల్లున్నాయి. లీఫ్ట్ ఇరిగేషను ద్వారా డ్రైవర్టు చేయగలిగితే వాటర్ అంతా ఉపయోగపడుతుందని తెలియజేసుకుంటున్నాను ఈ మూడింటిని నేను క్లియర్‌గా అబ్జెక్టుచేయడం జరిగింది పెండింగు ప్రాజెక్టులను క్లియర్ చేయకుండా ఈరోజు వాటర్‌ను కూడా పంచుకోవాలంటే చాలా ప్రిమాచురిస్టిక వస్తుందని తెలియజేసుకుంటున్నాను ఈరోజు పులిచింతల ప్రాజెక్టు ఎస్టిమేటు విపరీతంగా పెరిగిపోయింది ఒరిజినల్ రివోర్టు 1984-85లో స్టారుట్ చేయడం జరిగింది అప్పుడది రూ 138 కోట్లు అనుకుంటే ఈ రోజు అది రూ. 509 కోట్లకు పెరిగింది. పది సంవత్సరాల్నెంది 1984-85లో దానిని కన్సీవ్ చేశాం. ఇది అవసరమా వద్దా అని 10 సంవత్సరాలు కేంద్రప్రభుత్వం వారు ఆలోచించారని తెలియజేసుకుంటున్నాను. దీనిని కూడా అందరూ ఆలోచించాల్సిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు నేను ముఖ్యమంత్రిన్నైనాక డిజైన్లను యాస్పెక్టు 14-9-95 తేదీన పంపించారు. ఇరిగేషను ప్లానింగు 16-1-96న పంపించాను. వాటర్‌టెక్నిక్స్ ఆఫీ రిజర్వాయరు 16-2-96న పంపించాను డిజైన్లను యాస్పెక్టుమళ్లీ పంపిస్తే తిరిగి 16-2-96న పంపించాం. కలసి పనిచేయాలనే మేము అనుకుంటున్నాం. ముఖ్యమంత్రిగా నేను 6 నెలల్లో 6 సార్లు ఢిల్లీకి వెళ్లాను. 6 సార్లూ మంత్రులను, ప్రధానమంత్రినే కలిశాను. కలసి పనిచేయాలనే ఉద్దేశంతోనే వెళ్లానవి మీకు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రప్రయోజనాలను కాపాడటం కోసం మా మంత్రులను పంపించాను. టీమ్‌ను అక్కడ పెట్టాం. కాని కేంద్రంలో వుండే వాళ్లు మాత్రం కలసిపనిచేయకూడదని, ప్రాజెక్టులు యివ్వకూడదని ఉద్దేశ్యంతో వున్నారు. ఏషీ కూడా క్లియర్ కాలేదు. ఇప్పటికి కూడా పులిచింతల ప్రాజెక్టుకు టెక్నోఎకనామిక్ క్లియరెన్సు రావాలి ఆర్ అండ్ ఆర్ షెడ్యూల్ రావాలి డిఫిజిబ్లేషన్ ఆఫ్ 960 హెక్టార్స్ ఆఫ్ పారెస్టు ల్యాండ్ రావాలి ఎన్విరైరన్‌మెంట్ మెనేజ్‌మెంట్ ప్లాను రావాలి కేవలం లీఫ్ట్ ఇరిగేషను ప్రాజెక్టుకు 1986-87లో రూ 359 కోట్లు అనుకున్నాం కాని 1993-94కు

అది యా 747 52 కోట్లకు పెరిగింది. ఇంతే కాకుండా నేను ముఖ్యమంత్రి నయ్యాక హ్యాడ్రాలజీ పెన 6-3-1996న పంపించాను. ఇరిగేషను ప్లానింగ్ 28-2-96న పంపించాం. నోయిజ్ సర్టిఫై రిపోర్టు 14-3-96న పంపించాం. ఎవయిలబిలిటి ఆఫ్ వాటర్ 15-3-96న పంపించాం సి డబ్ల్యు సి అంద్రాకు క్లెట్ వుందా లేదా అంటూ అంగీకరించడానికి యింతకాలం పెండంగు పెట్టుకోవడం జరిగింది. టెక్నో ఎకనామిక్ క్లియరెన్సు కావాలి ఎన్విరన్‌మెంట్ మెనేజ్‌మెంటు ప్లాను రావాలి. మోడర్నయిజింగ్ ఆఫ్ కృష్ణా 1978 నుంచి పెండంగు పెట్టుకున్న వుంటే ఈరోజుకి రూ. 655 కోట్లు అయింది. మనకెందరికో తెలుసు వాటర్ సముద్రంలోకి పోతోందని. ఎన్నోసార్లు అడిగాం వేస్టేజీ ఆఫ్ వాటర్ వుందా లేదా అనేది ఎసర్టయిన్ చేయడానికి 1978 నుంచి యింతవరకూ కాలయాపన చేశారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో 2-3-96న పంపించాం హ్యాడ్రాలజీ యాస్పెక్ట్ 6-3-96న పంపించాం. కాస్ట్ ఎస్టిమేట్ 16-3-96న పంపించాం. శ్రీరాంసాగర్ స్టేజ్ 2 1984-85లో రూ. 450 కోట్లు వుంటే అది 1991-92కి రూ. 716 కోట్లు అయింది ఇప్పటికే వెయ్యికోట్లు పెన అయ్యింది 1500 కోట్లవరకూ పెరిగింది యిప్పటికి. వాళ్లు క్లియరెన్సు యిచ్చేనాటికి రెండు వేల కోట్లకు పెరిగినా ఆశ్చర్యం లేదని మీకు తెలియజేసుకుంటున్నాను. మార్చి 1996లో నోయిజ్ సర్టిఫికెట్ ఆఫ్ ఎస్.ఆర్.ఎస్-వి పంపించాం ఇరిగేషను ప్లానింగ్ రిపెజ్డ్ ఫిబ్రవరి 1996లో పంపించాం. 6 సంవత్సరాల నుంచి గోదావరిలో వోల్గా ఆఫ్ వాటర్ ఎంత వుందో యింకా సెంట్రల్ గవర్నమెంటు ఎస్టిమేట్ చేస్తూ వున్నాడు. ఎవరినీ అడిగినా చెబుతారు గోదావరిలో వాటర్ వుంది. 800 టిఎంసిని మనం ఉపయోగించుకునే క్లెట్ మనకుంది దీనికోసం ఎన్నో సంవత్సరాలు పెండంగు పెట్టుకున్నారు పుడ్‌వోల్గా కెనాల్ ద్వారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుది రూ. 1334 కోట్లు అని 1992-93లో అనుకున్నాం. ఇప్పటికది ఫలశీతంగా పెరిగపోయింది. దీనికి కూడా క్లియరెన్సు యివ్వాలి. దీనికి కావాల్సిన సమాచారం అంతా మార్చి 1996లో పంపించాం. ఇన్‌పర్‌మేషన్ రాలేదు. రాష్ట్రప్రజల ప్రయోజనాలకు సంబంధించింది యిది. రాష్ట్రం వంచించబడుతోంది ఇది రాష్ట్రప్రజల దృష్టికి తేవాలని మీకు తెలియజేసుకుంటున్నాను. టెక్నోఎకనామిక్ క్లియరెన్సు యింకా రాలేదు. ఎన్విరన్‌మెంట్ మేనేజ్‌మెంటు ప్లాను రాలేదు తెలుగు గంగ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి ఇందిరాగాంధి సమక్షంలో అనాడు ముగ్గురు ముఖ్యమంత్రులు వౌండేషను వేశారు దానికి యింతవరకూ క్లియరెన్సు రాలేదు ఈ ప్రాజెక్టుల గురించి వారు కూడా డిస్కస్ చేయాల రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడుతున్నాం వారికి కూడా ఎంత క్లెము కావాలంటే అంత యివ్వాలని అధ్య క్షమ్మలను కోరుతున్నాను. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ బ్యాక్ వోల్టిషన్‌లో వుంది రామవరెడ్డిగారు దాని గురించి క్షిఫ్తాంతం వోరడుతూనే వున్నారు 83-84 ఎస్టిమేట్ 12 30 ప్రకారం 480 కోట్లు ఉంటే 90-91 ఎస్టిమేట్ ప్రకారం 1550 కోట్ల రూ. లకు మ పెరిగింది. ఇప్పుడు ఈ డబ్బు కూడా చాలదు. ఇంకా ఎక్కువ కావాలని తెలియ జేస్తున్నాను. దీనికోసం ఇన్సర్టేషన్ పంపుతూ, కృష్ణా వాటర్ క్లెట్ మాకు లేదా అవి అడిగితే కేంద్రం క్లియరెన్సు దేనికు పంపుతున్నారు. అన్నింటికంటే వోలవరం ప్రాజెక్టు చాలా ముఖ్యమయింది. ఇది మొత్తం మూడు జిల్లాలకు సంబంధించింది. 84-85 ఎస్టిమేట్

ప్రకారం 1280 కోట్ల రూ లు కాగా 89-90 నాటికి 3030 కోట్ల రూ లు అయింది ఇప్పుడు 6 వేల కోట్ల రూ.లకు పెరిగింది ఇంత పెరిగినా ఈ ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇచ్చే పరిస్థితి లేదు. 12 సంవత్సరాల నుండి ఈ ప్రాజెక్టు కేంద్రం దగ్గర పెండింగ్ ఉంది. దీనికి కావలసిన ఇన్ఫర్మేషన్ 7-12-95న పంపాము. రీ సెటిల్‌మెంట్, రిహ్యాబిలిటేషన్ కూడా వేసి పంపాము ఇంత పంపినా ఇంకా టెక్నో ఎకనమిక్ వ్యూస్ లేదు. ఎన్విరానమెంటల్ క్లియరెన్స్ లేదు ఫారెస్ట్ క్లియరెన్స్, డ్రైబల్స్ రిహ్యాబిలిటేషన్ రీ-సెటిల్‌మెంట్ రాలేదు.

వంశధార స్టేజీ II,III 86-87 లో 270 కోట్ల రూ.లు ఎస్టిమేషన్ ఉంటే 94-95కు 710 కోట్లుగా పెరిగింది. ఈ ప్రాజెక్టు గురించి ఎంతో ఇంటరెస్ట్‌గా యిన్ శ్రీ రామారావుగారు, జె.బి. పట్నాయక్‌గారు ఇద్దరూ కలిసి అప్పటి ప్రధానమంత్రి రాజీవ్‌గాంధి వద్దకు తీసుకువెళ్ళి క్లియర్ చేయండని చెప్పారు. బిజూ పట్నాయక్‌గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మన రాష్ట్రానికి వచ్చి చెప్పారు. కాంగ్రెస్‌వాళ్లు వచ్చి అడగితే క్లియర్ చేస్తానని ఆయన చెప్పినా ఎవరూ ఇంటరెస్ట్ తీసుకోలేదు. ఫిరిగి తెలుగుదేశం వచ్చిన తరువాత బిజూ పట్నాయక్ క్లియరు చేశారు. ఈ రోజు మీ గవర్నమెంట్ అక్కడె వుంది వారు ఇంటరెస్ట్ తీసుకోరు అది 10 సంవత్సరాల నుండి ఒరిస్సా గవర్నమెంట్ వద్దే పెండింగ్ ఉంది ఇంతవరకూ క్లియరెన్స్ రాలేదు. మొన్ననే జె బి పట్నాయక్‌తో మాట్లాడితే ఆయన మీ మనిసర్ ఒకరిని పంపమన్నారు. పంపుతాను కాని కేంద్రం ఇనిషియిటివ్ తీసుకొకపోతే ఏ ప్రాజెక్టు రాలేదు.

మోడరన్నైజేషన్ ఆఫ్ కడప – కర్నూలు కెనాల్ ఎస్టిమేట్ 50 కోట్లుగా 90-91లో ఉండగా, 94-95కు అది 724 కోట్లుగా అయింది. 550 కోట్ల ఒ.ఇ.సి.ఎఫ్. ఇచ్చారు వాళ్ళు ఒప్పుకున్నా కూడా టెక్నో ఎకనమిక్ క్లియరెన్స్ ఇవ్వడానికి ఇష్టంగా లేదు. వారి మనస్తత్వం లేదు. దీనికంటే ఏమి ఎవిడెన్స్ కావాలి? ఇప్పటికి 10 సార్లు ఇన్ఫర్మేషన్ పంపాము.

ఏలేరు రిజర్వాయరు ఎస్టిమేషన్ 79-80లో 140 కోట్ల ఉండగా, 91-92కి 332 కోట్లు అయింది.

8 సంవత్సరాల నుండి వెజిటేబుల్ స్టేబిలైజేషన్‌కు ఇండస్ట్రియల్ వాటర్ ఇవ్వండని అడుగుతున్నాము ఇది కూడా ఇవ్వకుండా పెండింగ్ పెట్టారు ఈ విధంగా టెక్నో ఎకనమిక్ క్లియరెన్స్, రిహ్యాబిలిటేషన్ క్లియరెన్స్, రీ సెటిల్‌మెంట్ క్లియరెన్స్, ఫారెస్ట్ క్లియరెన్స్ పెండింగ్‌లో పెట్టారు. జూరాల ప్రాజెక్టు 79-80 నుండి ఇప్పటివరకూ పెండింగ్‌లోనే వుంది దాని ఎస్టిమేషన్ 96 కోట్ల నుండి 518 కోట్ల రూ.లకు పెరిగింది దీనిక సెంట్రల్ వాటర్ కమిషన్ పర్మిషన్ ఇవ్వలేదు ఇవ్వంపర్తి 81-82 లో 1010 కోట్ల రూ.లు ఉంటే ఇప్పుడు రెండు వేల కోట్లు అయింది 9 సంవత్సరాల నుండి టాస్క్‌ఫోర్స్ పెట్టి మిగిలిన పెట్టల్స్ కోఆర్డినేట్ చేస్తున్నా కూడా ఇంతవరకూ యాక్షన్ తీసుకోలేదు.

ప్రభుత్వ తీర్మానము: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి.

ఇచ్చంపల్లి చాలా ముఖ్యమయిన ప్రాజెక్టు. ఇది తెలంగాణా ప్రజలకు కావలసిన ప్రాజెక్టు, ఇది కూడా క్లియరీ చేయలేదు. గాలేరు-నగరి 90-91 లో 1290 కోట్లు అనుకున్నాము ఇప్పుడు 1600 కోట్లకు పెరిగింది. దీనికి మొన్ననే ఫౌండేషన్ వేశాను. ఈ ప్రాజెక్టుకు కూడా పూర్తిగా అన్ని క్లియరెన్సులు ఇవ్వలేదు. ఇంకా వాటర్ లేదనే సాకు చెబుతున్నారు. పెన్నార్ ఇరిగేషన్ సిస్టం వచ్చి 93-94లో 120 కోట్లు ఎస్టిమేషన్ అయితే ఇప్పుడు 160 కోట్లు అయింది. గుండ్లకమ్మ రిజర్వాయరు స్కీము 86-87లో 91 కోట్లు కాగా 94-95కు 110 కోట్లు అయింది. దానికి కూడా క్లియరెన్స్ ఇవ్వలేదు. గోదావరి బ్యారేజ్ మోడరన్నైజేషన్‌కు పర్మిషన్ అడిగాము. దానికాస్ట్ ఫిపరీతంగా పెరిగింది. ఈవిధంగా 17 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇంతవరకూ క్లియరెన్స్ రాలేదు. ఈ ప్రాజెక్టులకు ఒకప్పుడు రూ. 8300 కోట్లు అవుతుంది అనుకొంటే ఇప్పుడు 20 వేల కోట్లు రూ.లు అవుతుంది. అంతేకాకుండా ఈ ప్రాజెక్టుల విషయంలో మనకు రైట్ ఉంది. బచావత్ అవార్డు ప్రకారం చూస్తే ఆంధ్ర రాష్ట్రానికి క్లియర్‌గా రైట్ వుంది. గోదావరి ట్రిబ్యునల్ ప్రకారం 800 టి ఎం.సి వాడుకోడానికి రైట్ వుంది. రాష్ట్రంలో కరువు ఫిపరీతంగా ఉంది. పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ చేయకపోతే యాజిటేషన్ చేస్తామని కాంగ్రెస్ వాళ్లు ముందుకు వస్తున్నారు. రాష్ట్రం ఈ మాదిరిగా వుంటే కేంద్రంలో ఈ ప్రాజెక్టుల పట్ల విపక్షత చూపుతూ, ఇవన్నీ క్లియర్ చేయడంలేదని బాధతో తెలియజేస్తున్నాను.

ఒక విషయం చూస్తే, కేంద్రం ఇటీవల ఒక ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. ప్రెస్‌రిలీజ్ ఇచ్చారు తప్ప దానిమీద ఫాలో అప్ ఆర్డర్స్ క్లియరెన్స్ ఏమీ లేదు. ఇప్పటికి కూడా క్లియరెన్స్ ఇవ్వకపోతే ఫిపరీతంగా బాధపడాల్సి అల్లోచించాలని కోరుతున్నాను. ఈ పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ చేయడమే కాకుండా ఇండస్ట్రీస్ కోసం ఇంటెన్సిఫికేషన్ ఇన్సిస్టిట్యూషన్స్ ద్వారా అప్పు చేయమని కేంద్రం చెబుతున్నారు. పవర్ ఇండస్ట్రీ పెట్టినా, ప్రాజెక్టు పెట్టినా, మేజర్ ఇండస్ట్రీ పెట్టినా ఇతరదేశాల నుండి డబ్బులు బారో చేసే అవకాశం ఉంది. వేరే దేశాలనుండి బారో చేసుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని కోరుతున్నాను. మనం అందరం ఇప్పుడు ఎన్నికలకు పోతున్నాము. ఈరోజుకు కూడా కేంద్రం నుండి ఈ ప్రాజెక్టులకు క్లియరెన్స్ రాకపోతే ఆంధ్రరాష్ట్రం భారీగా నష్టపోతుందని తెలియజేస్తున్నాను.

ఇప్పుడు ఈ 5 ప్రాజెక్టులు క్లియర్ చేశామని చెప్పి, క్లియరెన్స్ రాకపోతే, షిరందరూ అనుకుంటారు క్లియరెన్స్ వచ్చిందనీ, కానీ రాలేదు. ముఖ్యమంత్రిగా, ఇది నా బాధ్యతగా అందరికీ తెలియజేయాలనే, క్లియర్ చెయాలనే ఉద్దేశ్యంతో, కేంద్రాన్ని డిమాండ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈరోజు తీర్మానం ప్రవేశపెడుతున్నానని తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు కేంద్రంపైన ఒత్తిడితెచ్చి ఈ ప్రాజెక్టులు క్లియర్‌చేయడం కోసం మీ సహకారం అందించవలసిందిగా కోరుతూ, ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నానని తెలియజేస్తున్నాను.

"ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడంలో, కేంద్ర ప్రభుత్వం చూపుతున్న అసాధారణ జాప్యం పట్ల ఈ సభతీవ్ర ఆందోళనను వ్యక్తపరుస్తున్నది. అంతేకాక, ఐదు భారీ సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం వాస్తవంగా అనుమతినీ గాని, లాంచన ప్రాయమైన ఆమోదాన్ని తెలుపకుండా ఆప్రాజెక్టులకు అనుమతి ఇచ్చినట్లు కేవలం పత్రికా ప్రకటన ఇవ్వడంపట్ల సభ వ్యాకులత చెందుతున్నది.

కేంద్రప్రభుత్వం జారీ చేసిన పత్రికా ప్రకటనల్లో, ఆమోదించినట్లు చెప్పబడిన పులిచింతల, కృష్ణా డెల్టా ఆధునికరణ, భీమా ఎత్తిపోతల సాగునీటి పథకం, శ్రీరామ్‌సాగర్ రెండవదశ ప్రాజెక్టు, వరదప్రవాహ కాలువ ప్రాజెక్టు వంటి ఐదు భారీ సాగునీటి పథకాలకు వెంటనే లాంచన ప్రాయమైన, సమగ్రమైన ఆమోదాన్ని తెలియజేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చెయాలని ఈ సభ తీర్మానిస్తున్నది.

అంతేకాకుండా, మిగిలిన బారీ-మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులకు వెంటనే తగు ప్రభుత్వ ఉత్తరువులు సాంకేతిక పరమైన ఆమోదంతోకూడిన సమగ్రమైనా అనుమతిని ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చెయ్యాలని కూడా ఈసభ తీర్మానిస్తున్నది.

అపార్థం కలిగించే పత్రికా ప్రకటనలు, అవ్యవాలకు తావులేకుండా ఆప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం వాస్తవమైన అనుమతులను మంజూరు చేస్తుందనీ ఈ సభ చిత్తశుద్ధితో ఆశిస్తున్నది

చివరగా, ఈ ప్రాజెక్టులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి వీలుగా, ఇతర విషయాలతోపాటు, విదేశీ ఏజెన్సీల నుండి నేరుగా రుణం పొందడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమ కూర్చుకోనడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతినీ ఇవ్వాలని కూడా ఈసభ తీర్మానిస్తున్నది."

అధ్యక్షా, నేను అందరినీ కోరేది ఈ పెండింగ్ ప్రాజెక్టులు మన రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, కాంగ్రెస్ బెంచెస్ సభ్యులతో సహా అందరూ అమోదించవలసిందిగా కోరుతూ, కేంద్రం వద్ద నుండి ఈ ప్రాజెక్టుల క్లియరెన్స్ రావాలని డిమాండ్ చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker:- Resolution moved.

12.40 మ. శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పెండింగు ప్రాజక్టుల గురించి ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ పెండింగు ప్రాజక్టుల విషయమై ఈ నెల 4వ తారీఖున ముఖ్యమంత్రిగారు 'ఫోర్ లీడర్స్' మీటింగు ఒకటి ఏర్పాటు చేయడం

జరిగింది పెండింగు ప్రాజక్టుల గురించి మీన పవర్ ప్రాజక్టుల గురించి వేరేవరు చర్చలు జరిగాయి ఆ సమావేశానికి మా పార్టీ తరపున నేను, గాదె వెంకట రెడ్డిగారు అటెండ్ అయ్యాము. ఆ మీటింగులో మేము ముఖ్యమంత్రిగారిని అడగడం జరిగింది. పెండింగు ప్రాజక్టుల క్లియరెన్సును సెంట్రల్ గవర్నమెంటు డెలిబరేట్‌గా డిలే చేస్తున్నదా అని అడగడం జరిగింది. ఆ సమావేశానికి హాజరైన పువ్వాడ నాగేశ్వర రావుగారు, ఫణ్యాసాగర రావుగారు, బొడ్డేపూడి వెంకటేశ్వరరావుగారు వంటి ఇతర ఫ్లోర్ లీడర్స్ సమక్షంలో ముఖ్యమంత్రిగారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా డెలిబరేట్‌గా డిలే చేయడం జరగలేదని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నేను అలా చెప్పలేదు

శ్రీ పి. జనార్దన్ రెడ్డి:– ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు నన్ను కూర్చోబెట్టారు. ఇప్పుడు నేను మాట్లాడుతుంటే వారు లేస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– గౌరవ సభ్యులు, కాంగ్రెసు పార్టీ ఫ్లోర్ లీడర్ జనార్దన్ రెడ్డిగారు చెప్పారు నేను ఆ రోజు కూడా 'వైట్ పేపర్' ఇచ్చాను నేను మీకు చెప్పడమే కాదు, రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలియజేస్తున్నాను. ఒక నెల రోజులపాటు రాష్ట్రం మొత్తం మీద తీరిగి ప్రతి ఒక్కరికి తెలియజేశారు. కేంద్రం ఏవిధమైన క్లియరెన్సులు రావడంలేదు అని మీరే కాకుండా రాష్ట్రం మొత్తం తీరిగి చెప్పాను వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేయవద్దని కూడా చెబుతున్నాను.

శ్రీ పి జనార్దన్ రెడ్డి:– ఆ రోజు వెంకట రెడ్డిగారూ, నేనూ, ఇంకా అనేక ప్రతిపక్ష నాయకులు అందరూ సమావేశంలో ఉన్నపుడు సెంట్రల్ గవర్నమెంటే డెలిబరేట్‌గా డిలే చేస్తున్నదా అని అడిగితే 'కాదు అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ తరువాత చర్చ జరిగేటపుడు సెంట్రల్ గవర్నమెంటు ఏ ఏ ఇస్యూస్ అడిగింది, మీరు వాటికిచ్చిన రిప్లయిస్ ఒక కాపీ మాకు ఇచ్చినట్లయితే, మా పార్టీలో డిస్కస్ చేసి, సెంట్రల్ గవర్నమెంటు వారితో కూడా మాట్లాడతామని చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం తరపున మాకు ఎటువంటి జవాబు రాలేదు.

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

1994 డిసెంబరులో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 1995–96 బడ్జెట్‌లో షేరు రు. 1240 00 కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించడం జరిగింది. ఈ గవర్నమెంటుకు

ంపుల మీద, వ్యవసాయ రంగం మీద, ఇరిగేషన్ ప్రాజక్టుల మీద ఎంత భిత్తరుద్ది ఎందో, ఎంత ఖర్చు పెడుతున్నారో తెలుస్తూనే ఉంది. 1240.00 కోట్లు కేటాయించగా, రు. 600.00 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు.

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

రాబోయే పార్లమెంటు ఎలక్షన్లకు ఇదంతా బాగా ప్రచారం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో, ముఖ్యమంత్రిగారు అసెంబ్లీని ప్రచార సభగా చేసుకుని చాకచక్యంగా ప్రచారం చేస్తున్నారు వారు ముందు నుంచి "ప్రజలవద్దకు పాలన" అని, "శ్రీమ దానమని" పెండింగ్ ప్రాజక్టులని చెప్పి, పెండింగు ప్రాజక్టులకు కేంద్రం నుండి క్లియరెన్సు లేకుండా, స్టేట్ గవర్నమెంటు డబ్బులు కేటాయించకుండా శంకుస్థాపనలు చేసి, కేంద్రంలో ప్రధాన మంత్రి తెలుగువారు ఉన్నారు, ఇరిగేషన్ మంత్రి పి.వి. రంగయ్యనాయుడు గారు తెలుగువారున్నారు, అక్కడ సెక్రటరీ కూడా తెలుగువారున్నారని మాటలు చెప్పి, ఎలక్షను డేట్ వచ్చిన తరువాత కేవలం పార్లమెంటు ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకుని ఓట్లు ఏ విధంగా పొందాలనే ఉద్దేశ్యంతో. . .

(అధికార పక్ష సభ్యుల నుంచి తిరిగి తీవ్ర అంతరాయం)

ఈ గవర్నమెంటుకు ఈ పార్లమెంటు ఎలక్షన్లలో ప్రజలు బాగా బుద్ధి చెబుతారు. ఒక్క సీటు కూడా రాదు.

(తిరిగి తీవ్ర అంతరాయం)

ఈ రాష్ట్రం అభివృద్ధి కావాలి, రాష్ట్రానికి కేంద్రం నుండి ఎన్నో నీదులు తీసుకు రావలసి ఉన్నదని చెప్పడం జరిగింది. కర్నాటక గవర్నమెంటు కృష్ణానది పైన ఒక ప్రాజెక్టు కడుతున్నారు, దానినీ వ్యతిరేకిస్తామని కూడా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు రాబోయే పార్లమెంటు ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకునే పెండింగు ప్రాజక్టుల గురించి మాట్లాడడం జరుగుతోంది.

రామారావుగారు బ్రతికి ఉన్నపుడు, ఈ ముఖ్యమంత్రిగారు ఒక రోజులో 15 మంది సెంట్రల్ మినిష్టర్లను కలిసిన విషయాన్ని ఎవరూ మరచిపోరు. ప్రాజక్టుల విషయంలో తిరుగుతున్నానని చెప్పారు. నా రక్తంలో 30 శాతం కాంగ్రెసు రక్తమే ఉందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇప్పుడు రామారావుగారు చనిపోయిన తరువాత ఒకేసారి 'యాటిట్యూడ్' మార్చుకుని ప్రధాన మంత్రిగారికి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఓట్లు పడతాయని రాజకీయంగా చెప్పడం జరుగుతోంది కానీ నిజంగా గవర్నమెంటుకు భిత్తరుద్ది ఉంటే పెండింగు ప్రాజక్టుల విషయంలో వారు అడిగిన అన్ని అంశాలకు సరియైన వివరణలు పంపించాలి. పెండింగు ప్రాజక్టులను క్లియర్ చేయాలని మా పార్టీ తరపున గవర్నమెంటుకు, ప్రధాన మంత్రిగారికి, ఇరిగేషన్ మినిష్టర్‌గారికి

ప్రభుత్వ తీర్మానము అంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి

లెటర్స్ వ్రాయడం జరిగింది. ఈ ముఖ్యమంత్రిగారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, డిస్కషన్ చేయమనండి ఏమేమి ఉన్నాయో తెలియజేయమనండి, మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వండి, మేమూ అన్ని మాట్లాడతాము, చర్చిస్తాము సెంట్రల్ గవర్నమెంటు 5 ప్రాజెక్టులను అప్రూవ్ చేశామని చెప్పడం జరిగింది అవిధంగా మాకు కూడా తెలియజేయడం జరిగింది ఈ ప్రాజెక్టులు అప్రూవ్ అయ్యాయి, క్లియరెన్సులు వచ్చాయి కావలసి రాజకీయం చేయాలని వారు డిబేట్ చేస్తున్నారని చెప్పడం జరుగుతోంది

(అంతరాయం)

శ్రీ సోమిరెడ్డి రాజేశ్వర రావు (సర్వేపల్లి) – అధ్యక్షా, ప్రతిపక్షం తరపున ఈ తీర్మానం యొక్క 2వ పేజీలోని 2వ పేరాగ్రాఫ్‌లో, 'తప్పుదోవ పట్టించే పత్రికా ప్రకటనలు' అనడానికి బదులు అపార్థం కలిగించే పత్రికా ప్రకటనలు' అంటే మంచిదని ఉంటుంది, ఉద్దేశ్యం పూర్వకంగా తప్పుదోవ పట్టించారేమోనని అనుమానానికి అస్కారం కలిగించకుండా జాగ్రత్త వహించినట్లు ఉంటుంది కాబట్టి దానిని నేను సవరణ కోరుతున్నాను

తరువాత, ఈ ఎండింగు ప్రాజెక్టుల సమస్యపై నిజంగా మనం శాసనసభలో చిన గురించి ఎంతో కృషి చేసి, ఎంతో సమైక్యంగా, ఏకోన్ముఖంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టులకు క్లియరెన్సు తెప్పించుకుంటే, రాష్ట్రపతిపాలన ఎనలేని సేవ చేసినవారమవుతామనేది బయట ప్రజలు అశిస్తున్న విషయం ఈ తరుణంలో, సభను ఈ విధంగా రాజకీయం చేయడం, రాజకీయ ఉద్దేశ్యాలను అపాదించడం, అందులోనూ పార్లమెంటు ఎన్నికలు నన్న ప్రకటించారు కాబట్టి ఈవాళ శివమెత్తి చెస్తున్నారని అనిపింపజేయడం మంచిది కాదు పెండింగు ప్రాజెక్టుల గురించి అనేక సంవత్సరాలుగా మనం ప్రయత్నం చేస్తున్నాం గత సంవత్సరం నుంచి ఎక్కువగా, చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మరి మరి ప్రత్యేకంగా ప్రయత్నాలు చేస్తున్నాము. ఇది కాంగ్రెసు పార్టీకోరకు కాదు, తెలుగుదేశం పార్టీ కొరకు కాదు, కమ్యూనిస్టు పార్టీల కొరకూ కాదు. ఈ రాష్ట్రంయొక్క లక్షలాది, కోట్లాది రైతుల యొక్క, నీరు లేకుండా అలమటించి, కరువో, కరువో, అన్నమో రామచంద్రా అని విలపిస్తున్న ప్రజల బాధను నివృత్తి చేయడానికి కరువు నివారణ వర్యగా మనం ప్రయత్నిస్తూన్నామని మనవి చెస్తున్నాను. అనేక సందర్భాలలో పత్రికా ప్రకటనలు చూశాము.

తోటి కాంగ్రెసు మిత్రులు, నాకు చిరకాలంగా పరిచయం ఉన్న మిత్రులు ఒకరు 'ఎందుకు శంకుస్థాపనలు చేస్తున్నారు, ఎందుకు పెండింగు ప్రాజెక్టుల గురించి ప్రస్తావిస్తున్నారు అని అడిగితే నాకు చాలా బాధగా ఉంది, అంధోళనగా ఉంది నిజంగా 12 50 డబ్బు లేకపోతే ఎందుకు చెస్తున్నారు? డబ్బు లేకపోతే, ప్రధాన ప్రతిపక్ష మ- నాయకులు ఎందుకు శంఖుస్థాపన చేశారు అని పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఉంటే ఏమిటి? చివరకు చినసి ఇంత పలుచనచేసి రాజకీయం చేసి ప్రధానమయి, జీవనాధారమయిన రాష్ట్ర ప్రజల ఏక్నెక సమస్యపైన ఈ విధంగా చేయడం కేవలం

దురదృష్టకరమే దయచేసి ఇప్పటికయినా ఆ దృక్పథం మార్చుకోవాలి ఈనాడు ఛాలెంజిగా చెప్పవచ్చు. షీరు సహకరించి మొత్తం అంతా ఐక్యంగా ఉంటే ప్రతిదానికి రాజకీయం చేసే పద్ధతిలో వోకుండా ఉండాలి. ఈ రాష్ట్రంలో, ముఖ్యమంత్రి దగ్గర, ఇతర నాయకుల దగ్గరకి వివిధ దేశాల నుండి వివిధ సంస్థలు· కార్పొరేషన్లు అనేక రకాలయిన ఎన్·ఆర్·ఐ· సంస్థలు వచ్చి తక్షణమే అంటే ఈ సంవత్సరమే నాలుగైదువేల కోట్ల రూపాయలు అందచేసి పరిశ్రమలు ప్రారంభం చేయడానికి తయారుగా ఉన్నారు నేను స్వయంగా ఒక రెండు గ్రూపులను ముఖ్యమంత్రిగారి వద్దకు తీసుకువెళ్లడం జరిగింది ప్రపంచంలో డబ్బు కొరత లేదు· మనం దరిద్రులుగా ఉన్నాము కాని, ప్రపంచవ్యాప్తంగా డబ్బుపెట్టే వడ్డీ సంపాదించుకునే బ్యాంకులనే సంస్థలు ఉన్నాయి వాటిని ఎందుకు ఉపయోగించుకోకూడదు· స్వావలంబనకి అనుగుణంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే షరతులమీన ఏదేశీ డబ్బును ఆహ్వానించి దానిని ఉపయోగించుకుని మనం అభివృద్ధిపథంలో నడవవలసిన అవసరం ఉంది· దాదాపు 30 సంవత్సరాలు నీదిపోయాము ఇప్పటికయినా మేలుకుంటే, చొరవతో ముందుకు పోతూ ఉంటే ఈర్ష్యాసూయలతో రాజకీయం చేసే లక్షణాలు కేవలం రాష్ట్రానికి వ్యతిరేకమని మనవిచేస్తున్నాను· మరొక్కసారి అన్ని వర్గాలతో, ముఖ్యంగా కాంగ్రెసేవారితో, మనవిచేస్తున్నాను ఇది మన రాష్ట్రానికి జీవనాధారము తక్షణమే దీనిని సాధించుకోడానికి మనమంతా ఏకోన్ముఖంగా కృషి చేయాలని కోరుతున్నాను· ఈ తీర్మానం నేను చేసిన సవరణతో ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ ముగిస్తున్నాను·

శ్రీ బీ· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని చిన్న వాక్యం కూడా అపార్థానికి తావు ఇచ్చే అవకాశం లేకుండా మా సవరణ శాసనసభ్యుడు రాజేశ్వరరావు చెప్పినట్లు అపార్థం కలిగించే ఆ మాటను సవరించి పెట్టడం మంచిది ఇప్పటి వరకు దేశంలో, అధికారంలో, ఉన్న కాంగ్రెస్ పార్టీకి నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను· 47 సంవత్సరాలకు పూర్వం మనకు స్వరాజ్యం రాకముందు ఈనది జలాల వినియోగం మీద బ్రిటిష్ ప్రభుత్వం, నిజాం ప్రభుత్వం ఈ నీటిని ఎలా వినియోగించుకోవాలి అనే దానికి ఒక రిపోర్టును తయారుచేయవలసి వచ్చింది· దాని ఆధారంగా 1952 సంవత్సరంలో మొట్టమొదట సార్వత్రిక ఎన్నికల తరువాత ఈ నీటిని వినియోగించుకోవాలనే విషయంలో పెద్ద ఎత్తున ఆంధ్ర దేశంలో అందోళన జరిగింది· ఆనాడు ప్రతిపక్ష పార్టీలో తెన్నేటి విశ్వనాదంగారు అప్పుడు ఉభయ కమ్యూనిష్టులు ఒకటిగా ఉండేవి· వారంతా దీని కోసం ఎంతో అందోళన చేశారు· పండిట్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ శంఖుస్థాపన చేస్తూ ఇవి ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారు దేశానికి ఇంత తిండి పెట్టే ప్రాజెక్టులని అన్నారు· ఈ 47 సంవత్సరాలలో క్లియరెన్స్ ఎందుకు రాలేదు తెలుగుదేశం ప్రభుత్వం 7 సంవత్సరాలే ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంది· దేశం మొత్తం మీద 7 సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉండవచ్చు కాని తతిమా 42 సంవత్సరాలలో ఈ ప్రాజెక్ట్ క్లియరెన్సులు కాకపోవడానికి కారణమేమిటి? గత ప్రభుత్వం ఉన్నప్పుడు 5

సంవత్సారాలు ఈ పీరియడ్‌లో ఎప్పుడు వచ్చినా ఈ ప్రాజెక్ట్‌ల విషయం అడిగితే ఇదిగో వస్తున్నాయి, అదిగో వస్తున్నాయని, అవి పోయాయి ఇవి పోయాయని చెప్పడం, గత ప్రభుత్వం పంపలేదు కాబట్టి మేము పంపుతున్నామని చెప్పడం జరుగుతోంది అసలు పంపడం జరిగిందా? మళ్లీ ఎందుకు వచ్చాయి? పూర్తి చేయవచ్చు కదా? నదీ జలాల సమస్యను రాజకియం చేసి కాంగ్రెస్ తన ఉనికిని కాపాడుకోదలచుకుందని ఖచ్చితంగా చెప్పకతప్పదు. ఎన్వీరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఉంది. నల్గొండ జిల్లాలో ఉన్న ఎస్. ఎల్. బి. సి. కి టన్నెలా, లిఫ్టాలా కొండపై ఉన్న పెద్ద పులులకు ఏమయినా నిచ్చాభంగం కలుగుతుందా, లేదా దాని మీద ఉన్న కొండచిలువకు ఏ రకమయిన ఇబ్బంది కలుగుతుందా అని ఇటువంటి ప్రశ్నలు నేను సమయాన్ని జాప్యం చేసే పద్ధతిలో నడుస్తోంది ప్రభుత్వ యంత్రాంగం అంతా ఉంది. క్లియరెన్స్ ఎందుకు రాలేదని అడుగుతున్నాను ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్ట్‌లకీగాను ప్రకటిస్తే, ఇన్ని రోజులపాటు వివరాలు ఎందుకు రాలేదు. క్లియరెన్స్ ఇచ్చిన తర్వాత వివరాలు ఎందుకు రావు? ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను ఇటువైపు నుండి జనార్దన్‌రెడ్డిగారు మేము కూడా సహకరిస్తామని చెప్పారు. సహనంతో ఆలోచించమంటున్నాను. ప్రకటించిన తర్వాత ఇంతవరకూ రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వకపోవడంలో ఏమిటి ప్రత్యేకత? ఎలక్షన్స్ ప్రకటించేవరకూ ఎందుకు ఉండాలి. వార గొప్పతనం మంచిదే ఎన్ టి రామారావుగారు అధికారంలో ఉన్నప్పటి నుండి ఈ క్లియరెన్సుల కోసం, ఇటువంటి వాటి కోసం జాగ్రత్తలు వహించారు, అనేక విషయాలు అడిగారు, చంద్రబాబునాయుడు ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నెలన ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ వత్తిడి తట్టుకోలేక ఇచ్చారు అది కూడా ఆదేశాలు మన వద్ద స్పష్టంగా లేవు. కాంగ్రెస్‌వారు, అందరం కలిసి ఈ తీర్మానాన్ని యునానిమస్‌గా ఆమోదించాలి అని కోరడం లేదు. వారిని తిట్టడం లేదు. వొగడుతున్నాను

(అంతరాయం)

ఈ విషయమై చిత్తశుద్ధితో ఆలోచించి దీనిని ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తేసుకువచ్చి పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది. ఇందులో ఎవరికి సహాయ సంస్థలే కాదు, ఇక్కడున్న పబ్లిక్‌కి కూడా అడగాలి. బాధ్యత గలప్రభుత్వాలు పెట్టనయినా పెట్టాలి లేదా తెచ్చుకునేటటు అవకాశమయినా ఇవ్వాలి, అమ్మ పెట్టనయినా పెట్టదు, అడుక్కు తినానివ్వదు అనట్లు కాకుండా, విదేశీ సంస్థల నుండి రుణం తెచ్చుకునే అవకాశానికి అడ్డుపడరాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజల ద్వారా ఈ వనరులను సమీకరించుకొని దని కోసం పూనుకోవాలని మనవిచేస్తూ, దీనిని రాజకియం చేయవద్దని, అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు.– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా దాదాపు 20 వేల కోట్ల రూపాయలు అవసరము ముఖ్యమంత్రిగారు ఒకటి గమనించాలి మనం ఎప్పుడయినా ఏదయినా ప్రాజెక్ట్ తీసుకుంటే అది త్వరలో పూర్తి చేసేట్లు కార్యక్రమాలు

గ్నెకొనాలి. దాదాపు 15 సంవత్సరాల నుండి అంతా చూస్తున్నాము. తెలంగాణాలో ఎన్నో ప్రాజెక్టులు అసంపూర్ణంగా బడ్జెట్ లేక, ఇతర కారణాల వల్ల ఆగిపోయి ఉన్నాయి. కాబట్టి ఈ విషయంలో స్పష్టమయిన అవగాహనకు రావాలి. ప్రాజెక్టులు మొదలుపెట్టినట్టయితే ఉన్న ఆర్థిక వనరుల ప్రకారం ప్రయారిటీపేజ్, వ్యూహాత్మక విభేదాలు లేకుండా కార్యక్రమాలు చేపట్టాలి. ప్రస్తుత విధానాలనే అవలంభిస్తూ కార్యక్రమాలు చేస్తూ ఉంటే భవిష్యత్తులో పూర్తి చేయలేకపోతాము. కేంద్ర ప్రభుత్వం మూడవ పంచవర్ష కొన్ని ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చినట్లు చెప్పడం జరిగింది. కాని ముఖ్యమంత్రిగారు ఇంకా ఉత్తర్వులు రాలేదని అన్నారు. ముఖ్య మంత్రిగారు అనేక పర్యాయాలు ప్రకటనలు చేశారు. 1.00 అయినప్పటికీ నెల, రెండు నెలలైనా ఇంత వరకు జి.ఓ.లు జారీ కాని పరిస్థితులు ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా ఎవరూ చేయడం లేదు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతములోని ప్రాజక్టులన్నీ పూర్తి చేయడానికి, డబ్బులు ఏ విధంగా సర్దుబాటు చేయాలన్న దానికి ఒక కార్యక్రమం చేయాలని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని అందరం కలిసి ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామస్వామి (మహారాజగంజ్):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానం ఆంధ్ర రాష్ట్రానికి, ప్రజానీకానికి సంబంధించి తెలుగుదేశం పార్టీకో, కాంగ్రెస్ పార్టీకో లేక ఇతర పార్టీలకో సంబంధించిన విషయం కాదు ఇది. గత 5 సంవత్సరాలుగా కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ క్లియరెన్స్ లేలేదు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వారు నిద్రపోతున్నారా అని అడుగుతున్నాను ఈ రోజు తెలుగుదేశం పార్టీ వారు ఏదో రాజకీయ టిమ్మిక్కులు చేశారని కాంగ్రెస్ వారు అంటున్నారు. మరి ఆనాడు మీరు ఎందుకు క్లియరెన్సులు తేలేకపోయారని అడుగుతున్నాను. అయిదు సంవత్సరాలు కాలయాపన చేసి ఈ రోజు అపోజిషన్‌లో కూర్చొని మాట్లాడుతున్న విధానం మాకు అర్థం కావడం లేదు. ఈ సభా ముఖంగా ఒక విషయం నేను చెప్పదలచుకొన్నాను. రేపు రాబోయే ఎన్నికలలో కేంద్రంలో మా పార్టీ అధికారంలోకి వచ్చిన ఒక్క నెల రోజులలోనే పెండింగ్ ప్రాజక్టులకు క్లియరెన్స్ ఇస్తుందని మా పార్టీ తరపున హామీ ఇస్తున్నాను.

(నవ్వులు)

రేపు కేంద్రంలో మేము తప్పకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాము. మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత... ఎవరైతే ఈ సభలో నవ్వుతున్నారో వారికే తెలుస్తుంది. ఏవో జిమ్మిక్కులు చేయడం లేదు, అబద్దాలు ఆడడం లేదు. భారతీయ జనతా పార్టీ ఏది చెపుతుందో అది చేస్తుందని తెలియజేస్తున్నాను. తెలుగు దేశం పార్టీ వారు ప్రాజక్టుల క్లియరెన్స్ గురించి కేంద్రాన్ని అడిగినా కేంద్రం పట్టించుకోవడం లేదు. దీనికి ప్రజలే సమాధానం చెపుతారు. ఈ హౌజ్ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని, శ్రీ రాజేశ్వరరావు గారు చేసిన అమెండ్‌మెంట్ సూచనని కూడా నేను బలపరుస్తున్నాను.

ప్రభుత్వ తీర్మానము: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- మన సోదర శాసనసభ్యుడు ఏదో కొంత కాలం ఆ పార్టీ (తెలుగుదేశం) అటు వెళ్లవచ్చు. ఈ పార్టీ (కాంగ్రెస్) ఇటు రావచ్చు అంటున్నారు. కానీ, జీవితాంతం వీరు (టి.డి.పి) ఈ హాలులో సెంట్రల్ లోనే ఉంటారు. వారికి ఈ ప్రక్క (ప్రతిపక్షం వైపు) లేదు ఆ ప్రక్క (పాలక పక్షం వైపు) లేదు. ఇక్కడే ఉంటారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కేకల్):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శ్రీ రాజేశ్వరరావుగారు చేసిన సవరణతో సహా బలపరుస్తున్నాను. ఇందాక మీత్రులు మాట్లాడుతూ, ఏడాది కాలం గడిచినప్పటికీ ఇంతవరకు కేంద్ర ప్రభుత్వానికి వివరాలు ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నారు. కానీ మేము శ్రీ రాజీవ్ గాంధీగారు ఉన్న కాలంలో డిల్లీ వెళ్లి ప్రాజక్టుల క్లియరెన్స్ గురించి మొరపెట్టుకోవడానికి వెళితే బాప్పవాయువులు, లారీ చార్జీలు అన్నీ తిని అరెస్టయి ఇక్కడకి వచ్చాము. ఆ తరువాత అయిదు సంవత్సరాలు వారి గవర్నమెంటు వచ్చింది. ఆ 5 సంవత్సరాల కాలంలో మీరు క్లియరెన్స్ తెచ్చి ఉంటే ఆ పేరు మీకే వచ్చేది కదా. ఎవరైనా అప్పులు ఇవ్వాలంటే క్లియరెన్స్ ఉండాలి. క్లియరెన్సులు ఇవ్వడానికి ఎందుకు ఇబ్బంది కలుగుతోందో అర్థము కావడం లేదు. గోదావరిలో 800 టి.ఎం.సి.ల నీరు మిగులు ఉంది. శ్రీ వెంగళ రావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాలతో ఒప్పందం జరిగింది. అయినా, క్లియరెన్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టే పరిస్థితులు చేశారు. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఇది కేవలం ఎన్నికల ప్రచారమనీ, అంటున్నారు. నిన్న కాక మొన్న 5 ప్రాజక్టులకు క్లియరెన్స్ ఇస్తున్నట్లు ప్రకటించారు, అర్డర్స్ లేకుండా క్లియరెన్స్ ఇచ్చామని చెప్పడం, పత్రికలకు ఇవ్వడం ఎన్నికల ప్రచారం కాదా? అని అడుగుతున్నాను. ఆదేశాలు ఇచ్చి ఉంటే అప్పులు వస్తాయి కదా? ఏదేమైనా ప్రధానముగా మన రాష్ట్రం యొక్క అభివృద్ధికి పనిచేయాల్సి ఉంది. నల్గొండ జిల్లాలో దాదాపు 600 గ్రామాలు ఫ్లోరిన్‌తో అనేక రకాల రోగాలకు గురౌతున్నారు. నాకూ మోకాళ్ల నొప్పులు వచ్చాయి. చాలా మంది కాళ్లు చేతులు పోయిన వారు ఉన్నారు. త్రాగు, సాగు నీరు లేకుండా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నెదర్‌ల్యాండ్స్ వారు ఆర్థిక సహాయం ఇస్తామని 5 సంవత్సరాల నుండి చెపుతున్నా దానిని ఉపయోగించుకోలేని పరిస్థితులు ఉన్నాయి. ఎస్.ఎల్.బి.సి. వచ్చి ఉంటే ఈ రోజు మాకు ఈ బాధ పోయి ఉండేది. క్లియరెన్స్ ఇవ్వమని అడగడానికి కొందరు ఎందుకు ముందుకు రావడం లేదో నాకు అర్థము కావడం లేదు. పెండింగ్ ప్రాజక్టుల వ్యయం 10 వేల కోట్ల నుంచి ఈ రోజుకు 20 వేల కోట్ల రూపాయలకు వెళ్లించి. ఇంకా ఆలస్యం చేసినట్లయితే ఖర్చు ఇంకా పెరగవచ్చునని తెలియజెస్తూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరచాలని కోరుతున్నాను.

శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తూ, ఇప్పుడు మిత్రులు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు తదితరులు మాట్లాడిన వారి భావాలతో నేను ఏకీభవిస్తున్నాను. దశాబ్దాలనుంచి అన్ని పార్టీల వారు పెండింగ్ ప్రాజక్టులు, పెండింగ్ ప్రాజక్టులు అంటున్నారు దానికి అర్థం చెప్పాలని నేను కోరుతున్నాను. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మిత్రులను పెండింగ్ అంటే జీవితాంతం పెండింగా? ఈ రోజు ముఖ్యమంత్రిగారు శ్వేత పత్రం ఇచ్చారు. దాదాపు రెండు మాసముల నుంచి ప్రతి సమావేశములో, సభలలో చెపుతూనే ఉన్నారు. వాటిల్లో ఫలానాది అక్కరలేదన్నారా? ఒక్క ప్రాజక్టు గురించెనా ఎందుకు అనలేదు. ఈ ప్రాజెక్టు 1.10 అక్కరలేదని కేంద్రం అనవచ్చు, ఎన్నో పెండింగు ప్రాజెక్టులు వున్నాయి. మ. పెండింగులు పూర్తి కావడానికి యింకా ఎన్ని ఎలక్షన్స్ జరగాలో? రాఘవ రెడ్డిగారు చెప్పినట్లు మాబోటి వాళ్లం ఒక్క ప్రాజెక్టునయినా చూస్తామో లేదోనని భయంగావుంది. నా ఉద్దేశ్యం ప్రకారం, శ్రీ గాదె. వెంకట రెడ్డి, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి ఈ అంశాన్ని బలపరుస్తారనుకున్నాను. నా ఆశ నిరాశ అయింది ఈ ప్రాజెక్టుల గూర్చి కాంగ్రెసు సోదరులు కేంద్రంతో సంప్రదించి, పరిస్థితి ఏమిటన్నది ముఖ్యమంత్రి గారికి సమాధానం చెప్పటానికి పూనుకుంటూరా అని నేను ప్రశ్నిస్తున్నాను. మాకు సంబంధించి వెలుగొండ ప్రాజెక్టు వుంది బహుశా అప్పటికి ముఖ్యమంత్రిగారు రాజకీయాలలోకి రాలేదనుకుంటాను ఇప్పుడు వున్న వారిలో సర్వశ్రీ గాదె. వెంకట రెడ్డి, ఎన్. రాఘవ రెడ్డి, సిహెచ్. రాజేశ్వర రావు, యతిరాజారావులం వున్నాము. అప్పుడు అంటే 1970 లో ప్రకాశం జిల్లా ఏర్పాటు చేస్తామని ఆ నాటి ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి మీరు జిల్లా ఏర్పాటు చేస్తే, కృష్ణాజలాలను తీసుకు వచ్చి జిల్లా అభివృద్ధి పరుస్తామని హామి యిచ్చారు. రికార్డులలో వున్నాయి. హామి యిచ్చి 26 సంవత్సరాలు అయింది. ఇప్పటికి కూడా దానిని ఎవరూ పాటించలేదు. ఇది 3 జిల్లాలకు సంబంధించిన విషయం. 34 మండలాలకు సంబంధించింది. 10 అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించింది. దాదాపు 6 లక్షల ఎకరాల భూమి ఈ ప్రాజెక్టువలన సాగు అవుతాయి. 1983లో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి అయినవెంటనే దీని గూర్చి ఇన్వెస్టిగేషన్ డివిజన్ వేశారు. 1989లో రిపోర్టు వచ్చింది రిపోర్టుమేరకు 580 కోట్ల రూపాయల ఖర్చు తేలింది. మరల డిలేల్డ్ ఇన్వెస్టిగేషన్ కొరకు ఆర్డర్ చేశారు. ఆ ప్రకారం 1994లో మరలా రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు 970 కోట్ల ఖర్చు అవసరం అవుతుందని చెపుతున్నారు. అందుకోసం మేమంతా ఎదురు చూస్తున్నాం. ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన ఇటీవల చేశారు. మా ప్రజలందరి తరఫునా వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అంతేగాకుండా ఈ బడ్జెటులో 25 కోట్ల రూపాయలు శాంక్షను చేశారు. మాకు చాల సంతోషంగా వుంది. కాకపోతే కాంగ్రెసు సోదరులు అక్కడి నుంచి సవాలు చేస్తున్నారు. 300 కోట్లు, 200 కోట్ల రూపాయలు యిస్తే మేం సంతోషిస్తాం అన్నారు. నేనొక విషయం చెపుతున్నాను. ఇంజనీరింగ్ స్పెషలిస్ట్ అన్నారు It is the cheapest project in the entire country

అని రిపోర్టు యిచ్చారు మీరు 1000 కోట్ల రూపాయలు యిస్తే 6 లక్షల ఎకరాల భూమి సాగు చేసుకోగలుగుతాం. మేమే పరిస్థితిలో వున్నామో శ్రీ బోడేపూడి వారు చెప్పారు మా దగ్గరకు విదేశీయులు వచ్చారు. వాళ్ళ మేము 1000 కోట్ల రూపాయలు అప్పుగా యిస్తాము, ప్రాజెక్టుకు మేము కడతాం అని చెప్పి వారు ఇరిగేషన్ శాఖ మంత్రిగారి వద్దకు, ముఖ్యమంత్రిగారి వద్దకూ వెళ్ళారు. ముఖ్యమంత్రిగారి ఇంటర్వ్యూ తీసుకుని చాలా సంతోషంగా మాకు చెప్పారు. పని పూర్తి చేస్తామని. కాకపోతే సెంట్రల్ క్లియరెన్స్ కావాలంటున్నారు. ఇప్పుడు ఆ క్లియరెన్సు ఎవరు అడగాలి? శ్రీ గాదె వెంకట రెడ్డిగారు గానీ, శ్రీ వి జనార్ధన్ రెడ్డిగారుగానీ కేంద్రం నుండి క్లియరెన్సు తీసుకురావాలి అది యిప్పించండి. మేము చాలాదీనావస్థలో వున్నాము. 5, 6 సంవత్సరాలలో అక్కడ భూములన్నీ పూర్తిగా బీరుగా పరిణమించే అవకాశం వుంది. కనుక క్లియరెన్సును యిప్పించండి. విదేశీయులింకా సెంట్రల్ హోటల్‌లో పాపం 16 రోజుల నుంచీ చూ సమాధానం కోసం వున్నారు గతంలో బ్రహ్మానంద రెడ్డిగారు, విజయభాస్కర రెడ్డిగారు ఈ అసెంబ్లీలో యిచ్చిన హామీని పూర్తిచేసేలా మీరెనా చూడండి. అలాగే జనార్ధన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కంబం ఎచ్చారు కాకర్లలో శంకుస్థాపన చేస్తామని చెప్పి తేదీ యిచ్చి కూడా వెనుకకు పోయారు. ఈనాడు ఈ ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. కనుక ఈ విషయాలన్నిటినీ గమనించి మీరు తప్పకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి క్లియరెన్స్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను ఈ విషయంలో శ్రద్ధవహిస్తున్నందుకు మా ప్రజానీకం అందరి తరఫునా ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ గాదె వెంకట రెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు పెండింగు ప్రాజెక్టుల గూర్చి తీర్మానం అయితే ప్రవేశపెట్టారు సుదీర్ఘమైన ఉపన్యాసము యితర విషయాల గూర్చి చాలా స్పష్టంగా, పద్ధతి ప్రకారం చెప్పవలసిన అవసరం ఆయనకు వుంది ఎందుకంటే ఎన్నికలు రాబోతున్నాయి కనుక .

(అంతరాయం)

ఇప్పుడు ఏద్నెతే తీర్మానం ప్రవేశ పెట్టారో అది అవసరం లేదని నేను భావిస్తున్నాను.

(అంతరాయం)

నన్ను చెప్పనీయండి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వెంకట రెడ్డిగారూ, ఈ తీర్మానం అవసరం లేదు అంటున్నారు. అవసరమా కాదాన్నది యిందులో చాలా స్పష్టంగా వుంది. వెంకట రెడ్డిగారూ, ఒక్క మాట చెప్పండి. మీరు ఎల్లుండిలోపు అన్ని పర్మిషన్లు కేంద్రం నుంచి తెస్తామని హామీ యివ్వండి. తీర్మానం ఎల్లుండికి వోట్ చేస్తాము.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- అందుకే, బాబుగారికి చాలా అవసరం వుంది. ఇటువంటి రకమైన స్టేట్‌మెంట్స్ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే రేపు ఎలక్షన్స్‌కు ఫేస్ చేయవలసి వుంది.

(సభలో నవ్వులు)

నన్ను మాట్లాడనీయండి...

(అంతరాయం)

నా మనవి ఏమిటంటే యిక్కడ టి.డి.పి., ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం, మరో ప్రభుత్వం అన్నది కాదు, మనకు కేంద్రంలో బాధ్యతాయుతమైన ప్రభుత్వం వుంది... కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా మన రాజ్యాంగానికి లోబడి పని చేయవలసిన అవసరం వుంది. దీనిని అందరూ గుర్తించాలి. ఇది ఏదో ఒకరాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదు. అలాంటప్పుడు నిందలువేయడం సమంజసంకాదు. ఇది నదులకు సంబంధించిన సమస్య. కావేరీ, గోదావరీ, కృష్ణా యింకో నదికి సంబంధించిన సమస్య...

(అంతరాయం)

శ్రీ సిపాచ్. రాజేశ్వర రావు:- ఆంధ్ర రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నీటివనరులకు సంబంధించి, పెండింగు ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రంతో సంప్రదించి, ఒత్తిడి తెచ్చేందుకు తీర్మానం చేస్తున్నాము. అంతేగానీ యితర రాష్ట్రాలను కలిపి, వాటిని యిప్పుడు చర్చలోకి తేసుకు రావడం, మరో సమస్యను లేవనెత్తడం మంచిది కాదని గౌరవ సభ్యులను కోరుతున్నాను. అలా చేస్తే మీరు ఈ తీర్మానాన్ని అపార్థం చేసుకున్నట్లే అవుతుంది తప్ప రాష్ట్రానికి న్యాయం జరుగదు. వేరే ఏ పార్టీకే కూడా న్యాయం కాదు. ఆంధ్రుడిగా, ఆంధ్రుల అవసరాలను గుర్తించి, అందుకోసం మనం అంతా సమైక్యతతో పోరాడాలని మనవి చేస్తున్నాను. దయచేసి వేరే విశ్లేషణ పనికి రాదని తమద్వారా మనవి చేస్తున్నాను.

1.20 | శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఇంతకుముందు జనార్ధన్‌రెడ్డిగారు మ. | చెప్పారు కర్నాటక రాష్ట్రంలోని ఆల్మే టీ డ్యామ్ విషయం మనం మాట్లాడుకోవాలి అని మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి ఉంది. అందుకని రేపు తీర్మానం తెస్తున్నాము దానిని సపరేట్‌గా తీసుకొని చర్చించి యాక్షన్ తీసుకొంటుమాని మీకు తెలియచేస్తున్నాను.

ప్రభుత్వ తీర్మానము: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఆంధ్రప్రదేశ్‌కు సమగ్రాభివృద్ధి, న్యాయం జరగాలి. అన్నే విషయాల్లో మీఅందరి కంటే కూడా మాపార్టీ చిత్తశుద్ధితో కృషిచేస్తుంది. అందువల్ల మమ్ములను పెద్దలు రాజేశ్వరరావుగారు కాని ఇంకొకరు కాని అవమానించవలసిన అవసరంలేదు. ఒక ప్రాజెక్టు కోసం 30, 40 సార్లు కొర్రీలు పడ్డాయి అని చెప్పారు. ఫ్లోరు లీడర్ను మీటింగ్‌లో అడిగినప్పుడు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న శ్రీ పి.వి. నరసింహారావుగారు కాని, రంగయ్యనాయుడుగారు కాని అక్కడ ఉన్నటువంటి ఎం.ఎన్. రెడ్డిగారు కాని మనం రాష్ట్రం మీద శీతకన్ను వేసి మనకు రాకుండా చేశారనే ఆలోచన ఏమ్మెనా ఉన్నదా అని మేము అడిగినప్పుడు, ఇంత బధపడిపోలేదు లేదు అని ఖచ్చితంగా చెప్పాడు అప్పుడు ముఖ్యమంత్రిగారు చాలా ఉన్నతమ్మెన భావన తెలియచేశారు. మేము పర్శనల్‌గా ప్రధాన మంత్రిగారు కాని లేకపోతే రంగయ్యనాయుడు కానీ రాష్ట్రం యొక్క వ్యతిరేక విధానాలు అవలంబించరని అడిగితే నేను అంగీకరించను " అనే మాట చెప్పడం జరిగింది. ఫెడరల్ రిలేషన్ షిప్ మెయినటేయిన్ చేయడంతో ప్రధాన మంత్రి గురించి కాని లేక రంగయ్యనాయుడు గురించి కాని ప్రత్యకంగా చెప్పవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను. ఇన్నే సంవత్సరాలు పెండింగులో ఉన్నాయి అంటే దానికి కారకులు ఎవరు? ఇవి అన్నే ప్రజానీకం తెలుసుకోవలసిన అవసరం ఉన్నది

(అంతరాయం)

దీనికి సంబంధించిన ఇంజనీర్లు ఉంటారు, సెక్రటరీలు ఉంటారు జలవిద్యుత్ సంఘంలో ఇంజనీర్లు సెక్రటరీలు ఉంటారు. ఈ కొర్రీలు ముఖ్యమంత్రిగారో, ప్రధానమంత్రిగారో లేకపోతే రాజకీయ నాయుకులో చేసేది కాదు టెక్నికల్ సబ్జెక్టు సంబంధించిన కొన్సెస్ వేస్తుంటాం అందువల్ల మా పార్టీ ప్రభుత్వం సస్యశ్యామలం కావాలంటే మేము వ్యతిరేకము అనే భావన మీకు ఉండడం చాలా దురదృష్టకరం. ముఖ్యమంత్రిగారు కృషి చేసినందువల్లే వచ్చిందని చెబుతున్నారు, క్రెడిట్ తీసుకోమనండి మాకు అభ్యంతరం లేదు. కాని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తరువాత బాధ్యత గల ప్రభుత్వం ప్రకటించిన తరువాత మంత్రిగారు ప్రకటించిన తరువాత అది కాకపోతే రేపు పొద్దున ఎన్నికలు అప్పుడు ఉపయోగించుకోవచ్చును. ఒక పబ్లిక్ మీటింగుకు మీరు వెళ్లారు అనుకోండి అక్కడ అక్కెడే ఒక పని శాంక్షన్ చేశారు అనుకోండి ఎన్ని రోజులకు ఆర్డర్లు వస్తాయి? కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది వేయిట్ చేయండి. ఈ శాసన సభను రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవద్దు. ఈ రాజకీయ ప్రచారాన్ని ప్రజలు ..న్నమ్మరు మీరు చెపితే ప్రజలు విశ్వసిస్తారని ఓట్లుపడతాయని ఆశించడం పొరపాటు. ప్రజల తీర్పు ఖచ్చితంగా వస్తుంది. మీరు చెప్పేదానికి చేసేదానికి పొంతన కుదరడం లేదనే మాట మనవిచేస్తున్నాను. తీర్మానం ఇప్పుడు మనం పెట్టుకోవలసిన అవసరంలేదు. కేంద్ర ప్రభుత్వం 5 ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చిన మాట మీ అందరికి మనవిచేస్తున్నాను. పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతి కావాలని కోరుతూ తీర్మానం పెడితే మంచిదే కాని కేంద్ర ప్రభుత్వం 5 ప్రాజెక్టులకు

అనుమతి ఇచ్చిన తరువాత మరల తీర్మానం పెట్టి రాజకీయం చేసి దీనిని ప్రచారం చేస్తూ ఎన్నికల్లో ఉపయోగించడం మీకు ధర్మంగా లేదని మనవిచేస్తున్నాను. తీర్మానంలోని 3వ పేరాలో "కేంద్ర ప్రభుత్వ సహకారం" డబ్బుకు సంబంధించినదని చెప్పారు ప్రాజెక్టు కట్టడానికి ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం కావాలని కోరడంలో తప్పులేదు. మనం కోరుకొన్న ఈ హోర్షన్ వరకు అబ్బిపెట్టివేసి ఆ హోర్షన్ ఎలిమినేట్ చేస్తే బాగుంటుందని అభిప్రాయం ఉంది. భారతదేశంలో 40, 50 సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలించినా ఆనాడు దుర్భిక్షంలో పంటలుపండక ప్రజలు తిండి లేక అవస్థపడుతున్న ప్రజలు ఇవ్వాళ మనదేశం నుండి లక్షాలాది టన్నుల బియ్యాన్ని ఎక్సపోర్టు చేసే స్థితిలో ఉన్నాము. ఎన్నో ప్రాజెక్టులు కట్టుకొన్నాము దేశం సమగ్రంగా అభివృద్ధి చెందింది ప్రాజెక్టులు గతంలో కట్టలేదంటే ప్రజలు నమ్మరు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టులు కట్టడంవల్ల లక్షలాది టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినాయి ఈ విషయం ఒక సారి ఆలోచించండి ఈ విధంగా బురద చల్లడం మంచిదీ కాదు. మన రాష్ట్రానికి గర్వకారణమైన వారు ప్రధాన మంత్రిగా దేశాన్ని పరిపాలిస్తున్నారు. వారికి మన రాష్ట్రం ఎడల మన రాష్ట్ర ప్రజలలోను సత్సంబంధాలు ఉన్నాయి మరియు మంచి అభిప్రాయం కూడా ఉంది. కల్లబొల్లి మాటలుచెప్పితే ఓట్లు వస్తాయి అంటే అది చాలా పొరపాటు. ఈ తీర్మానం శాసన సభలోపెట్టి రాజకీయాలతో ముడి పెట్టవలసిన విషయం కాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సత్సంబంధాలు కలిగి ఉండాలి అంటే ఇటువంటి తీర్మానాలు ఎప్పుడూ శాసన సభలో తేసుకురావడం మంచిదని మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, through you I want to make one submission. Just as much as the Government of India is constitutionally provided for, even the State Government Government is constitutionally provided. Our Constitution does not envisage a rule of Secretaries. It is the rule by political executive. Basically Secretaries are there to assist the GOvernment in the discharge of their duties. Just to throw the blame on a Secretary who is not accountable either to Lok Sabha or Assembly directly, is not correct. It is undomocratic. Both the Governments should work complementarialy in people's interest. We are a free nation. There is no need to subjugate ourselves. I am just sorry. The ruling party at the centre giving this type of interepretation to our COnstitution is not desirable. The tone also is of a different type. It is a threatening type of tone. It is not a conciliatary type of tone. I can assure, that whatever happens to the State Government we will not succumb to the threats. That much I can assure.

ప్రభుత్వ తిర్మానము: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కెంద్ర ప్రభుత్వ అనుమతి గురించి.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, మంత్రిగారు ఒక సబ్‌మిషన్ ఇచ్చారండీ దానికి బదులు నేను కూడా ఇస్తున్నాను. చాలా హార్ష్‌గా మాట్లాడారు లేకపోతే నింద వేసినట్లు మాట్లాడారు మీ ద్వారా చక్కగాతేర్మానం పెట్టారు. పెండ్లి ముందర ఎన్నో ఆరాలు తీశారు. కాని పెండ్లికొడుకు పెండ్లి పందిట్లో కూర్చొనగానే రేపు సంసారం చేయకపోతే జాగ్రత్త అన్నట్లు వార్నింగ్ ఇచ్చి పెండ్లి చేసినట్లు ఉంది. అసెంబ్లీలో కూర్చొన్న తరువాత అన్నీ వివరాలు చెప్పిన తరువాత ఎవర్నైనా సెకండు ఒపినియన్‌కు వస్తేనే అసలు పొలిటిషియన్ అవుతాడండి. దయచేసి దానిని పొలిట్‌కల్ చేయవద్దు. Is there any politician who can deny thos proposal? Nobody. దయచేసి దానిని 1.30 మ. మనము పొలిటికల్‌నైజ్ చేయవద్దు, అది ఎవరు మాట్లాడినా Let us not politicalise it. Sincerely let us make an attempt for recommending this. అంతే తప్ప పొలిటికల్‌నైజ్ చెయవద్దని తమ ద్వారా మనవి చెస్తున్నాను.

శ్రీ బి. రాజశేఖరరెడ్డి (నందికొట్కూరు):- ఈ పెండింగ్ ప్రాజక్టుల విషయములో ముఖ్యంగా నిరంతరం కరవుకాటకాలకు గురవుతున్నటువంటి రాయలసీమ రైతాంగము, తెలంగాణా రైతాంగము చాలా నష్టపోయే పరిస్థితి ఉంది. ప్రజానీకం ఎవరు దీక్కు మాకు అని ఎదురుచూస్తున్న ఈ తరుణములో ఈ పెండింగ్ ప్రాజక్టుల క్లియరెన్స్ ఈనాడు ఎంతయినా అవసరం. ముఖ్యంగా ఈనాడు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది, ఐ మీన్, డేట్స్ ప్రొగ్రాము ఫిక్స్ చేశారు. ఈరోజు మనము ఈ పెండింగ్ ప్రాజక్టుల విషయములో ఒక రిజల్యూషన్ అసెంబ్లీలో ఆమోదించి పంపడం దీనిలో నాకు ఏమీ పెద్దగా మనకు ఉపయోగపడుతుందని అనుకోవడం లేదు. ఎందుకంటె ఈనాడు పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా నంద్యాల నియోజకవర్గములో ఎన్నికయినప్పుడు ఆయన ప్రధాని అయినాడు, మొట్టమొదటిసారిగా తెలుగువాడు ప్రధాని అయ్యాడని ఎంతో సంతోషించాము. అదే రకంగా మా నియోజకవర్గానికి, నంద్యాల నియోజకవర్గానికి వచ్చినప్పుడు ఆయన ఈ వ్యాంఛాన్ని సస్యశ్యామలం చేస్తాడు, మన ప్రధానమంత్రి తెలుగువాడు అని చెప్పి ఎన్నో కలలుకన్నాము, అద్దాలమేడలు కట్టుకున్నాము. కాని జరిగింది ఏమిటంటే ప్రధానమంత్రిగారు మన రాష్ట్రం వాడు అయినప్పటికి అక్కడ నిరాటంకముగా ఆయన అయిదు సంవత్సరాలు పరిపాలన సాగించినప్పటికి కూడా మన రాష్ట్రం యొక్క, ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో ఉన్నటువంటి ప్రజానీకం యొక్క బాగోగులను చూసిన పాపాన పోలేదు. మేము ఎన్నో కలలుకని ఈ రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా మా నియోజకవర్గ ప్రజలు మరి ఆయనను గిన్నీసుబుక్ రికార్డ్ స్థాయిలో మెజారిటితో గెలిపించినాము ఈ ప్రాజక్టుల క్లియరెన్స్ ఇచ్చి కరవు కాటకాలను తీరుస్తారనిచెప్పి ఆశించాము. కాని ఈనాడు జరిగింది ఏమిటి? ఒక్క ఇంచ్ కూడా కదలలేదు. ప్రధానమంత్రిగారు చేసినది ఏమీ లేదు, మా నియోజకవర్గానికి కాని, లేకపోతే ఈ రాష్ట్ర ప్రజానీకానికి కాని ముఖ్యంగా తెలంగానావాసుల కోసం కాని. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల ప్రజల కరవుకాటకాలకు గురవుతున్నారు, అక్కడ రాయలసీమ నుంచి ప్రధానమంత్రి పోటీ చేసి గెలిచారు అనుకుంటే ఈ రెండు ప్రాంతాలకు కూడా న్యాయం చేయలేదు. ఆయన ఏ రకంగాను మాకు సహాయసహకారాలు అందించలేదు.

ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా ఒక మాట అడుగుతున్నాను· ఈనాడు ఎన్నికల ప్రొగ్రాము ఫిక్స్ అయిపోయిన తరువాత, దీంపుడు కళ్లెం దగ్గర ఉన్నటువంటి ఆ పార్టీకి ఈనాడు ముఖ్యమంత్రిగారు రిజల్యూషన్ పాస్ చేసి పంపించే దాంట్లో అర్థం లేదని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను· మరి ఆ పార్టీకి జీవం లేదు· ఆ పార్టీని అందరూ కూడా ప్రతిరేకించే పరిస్థితి ఉంది· మా ప్రాంతములో ప్రజానీకానికి కూడా ఏమీ చేయలేదు· కేవలం పొలికాఫ్టర్‌లో దిగాడు, మా మీద పొలికాఫ్టర్‌లో తిరుగుతూ రుమ్ముకొట్టాడు, ప్రజానీకానికి ఏమీ చేయలేదని చెప్పి అసంతృప్తికి గురయిన ఈ సమయములో ముఖ్యమంత్రిగారు రిజల్యూషన్ పాస్ చేసి పంపడం న్యాయంగా లేదు· ఈ రిజల్యూషన్ చేయడం వల్ల, పంపడం వల్ల ఒరిగిపోయేది ఏమీ లేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను·

Mr. Speaker:- I am to announce to the House that a working lunch has been arranged to all the Hon. Members at 1.30 P.M. today, i.e., the 21st March, 1996 by the side of Committee Hall No. 1. All the Members are requested to participate in the lunch. Press is also invited for the lunch.

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈరోజు ఈ పెండింగ్ ప్రాజెక్టుల క్లియరెన్స్ అనేది ఈ రాష్ట్రానికి, అన్ని పక్షాలకు సంబంధించిన సమస్య, మిత్రులు బాపిరాజుగారు చెప్పారు, చాలా సంతోషం, ఇందులో ఎవరం అయినా ఏమీ ఉండదు అని కాని ఆ పార్టీకి చెందిన సభ్యులు గాదె వెంకటరెడ్డిగారు, జనార్దన్‌రెడ్డిగారు చెప్పారు ఏదో పొలిటికలైజ్ చేసి ప్రచారం పొందాలని చేస్తున్నారని· ఇది ఈరోజు···

శ్రీ కె· బాపిరాజు:– నేను అదే చెప్పాను·

శ్రీ కె· ఎర్రనాయుడు:– మీది రికార్డులో ఉంది· పోనీ లెండి, విడదీయడం లేదు· కాబట్టి నేను మనవి చేసేది ఏమిటంటే ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభలో ఈరోజే ప్రవేశపెట్టిన సమస్య కాదు· ఈ రాష్ట్రములో నిరంతరం ఈ ప్రాజెక్టుల క్లియరెన్స్ గురించి ప్రతి పర్యాయం శాసనసభలో వర్చిస్తున్నాము· కాబట్టి, నేను మనవి చేస్తున్నాను· ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఈ పెండింగ్ ప్రాజెక్టుల క్లియరెన్స్ కాలేదు అంటే కేంద్రాన్ని పరిపాలించిన పాలకుల నిర్లక్ష్యం అని చెప్పి చెప్పకతప్పదు· ఏ ప్రభుత్వం కేంద్రాన్ని పాలించినా ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక్క ప్రాజెక్టుకు కూడా క్లియరెన్స్ రాలేదు· ఈరోజు మనము తీసుకుంటే సాక్షాత్తు ఇందిరా గాంధీగారి చేతుల మీదుగా ఫౌండేషన్ వేసినటువంటి తెలుగు గంగకు ఈరోజుకు క్లియరెన్స్ రాలేదు అంటే కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మీద ఎంత నిర్లక్ష్యం చూపిస్తున్నదో అని చెప్పడానికి ఒక మచ్చుతునక అని మనవి చేస్తున్నాను· ముఖ్యమంత్రిగారు ఆరు మాసాలలో కేంద్రానికి అరు పర్యాయాలు వెళ్లి, అధికార యంత్రాంగాన్ని ఢిల్లీలో పెట్టి అన్ని క్లియర్ చేయాలని చెప్పి మనము వివరణ ఇచ్చినప్పటికి కూడా ఇంతవరకు ఒక ప్రాజెక్టు కూడా

క్లియర్ కాలేదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంగా వంశధారకు సంబంధించి తీసుకుంటే రు. 275 కోట్లు ఎన్.ఎస్.ఆర్ రేట్స్ ప్రకారం ఉన్నటువంటి ఆ ప్రాజక్టుకు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వనందువల్ల ఈరోజు రు. 710 కోట్లకు చేరుకుందని మనవి చేస్తున్నాను. 1986లో, 1987లో, 1994లో కూడా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించినటువంటి ప్రాజక్టు ఈరోజు అమలుకాకుండా ఉంది అంటే కేంద్రము ఏమి చేస్తున్నదని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను. ఈరోజు ఈ తీర్మానం చేయాలి, అన్ని పక్షాలు కూడా ఆమోదించాలి, లేకపోతే ప్రజలు క్షమించరు, ఇంతకంటె మించినటువంటి సమస్య ఈ శాసనసభకు లేదు. కాబట్టి, అన్ని పక్షాలు రాష్ట్రములో ఉన్నటువంటి తీవ్రమైన ఈ సమస్యను, మన ఏంగ్లయిటీని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి అన్ని ప్రాజక్టులకు క్లియరెన్స్ పొందడానికి అందరు యునానిమస్‌గా ఈ రిజల్యూషన్‌ను ఆమోదించాలని ఈ సభకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు తీర్మానం పెట్టారు. చాలా మంది తీర్మానం పైన వారి అభిప్రాయాలు చెప్పారు. ఈ తీర్మానం చాలా ముఖ్యమైనది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కోరేది ఒక్కటే. భారీ, మధ్యతరహా సాగునీటి పారుదల ప్రాజక్టులకు అనుమతి ఇవ్వాలని, క్లియర్ చేయాలని తీర్మానం ఉంది. ఈ తీర్మానాన్ని ఎవరు వ్యతిరేకించవలసిన అవసరం లేదు. ఇందులో రాజకీయాలు చేయవలసిన అవసరం లేదు. కాబట్టి ఈ తీర్మానానికి అనుకూలంగా ఎవరు ఓటు ఇస్తారు, వ్యతిరేకముగా ఎవరు ఉన్నారు అనే దానికి ఈ తీర్మానానికి ఓటింగ్ పెట్టాలని నేను కోరుతున్నాను.

1.40 మ. | శ్రీ కె. రామకృష్ణ (అనంతపురం):- ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ, బలపరుస్తూ ఒక విషయం చెప్పదలచుకొన్నాను అధ్యక్షా.

రాయలసీమ జిల్లాల్లోని అత్యంత కరువుపీడిత ప్రాంతాలకు నీటిని అందించే హంద్రీ-నీవా పథకానికి సంబంధించి పెండింగ్ ప్రాజెక్టుల పట్టికలో చేర్చలేదు. దీని గురించి ఒకవేళ ఇంతకు ముందే పంపారా? పంపకపోతే ఇప్పుడైనా పంపాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఇదే సందర్భంలో నేను కాంగ్రెస్ పార్టీ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను - రాయలసీమ జిల్లాల్లోని నీటి అవసరాలు తీర్చేందుకు గాను గండికోట ప్రాజెక్టుకు ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేయాలని అనాడు కాంగ్రెస్ పార్టీ వారు పాదయాత్రలు చేశారు. హంద్రీ-నీవా పథకానికి శంఖుస్థాపన చేయాలని అక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనంత వెంకటరెడ్డిగారు అన్ని పక్షాల వారినీ కోరడం జరిగింది. తీరా, ముఖ్యమంత్రిగారు మొన్న ఉరపకొండ వద్ద గండికోట ప్రాజెక్టుకు

శంఖుస్థాపన చేయడానికి వస్తే ఇదే కాంగ్రెస్ వారు మళ్లీ నల్లజండాలు పట్టుకొని అక్కడకు వచ్చారు, మరి దీనిని రాజకీయం అంటారా? ఇంకేమంటారో మీరే చెప్పాలి. ఇక్కడ అన్ని పక్షాల వారు ఉన్నారు కాబట్టి ఈ విషయాన్ని వారు గమనించాలని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ యొక్క ద్వంద్వ వైఖరిని ప్రజలు హర్షించరు దానిని గుర్తించుకోమని కోరుతున్నాను.

మొన్న ఉరవకొండలో ముఖ్యమంత్రిగారు బహిరంగ సభలో మాట్లాడుతూ హెచ్.ఎల్.సి. మోడ్రనైజేషన్ గురించి ప్రకటించారు. దానిని కూడ పెండింగ్ ప్రాజెక్టులో మెన్షన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంకరెడ్డి (మార్కాపురం):– ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ, మొన్న అయిదవ తేదీన వెలిగొండ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేస్తూ, కరవు ప్రాంతాలకు నీరు అందించే వెలిగొండ ప్రాజెక్టును కూడ పెండింగ్ ప్రాజెక్టుల జాబితాలో చేరుస్తామని చెప్పారు. కాని దీంట్లో లేదు. దాని గురించి ముఖ్యమంత్రిగారు సవివరంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):– అధ్యక్షా, పెండింగ్ ప్రాజెక్టులను సాధించుకొనే దానికి, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలను సస్యశ్యామలం చేసే దానికి ఎవరూ అభ్యంతరం చెప్పడం లేదు. చెప్పం కూడా, కాని ఒకటి సభ్యులు దయచేసి గమనించాలి. ఎన్నికల షెడ్యూల్ అనౌన్స్ చేసిన తరువాత ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం ఎంతవరకు భావ్యం? నిన్నటి రోజున ప్రధానమంత్రిగారు అమేథీకి వెళ్లి...

(అధికార తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎందుకు తొందరపడుతున్నారు. ఒక నెలలో తెలిసిపోతుంది.. అందరి జాతకాలు. ఎందుకు తొందరపడుతున్నారు. నిన్న ప్రధానమంత్రి అమేథీకి వెళ్లి ఒక రిఫైనరీకి శంఖుస్థాపన చేయవలసి ఉండగా, ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించినందున, అప్పటికే ఫిక్స్ అయిపోయిన ప్రోగ్రామ్‌ను వాయిదా వేసుకొన్నారు. కాబట్టి మీరు కూడ దయచేసి ఆలోచించండి. ఏదో రాజకీయ కోసం చేయవద్దు. ఇప్పుడే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. ఆయనకొంత భాగమే చెప్పారు. వారి పార్టీ జనతాదళ్‌లో ఉంది. వారి పార్టీ వస్తుందో,లేక మీపార్టీ వస్తుందో నెల, నెలన్నర రోజుల్లో తేలిపోతుంది. కాబట్టి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం న్యాయం కాదు. ధర్మం కాదు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లే అవుతుందని చెప్పి నేను ఖచ్చితంగా చెపుతున్నాను. ఈ తీర్మానాన్ని ఇప్పుడు ప్రవేశపెట్టడం మంచిది కాదు అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మీరు ఏదో రాజకీయ పబ్బం గడుపుకోవేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనపడుతున్నది. ఇంత కాలం ఆగి, ఇప్పుడేదో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత పెండింగ్ ప్రాజెక్టుల సాధన అనే పేరుతో మీరు తీర్మానాన్ని ప్రవేశపెట్టడం మంచిది కాదు అని తెలియచేసుకొంటున్నాను.

శ్రీ సివాెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, మీరు ప్రవేశపెట్టిన తీర్మానంలో ప్రస్తావించిన అయిదు ప్రాజెక్టుల విషయంలో ఇప్పటికే కేంద్రప్రభుత్వం అనుమతి జారీ చేసినట్లు, ఆమోదించినట్లు పత్రికా ప్రకటనలో చెప్పబడింది. పులిచింతల, కృష్ణాడెల్టా ఆధునీకీకరణ, భీమా ఎత్తిపోతల పథకం ఎస్.ఆర్.ఎస్.పి. II ప్రాజెక్టు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ – ఈ అయిదు నీటిపారుదల ప్రాజెక్టులకు వెంటనే లాంఛనపూర్వకంగా సమగ్రమైన ఆమోదం తెలియచేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని చెప్పి మళ్లీ ఈ తీర్మానంలో చెప్పారు. పత్రికల్లో వచ్చింది కదా, ఇంకా ఈ తీర్మానం ఎందుకు? కాబట్టి దీనిని ఓటింగ్‌కు పెట్టండి.

మిస్టర్ స్పీకర్:– ఐ విల్ పుట్ ఇట్.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– స్పీకర్ సార్, గతంలో కూడ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లో కిలో రెండు రూ.లకు బియ్యం పథకం, మద్యనిషేధ పథకం కొరకు కేంద్రం నుండి ఆర్థిక సహాయం పొందాలని చెప్పి, ఒకటి, రెండు తీర్మానాలను చేయడం జరిగింది. ఈ రోజు పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఒక తీర్మానం చేస్తున్నారు. నేను ముఖ్యమంత్రిగారితో మనవి చేసేదేమిటంటే, మనం చేసే తీర్మానం రాజకీయాలకు అతీతంగా ఉండాలి. మన ఉద్దేశ్యం చాల నిండుగా ఉండాలి వెలితి కనిపించకూడదు. ఆ రోజున ఆ తీర్మానాలు చేసిన తరువాత, తీర్మానాలుగానే ఉండిపోయాయి. కాని వాటి మీద ఫాలో–అప్, యాక్షన్ లేదు. ఆ విధంగా అంటే ముఖ్యమంత్రిగారు అంటారు – కేంద్రంలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా, మీరుకూడ మాతో వచ్చి సహాయం అందేటట్లు చేయండని. మేము ఎప్పుడూ అడ్డుపడలేదు ఇప్పటికే అడ్డు పడటం లేదు. అధ్యక్షా, మా పక్కాన వెంకటరెడ్డిగారు, రవీంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా, పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఎవరికీ కూడ రెండవ ఆలోచన ఉండదు. పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో రెండు మాటలు ఉన్నాయి. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని మొదటి వ్యాఖ్యలో ఉంటే, రెండవ వ్యాఖ్యంలో ఏమి ఉందంటే, మొన్న కేంద్రప్రభుత్వం క్లియర్ చేసిన అయిదు ప్రాజెక్టుల గురించి కూడ చెప్పారు మొత్తం పెండింగ్ ప్రాజెక్టులోల్లో మొన్న క్లియర్ చేసిన అయిదు ప్రాజెక్టులు కూడ ఉన్నాయా? అన్నిటి కంటె ప్రధానమైనది పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయాలంటే డబ్బు కావాలి ముఖ్యమంత్రిగారు చాల సందర్భాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆర్థిక పరిస్థితి విషయంలో శ్వేత పత్రం ఒకటి పెడితే మన ఆర్థిక

పరిస్థితి ఏమిటో తెలుసుకోవచ్చు అనుకొన్నాం. కాబట్టి నేను ఈ సందర్భంగా మనవి చేసేదే ఏమిటంటే, పార్లమెంట్ ఎన్నికలంటే, రాష్ట్ర శాసనసభ ఎన్నికలు కాదు. ఇది దేశానికి సంబంధించిన ఎన్నికలు. అటువంటి ఎన్నికలను ఒక ప్రక్కన పెట్టుకొని, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత మీరు నిజంగా మంచి అనుకొంటేమీరు పెట్టండి, మాకు అభ్యంతరం లేదు. కాని ఈ తీర్మానానికి ఏమ్మెనా నీండుదనం సాధించుకోవాలంటే, ఈ సమయంలో పెట్టడం సమంజస్యంగా ఉండదనే ఆలోచనే తప్ప మరొకటి కాదు. దీనిని మేము రాజకీయం చేయాలనే తలంపు అసలే మాకు లేదు.

శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాల్లరేవు):– అధ్యక్షా, మన రాష్ట్రాభివృద్ధి కొరకు పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే క్లియర్ చేయమని చెప్పి తీర్మానం పెట్టడం చాల మంచిదే. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా చాల అవసరం కూడా. అయితే ఈ సందర్భంగా ఒకటి మనవిచేస్తున్నాను – గతంలో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక దఫాలుగా కేంద్రాన్ని ఈ యొక్క పెండింగ్ ప్రాజెక్టుల విషయమ్మె తీర్మానాలు ప్రవేశపెట్టడం, డిమాండ్ చేయడం జరిగింది. మేమంతా కూడ ఢిల్లీ వెళ్ళి, అప్పటి ప్రధానమంత్రి అయిన రాజీవ్‌గాంధీగారితో మాట్లాడం కూడా. అయితే మన చంద్రబాబు నాయుడుగారు కూడ ఢిల్లీకి ఆరుసార్లు వెళ్ళానని చెపుతున్నారు. మంత్రుల్ని కలిసానని చెపుతున్నారు. ఎన్.టి. రామారావుగారు అనాడు గట్టిగా అడిగితే కేంద్రం మీద దెబబాడుతున్నారని విమర్శించారు. ఈనాడు చంద్రబాబునాయుడుగారు మాత్రం "మేము సెంట్రల్ గవర్నమెంట్‌తో రిలేషన్‌షిప్ మేయిన్‌టేయిన్ చేసుకొంటాం, అన్నీ సాధిస్తాం" అని చెపుతున్నారు. ఈ ఆరు నెలల్లో ఆరు సార్లు ఢిల్లీకి వెళ్ళి మీరు సాధించింది ఏమిటి? ఈయన ఢిల్లీకి వెళ్ళితే వాళ్లు మొండి చేయిచూపిస్తే ఈయన బిక్కమొగం వేసుకొని వచ్చారు. రాష్ట్ర ప్రగతి కొరకు ఈ తీర్మానాన్ని ఆమోదించమనే కోరుతాము కాని వ్యతిరేకించడం లేదు. కాని ఎన్.టి. రామారావు కంటే మీరు ఎక్స్‌ట్రా ఏమి చేశారు? ఎన్.టి. రామారావు కన్నా ఎక్కువ ప్రాజెక్టులు సాధిస్తామని, సెంట్రల్ గవర్నమెంట్‌తో రిలేషన్‌షిప్ మేయిన్‌టేయిన్ చేస్తామని చెప్పారు. ఏమి సాధించారు అని చెప్పి మీ ద్వారా వారిని అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

1.50 మ. శ్రీ ఎన్. రఘురామ్ (జగ్గయ్యపేట):– అధ్యక్షా, ఈనాడు ఈ పెండింగు ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ విషయం ఈనాటిది కాదు. ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగు ప్రాజెక్టుల విషయం వింటున్నాము. దశాబ్ది కాలం నుంచి ప్రాజెక్టులకు క్లియరెన్సు సాధించుకోలేకపోతున్నాము. 1988 ఆగష్టులో తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులందరమూ ఢిల్లీ వెళ్ళి పెండింగు ప్రాజెక్టుల కోసం ప్రధాని ఇంటి ముందు నిరసన తెలియజేయడానికి వెళితే ఆ రాజున లాఠీ ఛార్జి జరిపినప్పటి నుంచీ ఎన్నో సందర్భాలలో ఈ శాసన సభలో, బయటా కూడా ఈ విషయం మాట్లాడుకున్న విషయం వాస్తవం. అయినా సరే కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏ మాత్రం కూడా ముందుకు రాకుండా ఈ

విషయమ్మీద కనీసం పట్టింపట్టినట్లు ఉండి దీనిని సాధించుకోవాలన్న విషయం కూడా మర్చిపోయే ప్రవర్తిస్తున్న వాస్తవాలను మాస్తున్నాము. పులిచింతల ప్రాజెక్టు నిన్నామొన్న క్లియరెన్సు ఇచ్చామని అంటున్నారు. అయినా ఇంకా అది రాని పరిస్థితి మాస్తున్నాము. కృష్ణా డెల్టాలో 20 లక్షల ఎకరాలకు వాటర్ సప్లయ్ జరిగితేలకరిలో జూన్, జులైలో నీటిని ఇచ్చినట్లయితే పంట దిగుబడినీ ఎక్కువ చేయడానికి అవకాశం ఉండే ప్రాజెక్టు. నాగార్జున సాగర్ క్రింద ఈ ప్రాజెక్టు కట్టినట్లయితే క్రింద ఉన్న టియిలెండ్ ఏరియాలకు కూడా సరిగా నీళ్లు అందుతాయన్న ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకుంటే ఈ రోజు క్లియరెన్స్ వచ్చిందా, రాలేదా అన్న విషయం ఉంది దీనికి క్లియరెన్స్ త్వరగా ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని మరొకసారి బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రత్నకుమారి (విజయవాడ తూర్పు):- అధ్యక్షా, గత 6 సంవత్సరాల నుంచి చాలా మంది పెద్ద పెద్ద సీనియర్స్ ఇక్కడున్నారు. 6 సంవత్సరాల నుంచి నేను శాసన సభ్యురాలిగా ఆంధ్ర రాష్ట్ర పెండింగు ప్రాజెక్టుల గురించి ఎంతో మంది శాసన సభ్యులు ఇక్కడ మాట్లాడడం విన్నాను. గత 5 సంవత్సరాలలో కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉంది. అక్కడ ప్రధాన మంత్రి కూడా మన రాష్ట్రం వారే. ఆ రోజున అందరమూ అనుకున్నాము. మనకున్న ప్రాజెక్టులు అన్ని కాకపోయిన్నా కనీసం మేజర్ ప్రాజెక్టులకు అయినా మేలు జరుగుతుందని. ఇక్కడ మనం ఏమనుకున్నా కూడా మొత్తం ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం ఎదురు చూసింది. ఇప్పుడు ఈరోజున ఈ శాసనసభలో పెండింగు ప్రాజెక్టుల విషయంలో ఒక తీర్మానం ప్రవేశ పెట్టారు. దీనిని ఎందుకు రాజకీయం చేసి "రేపు ఏదో ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి తెలుగుదేశం పార్టీ వాళ్లు పెడుతున్నారని" చెప్పి విమర్శించే విధానం అర్థం కావడం లేదు. దీని మీద వోట్లు అధారపడి ఉంది కాబట్టి ఇప్పుడు తీర్మానం పెడుతున్నారని అంటున్నారు. కాని నేను ఇక్కడ సీనియర్‌గా ఒక మాట చెప్పదలచుకున్నాను. ఇక్కడ టి.వి.లు పని చేస్తున్నాయి. ప్రతి గుడిసెలో జీవించే ప్రజలు చూస్తున్నారు. మన రాష్ట్రానికి ప్రాజెక్టులు రాకుండా చేస్తున్నది ఎవరూ అన్నది, రేపు వోటు ఎవరికి వేయాలి అన్నది ఇక్కడ జరుగుతున్న ఈ చర్చలను బట్టి వాళ్లు ఈ పాటికే నిర్ధారించుకుని ఉంటారు. ఇది నేను ఒక పార్టీపరంగా, వరం ఇంకో రకంగా చెప్పడం లేదు. సీనియర్ మెంబర్‌తో చెబుతున్నాను. ఒక ప్రాజెక్టు వస్తే అది మన రాష్ట్రానికి వస్తుంది. ఇవ్వాళ ఒక శాసన సభ్యుడు మాట్లాడుతూ తన కాళ్లు పని చేయడం లేదు, చేతులు పని చేయడం లేదు ఫ్రస్ట్రేషన్‌తో అని అంటున్నారు. ఒక రైతు బంగారం లాంటి పొలం ఉండి పండించుకోలేని పరిస్థితిలో ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాను అని చెప్పుకునే దీన పరిస్థితిలో ఉన్నప్పుడు ఇంత హీన పరిస్థితులను రాజకీయం చేసుకుని మాట్లాడడం భావ్యం కాదు. చంద్రబాబు ఇప్పుడు తీర్మానం పెడుతున్నాడు కాబట్టి రేపు ఎన్నికలలో ఏదో అయిపోతుంది, ఆ క్రెడిట్ వాళ్లకు పోతుంది అన్న ఆలోచనే కాని ఈ ప్రాజెక్టులు మనం అందరమూ కలసి తెచ్చుకుంటే...

(చప్పట్లు)

ఇది మన రాష్ట్ర ప్రజల ప్రయోజనానికే ఉపయోగ కరంగా ఉంటుంది. మన రాష్ట్ర ప్రజలు హర్షిస్తారు అన్న ఆలోచన ప్రతి ఒక్కరికీ కలగాలి. కొంతమందికి బాధ కలగవచ్చు. యమ్ టాకింగ్ వీత్ సిన్సియర్ మైండ్. నాకు ఏమీ బాధ లేదు. నాకు ప్రత్యేక కృష్ణ ఉంది. నాకు వాటర్ ప్రాబ్లమ్ లేదు. కాని ఆంధ్ర రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించమని అడుగుతున్నాను. ఇంతకు ముందు రాజేశ్వర రావుగారు మాట్లాడారు. వయసు బాలా మంది పెద్దవాళ్ళు వ్యక్తులున్నారు, కొన్ని కోట్ల రూపాయలు ఇస్తే దేశాలున్నాయి అప్పులిచ్చి ఈ ప్రాజెక్టులు కట్టడానికి ఉన్నారన్నారు. దురదృష్టం చాలు గుండెపోటు వచ్చినా కూడా మన రాజకీయ బుద్ధులు ఎలా ఆలోచిస్తున్నాయంటే – ఇంకా ఒకరు రేపు సెంట్రల్‌లో మేము ఏలబోతున్నామన్నారు – అది ప్రజలే నిర్ణయిస్తారు.

(చెన్)

నేను కనిక్లూడ్ చేస్తాను ఇటువంటి ప్రాజెక్టుల విషయంలో మన రాష్ట్రానికి మంచి చేయాలని ఆలోచన ఉన్నా కాని చంద్రబాబు నాయుడు ఎన్ని కోట్లు తిన్నాడు, ఇంకో ఆయన ఎన్ని కోట్లు తింటున్నాడు అనకుండా చేయాలన్న మంచి పని చేయగివ్వకుండా చేస్తారు రాజకీయ నాయకులు. కాబట్టి ప్రజలకు చేసే మంచి పనులను రాజకీయం చేయకుండా సి.ఎం. ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని పార్టీ అమోదిస్తే మంచిదని, పార్టీ పరంగా కాకుండా నా ఉద్దేశ్యంగా మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా మహాశయా, ఈ తీర్మానాన్ని హృన్మా బలపరుస్తున్నాను. కాంగ్రెస్ సోదరులు కోట్లు అంటున్నారు. మరు సెంట్లు అంటున్నారు. అవన్ని వద్దు. నేను వెంకట రెడ్డిగారి, బాపిరాజుగారి సలహాలు విన్నాను. వెంకట రెడ్డిగారు సీనియర్ ఎం ఎల్.ఎ. అంతే కాకుండా సీనియర్ అడ్వకేట్ కూడా. అయితే పాపం కేసు ఏదో ఆర్గ్యూ చేయడానికి అన్నమ్ము మాట్లాడుతున్నారు. పత్రికా ప్రకటన మాత్రం చేశారు ఇది అసెంబ్లీ తీర్మానం. ఆంధ్ర ప్రజల యొక్క కోరికను ప్రతిబింబిస్తున్న తీర్మానం. వాస్తవాలు రికార్డులలో ఉన్నాయి. ఇంత కాలం మీరు చేయలేని పని ఇతరులు చేస్తున్నారని మీరు బాధ పడుతున్నారు మాటీజ్ యుపర్ రెస్పాన్సిబిలిటీ? (బాపిరాజు గారిని ఉద్దేశించి) మీరు అధికారంలో ఉన్నారు శేష పోరాటంలో పార్టీనన్న పార్టీ మీది మర్చిపోకండి. బాపిరాజుగారు మీరు అత్యధిక సుంది ఎన్నికయ్యారు. మీ తాతగారు మీరు అందరూ కూడా జాతీయ పోరాటంలో పాల్గొన్నవారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు చైర్‌ను అడ్రెస్ చేస్తూ మాట్లాడండి.

శ్రీ డి. నాగేందర్:– మమ్ములను క్విటిస్మెజ్ చేస్తూ మాట్లాడుతున్నారు. మీరేమీటో మాకు అర్థం కావడం లేదు.

ప్రభుత్వ తీర్మానము: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి.

శ్రీ వంకా సత్యనారాయణ:- మీకు అర్థం కాదు. అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది వాస్తవం.

ఈనాడు ఆంధ్ర ప్రజానీకం యొక్క విరోధుల కోరిక ప్రతిబింబిస్తున్న సమయంలో సరయిన టైంలో సరయిన రిజల్యూషన్ తెచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. దీనిని రాజకీయ కోసం, ఎలక్షన్ ప్రాపగాండా కోసం అంటున్నారు. ఇంత కాలంగా రాక ఎన్నో రకాలుగా త్యాగాలు చేసిన సంగతి ఉంది. ఈ తీర్మానం విషయంలో కాంగ్రెస్ వారు బలపరచాలి. మీ అభివృద్ధి కోసం. మీ సంక్షేమం కోసం. 2.00 ఎట్టి పరిస్థితులలోను ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ వారు బలపరచాలని నేను విజ్ఞప్తి మ. చేస్తున్నాను. రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర క్షేమం కోసం అనేది మరచిపోవడం వారు ఏదయినా అపోజ్ చేస్తే నష్ట, కష్టాలకు గురి అవుతాము కాబట్టి దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్ రవీంద్రనాథ్ (తెనాలి):- అధ్యక్షా, ఈ రోజున కేంద్రంలో పెండింగ్ ప్రాజెక్టుల అనుమతి కోసం గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, దీనిని సభలో వున్న అన్ని పార్టీల వారు సహృదయంతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బలపరచాలని కోరుతున్నాను. అంతేగాకుండా గౌరవ సభ్యులు ఒక మాట అన్నారు. ఈ చివరి నిమిషంలో ఇంత హడావుడిగా ఎందుకు పెట్టవలసి వస్తున్నదని అన్నారు అల్‌రడీ-ఓటర్లు డిస్మెడ్ అయిపోయారు. ప్రజల వద్దకు పాలన, శ్రమదానం, రేషన్ కార్డుల పంపిణీ, మొదలైన కార్యక్రమాలతో ఈ నాటితోనే ఎన్నికల రంగం సిద్ధం అయింది. గౌరవ ప్రధాన మంత్రి ఆంధ్రుడు అయి వుండగానే ఈ ప్రాజెక్టులు తీసుకువస్తే ఆంధ్రులకు గర్వ కారణంగా భావించి ఇవాళ పెడుతున్నాము కానీ ఓట్ల కోసం కాదని మనవిచేస్తున్నాను. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి సి. గోవిందప్ప (కళ్యాణదుర్గ్):- అధ్యక్షా, ఈనాడు పెండింగ్ ప్రాజెక్టుల అనుమతి కోసం ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ఒక విషయం చెప్పదలచుకున్నాను. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో రాయలసీమకు ఏదో అన్యాయం జరిగిపోయింది, సాగు నీరు, త్రాగు నీరు లేకుండా చేశారని గగ్గోలు పెట్టిన దివాకరరెడ్డి, రాజశేఖరరెడ్డిగారు ఆనాడు రాయలసీమ ప్రాంతంలో ఎన్నో ఉద్యమాలు చేపట్టడం జరిగింది. ఈనాడు రాయలసీమ ప్రాంతంలో అయితే ఏమి, రాష్ట్రం మొత్తం మీద అయితే ఏమి పెండింగ్ ప్రాజెక్టుల కోసం అనుమతి అడుగుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశ పెడితే రాయలసీమకు చెందిన కొందరు శాసన సభ్యులు అది ఏదో రాజకీయం అని చెప్పడం చాలా దురదృష్టకరం. ఈనాడు రాయలసీమ ప్రాంత అభివృద్ధికి, అయితే ఏమీ, మన రాష్ట్ర అభివృద్ధికి అయితే ఏమి పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర అనుమతి కోరుతూ ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిన బాధ్యత శాసన సభ్యులందరి మీద వున్నదని గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి (మక్తల్):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ, దశాబ్దాల నుంచీ ప్రజలు ఎదురుచూస్తున్న కూడా ఇంకా పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ రాలేదని చెప్పుకోడానికి నేను ఎంతో విచారపడుతున్నాను. పెండింగ్ వుండడం వలన ప్రత్యక్షంచి ప్రాజెక్టు కాస్ట్ పెరగడమే గాకుండా మనం అభివృద్ధి సాధించి, అభివృద్ధి ఫలితాలను అనుభవించవలసి వున్నది కూడా కుంటుపడుతున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నా నియోజక వర్గంలోని భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము కట్టబోతున్నారని, కేంద్ర ప్రభుత్వం యొక్క క్లియరెన్స్ వచ్చిందని మొన్ననే పత్రికలలో చూడడం తప్ప ఇంతవరకు క్లియరెన్స్ అనేది రాకపోవడం చాలా విచారకరం. అయినప్పటికి చంద్రబాబునాయుడుగారు వారి నాయకత్వంలో ఢిల్లీకి వెళ్లి, అవసరమయిన సమాచారం అంతా ఇచ్చినప్పటికి కూడా ఈ రోజు వరకు క్లియరెన్స్ అనేది యివ్వకపోవడం చాలా విచారకరం. మరి కేంద్ర ప్రభుత్వానికి ఏ ఉద్దేశ్యం వున్నదో తెలియడం లేదు. ఏది ఏమయినప్పటికి మన ముఖ్యమంత్రిగారు దీనిని సాధించడంలో ఎంతో కృషి చేశారు. అంతేగాకుండా ఈ బడ్జెట్‌లో రు. 25 కోట్లు కేటాయించినందుకు నా జిల్లా ప్రజల తరపున, నా తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, ఈనాడు ఈ సభలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రం వెంటనే అనుమతి యివ్వాలని ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఒక విషయం సభ దృష్టికి తెస్తున్నాను. 1983వ సంవత్సరంలో తెలుగుగంగ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంలో ఆ నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ పాల్గొన్నారు. చెక్కు కూడా వ్రాసి అందించడం జరిగింది. మరి ఇవాళ 1996వ సంవత్సరం. 13 సంవత్సరాలు అయింది. ఆ ప్రాజెక్టు అనుమతించబడలేదు. అదే విధంగా గౌరవనీయ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావుగారు శ్రీరాంసాగర్ వరద కాలువకు శంకు స్థాపన చేశారు. దానికి పూర్తి స్థాయిలో పర్మిషన్ రాలేదు. ఇలా పర్మిషన్ యివ్వకుండా రాజకీయం చేయాలనేది సరైనది కాదు. ఇప్పటికయినా కేంద్ర రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనుమతించాలి. అనేక అందోళనలు చేశాము. కేంద్రం దగ్గరకు ఈ రాష్ట్రం నుంచి శాసన సభ్యులు వెళ్లిన సందర్భంలో అనాడు శాసన సభ్యులుగా వున్న ఇప్పటి గౌరవనీయ ముఖ్యమంత్రిగారు అక్కడ లాలీ దెబ్బలు తిని వచ్చారు. ఇంతకు ముందు రవీంద్రారెడ్డిగారు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు అంతా మాస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర అనుమతించకపోతే కేంద్రంలో ఆ పార్టీ వుండకుండా పోయే ప్రమాదం వున్నదనేది వారు గమనించవలసిన అవసరం వున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తూ నేను ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఈ రోజు అతి ముఖ్యమైన సమస్య వున్నది. ఇంతకు ముందే రవీంద్రారెడ్డిగారు చెప్పారు. చాలా సంతోషం.

రవీంద్రారెడ్డిగారు రాయలసీమ నుంచీ వచ్చారు. ఇదే రవీంద్రారెడ్డిగారు కానీ, ఇక్కడ వుండే రాయలసీమకు చెందిన గౌరవ శాసన సభ్యులంతా కూడా ఎన్నో సందర్భాలలో యాటిట్యూడ్ చేశారు. మొన్న కూడా కాంగ్రెస్ పార్టీ సభ్యులు గండికోట రిజర్వాయర్‌కు గనుక ఫౌండేషన్ వేయకపోతే నగరి నుంచి గాలేరు వరకు పాద యాత్రలు చేస్తామని వ్రోట్ ఇచ్చారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. రవీంద్రారెడ్డిగారు గుండెమీద చెయ్యి వేసుకోని చెప్పాలని కోరుతున్నాను. ఎందుకు కోరుతున్నానంటే ఇప్పుడే ఒక మాట చెప్పారు. ఎన్నికల సందర్భంలో ఎలక్షన్ కమీషన్ వున్నది. ఇవన్నీ వున్నాయి. మరి ఇప్పుడు ఈ ఇష్యూ తేవడం సబబా అని వారు (కాంగ్రెస్) అడిగారు. నేను ఒక్కటే సిన్సియర్‌గా చెబుతున్నాను. నేను ఈ రోజు దేనినీ ఇష్యూ చేయలేదు. ఆరు నెలల నుంచీ నడుస్తున్నది. ఒకే రోజు 14 మంది మంత్రులను కలిసానని చెప్పుకున్నాననీ జనార్దన్‌రెడ్డిగారు అన్నారు. వాస్తవంగా చెప్పుకున్నాను. చెప్పుకోవడమే కాదు. కలిసాను. ఏర్‌పోర్టు నుండి బయలుదేరి రాత్రి గం. 11ల వరకు 14 మంది మంత్రులను కలసి రాష్ట్ర సమస్యలను చెప్పాను. మరి ఏమి చేశారని బాధతో అడుగుతున్నాను. నేను ఈ రోజు రాజకీయం చేయడం లేదు. ఈ విషయాలు నేను ఎప్పుడో చెప్పాను. పెండింగ్ ప్రాబ్లమ్స్ మీద ఒకసారి రంగయ్యనాయుడు గారికి చెబితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు చాలా బ్రహ్మాండమైన సమాచారం ఇచ్చారని, శభాష్ అన్నారని వారి మంత్రి పేపర్‌లో కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది నేను చెప్పడం కాదు. ఆయనే అన్నారు. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. రాష్ట్రంలో మా ప్రభుత్వం (కాంగ్రెస్) అధికారంలో వున్నప్పుడు కూడా ఇంత సమాచారం ఇవ్వలేదు, ఒక్క చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మొత్తం సమాచారం ఇచ్చారనీ వారి మంత్రి ఒప్పుకున్నారని తెలియచేసుకుంటున్నాను. ఈ రోజు కాదు, ఆరు నెలల నుంచీ చెప్పి విసిగిపోయి, ఎన్ని సార్లు ఢిల్లీకి తిరిగినా ఫలితం లేదనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో వుండే అన్ని ప్రాజెక్టులకు ఫౌండేషన్ వేయడమే గాకుండా ప్రజలను సన్నిహితం చేసి పోరాడి అయినా సరే ఈ ప్రాజెక్టులను సాధించాలనే ఉద్దేశ్యంతో పోరాటం చేస్తున్నానని తెలియజేసుకుంటున్నాను. ఇప్పుడు వెంకటరెడ్డిగారు చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టుకు ఫౌండేషన్ బ్రహ్మాండంగా వేశారని అన్నారు. మరి ఈ రోజు ఎందుకు ఈ విధంగా చేస్తారని అడుగుతున్నాను. 10వ తారీఖున నేను ఒక వ్రోట్ ఇచ్చాను. 22వ తారీఖు వరకు డెడ్ లైన్ పెడుతున్నాను, 22వ తారీఖు లోపల పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ చేయకపోతే నేను యాటిటేషన్ చేస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి ఒక అల్టిమేటం కూడా ఇచ్చాను. 19వ తారీకో ఎప్పుడో ఎలక్షన్ కమీషన్ డేట్ ఇస్తే, నేను అది చెప్పిన తరువాత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చింది. మరల కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందనే గ్యారెంటీ ఏమిటని రవీంద్రారెడ్డిగారిని నేను అడుగుతున్నాను. జవాబు చెప్పండి. ఇదే అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు పెండింగ్ ప్రాజెక్టుల గురించి పట్టించుకోలేదు. అపోజిషన్‌లో వుంటే మాత్రం మాట్లాడుతారు. నేను సిన్సియర్‌గా ఇంత పని చేస్తే ఈ రోజు అఫీషియల్స్ దగ్గరనుంచి పత్రికలలో స్టేట్‌మెంట్ ఇప్పించి ప్రజలను అయోమయంలో పెట్టడం మంచిది కాదని కూడా నేను తెలియజేస్తున్నాను. ఈ రోజు ఏ క్లియరెన్స్ వున్నాయో ఆ క్లియరెన్స్‌లు రావాలి. రవీంద్రారెడ్డిగారు చెప్పినది వాస్తవమే

2·10 అయితే ఆయనకు ఒక ఇండికేషన్ ఇచ్చాను· ఎలక్షన్ కమీషన్ వుంది కాబట్టి దీన్ని
మ· రాజకీయం చేయడం మంచిది కాదని వారే అన్నారు· అంటే మీరు ఒప్పుకుంటున్నారా,
ఎలక్షన్ కమిషన్ వుంది కాబట్టి రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలను పేపర్ స్టేట్‌మెంట్‌తోనే
సరిపుచ్చుకోమంటారా అని అడుగుతున్నాను· ఈనాడు వారు యిచ్చిన స్టేట్‌మెంట్ రాబోయే
ప్రభుత్వానికి బైండింగ్ కాదని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను· అంతే కాకుండా నేను
ఒక విషయంవారిని అడుగుతున్నాను· మన రాష్ట్రం నుండి ఎం పి·లను ఎన్నుకున్నాము·
నేను ఒకే ఒక విషయం అడుగుతున్నాను· ఆంధ్ర రాష్ట్ర సమస్యలను గురించి,
ముఖ్యంగా తరతరాలుగా పెండింగ్ వున్న పెండింగ్ ప్రాజెక్టులను గురించి ఒక్క ఎం పి·
అయినా, ఒక్కసారయినా మాట్లాడారా అని అడుగుతున్నాను· అంతేకాదు యిప్పట్నైనా సరే
ఈ ప్రాజెక్టుల కొరకు, పెండింగ్ ప్రాజెక్టులను క్లియర్ చేయడం కోసం ఏమి కృషి
చేశారు అని అడుగుతున్నాను· వాళ్లను వొదిలిపెట్టండి· కాంగ్రెస్ వారు ఐదు సంవత్సరాలు
ఈ రాష్ట్రంలో వున్నారు· కేంద్రంలో వారి పార్టీ వుంది· మేము అడుగుతున్నాము·
ఏరోజయినా ఈ పెండింగ్ ప్రాజెక్టుల మీద శ్రద్ధ తీసుకున్నారా? బ్రెరెడ్డి రాజశేఖరరెడ్డి,
చిక్కాల రామచంద్రరావుగారు మాట్లాడుతూ చెప్పారు· మా నాయకుడు యన్·టి·రామారావు
గారు పి·వి· నరసింహారావుగారిని నంద్యాలలో యునానిమస్‌గా వొదిలి పెడితే రాష్ట్ర
ప్రయోజనాలను కాపాడతారు· రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని చెప్పి వారిపై వోటీ
అభ్యర్థిని నిలబెట్టలేదు అని అన్నారు· ఈ రాష్ట్రానికి ఒక్క పని అయినా పి·వి·నరసింహారావు
గారు చేశారా, మీరే చెప్పండి అని అడుగుతున్నాను· ఒక పెండింగ్ ప్రాజెక్టు, ఒక
యిండస్ట్రీ, ఏ ఒక్క సమస్యగా వారు యింతవరకు పరిష్కారం చేయలేదు·

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె· బాపిరాజు:– ఏమీ చేయలేదా? తెలుగుదేశమే ఏమీ చేయలేదు·

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ముందుంది ముసళ్ల పండగ, కేంద్రాన్ని డబ్బు అడిగి జేతాలకు డ్రెవర్ట్ చేస్తున్నారు·

శ్రీ ఎన్· వంద్రబాబునాయుడు:– బాపిరాజు గారిది చాలా మంచి హృదయం·
అమాయకుడేమో కాదు· తెలివైన వారిలో బాపిరాజు నంబర్ వన్ నేను అడుగుతున్నాను·
బాపిరాజుగారు పేపర్లలో చూస్తునే వున్నారు· వారి టీల్లాకు కూడా ఫ్లడ్స్ వచ్చాయి·
మొత్తం దెబ్బతీన్నది· రు· 882 కోట్లు కేంద్ర సహాయం అడిగాము· ఆనాడు వారందరు
కూడా చెప్పారు· మొత్తం డబ్బు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రిలీజ్ చేసి కేంద్రాన్ని రు·882
కోట్లు అడిగితే ఒక్క పైసా అయినా యిచ్చిందా? రు· 118 కోట్లు మనం ఖర్చు చేశాము·
ఇంకా అవసరం అయితే పెడతాము· టోటల్‌గా ఫ్లడ్స్‌కు ఖర్చు పెట్టాము·

శ్రీ కె. బాపిరాజు:– కేంద్రం ఎంత యిచ్చింది?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– హర్యానాకు నేషనల్ కెలామిటీ ఫండ్ నుంచి యిదే కేంద్ర ప్రభుత్వం వారు ఆర్థిక సహాయం చేశారు.

శ్రీ కె. బాపిరాజు:– అది పాలసీ.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఎస్, అదే అడుగుతున్నాను.

(అంతరాయం)

సమాధానం చెప్పమనండి సర్. నాకు ఏమీ అభ్యంతరం లేదు. నేషనల్ కెలామిటీ ఫండ్ క్రింద రాజస్థాన్, హర్యానా, పంజాబ్‌లకు యిచ్చి – ఆంధ్రరాష్ట్రంలో అంతకంటే ఎక్కువే నష్టం జరిగింది – ఆంధ్ర రాష్ట్రానికి ఎంత యిచ్చారు? తమరు పేపర్ చూసే వుంటారు. ఒకసారి కాదు, మూడు సార్లు ఫ్లడ్స్ వచ్చాయి. వారి ఉద్దేశం ఏమిటో అడుగుతున్నాను. వారు నేషనల్ పాలసీ విషయం ఎత్తారు కాబట్టి చెబుతున్నాను. మనకు ఫ్లడ్స్ రాలేదు, అన్యాయం జరగలేదు అంటే ప్రజలే తీర్పు యిస్తారని తెలియజేసుకుంటున్నాను. క్లియర్‌గా కేంద్రం డిస్క్రిమినేషన్ చూపించింది. రాష్ట్రానికి అన్యాయం చేశారు. నేను ఒకటే వారిని అడుగుతున్నాను. ఇతర రాష్ట్రాలలో యింతకంటే పెద్ద ఫ్లడ్స్ రాలేదు. వారికి రాజకీయంగా యిన్‌ఫ్లూయెన్స్ వుంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ వారి దయ ఈ మాదిరిగా వుంది కాబట్టి ఈ విధంగా ఏడుగుతోంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్. ప్లీజ్.

డాక్టర్ డి. శివరాం:– వారంతా పనికిమాలిన వారు (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మేము పనికిమాలిన వాళ్లమా? వొళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు. This is very objectionable.

Mr. Speaker:- Please... I request all the Members to have self-restraint in using words.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, నేను అనేది ఏమంటే...

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:- ఒక్క నెల రోజులు ఆగండి. ప్రజలే బుద్ధి చెబుతారు. ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే వున్నాయి.

(Interruptions)

Mr. Speaker:- Please. Members should understand, atleast Members from Treasury Benches, that whenever the chief Minister is on his legs, silence should be maintained...

(Interruptions)

I request all the Members. If you want to talk anything. you can do so after the Hon ble Chief Minister concludes.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారిని అదేపనిగా మాట్లాడనిస్తున్నారు.

Mr. Speaker:- He is confirming to the subject.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మాకు కూడా సమయం యివ్వండి మేమూ చెప్పగలం.

మిస్టర్ స్పీకర్:- మీ తరఫున ఆరుగురు సభ్యులు మాట్లాడారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అనవసరంగా వారు కేంద్ర ప్రభుత్వ విషయాలు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, కోదండరెడ్డిగారు మాట్లాడుతూ రెండు రూపాయలకు కిలో బియ్యం తీర్మానం పెట్టారు, ప్రొహిబిషన్ తీర్మానం పెట్టారు, ఇంతవరకు ఫాలోఅప్ యాక్షన్ లేదు అని అన్నారు. వాటికి సమాధానం చెప్పాలి కదా.

శ్రీ ఎం కోదండరెడ్డి.– పనికిమాలినరాజకీయ తీర్మానాలు చేయవద్దని చెబుతూ ఆ రిఫరెన్స్ యిచ్చారు

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు.– మన రాష్ట్రానికి అన్యాయం జరిగింది కాబట్టి తీర్మానాలు పెడుతున్నామని చెప్పడానికి చెప్పాను కేంద్రం వారు రు 750 కోట్ల ప్లాన్ అసిస్టెన్స్ యిస్తామని చెప్పి రు 114 కోట్లు యిచ్చారు ఆరోజు కూడా మేము చెప్పాము రెండు రూపాయలకు కిలో బియ్యం వల్ల రు 1400 కోట్లు, సొసైటీకరణ్ వల్ల రు 1200 కోట్ల రెవిన్యూ పోతూ వుంది రు 750 కోట్లు సెంట్రల్ అసిస్టెన్స్ అడిగాము ఒకసారి కాదు, వందసార్లు ఫాలోఅప్ చేశాను పీ వీ నరసింహారావుగారికి లెటర్ వ్రాశాను కేంద్ర ఆర్థిక మంత్రికి లెటర్ వ్రాశాను నేను స్వయింగా ఢిల్లీకి వెళ్లి యిచ్చాను ప్రెస్ రిలీజ్ చేశాను ఇంత వరకు ఒక్క పైసా యివ్వలేదు దానిమీద కేంద్రం రియాక్ట్ కాలేదు ఇంతకంటే మరే విధంగా ఫాలోఅప్ చేయాలో చెప్పవలసిందిగా కోరుతున్నాను ఫాలోఅప్ అంటే అంతకంటే ఏమీ చేయాలో అర్థం కాలేదని తెలియ జేసుకుంటున్నాను రవీంద్రారెడ్డిగారు మరొక మాట చెప్పారు 40 వేల ఇళ్లను ఇందిరా ఆవాస్ యోజన క్రింద యిస్తామని ప్రధానమంత్రిగారు నంద్యాలలో ఎనౌన్స్ చేసినట్లు పేపర్లలో కూడా వచ్చింది

శ్రీ గాదె వెంకటరెడ్డి – పాయింట్ ఆఫ్ ఆర్డర్

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు.– అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:– వన్ మినిట్ వెంకటరెడ్డిగారు మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఈనాడు ఎజెండాలో లేకపోయినా తమరు డిస్క్రిషనరీ పవర్స్ ఉపయోగించి తీర్మానం ప్రవేశపెట్టారు మేము కాదనడం లేదు ఆల్‌రెడీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్సెప్ట్ చేసిన ప్రాజెక్టుల విషయంలో తీర్మానం ప్రవేశపెట్టారనే విషయం గురించి మాట్లాడాను నేషనల్ కెలామిటీ జరిగితే యింత అడిగితే యింతే యిచ్చారని వారన్నారు ఐ ఎ·ఎస్ క్రింద యింత అడిగితే యింతే యిచ్చారు అని అన్నారు బయట ప్రచారం సందర్భంలో మాట్లాడవలసిన విషయాలు యిక్కడ మాట్లాడడం సమంజసం కాదు

(అంతరాయం)

ఆయన అపోజిషన్‌లోను చాలా సంవత్సరాలు వున్నారు. ముఖ్యమంత్రి పొజిషన్‌లో వున్నారు. తీర్మానానికి డిస్కషన్ పెట్టారు. బడ్జెట్ సందర్భంగా డిస్కషన్‌కు అనుమతించే రీతిలో అనుమతిస్తున్నారు. Let him confine to the subject. Let him not deviate from the subject.

Mr. Speaker:- There is a debate on the Governor's Address in which you all can speak.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- సబ్జెక్టుకే కన్ఫైన్ అవుతాను. గాదె వెంకటరెడ్డిగారు అడిగారు. ఒకసారి అఫిషియల్ గా రిలీజ్ చేస్తూ స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత తప్పకుండా వస్తుందని వారన్నారు. ఎందుకు రిజల్యూషన్ పెట్టడం అని వారన్నారు. ప్రధానమంత్రి స్టేట్‌మెంట్ యిచ్చి మూడు నెలలైనది. ఈ అర్థిక సంవత్సరం అయిపోతూ వుంది. పేపర్ స్టేట్‌మెంట్‌తో యిళ్లు పూర్తి కావు. పేపర్ స్టేట్‌మెంట్స్‌తో ప్రాజెక్టులు క్లియర్ అవుతాయాండీ! ఆ విషయమే చెబుతున్నాను.

శ్రీ గాదె వేంకటరెడ్డి:- ఇప్పటికి 10 వేల ఇళ్లు యిచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- 40 వేల యిళ్లు ఎనౌన్స్ చేసి 8 వేల యిళ్లు యిచ్చారు. వారు ఏమి మాట్లాడతారు? ప్రధానమంత్రి 40 వేల యిళ్లు ఎనౌన్స్ చేసి 8 వేల యిళ్లు యిచ్చిన విషయమే నేను చెబుతున్నాను. రేపు పెండింగ్ ప్రాజెక్టుల పని కూడా అదే విధంగా అవుతుందనే భయంతో చెబుతున్నాను. అందుకే మీ అందరి సహకారం కోరుతున్నాను జనార్థన్‌రెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో నేను ఈ ప్రాజెక్టుల విషయంలో కేంద్రం వివక్ష చూపలేదు అని అన్నట్లు ఆయన చెప్పారు. అది వాస్తవం కాదు.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

2.20 మ. శ్రీ గాదె వెంకటరెడ్డి:- అదివాస్తవమే. మీరు క్లియర్‌గా చెప్పండి. దురుద్దేశ్యంతో ప్రధానమంత్రి, రంగయ్యనాయుడులు ఈ విధంగా ప్రాజెక్టులు రానివ్వకుండా చేస్తున్నారనే మాట మీరు అసెంబ్లీలో చెప్పండి మంచిదే.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- కాంగ్రెస్ బెంచీల నుండి ఎంత మంది మాట్లాడినా, ఆ విషయాల్నింటిని నేను ఓపికగా వ్యాసుకొన్నాను. సమాధానం చెపుతున్నాను. మీకు ఏమైనా అనుమానాలు ఉంటే చెప్పండి – ఈ పెండింగ్ ప్రాజెక్టుల మీద చర్చ కావాలంటే, ప్రధానమంత్రిని, రంగయ్యనాయుడిని పిలిపించి, ఓపెన్ డిబేట్ పెడదాం. ఐ యామ్ ప్రిపేర్డ్.

ప్రభుత్వ తీర్మానము: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- సార్... ఈ హౌజ్‌లోనే డిస్‌కషన్‌కు పెట్టమనండి. మేము కూడ డిస్‌కస్ చేస్తాం. ఒక రోజు టైమ్ ఇవ్వండి. ప్రైమ్ మినిస్టర్ కావాలంటా ఈ ***

(అధికార తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం)

శ్రీ కె. సుబ్బారాయుడు:- ఇంకా నీకు *** సస్పెండ్ అయ్యి వచ్చావు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము తయారుగా ఉన్నాం. మాట్లాడమనండి. డిస్‌కస్ చేయమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నీ *** బయట చేసుకో పో...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నీవు కూర్చో. ఏది మాట్లాడాలో, ఏది మాట్లాడకూడదో తెలియదు.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, it is again an individual abuse. Mr. Gade Venkata Reddy drafted the motion of revocation of his (Sri P. Janardhan Reddy's) suspension and I read it out without changing a single word. Again he (Sri P. Janardhan Reddy) goes into personal abuse. It is very unfortunate that we have a sub-standard Floor Leader for the Congress Party, Sir. More than this we can say nothing. When the Leader of the House is on his legs, behaving in this fashion is totally incorrect. It exhibits the culture which is demeaning this August House. I can only appeal to Sri Janardhan Reddy not to behave in that fashion, Sir.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఆయన (శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి) మాట్లాడిన దాని గురించి మాట్లాడను కాని, 100 సంవత్సరాల చరిత్ర గల్గిన పార్టీ మాది అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీకి ఇటువంటి *** ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారంటే, ఇక ఆపార్టీనే దేవుడే కాపాడాలి...

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలను చరిచారు)

***Expunged as order by the Chair.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేవ్వే పెద్ద***

(అధికార తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం. అంతరాయం)

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- *** మాట్లాడుతున్నావు.

Mr.Dy. Speaker:- Nothing should go on record.

శ్రీ పి. రామస్వామి:- ఏమిటి సార్? ఇది? ఇక్కడ (కాంగ్రెస్ బెంచీలను చూపించి) నుండి *** అక్కడ (టెక్నికల్ బెంచీలను చూపించి) నుండి *** అనుకోవడం ఏమిటి సార్? అక్కడ మీరు కూర్చొనీ ఏమి చేస్తున్నారు? ఈ హౌజ్‌లో కూర్చొన్న మీగలా సభ్యులక్కానా కొద్దిగా అభిమానం, అయినా ఉండాలా వద్దా? హౌజ్ యొక్క డెకొరమ్ అండ్ డీసెన్సీ తెలియాలే కదా. ఇవన్నీ పత్రికల్లో వస్తాయి, ప్రజలు ఏమనుకొంటారే అనే ఆలోచన ఉండాలి. అర్థం లేకుండా మాట్లాడుకొంటున్నారు. ఈజ్ దిస్ హౌజ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను మీ ద్వారా రామస్వామిగారికి మనవి చేస్తున్నాను. నేను ఎప్పుడు కూడ డైరక్టుగా సభ్యులతో మాట్లాడటం లేదు. మిమ్మల్ని (గౌరవ ఉప సభాపతినుద్దేశించి) ఉద్దేశించే మాట్లాడుతూ ఉంటాను. అందుకనే టి.వి.లో లైవ్ టెలికాస్ట్‌కు అనుమతించాం. ఎవరెవరు ఈ అసెంబ్లీలో ఏ ఏ విధంగా మాట్లాడుతున్నారో, ఎవరు సబ్జెక్టు గురించి మాట్లాడుతున్నారో ప్రజలు గ్రహిస్తున్నారు. కొద్ది రోజుల్లోనే ప్రజలు జడ్జిమెంట్ ఇవ్వబోతున్నారు. మీరు ఎన్ని మాటలు మాట్లాడినా సరే, ఈ సబ్జెక్టు మీద మీకు వివరణ కావాలంటే, ఫ్రభాకరమంత్రి, రంగయ్య నాయుడు ఎవర్నైనా సరే, వారితో చర్చించడానికి ఓపెన్ డిబేట్‌కు నేను సిద్ధంగా ఉన్నాను అని మళ్ళీ చెబుతున్నాను...

(అధికార తెలుగుదేశం పార్టీ సభ్యుల హర్షాతిరేకం)

రేపు రాబోయే ఎన్నికల్లో ఇదే సబ్జెక్టు చర్చకు రాబోతున్నది. నేను మళ్ళీ చెబుతున్నాను మా ఎలక్షన్స్ మ్యానిఫెస్టో కింద కూడ ఈ ఇష్యూనే చర్చి, చెప్తరెండమే కోరబోతున్నాం

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

***Expunged as order by the Chair.

 ప్రభుత్వ తీర్మానము: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి గురించి.

డా।। డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి... అధికార పక్షంలో ఉన్న సభ్యులకు తెలుసు. నేను అధికారంలో ఉన్నప్పుడు కూడ మా పార్టీని విమర్శించాను. తప్పు చేసిన వారిని విమర్శించవలసిందే. అజెండాలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఎప్పుడు చేర్చినా, చర్చ ఎప్పుడూ జరగలేదు. ఆరు సంవత్సరాల నుండి అజెండాలో చూపిస్తున్నారు గాని చర్చ జరగలేదు. ఈ సబ్జెక్టు మీద చర్చించుకోవడానికి ప్రధానమంత్రి అవసరం లేదు. రేపు ఆదివారం కూర్చొందాం, చర్చిద్దాం. ఇప్పుడైనా చర్చ జరపండి.. ఎవరిది తప్పో, ఎవరిది ఒప్పో ప్రజలే నిర్ణయిస్తారు.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, can there be a debate more than what we have today? That means, are we to understand that the Congress Members have not spoken on the subject? What is this, Sir? This way of coming in the way of speech of the Leader of the House is incorrect and totally unparliamentary. Through you I request that let us uphold the traditions of parliamentary democracy, Sir.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, నేను ఏమంటున్నాను అంటే, ఇప్పుడే మనం డిస్కషన్‌కు పెట్టుకొన్నాం. మూడు గంటల పాటు డిస్కస్ చేశాం. కావాలంటే సాయంత్రం వరకు డిస్కషన్ చేసుకోవడానికి నాకేమీ అభ్యంతరం లేదు. ధరోగా డిస్కస్ చేసుకొందాం. అప్పుడు ప్రజలే తీర్పు ఇస్తారు. ఈ రాష్ట్రం నుండి ప్రధానమంత్రి, జలవనరుల శాఖ మంత్రి, అదే విధంగా సెక్రటరీ ఎం.ఎస్.రెడ్డిగారు ఉండి కూడ, వారు మన ప్రాజెక్టుల విషయంలో ఏ విధంగా అపోజ్ చేస్తున్నది చూడండి. మొన్న ఈ మధ్య జరిగిన నేషనల్ వాటర్ కౌన్సిల్ మీటింగ్‌లో నా స్పీచ్‌ను గనుక మీరు చూసినట్లయితే మీకు తెలుస్తుంది.. ముగ్గురు ముఖ్యమైన వాళ్ళు కూడ ఆంధ్ర వాళ్లే అయి ఉండి, ఆంధ్ర రాష్ట్రానికి ఏ విధంగా అన్యాయం తలపెట్టారో చెప్పాను. మీరు దానిని చూసి సమాధానం చెప్పండి. వారు మన రాష్ట్ర ప్రయోజనాల కాపాడుతున్నారో, లేక రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారో టోటల్‌గా మీరు నా స్పీచ్‌ను చదివితే అర్థం అవుతుంది. కాబట్టి దీని మీద డిస్కస్ చేయండి. ఐ యామ్ ప్రిపేర్డ్.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఎస్... వి ఆర్ ఆల్సో ప్రిపేర్డ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చాల మంది సభ్యులు అడిగారు. డబ్బులు ఎక్కడ నుండి వస్తాయని అడిగారు. నేను మీకు తెలియచేసుకొంటున్నాను... ప్రయివేట్ పవర్ ప్రాజెక్టుల కొరకు, ప్రయివేట్ ఇండస్ట్రీస్ కొరకు కేంద్రప్రభుత్వం విదేశాల నుండి డబ్బులు తెచ్చుకోమన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో కూడ దానిని

ఒప్పుకోమని కూడ తీర్మానంలో పెట్టాం. కాబట్టి మీరు (కాంగ్రెస్ పార్టీనుద్దేశించి) సెంట్రల్ గవర్నమెంట్‌ను ఒప్పించండి. నాలుగైదు వందల కోట్ల రూపాయలు ఇప్పించండి, నాలుగైదు సంవత్సరాల్లోనే అన్ని ప్రాజెక్టులు కంప్లీట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ అవకాశాలను ఎక్స్‌ప్లోర్ చేస్తామని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను. ఇందాక 2.30 | పురుషోత్తమ రావుగారు కూడా చెప్పారు ప్రెసిపేటుమీద పెడితే బాగుంటుందని; మ్ర. | బచావత్ అవార్డు 2వేల వ సంవత్సరంతో కంప్లీట్ అవుతుంది. ఆ తర్వాత కృష్ణావాటర్ మీద మనం రైట్ కోల్పోయే అవకాశం వుంది. ఈరోజు మీగులు జిలాలు రాయలసీమ గాని, తెలంగాణా గాని, ఉపయోగించుకోవాల్సిన అవసరం వుంది. అది మన రైట్. అందుకని అన్ని ప్రాజెక్టులను స్టార్టు చేసి కంప్లీట్ చేయాలని రాష్ట్రప్రభుత్వం డిటర్మినేషనుతో వుంది. మీకిష్టం లేకపోతే మాట్లాడక వుండండి, అంతేగాని అడ్డుపుల్లలు మాత్రం వేయవద్దని కాంగ్రెసు వారిని నేను కోరుతున్నానని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ ప్రాజెక్టులు యిప్పటివి కావు. రాఘవరెడ్డి గారు అనాడు మెంబరుగా ఢిల్లీకి వచ్చారు; మేము ఢిల్లీ వెళ్లినప్పుడు టియర్ గ్యాసు, ఫైరింగ్సు, కాల్పులు చేశారు. అప్పటినుంచి పెండింగులో వున్నాయి. మీరు అధికారంలో వున్నపుడు ఒక్క రోజైనా ఈ ప్రాజెక్టుల గురించి ఆలోచించారా? మీ అలవాటు ఏమిటంటే మీరు అధికారంలో వున్నపుడు ప్రజల సమస్యలను గురించి ఆలోచించరు. రాజకీయం కోసం మాట్లాడతారు; కాని అధికారంలో వుండి మేము ప్రాజెక్టుల కోసం పోరాడుతున్నాం. దీనికి మీరు సహకరించండి. అడ్డం మాత్రం పెట్టకండి.

ఈరోజు వెంగయ్యగారు, వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు గురించి చెప్పారు. ఆ ప్రాజెక్టు గురించి ఢిల్లీకి ఒక వారం రోజుల క్రితం పంపించాం. అది కూడా పెండింగు లిస్టులో వుంది. రామకృష్ణగారు హంద్రీనీవా గురించి మాట్లాడేరు; నాకు ఒక్కొక్కసారి బాధ అనిపిస్తుంది. డిపార్టుమెంటులో వుండే 50 శాతం మంది సిపుణులు ఆరు నెలలు పాటు ఢిల్లీలోనే వున్నారు; ఇక్కడ ప్రాజెక్టు తయారు చేయడానికి కూడా మనుషులు లేరు. ఇప్పటికే 12 మంది ఢిల్లీలోనే వున్నారు. ఆ విధంగా కూడా ప్రయత్నం చేస్తున్నాం. త్వరలోనే ఢిల్లీకి పంపిస్తామని మీకు తెలియజేసుకుంటున్నాను. పోలవరం కూడా వుంది.

వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం కానిస్టిట్యూషనల్‌గా పనిచేయాలని, అందుకని ఈ మాదిరిగా తీర్మానాలు పెడితే బాగుండదని ఇన్‌డైరెక్టుగా హెచ్చరిక చేశారు ఆయన లాయరు కాబట్టి; నేను ఒకటే అంటున్నాను. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రప్రభుత్వంతో పోరాడటం తప్పేం కాదు. మీకెప్పుడూ ఢిల్లీ మీదనే యింట్రస్టు; మాకు ఆంధ్రామీదనే యింట్రస్టు. దానిని కాపాడుకోడానికి మేము దేనికైనా సిద్ధం. అధికారం కోసం మేము పాకులాడటం లేదు. రాష్ట్రప్రజల ప్రయోజనాలను కాపాడి తీరతామని మీకు తెలియజేసుకుంటున్నాను; బెదిరిస్తే భయపడటానికి ఎవరూ యిక్కడ సిద్ధంగా లేరు. రాష్ట్ర కేంద్ర సంబంధాల గురించి చాలాసార్లు మాట్లాడేం. మొన్న

గవర్నరు ఎడ్రస్‌లో కూడా చెప్పాం. అనవసరంగా కేంద్రరాష్ట్ర సంబంధాలంటూ రెచ్చగొట్టకండి. రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా సిద్ధంగా వున్నాం; దానిలో కాంప్రమైజు కాను, కాను, కాను. సమస్య లేదు. అది గుర్తు పెట్టుకోండి;

ఈరోజు రవీంద్రారెడ్డిగారు చెప్పారు పేపర్లో వచ్చిన క్లియరెన్సు వార్త గురించి. మీరు ఆర్డర్సు తెప్పించి యివ్వండి; ఎల్లుండి వరకూ పోస్టుపోన్ చేస్తాం. మీకు ధైర్యం వుంటే తెప్పిస్తామని చెప్పండి. నేను ఒప్పుకుంటాను. ఇచ్చి తీరాలి. ప్రజాస్వామ్యంలో వున్నాం సార్ మనం. ఎలక్షన్ మాటల్లా చెప్పేది కాదు; డెమోక్రసీలో వున్నాం; ప్రజలకు నిలేసే అధికారం వుంది; మిమ్ములను, ననూ్న అందరినే అడుగుతారు. అడిగితీరతారు. దానికి మీరు సిద్ధంగా వుండాలి.

టెక్నికల్ కమిటీ కేంద్రానికి సంబంధం లేదంటున్నారు. స్టేట్‌మెంట్సు మాత్రం మంత్రులు యివ్వవచ్చు. టెక్నికల్ కమిటీ సెపరేటు; మేము యివ్వలేమని చెప్పడానికి ముందుగానే ప్రిపేరు చేస్తున్నారు. అన్నీ కేంద్రప్రభుత్వ అధీనంలో పనిచేస్తున్నాయి. చిత్తశుద్ధి వుంటే ముందుగానే ప్రిపేర్ చేసి ఎలక్షన్సు ప్రకటనకు ముందే క్లియరు చేయాల్సింది; కావాలని టెక్నికల్ కమిటీ మీద నెపం వేస్తున్నారు. రామస్వామి గారు (బి.జె.పి) అన్నారు మేము వస్తాం, యిస్తాం అని, వాళ్లూ రారు, మీరూ వచ్చే అవకాశం లేదు;

మిమ్ములను కోరేది, ఈరోజు బడ్జెటులో పెట్టాం; కేంద్రం పర్మిషను యిచ్చినా యివ్వకపోయినా, కావాలని అడ్డం పెట్టినా ఈ ప్రాజెక్టుల ఏవీ ఆగవు. ప్రజల సహకారాన్ని తీసుకుని ముందుకు పోతాం. ఓటాన్ ఎకౌంటులో ఇండికేషను యిచ్చాను. రెగ్యులర్ బడ్జెటులో ఇవి వస్తున్నాయి కర్నూలు కడప కాలువ ఆధునికీకరణకు రూ. 20 కోట్లు, మైనర్ ఇరిగేషనుకు రూ; 74 కోట్లు, గాలేరు నగరికి రూ. 50 కోట్లు, హంద్రీనీవాకు రూ. 40 కోట్లు, వెలుగొండకు రూ. 25 కోట్లు, ఎస్ఆర్ఎస్పీ 2వ దశకు రూ. 25 కోట్లు, పులిచింతలకు రూ. 25 కోట్లు, టీమా లెఫ్ట్ ఇరిగేషనుకు రూ. 25 కోట్లు, కృష్ణా డెల్టా మోడర్నయిజేషనుకు రూ. 25 కోట్లు, ఎస్ఆర్ఎస్పీ వరదకాలువకు రూ.25 కోట్లు. ఈ మాదిరిగా బడ్జెటులో పెట్టాం. తప్పకుండా ఇంప్లిమెంటు చేసితీరతామని తెలియజేసుకుంటున్నాను. ఈ విషయం మీద గౌరవసభ్యులందరూ సహకరించి, యునానిమస్‌గా పాస్ చేయాలని, ప్రత్యేకించి కాంగ్రెసు బెంచెస్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయాన్నికి అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి ఈ తీర్మానాన్ని అందరూ బలపరచి, క్లియరెన్సు యిప్పించడానికి కృషి చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, 5 పెండింగ్ ప్రాజెక్టులకు సెంట్రల్‌గవర్నమెంట్ క్లియరెన్సు చేశామని ఆనౌన్సు చేసింది. ఈ పెండింగు ప్రాజెక్టులకు కేంద్రం

ఆమోదించామని చెప్పడం జరిగింది· ఆ విధంగా మిగతావి కూడా చేస్తామని రంగయ్య నాయుడుగారు స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది· ఈ పెండింగు ప్రాజెక్టులను క్లియర్ చేశామని సెంట్రల్ గవర్నమెంటు చెప్పేక ముఖ్యమంత్రిగారు ఎలక్షను డేటు తర్వాత ఈ ప్రాజెక్టులు ఎట్లాగూ వస్తాయి అని తెలుసుకుని, రాజకీయ దురుద్దేశంలో· ఈ లేఖానం పెట్టినట్లు కనిపిస్తోంది· రంగయ్యనాయుడుగారు ముఖ్యమంత్రిని శభాష్ 2·40 p.m. చంద్రబాబు నాయుడూ అన్నారు అంటే, యన్·టి· రామారావుగారు ఉన్నప్పుడు ప్రతిసారీ చంద్రబాబు నాయుడుగారిని శెభాష్ అని···

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధర రావు:– అధ్యక్షా, పాపం జనార్ధన్ రెడ్డిగారికి పత్రికా ప్రకటనకు క్లియరెన్స్ వచ్చినదానికి తేడా తెలిసినట్లు లేదు· క్లియరెన్స్ వచ్చినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వారు భావిస్తున్నారు· కేవలం పత్రికా ప్రకటన తప్ప క్లియరెన్స్ కేంద్రప్రభుత్వం నుండి రాష్ట్రప్రభుత్వానికి రాలేదని వారు చెప్పడం జరిగింది· అయన దగ్గర క్లియరెన్స్ ఆర్డరు ఉంటే చూపమనండి· అప్పుడు రిజల్యూషన్‌తో పనిలేదు·

Sir, he is misleading the House. Let him not mislead the House. దయచేసి మాట్లాడమనండి· పత్రికా ప్రకటనకు, కేంద్రం అనుమతి ఇచ్చినదానికి వ్యత్యాసం తెలుసుకుంటే బాగుంటుంది· తేడా తెలియకుండా మాట్లాడవద్దు· సూటిగా ముఖ్యమంత్రిగారు అడిగారు· కాంగ్రెస్ చెంచెస్‌తో సహా, కేంద్రం వద్ద పెండింగ్ వున్న ప్రాజెక్టులకు క్లియరెన్స్ తేవడంకోసం ఏకగ్రీవంగా రిజల్యూషన్ పంపాలని ప్రవేశపెట్టారు· కాంగ్రెస్ బలపరుస్తుందా లేదా చెప్పమనండి· ఎందుకు మిస్‌లీడ్ చేస్తున్నారు·?

శ్రీ పి· రామస్వామి:– అధ్యక్షా, పత్రికలలో ప్రకటన వచ్చినదానికి ఇంకా రెండురోజుల తరువాత ఆర్డర్స్ వస్తే రిజల్యూషన్ పోస్ట్‌పోన్ చేస్తారా? దీని గురించి సమాధానం చెప్పాలి·

Sir, the Chief Minister had expressed his willingness to postpone the resolution, provided the Congress Members will get the clearance documents. First, let Mr. Janardhana Reddy answer on that.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, రామస్వామిగారు ఇంతకు ముందే, మా ప్రభుత్వం వస్తే నెలలో క్లియర్ చేస్తామంటే, ముఖ్యమంత్రిగారు, మీ ప్రభుత్వం రాదు, మీ మీద నమ్మకం లేదు అని చెప్పడం జరిగింది· నేను సభదృష్టికి తెచ్చేది ఏమిటంటే,

పేపర్లో రావడం జరిగింది. పేపర్లో వచ్చిందంటే, 5 ప్రాజెక్టులు అప్రూవ్ చేశారు అంటే అది నిజంగా జరిగిందని మా నమ్మకం, విశ్వాసం. మీరు తీర్మానం పెడతారని మాకుకల రాలేదు. తీర్మానం పెట్టిన దానిమీద చర్చ జరపమని అంటున్నాము. ఆదివారం అసెంబ్లీ పెట్టమనండి. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిందో, లేదో కనుక్కుందాము. ఇంతకుముందు మన చంద్రబాబు నాయుడుగారు చేసిన పనులకు మన రంగయ్యనాయుడుగారు సెభాష్ చేంద్రబాబుగారు అని చెప్పారట. రామారావుగారు ఉన్నప్పుడు...

(అంతరాయం)

ఈ తీర్మానం పార్లమెంట్ ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఈ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ఇది రాజకీయ దురుద్దేశ్యంతో, కేవలం పార్లమెంటు ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన తీర్మానం. ఎలక్ట్రిసిటీకి కట్టడానికి ప్రభుత్వం వద్ద పైసా లేదు గానీ దానిని కప్పి పుచ్చుకోడానికి రాజకీయ దురుద్దేశ్యంతో ఈ పెండింగ్ ప్రాజెక్టులు మొదలు పెట్టారు. రాజకీయం చేస్తున్నారు. దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్-ఐ పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మేద్వారా బయటకు వెళ్లిన కాంగ్రెస్ వారికి, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అందరూ విన్నారు. వారు ఏవిధంగా ప్రవర్తించారో మాచారు. నేను లాస్టులో ఒక సూచన చేస్తాను వినండి అంటే సూచన ఇస్తే బ్లెండ్ అవుతాము అనే ఉద్దేశ్యంతో ముందుగానే బయటకు వెళ్లిపోయారంటే అర్థం చేసుకోవచ్చు. రామస్వామిగారు ఒక విషయం చెప్పారు. డాక్యుమెంట్స్ చూపించమని. నేను బయటకు వెళ్లిన కాంగ్రెస్‌వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మా మినిస్టర్‌ను ఢిల్లీ పంపుతాను. ఎల్లుండి మార్నింగ్ వరకూ డాక్యుమెంట్స్ తెస్తే పోస్ట్‌పోన్ చేస్తానని చెబితే, అందరికంటే ముందే భయపడి బయటకు వెళ్లారు. మీద్వారా విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ఈ రాష్ట్రంలో 40 ఏండ్లుగా వున్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పటివరకూ కూడా ఈ ప్రాజెక్టులను పట్టించుకోలేదు. కేవలం ఢిల్లీ వెళ్లి వున్నారు. ఇక్కడ పట్టించుకోలేదు. కనీసం 6 నెలల నుండి ఇన్వెస్టిగేషన్ ఇవ్వడం జరిగింది. వారు చెప్పినట్లు నేను ముఖ్యమంత్రి అయిన మొదటిరోజే చెప్పాను. కేంద్రంతో సన్నిహిత సంబంధాలతో రాష్ట్రసమస్యలను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తానన్నాను. రాజకీయంగా కాంగ్రెస్‌పార్టీతో కలిసే ప్రసక్తి లేదని నేను ముఖ్యమంత్రి అయిన మొదటిరోజే స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఆ విషయం గుర్తుపెట్టుకో వాలని కోరుతున్నాను. రాష్ట్రప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రయత్నం చేశాను. ఇంతవరకూ రాలేదు. వారు చెప్పిన మాటలలో ఈ పెండింగ్ ప్రాజెక్టులు ఇవ్వాలనే ఉద్దేశ్యం కాంగ్రెస్‌వారికి ఉన్నట్లు కనిపించడంలేదు. రాష్ట్రప్రయోజనాలు దృష్టిలో ఉంటే తప్పకుండా

సహకరించి అవసరం అయితే తీర్మానం ఫోన్‌ఫోన్ చేసి ఢిల్లీ పోయి వచ్చయినా ఈ విధానాలకు సహకరించేవారు. వారికి ఆ ఉద్దేశ్యం లేనందుకు నా తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నాను. నేను ఒకటే కోరుతున్నాను. ఈ పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ఎవరయితే రాష్ట్రప్రయోజనాలను కాపాడాలని అనుకుంటారో వారందరూ ముందుకు రావాలని కోరుతున్నాను కేంద్రంతో పోరాడి ప్రాజెక్టులు తెచ్చుకోడానికి తెలుగుజాతి సిద్ధంగా ఉంది ఈ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా బలపరచి ఆమోదించడమే కాకుండా, ఈ ప్రాజెక్టులను సాధించడం కోసం అన్నివిధాల సహకరించవలసిందిగా కోరుకుంటూ సెలవ తీసుకుంటున్నాను

Mr. Deputy Speaker:- Now, the resolution is before the House.

The Question is:

"ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడంలో కేంద్రప్రభుత్వం చూపుతున్న అసాధారణ జాప్యం పట్ల ఈ సభ తీవ్రఆందోళనను వ్యక్తపరుస్తున్నది. అంతేకాక, ఐదు భారీ సాగు నీటి ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం వాస్తవంగా అనుమతిని గానీ, లాంఛన ప్రాయమైన ఆమోదాన్ని తెలుపకుండా ఆప్రాజెక్టులకు అనుమతి ఇచ్చినట్లు కేవలం పత్రికా ప్రకటన ఇవ్వడంపట్ల సభ వ్యాకులత చెందుతున్నది.

కేంద్రప్రభుత్వం జారీ చేసిన పత్రికా ప్రకటనలో ఆమోదించినట్లు చెప్పబడిన పులిచింతల, కృష్ణా డెల్టా ఆధునీకరణ, భీమా ఎత్తిపోతల సాగునీటి పథకం, శ్రీరామసాగర్ రెండవదశ ప్రాజెక్టు, వరదపునాదా కాలువప్రాజెక్టు వంటి ఐదు భారీసాగు నీటి పథకాలకు వెంటనే లాంఛన ప్రాయమైన, సమగ్రమైన ఆమోదాన్ని తెలియజేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేయాలని ఈ సభ తీర్మానిస్తున్నది

అంతేకాకుండా, మిగిలిన భారీ మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులకు వెంటనే తగు ప్రభుత్వ ఉత్తరువులు సాంకేతిక పరమైన ఆమోదంతోకూడిన సమగ్రమైన అనుమతిని ఇవ్వవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని డిమాండు చెయ్యాలనీ కూడా ఈసభ తీర్మానిస్తున్నది.

అపార్థం కలిగించే పత్రికా ప్రకటనలు అపోహలకు తావులకుండా ఆప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం వాస్తవమైన అనుమతులను మంజూరు చేస్తుందని ఈ సభ పత్యేకశ్రద్ధతో ఆశిస్తున్నది.

వివరంగా, ఈ ప్రాజెక్టులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి వీలుగా, ఇతర విషయాలతోపాటు విదేశీ ఏజెన్సీలనుండి నేరుగా రుణం పొందడం ద్వారా రాష్ట్రప్రభుత్వం నిధులు సమకూర్చుకొనడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వాలని కూడా ఈ సభ కోరాలనిస్తున్నది."

(Pause)

The Resolution was adopted.

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు (డిచ్‌పల్లి):- అధ్యక్షా, గౌరవనీయులైన గవర్నరుగారు ఈనెల 15వ తేదీన ప్రసంగించినందుకు వారికి ఈసభ ద్వారా మన అందరి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎంతో ఉత్సాహంగా ముఖ్యమంత్రిగారు ఈ బడ్జెటు కార్యక్రమాలను పెట్టిన సందర్భంగా గత 8 నెలల నుండి ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను, జరగబోయే విధానాలను ఒకసారి మీద్వారా తెలియజేయాలని ఆకాంక్షిస్తున్నాను.

(కాసేపు సభ సమావేశం భోజన విరామం నిమిత్తం 30 నిముషాలు వాయిదా వేయబడినది)

(తిరిగి సభ మధ్యాహ్నం 3.23 గం.కు సమావేశమైనది)

3.20 శ్రీ ఎం. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, ఈనాడు యువకునిగా, కార్యదీక్షాపరుడుగా, ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారిని ఈ సభలోనే – నేను అనుకుంటాను – దాదాపు అన్ని పార్టీల వారు సమర్థించారు. ఒక విధంగా కాంగ్రెసు పార్టీ వారు కూడా మనసులోనే సంతోషించినట్లు నాకు అనిపించింది; మా కాంగ్రెసు వాడు, మా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతున్నాడని చాలా మంది అనడం జరిగింది. మరి కార్యక్రమాల విషయానికి వచ్చినపుడు, పార్టీ యొక్క ఆచరణ విధానమైన కార్యక్రమాలు కానీ, ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీగా, ఆయన కార్యక్రమాలు చేపట్టే విధానం అన్నీ చూసిన తరువాత ఆయన ఒక కార్యదీక్షాపరుడిగానే కాకుండా కార్యక్రమాలను ఒక నియమబద్ధంగా చేయగలడనే అభిప్రాయం కలిగింది.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక సంస్థలైన మునిసిపాలిటీలు, కోపరేటివ్‌లకు ఎన్నికలు జరిపి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, అంతకు ముందున్న కాంగ్రెసు ప్రభుత్వం పెట్టిన నామినేటెడ్ విధానాలకు స్వస్తి పలకడం జరిగింది; ఎన్నో చట్టాలున్నా కూడా దేశ వ్యాప్తంగా ఎన్నికలు కాని స్థానిక సంస్థలు అనేకం ఉన్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

3.30 రాష్ట్ర ఆర్థిక, రాజకీయ పరిస్థితి మనందరికి తెలుసు; ప్రభుత్వ దివాళాకోరు
మ. తనంగురించి, ఆర్థిక పరిస్థితి గురించి ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు;
రు. 1557 కోట్ల రాష్ట్ర బడ్జటులో ఇతర కార్యక్రమాలకు నీసియోగించినప్పటి ఆర్థిక
సంక్షోభాన్ని మనం గుర్తు చేసుకోవలసిన్నది. అయినాసరి పరిస్థితిని ప్రభుత్వం ఛాలెంజ్‌గా
తీసుకొని రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టడమే కాకుండా మూడున్నర
రూపాయిలున్న చాపిని రెండు రూపాయలకే ఇవ్వడం జరిగింది రు. 1200 కోట్ల వ్యయభారాన్ని
భరించింది. ఇవాళ రు. 1207 కోట్ల మద్యనిషేధ వల్ల వ్యయభారం తగ్గింది
ముఖ్యమంత్రిగారు లేకపోతే ఆర్థిక పరిస్థితిని మీరే ఎలా తేలుకొనే పరిస్థితి
జరిగింది. దేశ వ్యాప్తంగా ఎన్నో బి.పి.ఓ. సంస్థలు ద్వారా ప్రభుత్వం చేస్తున్నటువంటి
అనేక సహాయాలు వ్యక్తం చేసిన తరువాతనే అమెరికా నుంచి ఒక ప్రతినిధి బృందం
బియ్యాన్ని సమర్థవంతంగా సంపిణి చేయడం ఈ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయడాన్ని
ఎకవైపు ఎన్నో ఇబ్బందులలో ఉన్నా మరొవైపు సంక్షేమాలకు లోటు రాకుండా కార్యక్రమాలు చేస్తున్న
సంగతి మరచిపోయేది కాదు. అందుకుంటూ ఈనాడు "పల్లెల పండుగ" పేరిట
కార్యక్రమాన్ని తోడింది గ్రామ స్థాయి వరకు కాలనా విధానాన్ని తీసుకువెళ్లి ఎంతో
సాహసోపేతంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు జయప్రదం చేశారని మాటలు చేసి
చెప్పకతప్పదు. కొంత మంది అక్కడక్కడా పరిపాలనా విధానం మీద, రాజకీయ స్పష్టతా
విధానం మీద, ప్రజాస్వామ్యం మీద నమ్మకంలేని పెద్దలు దీనిని గేలి చేసే పరిస్థితి
కనబడుతోంది. అసలు ఇందులో తప్పు ఏమిటి? వారంతా ఇంత ఛాలెంజ్‌గా తీసుకుని
చేస్తున్న కార్యక్రమాలను వక్రంగా చేయడానికి ముందుకు ఎలా వచ్చున్నారు? 40
సంవత్సరాల నుండి పనులు కాలేదని, 4 నెలల్లో ముఖ్యమంత్రి చెప్పారని మాత
ముఖ్యమంత్రి చెప్పలేదు. పార్టీ పరంగా ఎపుడూ చెప్పలేదు. స్థానికి సంబంధించిన
కార్యక్రమాలను ఒక గాడిలో పెట్టి దానిని అందిలాంచెలుగా పేదలకోసం పేదల కోసం
కోరుకునే విధంగా కార్యక్రమాలు తీసుకునేటటువంటి విధానం స్పష్టంగా ఉంది. మంత్రులతో
ప్రజల వద్దకు వెళ్లినప్పుడు ఎన్నో రకాలయిన అనుభవాలు చవిచూడడం జరిగింది. మొదట
గ్రామ స్థాయి నుండి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో
నేను కూడా ఒక శాసనసభ్యుడిగా గ్రామాలకు వెళ్లినప్పుడు మనస్ఫూర్తిగా ఆ అనుభవాలను
పంచుకున్నాను; నాకెంతో సంతోషాన్ని, ధైర్యాన్ని కలిగించింది; గతంలో లక్ష ఇండ్లు
కడిలే బృహత్తర కార్యక్రమమని చప్పట్లు కొట్టడం జరిగింది. ఈనాడు 3 లక్షల ఇండ్లు
ప్రకటిస్తే, దాదాపు మార్చి నెల అంతకు 75 శాతం, బేస్‌మెంట్ లెవెల్ దాకా వంద
శాతం గ్రౌండ్ అయినట్లు స్పష్టంగా కనబడుతున్నాయి. ఈనాడు మాకు ఇచ్చిన 1000
ఇండ్లు ఫౌండేషన్ వేసే కార్యక్రమం పూర్తి చేసి మళ్లీ ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లి
మాకు ఇంకా ఇండ్లు ఇవ్వమని అడిగి తీసుకువచ్చినడం ఈ విధానంలో మొదగలుగుతున్నాము
ఈ సభలో చాలా మంది కాంగ్రెస్ నాయకులు ఉన్నారు; ల్యాండ్ అక్విజిషన్ మనము
చూశాము. ల్యాండ్ అక్విజిషన్‌కి డబ్బులు ఇవ్వలేక పట్టాలు పంపే విధానం ఆపడం
జరిగింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకసారి గ్రామంలో ఇళ్లు ఇవ్వడం జరిగింది;
ఆ ఇచ్చిన వారికే ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ల్యాండ్ అక్విజిషన్ క్రింద తీసుకోవద్దని

వారికి ఎళ్ల పట్టాలు ప్రభుత్వ ధనంతో కొన ఇవ్వవచ్చిన ఎప్పుడిం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 75 కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గంలో కనీసం 1000 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి సర్టిఫికేట్లు పంచే కార్యక్రమం రూపొందింది. ఈనాడు గ్రామాలలో ఆ కార్యక్రమాన్ని అమలుజరిపి ధైర్యంగా ఇక్కడకు రావడానికిగాను ముఖ్యమంత్రిగారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతం నుండి వచ్చిన శాసనసభ్యుడిగా నేను అనుభవంతో ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. గతంలో ఆర్ఓఆర్ క్రింద భూములు పట్టాలు చేసే విధానం ఉండినది. 1986లోపల కొనుక్కున్న భూములకు 1994 వరకు రిజిస్ట్రేషన్ చేసి పెట్టారు. తెలంగాణాలోని గ్రామాలకు వెళ్లినప్పుడు గతంలో దానిని ఉపయోగించుకోలేదు. పాస్ బుక్స్ ఇచ్చే సందర్భంలో దాని ప్రాముఖ్యత ఎంతో కనబడింది. దానిని ఎక్స్‌టెండ్ చేయమని మేము కోరడం జరిగింది. అందుకు స్పందించిన ముఖ్యమంత్రిగారు 1986 నుండి 1989 వరకు కొనుక్కున్న భూములకు ఫిబ్రవరి వరకు సమయం ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాలను నిర్వర్తించి "చేతల ప్రభుత్వంగా" ప్రభుత్వం నిరూపించుకొంది. ఒకప్పుక్క ప్రభుత్వ యంత్రాంగం అంతా పిచ్చిన్నమయ్యిందని ఎవరు పనులు చేయడం లేదని, యంత్రాంగం అంతా నిద్రావస్థలో ఉందని గౌరవ సభ్యులందరూ మాట్లాడుతున్నారు, ప్రజానీకం మాట్లాడుతోంది. అటువంటి యంత్రాంగాన్ని మేల్కొలిపి కర్యక్రమాలను గ్రామస్థాయిలో అందించే విధానం చిన్నదా అని అడుగుతున్నాను. ఎంతో మంది అధికారులను కార్యక్రమంలో భాగం చేసి పాలనా భారమయిన కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతున్నందుకుగాను ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక గ్రామంలోని స్కూల్లో టీవర్స్ రావడం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడి ప్రజలంతా ముందుకువచ్చి అడిగిన సందర్భాలన్నీ నాకు జ్ఞాపకమున్నాయి. ఒక గ్రామానికి వెళ్లినప్పుడు అక్కడి బీద ప్రజానీకాన్ని డాక్టర్‌గారు ఉన్నారా అని అడిగినప్పుడు డాక్టర్ ఉన్నారండీ కాని మేము వెళ్లి రు: 10/- ఇస్తేతప్ప చేయిపట్టుకుని చూడరండీ, మళ్లీ వెళ్లి రు. 10/- ఇస్తేతప్ప చూడరండీ అని వారంతా ఆ డాక్టర్ ముందే చెప్పారు. డాక్టర్‌ని అడిగితే ఆయన బాధతో తలవంచుకునే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి కార్యక్రమాల వల్ల ప్రజలలో, అధికారులలో చైతన్యం వచ్చిందని చెప్పకతప్పదు. ఈ విధంగా వస్తారనే ఉద్దేశ్యంతో అయినా పనులన్నీ సక్రమంగా జరుగుతాయి. ఇది ఒక స్ఫూర్తి లాంటిది. ప్రజలకు వాగ్దానాలు చేసి వారిని మధ్య పెట్టే పరిస్థితిలో వారంతా నిలదీసి అడుగుతారు. "ప్రజల వద్దకు పాలన" విధానం వల్ల ఇది స్పష్టంగా కనబడుతోంది. ఈ ప్రజల వద్దకు పాలన కార్యక్రమం ఒక మంచి అవగాహనతో కూడుకున్న కార్యక్రమం. దానిని నేను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. ఆ కార్యక్రమాన్ని ఉత్తేజపరచేందుకుగాను తగిన సలహాలు ఇచ్చి ఆ కార్యక్రమానికి వన్నె తెచ్చి, దానిని శాశ్వత కార్యక్రమంగా ప్రజలకు ఉపయోగిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. అన్ని కార్యక్రమాలను అధికారులు గ్రామ స్థాయిలో సమన్వయం చేసి మంచి కార్యక్రమాలను నిర్వహించి చిరస్థాయిగా ఉండేందుకుగాను తగు చర్యలు గైకొనాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అందులో ఒక భాగము శ్రమదానం

3.40 | కార్యక్రమంగా పెట్టడం జరిగింది. గ్రామలలో దీనికి మంచి స్పందన వచ్చింది. మ్ర. | ఈ కార్యక్రమాన్ని కొంత మంది విమర్శించారు. చిన్న చిన్న స్కూల్స్ అధికారుల నుంచి, ఆఫీసుల నుంచి, స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి మంచిస్పందన లభించి, ఈ కార్యక్రమంలో భాగస్వాములైనారు. ఇంత మంచి కార్యక్రమానికి ప్రభుత్వం కూడా సగ భాగము డబ్బు సహాయం చేసోంది కాబట్టి ఈ కార్యక్రమం పూర్తిగా విజయవంతమైనదని చెపుతున్నాను. నా వరకు నేను 45 లక్షల రూపాయలతో నా నియోజక వర్గములో అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. బి.జె.పి. నాయకులు కూడా ఈ కార్యక్రమానికి ఇంతమంచి లభించిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకొని వెళ్లాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని సంపూర్ణ మద్యపాన నిషేధంగా మార్చడం జరిగింది. ఈ సభలో ఈ అంశమై నిన్నా మొన్న చోటుచేసుకొన్న సంఘటనలు, ఒకర్నొకరు అపహాస్యం చేసుకొన్న పరిస్థితులకు నేను వింతిస్తున్నాను. మద్యపాన నిషేధాన్ని ఇంకా కట్టుదిట్టంగా, చిత్తశుద్ధితో ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నాను తరతరాలుగా మద్యపానానికి అలవాటు పడిన వారు ఎట్లా అయినా ఈ నిషేధానికి తూట్లు పొడవాలని కోరుకొంటున్నారు. వారిని మనమందరం కలిసికట్టుగా పారద్రోలాలి. శ్రీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు సారా తయారికి గానీ, ఇతరత్రా గానీ వెసులుబాటు కల్పిస్తారని అనుకొన్నారు, కానీ వారి ఆశలను వమ్ము చేసే విధంగా పర్మిట్లు రద్దుచేసి వారి చిత్తశుద్ధిని ప్రదర్శించారు. దానికి రాష్ట్రంలో ఉన్న మహిళల తరఫు నుంచి నా అభినందనలు తెలియజేస్తున్నాను. సరిహద్దు రాష్ట్రాల నుంచి మద్యం రవాణా కాకుండ ఇంకా కట్టుదిట్టమైన చర్యలు గైకొనాలని ముఖ్యమంత్రిగార్ని కోరుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు తీసుకొంటున్న స్ఫూర్తిని మనసారాఅభినందిస్తున్నాను. మిగతా రాష్ట్రాల వారితోనూ, కేంద్రం తోనూ మాట్లాడి మరింత పటిష్టముగా సంపూర్ణ మద్యనిషేధం అమలుచేస్తామని చెప్పినప్పుడు వారికి కావలసిన ప్రోత్సాహాన్ని ఈ సభలో ఉన్న సభ్యులందరూ అందచేయవలసిన అవసరం ఉంది. శ్రీ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సారా సిండికేట్స్‌కి ముక్కలు ముక్కలుగా చేసిన ఘనత ఆయనకే దక్కింది. అదే చిత్తశుద్ధితో ఈనాడు ఈముఖ్యమంత్రి కూడా చేయాలనీ, చేస్తారని ఆశిస్తున్నాను.

ఈ రాష్ట్రంలోని భూములను పేద ప్రజలకు పంచుతామని ముఖ్యమంత్రిగారు స్పష్టముగా చెప్పారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీలో ఉన్న 10 వేల ఎకరాల భూమిని పేదలకు పంచమని గతంలో ఉన్న ముగ్గురు ముఖ్యమంత్రులను నేను కోరాను. ఒకింత ముందుకు పోయి పేదప్రజలకు న్యాయం చేసినవారౌతారని ఈ ముఖ్యమైన కార్యక్రమం చేసి చరిత్రలో ఉండండని కూడా చెప్పడం జరిగింది. వారు ఇది సాధ్యమా? అని అడిగారు. కమ్యునిస్ట్ నాయకులు కూడా ఇది సాధ్యమా అని నన్ను అడిగారు. ముఖ్యమంత్రిగారు 5500 ఎకరాలు పేద వారికి ఇప్పించి చిత్తశుద్ధితో కార్యదక్షత నిరూపించుకొన్నారని

గర్వంగా చెపుతున్నాను: ఇంకా వచ్చే రోజులలో మిగులు, వగ్గైరా భూములను పేద ప్రజలకు పంచే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు చేయాలని కోరుతున్నాను. అటవీ భూములను పేదలకు అంగీకారాలన్న ఒక విధానముతో ఒక మంచి కార్యక్రమాన్ని చేయతలపెట్టిన మన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా సహకారం అందించాల్సింది పోయి కొంత మంది నాయకులు ఆ భూమిని ఎవరికో అందించబోతున్నారని, రాజకీయమైన చర్చపెసి అడ్డు పడుతున్నారు దానికి వాస్తవాలు చెపుతున్నాను మీరు వాస్తవాలలోకి రండి మీగులు భూములను, అటవీ భూములను అక్కడి నివసించే గిరిజనులకు, పేద వారికి యివ్వలకు అందించాలి. వాటి అభివృద్ధి నిమిత్తమై వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ఏరియా నుంచి వచ్చే డబ్బుతో లేకపోతే ప్రభుత్వం కొన్ని ప్రత్యేకమైన నిధులు ఇచ్చి కేంద్రప్రభుత్వం నుంచి కొన్ని నిధులు సేకరించి ఆ భూములను సాగుచేసే ఈ కార్యక్రమానికి ఊతమివ్వాలని కోరుతున్నాను.

సమాజంలో సగభాగం మహిళలు ఉన్నారు ఈ మహిళల పట్ల మనకు అత్యంత గౌరవం ఉంది. సమసమాజాభివృద్ధికి, అభివృద్ధిలో వారిని భాగస్వాములు చేయడానికి ముఖ్యమంత్రిగారు 1/3 రిజర్వేషన్ విధానంతో వారిని ముందుకు తీసుకువెళుతున్నారు. వారికి ఉద్దేశించిన డ్వాక్రా పథకాల నుంచి ఇండస్ట్రీస్ వరకు ఆయన తీసుకొన్న చర్యలకు, స్ఫూర్తికి అభినందనలు తెలియజేస్తున్నాను. చట్ట సభలలోనే కాకుండా మిగతా అన్ని కార్యక్రమాలలో 1/3 అనే విధానంతో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. రేషన్ షాపులను ప్రత్యేకంగా ఆడవారికే కేటాయించాలని చెపుతున్నారు. ఈ సందర్భంగా ఒక సూచన చేయదలచుకొన్నాను. పేరు కోసం, డీలర్‌షిప్ కోసం, ఆడవారి పేరు పెట్టి మళ్లీ మగవారే సరకులు అమ్ముకొనేట్లు కాక, వాటిని మహిళలే నిర్వహించి, మహిళలే ఆ కార్యక్రమం నిర్వహించి ఆర్థికంగా లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆ కార్యక్రమాలు చేసేప్పుడు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని ఆ మహిళా కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాను: ప్రతి గ్రామంలో డ్వాక్రా స్కీములు పెట్టడం మూలంగా గ్రామాలలో సంతోషకర వాతావరణం కనిపిస్తున్నది. 'అయినా మహిళలను చైతన్యవంతులను చేయడానికి యింకా వారికి ఆర్థిక పరమైన హక్కులు కలిగించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టవలసి వుంది అందుకుగాను మీరు ప్రకటించిన మహిళా విధానానికి మిమ్ములను అభినందిస్తున్నాను. పోతే రెండో భాగంగా చట్ట సభలలోనూ, ఇతరత్రాకూడా మహిళలకు ప్రాధాన్యం కల్పించేందుకు ప్రత్యేక స్థాయిలో యింకా కార్యక్రమాలను చేపట్టాల్సి వుంది.

3.50 మ.

సక్రమమైన కార్యక్రమాలు లేక, అవకాశాలు లేక యువత తమ శక్తిని వెలువరించలేక నిర్వీర్యులౌతున్నారని గ్రహించిన ముఖ్యమంత్రిగారు వారికొరకు ప్రత్యేక కార్యక్రమాలను తీసుకోవడం హర్షదాయకం. అందుకు నా అభినందనలు. అందులో

భాగంగా నిరుద్యోగులైన యువకులకు ఇంటర్వ్యూలకు వెళ్ళేందుకు గానూ చార్జీలను చెల్లించడం కొరకు కొన్ని సమీక్ష కార్యక్రమాల కోసం ప్రత్యేక పథకాలు కల్పిస్తే బాగుంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఇక సోషల్ వెల్ఫేర్ విషయంలో అనేకులు అనేక విధాలుగా తమ అభిప్రాయాలను వెలువరిస్తున్నారు. ఆ కార్యక్రమాలన్నీ సమర్థవంతంగా అమలు జరిపి, ఆచరణను పరిపూర్తి చేయాలని కోరుతున్నాను. హరిజనులకు ఒక ప్రత్యేకతను యివ్వడాలగూర్చి కొందరు వ్యక్తులు వెలువరించిన అభిప్రాయాలతో మానసికంగా వారు సంక్షోభం చెందుతున్నారు. కనుక వారు కూడా మనుషులేననీ, వారు వెనుకబడి వున్నారు కనుక మన రాజ్యాంగం వారికి మానసిక ధైర్యంకోసం కొన్ని అవకాశాలను కల్పించిందనీ, వారికొరకు ప్రస్తుతం మంచి కార్యక్రమాలను తీసుకున్నందుకు అభినందిస్తున్నాను. అలాగే వారికి ఆవాస పాఠశాలను, రెసిడెన్షియల్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వాటి నిర్వహణలలో అనేక యిబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని అధిగమించేందుకు కొన్ని సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం కల్పించారు. అలాగే వారికిచ్చే ఉపకార వేతనాన్ని 150 రూపాయల నుంచీ, 210 రూపాయలకు పెంచినందుకు అందరి తరఫునా వారికి నా అభినందనలు తెలుపుతున్నాను. ఈ స్కూల్స్‌ను కాలేజీలుగా మార్చడాన్ని, హాస్టల్స్‌ను పెంచి, సదుపాయాలను ఎక్కువ చేసినందుకు కూడా ప్రభుత్వానికి నా ధన్యవాదాలు.

ప్రైమినిస్టర్ రోజ్‌గార్ యోజనా విషయంలో ప్రకటనలు చేయడం జరుగుతోంది. కానీ మేము ఎక్కడికి వెళ్ళినా ఆర్థిక సహాయం క్రింద ఇచ్చే లోన్స్ నిమిత్తం కార్యక్రమం గూర్చి అడిగినప్పుడు ఎవరూ కూడా తమకు సహాయం అందినట్లుగా చెప్పలేదు. అందుచేత వారు మమ్ములను కనీసం ఖర్చులకు అన్నా యివ్వండని కోరడం జరుగుతోంది. కనుక కార్యక్రమాలు అర్హర్స్‌లో తప్ప అమలులో లేనని తమకు మనవి చేస్తున్నాను కనుక ప్రభుత్వ మైనుకబడిన వారిని ప్రోత్సహించే విధానంలో భాగంగా కేంద్రానికి పోటీ పడే విధంగా ఎస్.సి. ఎస్.టీ., బి.సీల కొరకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించి వారికి చేయూత నివ్వాలని కోరుతున్నాను.

ఇక ప్రజల వద్దకు పాలన విషయంలో మాస్తే, అక్కడకు వెళ్ళినప్పుడు మాకు తెలిసినదేమంటే ఈ డి.ఆర్.డి.ఏ. లోన్స్ అన్నవి కొంతమంది బినామీల పేర్లతో తీసుకున్నారని తెలుస్తున్నది; అసలు లోన్సు యిస్తున్న సంగతి కూడా కొందరికి తెలియదు. మాకు కొందరు అప్లికేషన్స్ యిచ్చారు. ఇంతకు ముందు అవకాశం దొరికిన వారికి కాకుండా, అవసరమైన వారికి ప్రస్తుతం అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించే విధంగా తగు చర్యలు తీసుకోవల్సిందిగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా వారికి మానసిక ధైర్యం కలిగించవలసిందిగా కోరుతున్నాను.

అలాగే సి.ఐ.వెల్ఫేరిటి 50 కోట్లు రూపాయలు యిచ్చినందుకు, దానితోబాటు బోరవెల్స్, లిఫ్ట్ ఇరిగేషన్ కార్యక్రమాలను ఎస్ వెనుకబడిన మార్జినల్ ఫార్మర్స్‌కు నిధులు యిచ్చే విధానానికి కాలయాపన లేకుండా, వారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

ఇక ఇరిగేషన్‌లో పెండింగు ప్రాజెక్టుల గూర్చి ఒక విషయం చెప్పక తప్పదు; రాజకీయం చేస్తున్నారు అంటున్నారు; మీత్రులామాటన్నారు. రాజకీయం చేస్తేనా రాష్ట్రానికి మంచి చేయడానికి ప్రయత్నిస్తే అది హర్షించదగిందే. అందుకు మనమంతా సహకరించాలి. రాజకీయం అంటే చెడు అన్న అభిప్రాయానికి రావడం తప్పు. రాజకీయం అంటే సమాజానికి మంచి చేయడం అని కూడ గ్రహించాలి. రాజకీయం అంటే మంచి అన్న విధంగా తెచ్చినందుకు మీమ్ములను అభినందిస్తున్నాను;

ఇంక పెండింగు ప్రాజెక్టుల కొరకు ముఖ్యమంత్రిగారు 6 సార్లు ఢిల్లీకి వెళ్లి ఈ రాష్ట్రానికి కావలసిన ప్రాజెక్టులను కొన్నిటినైనా సాధించారు; 5 సంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో యిది జరగలేదు; సరైన టైములో కేంద్రానికి వెళ్లి ప్రాజెక్టులను సాధించినందుకు నేను అభినందిస్తున్నాను. 5 ప్రాజెక్టులు యిస్తామని వారన్నారు. కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయి; అయితే పాత ప్రాజెక్టులు చాలా పాడైపోవడం, కట్టలు తెగడం వంటివి జరిగాయి. కొత్తవి చేస్తూ, పాతవాటిని వదలకుండా, పాత చెరువులు, కట్టలు బాగుచేయించవలసిందిగా కోరుతున్నాను; తెలంగాణా ప్రాంతంలో కొత్త ప్రాజెక్టులు తెస్తున్నారు; కనుక అన్నిటిపైనా తగు శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను.

ఇక ఎలక్ట్రిసిటీ విషయం; జనరేషన్ తగ్గిపోయింది; పరిశ్రమలు పెరిగాయి. లోడ్ పెరుగుతున్నది. సమస్య పెరుగుతున్నది. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని నిందవేయడం సరి కాదు. ఈ విషయం అలోచించినట్లయితే చాలా సమస్య; జనరేషన్ లేదు; కానీ అనేక పరిశ్రమలకు, కార్యక్రమాలకు ఈ పవర్ అవసరం అవుతున్నది. చిన్న యూనిట్స్‌కు కూడా శివారు గ్రామాలకు గూడా కార్యక్రమాలు చేయాలని అనుకుని లైసెన్సులు యిస్తున్నారు; అది సంతోషదాయకమే కానీ, పవర్ జనరేషన్ మాత్రం లేకపోవడం శోచనీయం;

4:00 సా. ప్రయివేటు రంగంలో మీరు ఎవరికయితే పెద్దపెద్ద వాళ్లకి లైసెన్సులు ఇచ్చారో, వాళ్లకి వెంటనే లైసెన్సు ఇచ్చామని విధానం కాకుండా వాళ్లు వెంబడిపడి తొందరగా ఆ ప్రయత్నం చేసే విధానాన్ని తీసుకోవాలని కోరుతున్నాను; కొంతమందికి మనం పర్మిషన్లు ఇచ్చినా, లైసెన్సులు ఇచ్చినా పవరి జనరేషన్ ఆగిపోతున్నది; ఒక ప్రక్కన ప్రజానీకం, రైతాంగం ఇబ్బంది పడుతున్నారు; మరో ప్రక్కన కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరిగిపోతున్నది. వచ్చే రోజుల్లో ఇబ్బంది ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది. తొందరగా దీని మీద చర్యతీసుకోవాలని కోరుకొంటున్నాను; 18 గంటలు కరెంటు ఇస్తామని చెప్పిన విషయం గతంలో మేము మాశాము; కాని ఈరోజున 9 గంటలు కరెంటు సరఫరా అని చెప్పి అందరికి విశ్వాసం కల్గించాము; రైతాంగం విద్యుచ్ఛక్తి సబ్ స్టేషన్‌ల మీద దాడి చేయడం, రాస్తా రోకోలు, అధికారుల మీద తిరగబడటం అటువంటి సంఘటనలు గతంలో కూడా మేము మాశాము. ఈ సంవత్సరం ప్రత్యేక శ్రద్ధ వహించి 14వేల ట్రాన్సుఫారములు కొని లోఓల్టేజ్ సమస్య తీర్చడానికి ప్రయత్నం చేశారు; ఈ రోజు ట్రాన్సుఫారం కాలిపోతే వెంటనే ట్రాన్సుఫారములు ఇచ్చే కార్యక్రమాలు తీసుకొన్నారు. ఇప్పుడు అందరూ సంతోషిస్తున్నారు; 10 సంవత్సరాల నుంచి మనం ఎందుకు ఈ కార్యక్రమం చేయలేక పోయాము, ఒక మంచి కార్యక్రమం జరిగింది. రైతాంగం దగ్గరకు వెళ్లగలుతున్నామని విద్యుచ్ఛక్తి అధికారులు తృప్తిగా ఉన్నారు; రాష్ట్రంలో కరెంటు కోత బాధ నుంచి తప్పించుకోడానికి విద్యుచ్ఛక్తి పోర్టుపోలియే కూడా ముఖ్యమంత్రిగారి దగ్గరే ఉంది

కాబట్టి దాని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కూడా నేను కోరుకొంటున్నాను. గ్రామస్థాయి నుంచి రోడ్ల అభివృద్ధి అవసరం అనేది గుర్తించడం జరిగింది. ఏ గ్రామానికి వెళ్లినా రోడ్ల విషయంలో ముఖ్యులను అడుగుతున్నారు, గ్రహపడుతున్నారు నిలదీసి అడిగే పరిస్థితి ఉంది. గతంలోలాగే రోడ్లన్నకు ఏదో కొద్ది నిధులు ఇచ్చి సరిపెట్టే విధానం పోవాలని నేను కోరుకొంటున్నాను; ఈ సంవత్సరం పెట్టి అయితే మేరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్న దానికి మూడు రెట్లు ఎక్కువ ఇచ్చి రోడ్ల కార్యక్రమంలో సహకారం చేశారో, దానికి ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను. నవరత్న బ్యారేజ్ కోసం మీరు కానీ ఇతరులు గాని నిమ్మలు సీకరించి రోడ్ల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగినందుకు ధన్యవాదాలు ప్రత్యేకంగా గ్రామీణ స్థాయిలో రోడ్లకు అధిక నిధులు కేటాయించవలసిందిగా కేంద్రీకరించవలసిందిగా నేను కోరుకొంటున్నాను. ఇదే రంగం లోని మరు విషయానికి వస్తే నుంచి నీరులు తెచ్చి కాని, మరి రాష్ట్ర స్థాయిలో ఇరిగేషన్ రెండు రెట్లు పెంచేటటువంటి నీటిలలో వాటర్ బ్యాంకుల ద్వారా నీటి పరిధిని విస్తరించడం, పూర్తి చేయడానికి కావల తీసుకొన్నందుకు మరొకసారి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ వాటర్ బ్యాంకుల విషయంలో ఇంకా యంత్రాంగాన్ని ఉత్తేజపరిచి కార్యక్రమాలు చేయవలసిన పరిస్థితి ఉన్నది. ప్రత్యేకించి ఇంజనీరింగ్ విభాగంలో సిబ్బందిని తొలగించి ఎస్టిమేట్లు విధానంలోని లోపభూయిష్టమైన విధానాలు మార్పించి కార్యక్రమాలు చేపట్టాలని కోరుకొంటున్నాను. అదే విధంగా ఒక విషయాన్ని నిర్మొహమాటంగా ఇక్కడ ఉన్నటువంటి సభ్యుల ద్వారా మీకు తెలియచేస్తున్నాను. అది ఏమిటంటే లా అండ్ ఆర్డరు విషయంలో గతంలో రాయలసీమలో కాని ఇక్కడ కాని గన్ కల్చరును పెత్తందారి చేసి ఒక మంచి వాతావరణాన్ని సృష్టించారు; నేను సంతోషిస్తున్నాను. శాసనసభ్యుడు శాసన సభకు వచ్చే రోజుల్లో స్వేచ్ఛ కలిగి ఉండాలని ఈ సెక్యూరిటీ విధానంలో మార్పు రావాలని అవసరం అయితే పూర్తి గానీమెన్ లేకుండా తిరిగేటటువంటి పరిస్థితి రావాలని రాష్ట్రంలో స్వేచ్ఛ వచ్చింది అనే అటువంటి నమ్మకం కలిగే విధంగా ముఖ్యమంత్రిగారు రూపకల్పన చేయాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ప్రజలను చైతన్యవంతం చేసి అవినీతికి ఫుల్‌స్టాప్ పెట్టే కార్యక్రమాన్ని తీసుకొందాము. మొన్నాబాదు స్థాయిలో, టెండర్ల పేరు మీద కాని ఇంకో దాని మీద కాని జరుగుతున్నటువంటి అవినీతి విధానానికి ఫుల్‌స్టాప్ పెట్టే పరిస్థితి రావాలని శాసన సభ్యునిగా మిమ్మలను కోరుతున్నాను. నాకు తెలిసినంతమటుకు బాలా పెద్ద టెండర్లు వచ్చినప్పుడు నీల్లు టెండరు పేరు మీదనో ఇంకొక టెండరు పేరు మీదనో కొంతమంది ఎక్కువ వేసుకొనే విధానం అక్కడక్కడ జరుగుతూ ఉండి ఇది ప్రభుత్వ విధానం కాదు. పాతుకుపోయిన అటువంటి దుర్విధానం జరుగుతూ ఉన్నది. దీనికి గొడ్డలి పెట్టుపెట్టి అటువంటి నిధులను సక్రమంగా వినియోగించుకోడానికి చర్యలు తీసుకొని వరల్డ్ బ్యాంకు నుంచి తెచ్చుకొనే అప్పులకు మనం న్యాంచేకూర్చే విధానం అవసరం కాబట్టి ఆ విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మీరు చాలా కోపంగా మాస్తున్నారు. చెప్పాలని మనో వేదన నాకు ఉన్నా ఈ సమయం ఇచ్చినందుకు మీకు మనసారా ధన్యవాదాలు తెలియచేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి వెంకటేశ్వర రావుగారు ప్రతిపాదించిన ఈ తీర్మానికి దన్యవాదాలు తెలుపుతూ ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ప్రత్యేకించి చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ఈ నూతన ధారనాము సంవత్సరంలో రాష్ట్ర ప్రజల పరిస్థితులు, స్థితిగతులు మెరుగుపడాలని అందుకు ఆ వీధాత ఆశిస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూన్నాను. మన రాష్ట్ర విషయానికి వస్తే దేశ స్వాతంత్ర్య పరిస్థితులు చరిత్రలో చదివినాము. 1947కి పూర్వం స్వాతంత్ర్యం అనే ఆకాంక్షతో, చరాయిపాలన మీద సమరం జరిగింది; అయితే మనకు ఎదో మంచి జరుగుతుందని, ప్రజాస్వామ్యంలో న్యాయం జరుగుతుందని ఆశించిన వాళ్లకి భంగపాటు కర్నింది. ప్రత్యేకించి నాయకుల వాగ్దానాలు ఎలా ఉన్నయంటే ప్రజల ఆశలు, ఆలోచనలు ఆకాశంలో, పనులు పాతాళంలోకి ఉండి పోవడం వల్ల ఏగ్రామానికి పోయినా కూడా కనీస సౌకర్యాల కోసం ఇవాళ ప్రజలు ఆర్థిస్తున్నారు. ఏఊరు పోయినా సరే వాళ్ల నోడు చెప్పుకొనే పరిస్థితి మాస్తే అత్యంత బాధాకరమైన పరిస్థితులు ప్రత్యేకించి మహబూబ్‌నగర్ లాంటి పల్లాల్లో నెలకొని ఉన్నటువంటి విషయాన్ని నేను తమ ద్వారా సభ దృష్టికి తెచ్చుకొస్తున్నాను. సమస్యలు ప్రత్యేకించి రెండు రకాలు; అవి సామాజిక సమస్యలు, పెక్కి గత సమస్యలు. సామాజిక సమస్యల విషయంలో రోడ్లు, స్కూల్లు, ఆసుపత్రులు, రవాణా సౌకర్యాలు. గతంలో నిర్లక్ష్యం చేయబడిన వాటిని ఇటీవల వాటి కోసం ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కొరకు కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న విధానాన్ని మనం ఎంతైనా అభినందించవలసిన అవసరం ఉంది. అదే విధంగా వ్యక్తిగత అవసరాలకు వస్తే తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోడానికి బట్ట. దేనికీ ఏ ఇజం అంటారో తెలియదు కాని ఇది హ్యూమనిజం. ఈ హ్యూమనిజాన్ని రామారావుగారు అనాడే స్వారూప చేసినా దానిని ఈ రోజున చంద్రబాబునాయుడుగారి నాయకత్వం క్రింద కోనసాగుతున్నది. ఈ రాష్ట్రంలో ప్రత్యేకించి రెండు రూపాయలకు కిలో బియ్యం తెల్లకార్డు హోల్డర్స్‌కి ఇస్తున్నాము. ఇటీవల దాదాపు 18 లక్షల తెల్లకార్డులు, గులాబీ రంగు రేషన్ కార్డులు పంపిణీచేశారు. మా నియోజకవర్గంలో మండల ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో నిలబడిన మహానుభావులు గ్రామ గ్రామానికి పోయి ఇంటిలో రేడియో ఉన్న, బర్రె ఉన్న, గొర్రె ఉన్న కార్డులు తీసివేస్తారని చెప్పారు. ఇక అమె కూతురి పెళ్లికి ఇంటిలో బండలు వేయించుకొందామని బండలు తెచ్చుకొంటే ఈ మహానుభావులు కార్డులు తీసివేస్తారని చెప్పితే బండలు వేయించకుండానే కూతురు పెళ్లి చేసింది. ఈ రాజకీయ నాయకులు దురదృష్టకరమైన పరిస్థితులు కల్పిస్తున్నారు. పేద వాళ్ల పట్ల అనుమానాలు, అపోహలు, అపహాస్యం చేసే విధంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల ఎన్నికల్లో కాని, జీల్లా పరిషత్తు ఎన్నికల్లో కాని ఏదన్నా లాభం పొందాలన్న దురుద్దేశ్యంతో రేషన్ కార్డులు తీసివేస్తామని తప్పుడు ప్రచారాన్ని నిర్వహించారు. ఇటీవల ముఖ్యమంత్రి ప్రజల వద్దకుపాలన కార్యక్రమంలో అర్హత గల్గిన పేద వాళ్ల అందరికి తెల్లకార్డులు పంపిణీ చేశారు. ఇంతకు ముందు గవర్నర్ ప్రసంగం వదీవేటప్పుడు ఒక సభ్యుడు చెప్పాడు ప్రజల వద్దకు పాలన వద్దు అని అంటున్నారని చెప్పారు. ప్రజల వద్దకు ఎవరు పోవడంలేదో వాళ్లు మాత్రమే ఈ కార్యక్రమం వద్దని అంటున్నరు. వాస్తవానికి ఈ కార్యక్రమం ప్రజలకు ముద్దు అయిన పాలన, ప్రజలు ఇష్టపడుతున్న పాలన అని చెప్పి నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను. అదే విధంగా ప్రజల

4 10 సా | వద్దకు పాలన అనే ఆలోచన మొత్తం - మాము తెలుగు ప్రభాకమంత్రి అని ఒకప్పుడు ఉండేది, ముఖ్యమంత్రి అని ఒకప్పుడు ఉండేది మంత్రులు చాలామంది ఉన్నారు కానీ సౌకర్యాలు మూసేటందుకు రకరకాల మార్గాలు ఉన్నాయి కానీ ఏదో ఒక రకంగా పోయిన ఈ వ్యవస్థలో మార్పులు ఉన్నప్పుడు రాజులు ఉండి కూడా ఎవరు ఎవరికంటే ప్రజాస్వామ్యములో ప్రజలే రాజులు మరి వారి ఎదుట నిలబడకపోతే ఎలా యంత్రాంగాన్ని అంతా పల్లెలకెళ్ళి చెప్పి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలి ఈ ప్రభుత్వం వద్దకు పాలన కార్యక్రమం నుండి కొనుక్కొచ్చిన ఎవరి ఎంత రాజకీయ లబ్ధితో రాజకీయ దురుద్దేశము ఉన్నాడో కానీ ఇది ప్రజలు ప్రభుత్వం మధ్య ఒక మంచి వారధిగా ఉంటుంది అని మేము భావిస్తున్నాము, ఏదైనా పని కావాలంటే 'మనీ' కావాలి కానీ మీరే లేకపోయినా మనసున్న ఉంటే కొన్ని చిరిగే పనులు ఉన్నాయి, అవి ఈ శ్రమదానం ద్వారా మనము అమలుచేసుకోగలుగుతున్నామని మీకు మనవి చేస్తున్నాను కొంతమంది ఈ శ్రమదానంకు గాని ఖర్చుల వద్దకు పాలనకు గాని ఖర్చు పెడుతున్న డబ్బులు ఈ పి వి పి అంటే ఏగో పి వి పెలన అని పి వి పెన్షనులు అని చెప్పి ప్రచారం, అర్థాటం చేశారు కాని, అయ్యా ప్రజల పెన్షను ప్రజల వద్దకు చేరే పెన్షలు అని దానిని అర్థం చేసుకోవాలి పి వి పి అంటే పి వి పెన్షనులు కాదు, ఇవి ప్రజల వద్దకు చేరవలసిన పెన్షనులు ప్రజలు ఇష్టపడిన రీతిలో ప్రజల డబ్బును ప్రజల సంక్షేమం కోసం, ప్రజల అభివృద్ధి కోసం, ప్రతి పౌరుడి సౌకర్యవంతుడి కోసం ఖర్చుపెట్టాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇయ్యాలి నిధులు ఇయినా అన్నీ ప్రజల పెన్షనే అని చెప్పి నేను మొన్నొకసారి ఈ సభలో చేస్తున్నాను ఈ చేశాములో ప్రశ్నించిన ఎన్నో ప్రజాంశాలు పడ్డాయి ఎన్నో ప్రజాశీలకులు అన్నారు, ఇంకా ఏవేవో రకరకాల పేరులు తీసుకొని వస్తే ఈ దేశమును పెట్టినారు ప్రతి పిల్లవాడు దాదాపు ఇరు వేల రూపాయల అప్పుతో పుడుతున్నాడని చెప్పి ఈ మధ్య ఒక పెద్దాయన లెక్కలు చెప్పుకొచ్చారు మరి ఇన్ని కోట్ల రూపాయలు ఏమయిపోయాయో తెలియదు కాని ఏ రంగము మూసినా అభివృద్ధి కనబడుట లేదు విద్యా రంగాన్ని కనుక మనము ఆలోచన చేస్తే భారతదేశంలోనే అభివృద్ధి రంగం చమురులో వెనుకబడితే, మరి దురదృష్టవశాత్తు మా మహబూబ్‌నగర్ జిల్లా అత్యధికంగా వెనుకబడిపోయింది వంద మంది ఎస్ సి అమ్మాయిలలో ఒకరికి రాయడానికి వస్తుంది 200 మంది ఎస్ టి అమ్మాయిలలో ఒకరికి రాయడానికి వస్తుంది మా జిల్లాలో ఇన్నేళ్ళ ప్రగతి అంటున్నారు, ఇన్నేళ్ళ ప్రణాళికలు అంటున్నారు కనీసం అక్షరాలు చెప్పించలేకపోయిన గత పాలకుల పరిపాలన వైఫల్యాల ఫలితమే ఈవేళ మా జిల్లాలో అజ్ఞానం గాని, పేదరికం గాని నెలకొని ఉన్నాయని చెప్పి ఈ సందర్భముగా మీకు సవినయంగా మనవి చేస్తున్నాను అట్లాగే మా జిల్లా గురించి ఇంతకుముందు పలుమార్లు చెప్పడం జరిగింది రెండు జీవనదులు పారుతున్నాయి మరి విద్యాసాగరరావుగారు చెప్పినారు రామారావుగారు చనిపోతే ఏడవడానికి కృష్ణమ్మ తల్లి నీరులేదు అంది అన్నారు నేను అనుకుంటున్నాను

అదీ పాలమూరు జిల్లాలో ఉన్న పల్లె అని చెప్పి నా అనుభవం చెపుతోంది. మరి మా జిల్లాలో నదులు పారుతున్నా ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మాణానికి నోచుకోలేదు. జూరాల ప్రాజెక్టు కూడా ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి గురయింది. ఈవేళ గవర్నరుగారి ప్రసంగములో చాలా స్పష్టముగా చెప్పబడింది. ఈ సంవత్సరం 44 వేల ఎకరాలకు నీరు అందిస్తాము అన్నారు. అందుకు మా జిల్లా వాసులందరి తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి కృషి వల్ల ఆరు నెలల అవిశ్రాంత పోరాటం వల్ల ఈవేళ ఒక కొలిక్కి వచ్చింది. పత్రికల ద్వారా అయినా మాకు ఆనందము కలిగింది భీమా ప్రాజెక్టు పని అని మనవి చేస్తున్నాను. అది కార్యరూపం దాల్చాలి. దానితోపాటు నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా మా జిల్లాలో వస్తే ఎనిమిది లక్షల ఎకరాలకు ఉపకరమైన, ప్రయోజనకరమైన భూమి ఉంది, నీరు అందించే అవకాశం ఉంది ఈ ప్రాజెక్టుల ద్వారా అని నేను తమరి ద్వారా మనవి చేస్తున్నాను. జూరాల ప్రాజెక్టుకు ఈ సంవత్సరం మేరు 44 వేల ఎకరాలకు నీరు అందిస్తాము అన్నందుకు, పరిహారానికి 25 కోట్లు కేటాయించినందుకు హర్షం తెలుపుతూ నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని ఆలోచన చేయమని చెపుతూ ఇష్టము చూపిన పట్టుదల ఈ రెండు ప్రాజెక్టుల పట్ల కూడా చూపాలని, మరి ముఖ్యమంత్రిగారికి మా జిల్లా పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉంది, సానుభూతి ఉంది, మా పేదరికం పట్ల ఆయనకు జాలి ఉంది కనుక మాకు నమ్మకం ఉంది. ఈ రెండు ప్రాజెక్టులు కూడా వెలుగు చూస్తాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాను. మరి ఈవేళ ప్రత్యేకించి గవర్నరుగారి ప్రసంగములో హైదరాబాదు మహానగరానికి, విశాఖపట్నానికి నేరు తీసుకువచ్చే విషయములో స్పష్టమైన ఒక నిర్ణయాన్ని ప్రకటించడం జరిగింది. 1989కి పూర్వం తెలుగు దేశం ఈ రాష్ట్రములో అధికారములో ఉన్నప్పుడు భాళీ కుండల ప్రదర్శన, కందిళ్ల ప్రదర్శన చేసిన మహానుభావులను నేను అడుగుతున్నాను – 1989–1994 సంవత్సరాల మధ్య ఒక నీటిబొట్టును అయినా హైదరాబాదుకు మీరు తీసుకురాగలిగారా? ఎన్నికలు ఉన్నప్పుడు గాని లేకపోతే అధికారం కోల్పోయినప్పుడు కాని ప్రజలు గుర్తొస్తారు. భాళీ కుండలు గుర్తొస్తాయి, కందిళ్లు గుర్తొస్తాయి కాని అధికారం మత్తులో కాని అధికారం అనుభవించేటప్పుడు కాని పేద ప్రజలు గుర్తుకురారు. హైదరాబాదుకు మంచినీళ్లు విషయం అసలు గుర్తుకురాలేదు. అందుకే నిర్లక్ష్యం చేయబడిన హైదరాబాదు మంచినీటి పథకానికి కూడా ముఖ్యమంత్రిగారు రెండేళ్లలో నిర్దిష్టమైన ప్రణాళికను గవర్నరుగారి ప్రసంగం ద్వారా చెప్పినందుకు ప్రత్యేకంగా నేను ఈ సందర్భముగా అభినందిస్తున్నాను. అట్లానే ఇంతకుముందు వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు ఐఆర్‌డిపి లోన్స్, డిఆర్‌డిఎ ద్వారా అదే విధంగా ఎస్.సి., బి.సి., మైనారిటీస్ కార్పొరేషన్స్ ద్వారా ఇస్తున్న డబ్బులు పేదవారి సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తున్నది. అయితే ఆచరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఎవర్నైనా బ్యాంకుల దగ్గరకు పోతే కన్‌సెంట్ లెటర్ లేనిదే ఈ మార్జిన్ మనీ విడుదల కాదు. కన్‌సెంట్ లెటర్ పేరిట జాతీయం చేయబడిన బ్యాంకులు సామాన్యులకు ఏనాడో దూరం అయిపోయాయి. మరి సామాన్యులకు దూరం అయిపోయిన ఈ బ్యాంకులు పరపతి ఇన్న

వారికి కాని, ఆస్థులు, అంతస్థులు ఉన్న వారికి కాని అప్పులు ఇచ్చే ఈ సందర్భములో దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారికే మేరు సబ్సిడీ ఇస్తాము అంటున్నారు. బ్యాంకులు ఏమో ఆస్థులు ఉంటేనే డబ్బులు ఇస్తాము అంటున్నాయి. ఈ రెండింటికి లింక్ పోయింది. దీనిని సదుద్దేశముతో ఆలోచన చేసి సరయిన రీతిలో ఎవరి కోసమయితే ఈ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు ఉద్దేశించబడినవో వారికి చేరే విధంగా సిర్దిష్టమైన పద్ధతులు తీసుకోవలసిందిగా నేను ప్రభుత్వాన్ని ఈ సందర్భముగా కోరుతున్నాను. ఈ రాష్ట్రములో ప్రత్యేకించి నేతిపారుదల ప్రాజక్టుల గురించి మాట్లాడినప్పుడు మా జిల్లాకు సంబంధించి శ్రీ శ్రీ గారు చెప్పింది గుర్తు కొస్తున్నది మునందరం చదువుకొన్నాము బాబ్‌మవాల్ అందాలను ఆస్వాదించే ఎదులు దాసీ నిర్మాణానికి రాళ్లను ఎత్తిన వారి గురించి ఆలోచన చేయమన్నారు. మరి అందుకే ఈ దేశములో కట్టిన ప్రతి ప్రాజక్టుకు పాలమూరు కూలీలు రాళ్లెత్తిన విషయాన్ని నేను మరొకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మరీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరంటు విషయములో మా జిల్లా ప్రజానీకం ఎదుర్కొంటున్న చాలా సమస్యలకు ముఖ్యమంత్రిగారు కొన్ని నీర్దుపమైన కార్యక్రమాల ద్వారా, చర్యల ద్వారా మా జిల్లాకు ఇప్పటికే దాదాపు 800 ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఈ రెండు నెలల కాలములో పంపిణీ చేసి కొంతవరకు రైతాంగాన్ని ఆదుకొనేందుకు ప్రయత్నం చేసిన విషయాన్ని అట్లానే రాష్ట్రవ్యాప్తముగా 14,000 ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రసుంతటా వ్యవసాయ రంగాన్ని ఆదుకొనేటందుకు వీడుదల చేసినందుకు నేను అభినందిస్తున్నాను.

ఈ రాష్ట్ర ప్రభుత్వం వాయాములో, ప్రత్యేకించి చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈవేళ సామాన్యులకు ఒక నమ్మకం ఏర్పడింది. ఒక నిర్దిష్టమైన కార్యక్రమంతో ప్రజలకు సంబంధించిన ఒక కార్యక్రమంతో హైదరాబాదుకు వస్తే ముఖ్యమంత్రిగారిని మూడు నిముషాలలో కలవగలుగుతున్నందుకు, అవసరమైన ఆదేశాలు కూడా తీసుకుపోగలుగుతున్నామన్న విశ్వాసాన్ని ఈవేళ ముఖ్యమంత్రిగారు కలిగించిన విషయాన్ని మేము మరొకసారి అభినందిస్తున్నాను. ఈ శాసనసభకు వచ్చేటప్పుడు అనుకున్నాను. మేము ఎన్నికైన సామాన్యులం. గతంలో ఇక్కడ మహామహులు, పెద్దలు ప్రత్యేకించి తరిమెల నాగిరెడ్డిగారు, పుచ్చలపల్లి సుందరయ్యగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, తెన్నేటి విశ్వనాధంగారు, గౌతు లచ్చన్నగారు, ఎన్.టి. రామారావుగారు లాంటి మహామహులు ప్రాతినిధ్యం వహించిన ఈ సభలో ప్రజానీకానికి పెద్దఎత్తున నమ్మకాలు ఉంటాయి; ఇక్కడ చేసే ప్రతి చర్చ అందరికి ఉపయోగకరంగా ఉంటుంది అని. కాని దురదృష్టవశాత్తు జాతీయస్థాయిలో ఉన్న రాజకీయ పార్టీ ఈవేళ నాయకత్వలేమితో బాధ పడుతూ ఉంది. అనుచితమైన వ్యాఖ్యలతో, అసందర్భమైన వ్యాఖ్యానాలతో సభా సమయాన్ని వృధా చేస్తున్న విషయాన్ని నేను మరొకసారి మనవి చేస్తూ దీని గురించి నిర్దిష్టమైన ఏదయినా చర్య తీసుకోవాలి, లేకపోతే కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఈ శాసన సభను పెట్టుకొని వ్యక్తిగత విమర్శలతో మరి కావాలని రాజకీయ లబ్ధితో కొన్ని సూటిపోటి మాటలతో వందేళ్ల చరిత్ర ఉన్న పార్టీ నాయకులు ఈవేళ నాయకత్వలేమితో బాధపడుతున్న విషయాన్ని నేను ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మరి అందుకని మాలాంటి యువకులు ఈ సభకు వచ్చినప్పుడు మేము

ఏదో శాసన సభలో మాట్లాడి, ప్రస్తావించి, జిల్లాకు కాని, ప్రత్యేకించి నియోజకవర్గానికి గాని న్యాయం చేస్తాము, మేలు చేస్తాము అనే మాట ఇచ్చి వస్తే ఇక్కడ మాట్లాడడానికి అవకాశమే కష్టముగా ఉంది. మరి మనము చూస్తున్నాము. ప్రశ్నోత్తరాల సమయం కాని, అట్లాంటివి కొన్ని పిలుపైన సమయాలను ఎన్నో వృధా చేస్తున్న పరిస్థితులలో మీరు ఏడయినా ప్రక్రియ ద్వారా, అవసరం అయితే అన్ని రాజకీయ పార్టీల ద్వారా చిర్చించి సరయిన, ఒక నిర్దిష్టమైన కార్యక్రమం పెట్టుకొని ప్రతి నిముషం పిలుపైనదన్న రీతిలో ఈ సభను నడపాలని చెప్పి తమ ద్వారా అందరిని కోరుకుంటూ, మరి చంద్రబాబునాయుడు గారి చెప్పే చెలుగులు ఈ రాష్ట్రములో ప్రసరించాలని, పేద వారికి న్యాయం జరగాలని, మరి ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాల్పైనటువంటి మహబూబ్‌నగర్ లాంటి జిల్లాల్లో లక్షలాది మంది వలస పోయే పిదానానికి ఇక స్వస్తి పలికే ఆ జిల్లాలోనే ప్రాజక్టులు నిర్మించి అక్షరాస్యతలో మమ్మలను ముందుకు తీసుకుపోయే కార్యక్రమాలు రూపు దాల్చాలని కోరుకుంటున్నాను. మైనార్టీలకు సంబంధించి మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్స్‌ను 8 జిల్లాలలో పెడతాము అంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా మైనార్టీల సంఖ్య గణనీయంగా ఉన్న విషయాన్ని మరొకసారి నేను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌ను మహబూబ్‌నగర్ జిల్లాకు కూడ నియమించాలని, ఉర్దూ భాష అమలు విషయములో కూడా మహబూబ్‌నగర్ జిల్లాను ప్రత్యేక శ్రద్ధతో చూడాలని నేను కోరుకుంటున్నను. గవర్నరుగారు చేసిన ప్రసంగములో టచ్ చేయని అంశం లేదు. అన్ని వర్గాలు, అన్ని చేతివృత్తుల వారు కాని, ఎస్.సి., ఎస్.టి.ల వెల్ఫేర్ కాని, మైనార్టీలు కాని, రైతులు కాని, కార్మికుల కోసం కాని, అన్ని అంశాలను నిర్దిష్టముగా ఒక పాలసీ డాక్యుమెంట్‌గా గవర్నర్‌గారు చేసిన ప్రసంగాన్ని మేము పూర్తిగా అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను స్పష్టం చేసిన గవర్నర్‌గారికి, వెంకటేశ్వరరావుగారు ప్రతిపాదించిన అభినందన తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసేటందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగములో వారు చదివిన కొన్ని వాక్యాలు తమ ద్వారా సభకు వినిపిస్తాను.

4.20 మ. "ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని నిర్దిష్ట గమ్యాలవైపు నడిపించి, ఈ గౌరవ సభలో ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించిన శ్రీ ఎన్.టి. రామారావుగారి అకస్మిక మరణంవల్ల కలిగినలోటు తీర్చలేనిది' అని ప్రసంగంలో అనడం జరిగింది.

అధ్యక్షా, రామారావుగారు మరిణించినప్పుడు ప్రతిపక్ష నాయకుడి హోదాలో కాకుండా ముఖ్యమంత్రిగా ఉంటే వారిని ముఖ్యమంత్రి పదవినుంచి తొలగించడం జరిగిందన్న విషయం మీకు తెలుసు.

(అంతరాయము)

శ్రీ సి. ముత్యంరెడ్డి:- అది ఇప్పుడెందుకు?...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నాకు కాదు, రాష్ట్రానికి అది చాలా అవసరం ఉంది...

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- గవర్నరు ప్రసంగంమీద మాట్లాడమనండి...

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అడుగడుగునా ఈ రకంగా అడ్డుపడడం మంచికి కాదు, వారిని (జనార్ధన్‌రెడ్డిగారినీ) మాట్లాడనివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద జనరల్ డిస్కషన్ జరుగుతోంది; So many aspects will be touched. The only thing is they can speak anything. దానిమీద అన్ని పార్టీల సిద్ధాంతాలనుగురించి చెప్పడానికి అవకాశం ఉంటుంది కాబట్టి వారిని చెప్పనివ్వండి. ఆ తరువాత మాకు అవకాశం ఇచ్చినప్పుడు మేము చెప్పవలసింది చెపుతాం. వారు చెప్పవలసింది చెప్పనిస్తే తరువాత కౌంటర్ చేయడానికి మాకు అవకాశం ఉంటుంది. So they can touch upon anything. అందువల్ల మనం రిస్ట్రిక్షన్స్ పెట్టవద్దు. We are also here to answer.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము ప్రతిపక్షంలో ఉన్నాం, అధికార పార్టీవారు మేము మాట్లాడేటప్పుడు అడ్డుకొనే ప్రయత్నం చేస్తుంటే ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులు నాగేశ్వరరావుగారు, వెంకటేశ్వరరావుగారు వారికి ముమ్మల్ని డిస్టర్బ్ చేయవద్దని సలహా ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 1994 డిసెంబర్‌లో జనరల్ ఎలక్షన్స్ జరిగాయి, ఆ రోజున మా పార్టీ అధికారంలో ఉండింది. తెలుగుదేశం పార్టీకి ఎన్.టి. రామారావుగారు నాయకుడిగా ఉన్నారు. వారు 40 సంవత్సరాలపాటు సీని ఫీల్డ్‌లో వున్నారు కాబట్టి ఏవిధంగా మాట్లాడితే ప్రజల్ని ఆకట్టుకోవచ్చు, ఏవిధంగా ప్రజలు స్పందిస్తారనేది వారికి తెలుసు, ప్రజల పల్స్ తెలుసు. కాబట్టి ఆరోజులలో నెల్లూరులో ప్రారంభమైన సారా నిషేధ ఉద్యమాన్నిగానీ, అలాగే మహిళలు చేపట్టిన సంపూర్ణ మద్యపాన నిషేధాన్నిగానీ ఎన్‌కాష్ చేసుకోవాలన్న ఉద్దేశంతో ఎన్నికల సందర్భంలో చేసిన ప్రచారంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధిస్తామనీ, అట్లాగే రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెడతామనీ చెప్పడం జరిగింది. అలాగే శాంతిభద్రతలను కాపాడతామనీ, హరిజనులు, గిరిజనులపైన దౌర్జన్యాలు జరగకుండా చూస్తామనీ చెప్పడం జరిగింది.

(అంతరాయము)

నేను మనవిచేసేది ఏమిటంటే ఎన్నికల ప్రచార సందర్భంలో వారి మానిఫెస్టోలో పేర్కొన్న విషయాలనూ, వారు చెప్పిన మాటలనూ ప్రజలంతా నమ్మి అత్యధిక మెజారిటీతో 223 సీట్లలో వారి పార్టీని గెలిపించడం జరిగింది. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తదుపరి 1995 జనవరి 1వ తేదీనుంచి రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలుచేస్తామని చెప్పారు. అరోజున రామారావుగారి కేబినెట్‌లో ఆర్థిక శాఖ మంత్రిగా వున్న చంద్రబాబు నాయుడుగారు ఫస్ట్ జనవరి 1995 నుంచి కొత్త పన్నులేమీ వేయకుండానే రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలుచేసి కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యాన్ని సరఫరా చేస్తామని చెప్పారు. అయితే అంతకన్నా ఒకరోజు ముందే అంటే 31 డిసెంబర్ 1994న 180 కోట్ల రూపాయలమేరకు సేల్స్ టాక్స్‌మీద సర్‌ఛార్జ్‌వేసి ప్రజలపై భారాన్ని మోపడం జరిగింది. ఈ తెలుగుదేశంవారు మమ్మల్ని మోసం చేశారని ఆరోజే ప్రజలు గమనించారన్న విషయాన్ని మీరు గుర్తించాలని మనవిచేస్తున్నాను. ఆవిధంగా సేల్స్‌టాక్స్‌పైన సర్‌ఛార్జ్‌ను విధించడమే కాకుండా 300 కోట్ల రూ.ల మేరకు బస్‌ఛార్జీలోనూ, 500 కోట్ల రూ.ల మేరకు కరెంట్ ఛార్జీలనూ పెంచడం జరిగింది. ఈ విధంగా చేసి, నూతనంగా ప్రజలకు 1500 కోట్ల రూపాయలమేరకు పన్నుల భారాన్ని మోపడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఆ తరువాత మూడు నెలలకే అంటే మార్చిలో లోకల్ బాడీస్ ఎలక్షన్స్, గ్రామ పంచాయతీల ఎలక్షన్స్‌గానీ, మునిసిపల్ ఎలక్షన్స్‌గానీ, మండల్ ఎలక్షన్స్‌లోగానీ ప్రజలు ఏరకమైన తీర్పు ఇవ్వడం జరిగిందో మీకు తెలుసు. ఈ రాష్ట్రంలోని 5 మునిసిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగితే రెండు కాంగ్రెస్ పార్టీకి, రెండు తెలుగుదేశం పార్టీకి రావడం జరిగింది. అట్లాగే ఒక స్థానం మిత్రపక్షమైన సి.పి.ఐ.కి రావడం జరిగింది. అందువల్ల నేను మనవిచేసేది వీరు అధికారంలోకి వచ్చిన మూడు మాసాలలోనే వీరిపై ప్రజలకు విశ్వాసంపోయింది...

ఒక గౌరవ సభ్యుడు:– మీకు 26 సీట్లు వచ్చాయి.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:– జనరల్ ఎలక్షన్స్‌లో మాకు 26 సీట్లు వస్తే తరువాత జరిగిన లోకల్ బాడీస్ ఎన్నికలలో ప్రజలు మమ్మల్ని సపోర్ట్ చేయడం జరిగింది. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు మీకు సరైన జవాబు చెపుతారు, మీకు బుద్ధి చెపుతారని మనవిచేస్తున్నాను....

(అంతరాయము)

ఇక 'ప్రజల ముంగిట పాలన' పేరిట ఎన్.టి. రామారావుగారు శ్రీకాకుళం వెడితే అధికారులు, మంత్రులంతా వారి వెంట వెళ్లారు. ఆ తరువాత ఏం జరిగిందో మీకు తెలియనిది కాదు. నారా చంద్రబాబు నాయుడుగారు ప్రజలచేత ఎన్నుకోబడలేదన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ప్రజలు రామారావుగారిని నమ్మి ఓట్లు వేశారే తప్ప చంద్రబాబు నాయుడుగారిని నమ్మి ఓట్లు వేయలేదని మనవిచేస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారు కొద్ది మంది ఎం.ఎల్.ఏ.లను కలుపుకొని వెస్టాయ్ హోటల్‌లో 'క్యాంపు పెట్టి రామారావుగారిని పదవినుంచి తొలగిస్తే వారు స్వయంగా వెస్టాయ్ హోటల్ వద్దకు వెళ్లడం జరిగింది....

(అంతరాయము)

ఎం·ఎల్·ఏ·లు రాజీనామా చేసినప్పుడు వారు ఏ పరిస్థితిలో ఉన్నారో మీరు పేపర్లలో చదివే ఉంటారు· చంద్రబాబు నాయుడుగారు కొంతమంది ఎం·ఎల్·ఏ·లను కూడగట్టుకొని ప్రభుత్వాన్ని పీల్చుపిప్పిచేయడం జరిగింది· చంద్రబాబు నాయుడుగారి గ్యాంగులో చేరిన ఎం·ఎల్·ఏ·లు వారి వారి నియోజకవర్గాలలో రాజీనామా మాటలుగా పరిపాలిస్తున్నారు·

(అంతరాయము)

ఒక గౌరవ సభ్యుడు:- గవర్నర్ అడ్రస్‌మీద మాట్లాడమనండి···

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- వారు చెప్పిన వారినే ఎం·అర్·ఓ-లుగా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లుగా ఎక్సయిజ్ ఆఫీసర్స్‌గా చేయడం జరుగుతోంది· ఈరోజున వారే రాజ్యాన్ని ఏలుతున్నారు, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రారాజు అయ్యారని మీద్వారా మనవి చేస్తున్నాను···

(అంతరాయం)

గౌరవ సభ్యులు:-గవర్నర్ ప్రసంగంపై మాట్లాడమనండి···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారూ, గవర్నర్ అడ్రస్‌పై మాట్లాడండి, కంక్లూడ్ చేయండి··

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నన్ను మాట్లాడనివ్వరా? కాంగ్రెస్ పార్టీకి 110 సంవత్సరాల చరిత్ర ఉంది అందువల్ల ఎప్పుడు ఎట్లా మాట్లాడాలనేది మాకు బాగా తెలుసు·

4·30 సా· మాకు బాగా తెలుసు, ఎక్కడ ఏమిటి, ఎలా మాట్లాడాలో మీ నాయకుడు మా పార్టీ నుంచి బ్రీఫింగ్ తీసుకొని వెళ్లాడు· అయ్యా మాధవ రెడ్డి గారూ మీరు బ్లాక్ ప్రెసిడెంట్‌గా ఉండి ఎలక్టయ్యారని చెబుతున్నాను· కావున···

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి· జనార్ధన్ రెడ్డిగారు మీరు కంప్లీట్ చేయండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మేము ఉన్న సంగతి, జరిగిన సంగతి చెబుతున్నాము·

 (అంతరాయం)

శ్రీ సి. ముత్యం రెడ్డి (దొమ్మాట):- ఆయన సందర్భం లేకుండా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, తమరి ద్వారా సభా నాయకులకు ముఖ్యమంత్రిగారికి నాది ఒక విన్నపం. వారి అభిప్రాయాలను చెప్పనివ్వండి. అసందర్భ ఆరోపణలుంటే ముఖ్యమంత్రిగారు చాలా సమర్థవంతంగా తిప్పికొట్టగలరు. చాలా సమర్థులు. వారే చెప్పారు. ఎవరు అసత్యాలు చెప్పినా ప్రజలే చూస్తారు అని అందుకని దయచేసి మీరు, మేము అందరమూ మాట్లాడారి. చర్చలు సరిగా జరగాలి. ఏమిటండి నాకు అర్థం కాదు. దీనితో సరిపోతుందా మనకు? దయచేసి ప్రశాంతంగా ఉండాలని గౌరవసభ్యులకు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, నేను వెంకటేశ్వరరావుగారితో ఏకీభవిస్తున్నాను. నేను సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. కొంచెం ప్రశాంతతను, అదే మాదిరిగా ఒక డెకోరమ్‌ను మెయిన్‌టెయిన్ చేయాలి. అదే మాదిరిగా కాంగ్రెసు సభ్యులను కూడా కోరుతున్నాను. ఎందుకంటే మళ్లీ మీకు చెప్పేటప్పుడు వాస్తవాలు వినే ఓపిక మీకు ఉండాలి. అది కూడా గుర్తు పెట్టుకోమని చెబుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేము ఎప్పుడూ అడ్డు చెప్పలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అడ్డు చెప్పడం కాదు. చాలా సార్లు చెప్పారు. మీకు వినే ఓపిక లేదు. మార్నింగ్ కూడా మూశాము. ఫైనల్‌గా చెప్పేది వినకుండా వెళ్లిపోయారు. ఆ విధమైన భయంకరమైన, కఠోరమైన వాస్తవాలు వినవలసి ఉంది. దానికి సిద్ధంగా ఉండండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ప్రతిపక్షాల నాయకులు ఇటు బోడేపూడి వెంకటేశ్వర రావుగారు, అటు పువ్వాడ నాగేశ్వర రావుగారు చెప్పారు. సభ సంప్రదాయాలకు గౌరవంగా ఉండాలి. ఒక సభ్యుడు మాట్లాడుతుంటే మాట్లాడనివ్వాలి. అడ్డు తగులుతుంటే కూర్చుని మరలా మాట్లాడడం తప్పు కాదు. ఇంటర్వెన్ కావచ్చు కాని ఈ విధంగా ప్రతి అడుగునా అడ్డు తగలడం...

(అంతరాయం)

ఈ విధమైన పద్ధతిలో నడవాలంటే ఇదే సంప్రదాయం అంటే ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. సంప్రదాయం కాదు.

ఇప్పుడే కనపడుతోంది. అది తగులుతుంటే మాట్లాడకుండా చూస్తుంటే ఎలా? ముఖ్యమంత్రిగారు మీరు చెప్పండి. ముఖ్యమంత్రిగారికి పార్టీ మీద కంట్రోల్ ఉండాలి. ముఖ్యమంత్రిగారు చేయి ఎత్తితే అగిపోయేట్టు ఉండాలి. ఆ పద్ధతి సభా సంప్రదాయాలకు మంచిది. ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను. సత్యదూరమైన విషయాలు చెప్పినప్పుడు ఎవరు ఏమి చెబుతున్నారని ప్రజలకు బాగా తెలుసు. పొద్దున మేము క్లియర్‌గా చెప్పిన విషయం గురించి నాకు సహనం లేదు వెళ్లిపోయారంటున్నారు. ఏవయితే 5 పెండింగు ప్రాజెక్టుల గురించి మీరు తీర్మానం చేశారో మీ బడ్జెటు ప్రసంగంలో మీ ఆర్థిక మంత్రిగారు ఈ పెండింగు ప్రాజెక్టులకు క్లియరెన్స్ వచ్చినట్లు పేజ్ 9లో ఉంది. అది లేదు చెబుతాను. అందుకనే ఈరోజు ఉదయం ఈ తీర్మానం గురించి రాజకీయం చేస్తున్నారు ఉపసంహరించుకోమని అన్నాము. మీ ఆర్థిక శాఖామాత్యులు చెప్పిందే ఒక మాట పదువుతాను. "Clearance for 5 projects has since been given due entirely to the perseverance of our Government under the determined leadership of the Chief Minister" ఏది అసత్యమో, ఏది అసత్యం కాదో, ఎవరు రాజకీయం చేస్తున్నారో, ఎవరు రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తున్నారో ప్రజానీకం బాగా అర్థం చేసుకుంటారని ముఖ్యమంత్రిగారిని దూరదృష్టితో ఆలోచించి ప్రసంగాలు చేయమనండి. నేను సలహా చెప్పడం లేదు. మీరు బాగా చెప్పగలరు. ఎఫెక్టివ్‌గా కంట్రోలు చేయగల శక్తి, రిప్లయ్ ఇచ్చే శక్తి ఉంది. మేము మాట్లాడేటప్పుడు కాస్త సహాయం వహించమని చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– వెంకట రెడ్డిగారూ ఇప్పుడు మా సభ్యుల గురించి చెప్పేటప్పుడు మీరు కూడా ఆలోచించుకోవాలి. నేను ఒక్కటే చెబుతున్నాను. మీరు 5 మంది ఉంటే ఒక్కక్కరు ఒక్కో వర్షన్ చెబుతున్నారు. అది మీ డిసిప్లిన్. అదీ మీ సబ్జెక్టు అవగాహన. మళ్లీ మీరు పెండింగు ప్రాజెక్టుల విషయం తెచ్చారు. బడ్జెటులో ఫైనాన్స్ మినిస్టరుగారు చెప్పారన్నారు. మీరు అదే విధంగా దేశాన్ని మోసం చేస్తారనే ఉద్దేశ్యంతో నేను ఈరోజు తీర్మానం తెచ్చాను. ఎందుకంటే పేపర్లలో వచ్చింది. పేపర్ స్టేట్‌మెంట్స్ వచ్చినంత మాత్రాన శాంక్షన్ అయిపోయింది అనుకోవడం చాలా అన్యాయం. అందుకని మార్నింగ్ మిమ్ములను అడగాలనుకున్నాను. మీరు ఇక్కడ లేరు. మళ్లీ అడుగుతున్నాను. రెండు రోజులు టైం ఇద్దాం. ఫ్లోర్ లీడర్స్ రండి. మిమ్ములను, ఇరిగేషన్ మంత్రిగారిని అందరినీ పంపిస్తాము. రెండు రోజులలో క్లియరెన్సు తీసుకురండి. మిమ్ములను అభినందిస్తానని తెలియజేసుకుంటున్నాను. నేను ఒక్కటే చెబుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి:– మీరు చెప్పిన దానికి కాంట్రవర్సీ కాదు. మీరు చెప్పేది మేరు చెప్పారు. మేము చెప్పేది మేము చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఈరోజే కాదు. 40 రోజులు ఈ డిస్కషన్ జరుగుతుంది. ఎన్నికల ముందు ఎన్ని క్లియరెన్స్ తెస్తారో, ఎన్ని ప్రాజెక్టులు తెస్తారో ఆంధ్ర ప్రజలు గమనిస్తారు. వాళ్లే డెసిషన్ చెబుతారు. నేను ఒక్కటే చెబుతున్నాను.

6 నెలల నుంచి ఇన్‌ఫర్మేషన్ ఇస్తున్నాను. బోడేపూడి వెంకటేశ్వర రావుగారు చెప్పారు. సెంటర్ నుంచి అడిగే ప్రశ్నలు మూస్తే ఒక్క దానికి తలా తోకా లేకుండా పోయింది. అయినా ఓపికగా చెబుతున్నాము. మా డివార్ట్‌మెంటును మొత్తం మీ కంట్రోలులో పెడతాను. మీరు చేయదలచుకుంటే చేయండి. మీకు ఏమాత్రం కమిట్‌మెంట్ ఉన్నా మొత్తం ఇన్‌ఫర్మేషన్ ఇస్తాను. ఎన్ని రోజులలో పర్మిషన్ తెస్తారో, తెచ్చి చూపించండి. మీ వల్ల కాకపోతే కాదని చెప్పండి. ప్రజలు తెలుసుకుంటారు. ఉరికే మాట్లాడడం కాదు. లేనిపోని విషయాలు, ఎక్స్‌క్యూజ్‌లు చెప్పడం మంచిది కాదు.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు 5 మందిమి కూర్చుని 5 రకాలుగా మాట్లాడాము అన్నారు. వాళ్ల గవర్నమెంటులో ముఖ్య మంత్రిగారు ఒక లేఖానం పాస్ చేస్తున్నారు. వారి ఆర్థిక శాఖ మంత్రిగారు బడ్జెటులో ఒకటి చదివారు. గవర్నమెంట్‌లోనే కో ఆర్డినేషన్ లేదు. మమ్మల్ను అంటున్నారు. బడ్జెటులో ఎలా చదివారు?

(అంతరాయం)

వినండి. మేము చెప్పేది వినండి. "రాష్ట్రంలోని 17 భారీ, 10 మధ్యతరహా ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం ఆమోదం ఇవ్వాలని ఎప్పటినుంచో మేం కోరుతున్నాం. వీటిలో 5 ప్రాజెక్టులకు ఇప్పుడు ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి సుదృఢనాయకత్వాన మా ప్రభుత్వం చేసిన నిరంతర కృషి వల్లే ఇది సాధ్యమైందని మేం భావిస్తున్నాం. మిగతా ప్రాజెక్టులకు కూడా ఆమోదం పొందడానికి ఇదే విధమైన పట్టుదలతో మా కృషిని కొనసాగిస్తాం" అని చెప్పారు. ఎవరు మోసం చేశారు అధ్యక్షా, చెప్పండి. మేము 4.40 చేశామా, వారు చేశారా చెప్పమనండి. అధ్యక్షా నేను పంపుతాను, చదువుకోమని సా. ముఖ్యమంత్రిగారికి చెప్పండి. ఇస్యూను రాజకీయం చేసి నాలుగు గంటలు పెండింగ్ ప్రాజెక్టులను గురించి టైమ్ వృధా చేయడం జరిగింది. వారి ప్రసంగంలో (ఆర్థిక మంత్రిగారి) క్లియర్‌గా వుంది కేంద్రప్రభుత్వం ఆమోదం పొందిన తరువాతనే బడ్జెట్ బుక్‌లో వ్రాస్తారు. లేనట్లయితే అసెంబ్లీ ముందు ఎలా పెడతారు? పార్లమెంట్ ఎలక్షన్స్ రాబోతున్నాయి కనుక పెండింగ్ ప్రాజెక్టుల విషయం ఒక పొలిటికల్ యిస్యూగా చేస్తున్నారు ముఖ్య మంత్రి రాబోయే ఎలక్షన్‌లో ప్రజలే తేల్చిచెబుతారు ఎవరు రాజకీయం చేస్తున్నారు అనేది. ఈ రెండు రోజుల సమావేశాలు ముగిసిన తరువాత, పార్లమెంట్ ఎలక్షన్స్ తరువాతనే అసెంబ్లీలో అడుగుపెడతాము. అప్పుడు ఏ సంగతే తెలుస్తుందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, రామారావుగారు ముఖ్యమంత్రి పదవిని కోల్పోయిన తరువాత...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సబ్జెక్టుకు రండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇది కూడా సబ్జెక్టే, మీకు నచ్చిందే చెప్పాలా మేము? వినండి సర్. ఆయన ఎంతగానో నమ్మినవారే ఆయనను పదవి నుండి దించివేసి, ఆయన అసెంబ్లీకి వస్తే మాట్లాడే అవకాశం కూడా యివ్వనందున ఆయన వెళ్లిపోవడం జరిగింది. బావిరాజుగారు సంతాపం వెలిబుచ్చే సందర్భంగా ఈ విషయాలు చెప్పడం జరిగింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఇదంతా ఏమిటి? సబ్జెక్ట్‌కు సంబంధించి మాట్లాడమనండి.

శ్రీ డి. నాగేందర్ (అసిఫ్‌నగర్):– అధ్యక్షా, వారెవరు డిక్టేట్ చేయడానికి? ఏమి మాట్లాడాలో మాకు తెలుసు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఏరోజయితే యస్.టి. రామారావుగారికి శాసనసభలో మాట్లాడడానికి అవకాశం యివ్వలేదో, ఆరోజే ఆయన మానసికంగా చనిపోవడం జరిగిందని బావిరాజుగారు చెప్పడం జరిగింది. జనవరి 18 నాడు రామారావుగారు చనిపోయినప్పుడు వారు సోల్ పాయిజన్ మూలంగా చనిపోవడం జరిగిందని, క్యాబినెట్ మంత్రిగారయిన శ్రీ హరికృష్ణ చెప్పడం జరిగింది. యస్.టి. రామారావుగారిని, పదవినుండి దింపబడిన తరువాత, ఆయన మానసికంగా బాధపడి, మానసిక హత్య చేయబడ్డారు అని లక్ష్మీపార్వతి గ్రూప్ వారు అంటున్నారు. లక్ష్మీపార్వతి కారణంగానే శ్రీ రామారావుగారు చనిపోవడం జరిగిందని హోం మినిష్టర్‌గారు స్వయంగా చెప్పడం జరిగింది.

డాక్టర్ డి. శివరాం (కందుకూరు):– ఇది గవర్నర్ ప్రసంగం మీద చర్చా లేక, సంతాప తీర్మానమా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను శాంతిభద్రలు పరిస్థితిని గురించి చెబుతున్నాను. రామారావుగారి మరణం పట్ల అనుమానం వున్నప్పుడు ఎందుకు ఆయన బాడీని పోస్ట్‌మార్టం చేయించలేదు? ప్రభుత్వంలోని క్యాబినెట్ ర్యాంక్ మంత్రి హరికృష్ణగారు ఈ ప్రభుత్వంపై నమ్మకం, విశ్వాసం లేదని, అందువల్ల సిబీఐ ఎంక్వయిరీ పెట్టిస్తే మంచిదని చెప్పడం జరిగింది. న్యాయవిచారణ జరపవలసిందిగా ఆయన చెప్పడం జరిగింది. రామారావుగారి మరణం పట్ల తనకు కూడా కొన్ని తనుమానాలు వున్నట్లు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఎక్కడయినా కారు యాక్సిడెంట్ కానివ్వండి, ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వచ్చినా కానివ్వండి, వెంటనే బాడీని పోస్ట్‌మార్టంకి పంపడం జరుగుతుంది. అటువంటిది, వారికి అనుమానం వున్నప్పుడు, పోలీస్ కమిషనర్, డిజీపి కూడా అక్కడే వున్నప్పుడు బాడీని శవపరీక్షకు ఎందుకు పంపలేదని అడుగుతున్నాను. శవ రాజకీయాలు చేయాలనే వుద్దేశంతో...

(ఇంటరప్షన్స్)

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జనార్ధన్‌రెడ్డిగారూ, దయచేసి సబ్జక్ట్‌లోకి రండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– రామారావుగారు నోన్ పాయిజన్ వల్ల చనిపోయినట్లు వారికే అనుమానం వచ్చింది. నిజానిజాలు ప్రజలకు తెలియాలంటే అన్నే విషయాలు బయటకు రావాలి. అందుకే చెబుతున్నాను. వీటన్నింటికీ ముఖ్యమంత్రిగారు జవాబులు యివ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీడ్, ప్లీడ్ సబ్జెక్ట్‌కు రండి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, వారు అన్ని విషయాలు చెబుతున్నారు. లక్ష్మీపార్వతిగారు విజయభాస్కరరెడ్డిగారికి మొట్టమొదటి ఫోను చేశారు. ఆ విషయాలు కూడా సభలో చెబితే అందరికీ బాగుంటుంది. మొట్టమొదటి ఫోన్ కాల్ మాజీ ముఖ్య మంత్రిగారికి చేశారు. ఆయన ఎన్ని గంటలకు చనిపోయారో కూడా చెబితే పిని ఆనందిస్తాము, కొన్ని విషయాలు పక్కకు పెట్టి, రామారావుగారు చనిపోయారు అంటే ఎలా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఎర్రన్నాయుడు అడిగిన ప్రశ్న చాలా బాగుంది. నేను తమ ద్వారా మనవి చేసేది ఏమంటే విజయభాస్కర రెడ్డిగారికి మొట్టమొదటి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. నోన్ పాయిజన్ వల్ల రామారావుగారు చనిపోయారన్నారు. పదవి నుండి దిగిపోయినందువల్ల మానసిక అందోళనతో చనిపోయారన్నారు. రకరకాల మాటలు వినబడుతున్నాయి. ప్రభుత్వం వారిదే వుంది కనుక న్యాయవిచారణ జరిపించమనండి. అందుకు దమ్ములేదు, ధైర్యం లేదు వీరికి ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటి కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నర్ స్పీచ్ గురించి మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, యస్.టి. రామారావుగారి శవం అక్కడే వుంది. ముద్దుకృష్ణమనాయుడు, యింకా కొందరు ఎంఎల్ఏలు అక్కడ వున్నారు. ఈ రాష్ట్రంలో డిజిపి ముందు, ముఖ్యమంత్రిగారి ముందు, పోలీసు కమిషనర్ గారి ముందు ఎంఎల్ ఏలను కొడుతూ వుంటే, చంపుతూ వుంటే వారికి బాధ్యత లేదా? శాంతి భద్రతలు ఈ రాష్ట్రంలో లేవనే విషయం తెలియజేస్తున్నాను. పోలీసు కమిషనర్ ఎదురుగా ముద్దుకృష్ణమ నాయుడు గారిని, వారి సహచరులను కొట్టడం జరిగింది. పేపర్‌లో ఫోటోలు కూడా వచ్చాయి. పోలీసులు ఆ విధంగా ఎందుకు కొట్టారు? ఎందుకు కేసులు బుక్ చేయలేదు? బాడీని పోస్ట్‌మార్టం ఎందుకు చేయలేదు? ప్రజలను తప్పుదారి పట్టించడానికి యిదంతా చేయడం జరిగింది. ఇంతకుముందు లక్ష్మీపార్వతి పేరు ఎత్తితే వీరందరూ తమ వోడియం దాకా పరుగెత్తుకువచ్చేవారు. అప్పుడు దేవతలాగా కనబడిన లక్ష్మీపార్వతి యిప్పుడు భూతం లాగా కనబడుతోందా? మాకు అప్పుడూ, యిప్పుడూ కూడా ఒకే లాగా కనబడుతోందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఈనాడు రష్ట్రంలో శాంతిభద్రతలు ఎలావున్నాయంటే, ఎంఎల్ఏలను కొడుతూ వుంటే అడిగేవారు లేరు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు, హత్యలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులను, మండలాధ్యక్షులను హత్య చేయడం జరుగుతోందనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను. హోంమంత్రిగారి జిల్లాలోనే చినమర్రి అనే గ్రామంలో గత మాసంలో 40 ఇళ్లలో వుండే దళితులు, బలహీనవర్గాలవారు మెజారిటీల వారిని హింసించడం, వారి ఆస్థి నష్టపరచడం, స్త్రీపురుష వివక్ష లేకుండా హింసించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇంత జరిగినా హోం మంత్రిగారు అక్కడకు వెళ్లలేదు. పినిసి ప్రెసిడెంట్ రోశయ్యగారు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి, విషయం చెప్పి తగు చర్యలు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. సుమారు 20 లక్షల రూపాయల ఆస్థినష్టం జరిగింది. ఇప్పటికే వారికి ఏ విధమైన సహాయం ప్రభుత్వ పరంగా అందలేదు. వారిని యిబ్బందులు పెట్టడం జరుగుతోంది. ఈనాడు చంద్రబాబు వర్గానికి చెందిన ఎంఎల్ఏలు వారికి కావలసిన పోలీసు ఆఫీసర్స్‌ను తమ నియోజకవర్గాలలో వేసుకోవడం జరుగుతోంది. వారికి కావలసిన ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్ వారిని, కావలసిన యంఆర్‌వోలను వేసుకోవడం జరుగుతోంది. అందువల్లనే ఈనాడు కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యాలు, హత్యలు జరుగుతున్నాయి. నేను మనవి చేసేది ఏమంటే సెప్టెంబర్, 4వ తేదీన దేవరకొండ మండలం, పడమటి పాలెం గ్రామంలో, నరసింహారెడ్డి అనే కార్యకర్తను హత్య చేయడం జరిగింది. డిసెంబర్ 18వ తేదీనాడు మహబూబ్ నగర్ జిల్లాలోని లింగాల గ్రామ సర్పంచ్‌ని చంపడం జరిగింది. జనవరి 1 తేదీనాడు మెదక్ జిల్లాలోని గొట్టిముక్కల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన చాకలి నర్సయ్య, మాదయ్యలను హత్య చేయడం జరిగింది. ఫిబ్రవరి 22వ తేదీనాడు తూప్రాన్‌లో మాజీసర్పంచ్ బుచ్చయ్య అనే వ్యక్తిని 5 గంటల సమయంలో పోలీసు స్టేషన్‌కు కిలోమీటర్ దూరంలో దారుణంగా హత్య చేయడం జరిగింది. 4.50 సా. సుమారు మూడు గంటలపాటు ఎవరూ స్పాట్‌కు రాలేదు. పోలీసు వారు నిందితులను అరెస్టు చేయకపోతే, మేము శవాన్ని తీసుకుని పోలీసు స్టేషను దగ్గరకు వచ్చి తూప్రాన్ డియస్పి దగ్గర రెండు గంటలపాటు ధర్నా చేయడం జరిగింది. ఆ తరువాత, ఐజి, ఇంటిలిజెన్స్ డిజిపితో మాట్లాడిన తరువాత సిబిసిఐడి ఎంక్వయిరీ వేస్తామని చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వారిపైన కేసులు పెట్టడం లేదు. అరెస్టులు చేయడం లేదు. నేను, నంది ఎల్లయ్య ఎం.పి.గారు, గీతారెడ్డిగారు అక్కడకు వెడితే మా మీద కేసులు పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వాన్ని మేము హెచ్చరిస్తున్నాము. ఏ కాంగ్రెస్ కార్యకర్తకు ఏమి జరిగినా మొత్తం బాధ్యత ముఖ్యమంత్రిగారే వహించవలసి వస్తుందని తమ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– ఈ ఇస్యూ విజయరామారావుగారి నియోజక వర్గానికి సంబంధించింది. వారు కూడా మాట్లాడతారు.

డా।। జి. విజయరామారావు (గజ్వేల్):– అధ్యక్షా, ఈ యిస్యూలో మాట్లాడడానికి నాకు కూడా అవకాశం యివ్వండి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నేను చెప్పిన తరువాత వారికి అవకాశం యివ్వండి. ఇప్పుడు ఎందుకు సర్? వారి పార్టీ తరఫున అవకాశం వచ్చినప్పుడు మాట్లాడమనండి. షాబాద్‌లో జగన్మోహన్ అనే మాజీ మండల్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి వున్నారు. ఆయనను ఫిబ్రవరి 22 నాడు హత్య చేయడం జరిగింది. వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి బలి అవుతున్నారనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రకంగా ఎంతోమంది అమాయకులు బలి అవుతున్నారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్‌లో ప్రజలే వీరికి సరియగు బుద్ధి చెబుతారు.

శ్రీ చప్పిడి వెంగయ్య:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి.

శ్రీ చప్పిడి వెంగయ్య:– అధ్యక్షా, అన్ని పార్టీల వారు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తీర్పు చెబుతారని అంటున్నారు. జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ ప్రజలే బుద్ధి చెబుతారని అంటున్నారు. బుద్ధి చెప్పడం ఏమిటండీ? పువ్వాడ నాగేశ్వరరావు గారిని, బోడేపూడి వెంకటేశ్వరరావు గారిని చెప్పమనండి. ప్రజలు మాకు తీర్పు చెబుతారు. బుద్ధి చెబితే మీకు చెబుతారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– బుద్ధి లేకుండా హత్యలు చేస్తున్నందువల్ల బుద్ధి చెబుతారని అన్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. హరీశ్వరరెడ్డి (పరిగి):– అధ్యక్షా, ముఖ్యమంత్రిని మార్చడానికి వారే హత్యలు చేశారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ప్రజల వద్దకు పాలన గురించి మాట్లాడతాను. దీని ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల హక్కులను కాల రాయడం జరుగుతోంది. గ్రామాలలో సర్పంచులు వున్నారు; మండలాధ్యక్షులు, జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్‌లు వున్నారు. యంపిటిసి, జడ్‌పిటిసి సభ్యులు వున్నారు. వీరంతా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికయిన వారే. ఎం.ఎల్.ఏలు, ఎంపిలు కూడా వున్నారు. వీరందరి నాయకత్వంలో అధికారులు పని చేయవచ్చు. అలా కాకుండా ఒక నోడల్ ఆఫీసర్‌ను ఎపాయింట్ చేసి అతని అధ్యక్షతన సభను ఏర్పాటు చేసి, వారు చెప్పిన విధంగా చేయాలనేది ఎంతవరకు న్యాయం? వీరు డబ్బు ఎక్కడి నుండి యిస్తున్నారు? ముఖ్యమంత్రిగారు ఎక్కడికి పోయినా కోట్ల రూపాయలు ఖర్చయ్యే వాగ్దానాలు చేస్తున్నారు వేల కోట్ల రూపాయలు యిస్తామని చెబుతున్నారు. ఎం.ఎల్.ఏలకు రు.50 లక్షల చొప్పున కేటాయించారు. ఆ డబ్బు నుండి ప్రజల వద్దకు పాలన ఖర్చుల కొరకు తీసుకోండని చెప్పినట్లు మాకు లెటర్స్ వస్తున్నాయి. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు వున్నప్పుడు వారిని పని చేయనీయకుండా, వారి హక్కులను కలరాచే విధంగా, వారి దగ్గరకు పోకుండా, ఆఫీసర్స్ మట్టూ తిరగాలనే వుద్దేశంతో ఈ రకంగా

చేయడం జరుగుతోందని నేను అనుకుంటున్నాను. యన్.టి. రామారావుగారు చనిపోయారు. ప్రజల్లో యిప్పటి ముఖ్యమంత్రికి పలుకుబడి లేదు ప్రజల్లోకి పోయేందుకుగాను క్రొత్త కార్యక్రమం చేయాలనే వుద్దేశంతో ప్రజల వద్దకు పాలన పేరుతో పోవడం జరుగుతోంది. ప్రజల వద్దకు పాలన వల్ల ప్రజలకు పెద్దగా ఒరిగేది ఏమీ వుండడం లేదు. హైదరాబాదు సిటీలోనే కార్డులు (రేషన్) లేనివారు 5 లక్షలమంది అప్లికేషన్స్ పెట్టుకున్నారు. కానీ కనీసం రెండు వేల మందికి కూడా కార్డులు యివ్వలేదు. ఎక్కడకయితే ముఖ్యమంత్రిగారు స్వయంగా పోయారో, అక్కడ మాత్రమే రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు పోయిన దగ్గర మాత్రమే వరాల వర్షం కురవడం జరుగుతోంది. మంత్రులు, ఎంఎల్ఏలు పోయిన చోట మాత్రం వరాలు దొరకడం లేదు, వరాల వర్షాలు కురవడం లేదు. ముఖ్యమంత్రిగారు యిచ్చిన వరాలు, వారు అక్కడి నుండి రాగానే ఆగిపోతున్నాయి. ఈ సందర్భంగా ఒక చిన్న కథ చెబుతాను.

ఒక గ్రామంలో ఒక సర్పంచ్, అతనికి ఒక అల్లుడు వుండేవారు. ప్రజలకు సేవచేయడంవల్ల మామకు చాలా పేరు ప్రఖ్యాతులు వుండవి. అల్లునికి మాత్రం మామకు అంత మంచిపేరు ఎలా వస్తోందనేది అర్థం కాలేదు. తనకు కూడా మంచి పేరు రావాలంటే ఏమి చేయాలనేది తెలుసుకునేందుకు అల్లుడు కూడా మామ వెంటనే తిరిగేవాడు. అదే గ్రామంలో ఒక పెద్దమనిషి చనిపోవడం జరిగింది. మామా అల్లుళ్ళు అక్కడకు మాడడానికి వెడతారు. చనిపోయిన వ్యక్తి కొడుకు బాధపడుతూ వుంటే మామగారు ఓదార్చుతూ అతనితో చెబుతాడు. ఎందుకు బాధపడతారు? ఆయన మీ ఒక్కరికే కాదు, గ్రామంలో అందరికీ తండ్రిలాంటి వారు అని ఆయన ఓదార్చుతారు. సర్పంచ్‌గారు చాలమంచివారు అని ప్రజలంతా అనుకుంటారు. అల్లుడు ఆ మాటలు వింటాడు. ఆ తరువాత కొన్ని రోజులకు అదే గ్రామంలో ఒక స్త్రీ చనిపోవడం జరుగుతుంది. ఆమె తల్లిదండ్రులు, భర్త ఏడుస్తూ వుంటారు. అక్కడకు అల్లుడు వచ్చి, ఆమె భర్తను ఓదార్చుతూ "బాధపడకు నీ భార్య నీ ఒక్కనికే కాదు, గ్రామంలో అందరికీ భార్యవంటిది" అని అంటాడు. దానికి ప్రజలందరూ అతడిని తిడతారు. ఈనాడు మన ముఖ్యమంత్రిగారి పని కూడా అదే విధంగా వుంది. రామారావుగారు చేసిన విధంగానే వీరు కూడా చేయాలంటే కథ వెనక్కు తిరుగుతుంది అని చెబుతున్నాను. యన్.టి. రామరావుగారు ఏ విధంగా ప్రజల వద్దకు పాలన పేరుతో ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకుపోయారో అదే విధంగా ఈ ముఖ్యమంత్రిగారు కూడా ప్రజల వద్దకు పాలనను తీసుకుపోతున్నారు. ప్రజల వద్దకు పాలన వల్ల ఎటువంటి లాభం లేదు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధుల హక్కులను దీనివల్ల కాలరాయడం జరుగుతోందని మరొకసారి చెబుతున్నాను. రాబోయే ఎలక్షన్స్‌లో ఈ ప్రజా ప్రతినిధులు తీర్పు చెబుతారు.

శ్రమదానం విషయం తీసుకుందాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం శ్రమదానం చేయడం జరిగేది. స్వాతంత్ర్యానంతరం కూడా మహాత్మా గాంధీగారు, కాంగ్రెస్ పార్టీ వారు శ్రమదానం చేసేవారు.

(అంతరాయం)

శ్రమదానం ఎప్పుడు చేస్తారు? గ్రామాలలో పాఠశాలలు కట్టడానికి, రోడ్లు బాగు చేయడానికి, అటువంటి కార్యక్రమాల కోసం శ్రమదానం చేస్తారు. బావులు త్రవ్వడానికి, చెరువులు పూడిక తీయడానికి శ్రమదానం చేస్తారు. కానీ యిప్పుడు వర్కింగ్ అవర్స్‌లో ప్రతి ఆఫీసులో శ్రమదానం జరుగుతోంది. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఏడు రోజులు శ్రమదానం చేశారు. ఏమి చేశారంటే ఫ్లెల్స్ దులపడం, తన రూం వూడ్చుకోవడం చేశారు. రోజుకు రెండు గంటలు చీఫ్ సెక్రటరీగారు శ్రమదానం చేసినట్లయితే రెండు వేల రూపాయలు ఖర్చవుతుంది. శ్రమదానం పేరిట ఆ చీఫ్‌సెక్రటరీ రెండుగంటల పాటు ఫ్లెళ్లు దులిపినందుకు రెండు వేల రూ. లు ఇస్తే, అదే రెండు వేల రూ. లను, అన్‌ఎంప్లాయిడ్ యూత్‌కు పనికల్పించినట్లయితే, నెల రోజుల పనికిగాను జీతం క్రింద ఇవ్వవచ్చు.

ముఖ్యమంత్రిగారు శ్రమదానం కార్యక్రమం పేరిట హైదరాబాద్ నుండి విమానంలో విశాఖపట్టణానికి, అక్కడ నుండి శ్రీకాకుళానికి హెలికాప్టర్‌లో, అక్కడ నుండి శ్రమదానం చేయవలసిన ప్రాంతానికి కారులో వెళ్లడం, అక్కడ అప్పటికే వేసిన మట్టి కుప్పలను ఒక గంప ఎత్తి రోడ్డు మీద వేసి, వెంటనే మళ్లీ అదే కారులో, అదే హెలికాప్టర్‌లో, అదే విమానంలో, హైదరాబాద్‌కు చేరుకోవడం, రెండవ రోజు మళ్లీ చిత్తూరుకు వెళ్లడం. దీని మీద ఎంత ఖర్చు అయిందో ప్రజలకు తెలియాలి. ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ, వారం రోజుల పాటు ప్రజలకు ముఖ్యమంత్రి దొరకకపోతే, రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ ఎట్లా నడుస్తుంది? అధ్యక్షా, ఇదంతా కేవలం రేపు రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ కోసమే. శ్రమదానం పేరిట రోజూ పత్రికల్లో ఫోటోలు వస్తే, అవి రేపు ఎలక్షన్స్‌కు ఉపయోగపడతాయని చూస్తున్నారే తప్ప, చిత్తశుద్ధి లేదు. మొన్న ఒక రోజు ముఖ్యమంత్రిగారు ఓల్డ్ సిటీకి వెళ్లినపుడు అక్కడ ఉన్న ఒక ముసలమ్మనే పట్టుకొని, నేను ఎవరో గుర్తుపడతావా అని అడిగారు. ఆమె వెంటనే "ఎన్. టి. రామారావు అల్లుడు" అని చెప్పడం జరిగింది.

(అధికార తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యుల నుండి అంతరాయం)

మా దగ్గర ప్రెస్ కటింగ్స్ ఉన్నాయి. చూపిస్తాను. శ్రమదానం చెప్పి ప్రజల్ని మోసగించడం తప్ప, మరేమీ లేదు.

వుమెన్ పాలసీ గురించి చెబుతూ, మహిళల అభివృద్ధి కొరకు ఒక విధానం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అధ్యక్షా, గత అసెంబ్లీలో కూడ ముఖ్యమంత్రికి చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో 39 వేల పైగా ఫేయిర్ ప్రైస్ షాప్స్ ఉన్నాయి. వాటన్నింటిని క్యాన్సిల్

చేయించి, మహిళలకే కేటాయిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెబితే, ఈ విషయంలో మా పార్టీ అభిప్రాయాన్ని అనాడు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. ఎందుకు మీరు మహిళల్ని మోసం చేస్తున్నారు? ఎందుకు దగా చేస్తున్నారు? నేను అప్పుడూ చెప్పడం జరిగింది, ఇప్పుడూ చెపుతున్నాను. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వాలనే మేము కూడ మా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చెప్పడం జరిగింది. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏడు వేల మంది మహిళలకు రేషన్ షాప్స్ ఇవ్వడం జరిగింది. మీరు ఎప్పుడయితే మగవారికి ఇచ్చిన రేషన్‌షాపులను క్యాన్సిల్ చేస్తామని చెప్పారో, అప్పుడు వెంకట నర్సయ్య అనే ఆయన కాకినాడ నుండి మాకు ఒక ఉత్తరం వ్రాశాడు. అయ్యా, నాకు ముగ్గురు కుమార్తెలు, భార్య, తల్లి ఉన్నారు, వీరందరూ నా మీద ఆధారపడి బ్రతుకుతున్నారు, మరి మీరు నాకు ఇచ్చిన రేషన్ దుకాణాన్ని క్యాన్సిల్ చేస్తామని అంటున్నారు, నా మీద ఆధారపడినవాళ్ళు కూడ మహిళలే కదా, వాళ్ళు ఎట్లా బ్రతకాలి అని ప్రశ్నిస్తూ ఉత్తరం వ్రాశాడు. మీరు తలపెట్టిన పని మంచిది కాదు అని ఆ రోజే ఈ హౌస్‌లో చెప్పడం జరిగింది. అయినా మీరు వినలేదు. ఆర్.బి.సి. బస్సులోని కండక్టర్లుగా డ్రైవర్సుగా మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామంటున్నారు. మీరు ఎంత మంది మహిళలకు ఇచ్చారో చెప్పమనండి. ఎలక్షన్స్ వస్తున్నాయి కదా అని ఒట్టిగా మాట్లాడటం తప్ప ఏమి చేయలేదు. ప్రభుత్వోద్యోగాలలో 30 శాతం మహిళలకు కేటాయిస్తామని కొత్త రిజర్వేషన్ గురించి చెబుతున్నారు...

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– 30 శాతం కాదు 33.33 శాతం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సరే 33.33 శాతం మహిళలకు కేటాయిస్తామంటున్నారు. నేను మనవి చేసేదేమిటంటే, ఎలక్షన్స్ నోటిఫికేషన్ రాకముందే మీరు ఆ పని చేసి ఉండాల్సింది. మీకు చిత్తశుద్ధి ఉన్నట్లయితే మీరు ఈపాటికే ఒక జీ.వో. తేసి ఉండాల్సింది. మీరు వేకన్సీలను మహిళలతో ఫిల్ అప్ చేయడం లేదు. అంతా మగవారికే ఇస్తున్నారు. మీరు ఎందుకు ఆ విధంగా ప్రజల్ని దగా చేస్తున్నారు, మోసం చేస్తున్నారు? ఎలక్షన్స్‌ను దృష్టిలో ఉంచుకొని ఆ విధంగా మాట్లాడం మంచిది కాదు. అధ్యక్షా, నేను లాస్ట్ సెషన్‌లోనే చెప్పడం జరిగింది – మీ దగ్గర ఉన్న మహిళా శాసనసభ్యుల్లో 33.33 శాతం రిజర్వేషన్ ప్రకారం మంత్రి పదవులివ్వమని. వారికి మంత్రి పదవులు ముందు ఇవ్వండి. తరువాత చెప్పండి.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ):– మీరు ఏమి చేస్తున్నారో చూసుకోండి. మొన్న ఢిల్లీలో నెనాసాపై కేసు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మన కేసులు కూడ చాల ఉన్నాయి. ఏమి మాట్లాడుతున్నావ్? అనంతపురంలో పోలీసులందర్నీ ట్రాన్స్‌ఫర్ చేయిస్తున్నారు.

అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, యూత్ పాలసీ అని చెప్పి మీరు చెపుతున్నారు. యూత్ పాలసీ అంటే ఏదైనా కొత్త స్కీమ్ అనౌన్స్ చేస్తారునుకొన్నాం.

వేల కోట్ల రూపాయల స్కీమ్‌ల గురించి ముఖ్యమంత్రి అనౌన్స్ చేయడమే తప్ప, పనులు ఏమి జరగడం లేదు· రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డుకు బిల్లులు కట్టే పరిస్థితే లేనప్పుడు, ఇన్ని కోట్ల రూ· ల పథకాలను ఎట్లా అమలుచేస్తారు? ఎలక్ట్రిసిటీ బిల్లులు కట్టకపోతే 26వ తేదీ నుండి పవర్ కట్ చేస్తామని చెపుతున్నారు· ఈ విధంగా రాష్ట్ర పరిస్థితి దిగజారి పోయింది, దివాళా తీసింది· అటువంటప్పుడు ఈ యూత్ పాలసీని ఎట్లా అమలు చేస్తారు· ప్రైమ్ మినిస్టర్ రోజ్‌గార్ యోజన నుండి లోన్స్ శాంక్షన్ కావడం లేదని చెపుతున్నారు· నేను మీ ద్వారా, మనవి చేసేదేమిటంటే అధ్యక్షా, 100 మందిలో 10 మందికి లోన్స్ శాంక్షన్ కావడంలో డిలే కావచ్చునేమో కాని, 90 శాతం వరకు లోన్స్ దొరుకుతున్నాయని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను· మీరు ప్రకటించిన యూత్ పాలసీ ఏమిటంటే, నిరుద్యోగులు ఉద్యోగాల కొరకు అప్లికేషన్ పెట్టుకొంటే ఫీజ్ మాఫీ, ఇంటర్వ్యూలకు పోజరయ్యే వారికి రోజుకు 25 రూ· ల చొప్పున ఇస్తామని కాని మీరు నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు ఏమి చేస్తున్నారు? ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకొని యూత్‌పాలసీ అనౌన్స్ చేశారే గాని, అందులో చిత్తశుద్ధి లేదని మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా· ఈ పాలసీల గురించి ప్రజలకు బాగా తెలుసు· రాబోయే ఎలక్షన్స్‌లో సరైన తీర్పు చెబుతారు·

ఇకపోతే అధ్యక్షా, ఇండస్ట్రియల్ పాలసీ గురించి చెప్పడం జరిగింది· లక్షల, కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి, ఈ రాష్ట్రాన్ని ఇండస్ట్రియల్‌గా డెవలప్ చేస్తామని చెప్పడం జరిగింది· ఈ రాష్ట్రంలో కరెంట్ లేదు· నీళ్లు లేవు· మరి ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారో మీరే చెప్పండి అధ్యక్షా·

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీ మాటల్ని ఎవరూ నమ్మే పరిస్థితిలేదు··· ఈ రాష్ట్ర పరిస్థితిని చూసి· ఇండస్ట్రియల్ పాలసీ అని చెప్పి ఒక దిక్కు ఇండస్ట్రిలియస్ట్స్‌ను పిలిపించుకొని, మాట్లాడుకొని, వచ్చే ఎలక్షన్స్‌లో అవసరాల కొరకు డబ్బులు వసూలు చేసుకోవడం తప్ప మరొకటి ఏమి లేదు··

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

5·10 సా· | శ్రీ కె· ఎర్రన్నాయుడు:– కంపెనీలకు లెటర్స్ వ్రాసి పిరాళాలు ఇవ్వమని అడిగిన పార్టీ మీదే ఈ దేశంలో··

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– 5 సంవత్సరాలపాటు ఇండిపెండెంట్ కేండిడేట్‌గా ఉండి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల మద్దతు తిరిగి ఎర్రన్నాయుడుగారు తీసుకొన్నన్ని పనులు ఇంకెవరూ తీసుకోలేదు···

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– వావాలా కుంభకోణం వంటి కుంభకోణాలకు భారతదేశంలో ఏ ఇతర పార్టీలూ పాల్పడలేదు··

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– హవాలా కుంభకోణంలో మా ప్రధానమంత్రి ధైర్యసాహసాలతో తప్పుచేసినవారిని శిక్షించాలని మంత్రులను కూడా పదవులనుంచి తొలగించారు. ఇది పి.పి. నరసింహారావుగారు తీసుకొన్న చర్య అని మీ దృష్టికి తెస్తున్నాను. ఎవరు తప్పుచేసినా వారిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. ఈ కేసులో సుప్రీం కోర్టు ఏవిధంగా చెప్పిందో ఆవిరంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది, కోర్టును గౌరవించడం జరిగిందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ప్లీజ్ కంక్లూడ్ చేయండి జనార్ధన్‌రెడ్డిగారు...

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి (పరవాడ):– వారు సెంటర్‌లోనూ, స్టేట్‌లోనూ ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నారు. ఏమి ఇండస్ట్రీస్ వచ్చాయో చెప్పమనండి..

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మా గవర్నమెంట్‌లో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ వచ్చింది, ఇండో నిప్పన్ వచ్చింది, మిధానీ, ఎన్.ఎఫ్.సి. వచ్చింది, ఎన్నో పెద్ద ఇండస్ట్రీస్ వచ్చాయి..

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఎన్.ఎఫ్.సి. మీరు వున్నప్పుడు వచ్చిందా? సబ్జక్ట్ కూడా తెలియకుండా మాట్లాడుతున్నారు, చాలా అన్యాయం ఇది...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఏ ఇయర్‌లో వచ్చిందో చెప్పండి...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శాంక్షన్ అయింది, అప్పుడే కంప్లీట్ అయింది, గుర్తుపెట్టుకోండి...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సర్, మీరు దీనిమీద రూలింగ్ ఇవ్వండి, ముఖ్యమంత్రిగారు చెప్పింది కరెక్ట్, నేను చెప్పింది కరెక్ట్ మీరు ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోండి. అది సెంట్రల్ గవర్నమెంట్‌ది...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్ట్ కాదు అది, రాష్ట్ర ప్రభుత్వం వుండగానే వచ్చింది, ఇప్పటికీ తెలియకపోతే ఐ పిటీ హిమ్. నేను వాస్తవం చెపుతున్నా, వెరిఫై చేసుకోండి, ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే ఎలక్షన్ కేంపెయిన్‌లో చెప్పి నాగార్జున ఫెర్టిలైజర్స్, మంగళగిరి టెక్స్ గురించి చెప్పి ఇమిడియట్‌గా అన్ని ప్రాజెక్టులను క్లియర్ చేశాం. కాని వారు ఈవిధంగా వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతుంటే ఎవరం ఏమీ చేయలేం..

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నేను న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ గురించి చెపుతున్నాను, నాగార్జున ఫెర్టిలైజర్స్ గురించి చెప్పడంలేదు, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఉప్పల్‌వద్ద మౌలాలీలో ఉంది, అది సెంట్రల్ గవర్నమెంట్‌ది, తెలుసుకోండి మీరు...

ఒక గౌరవ సభ్యుడు:– ఉన్నవే అమ్మివేశారు మీరు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మీరే అమ్ముతున్నారు, రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని అమ్మారు, అన్నీ అమ్ముతున్నారు...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– కంక్లూడ్ చేయండి..

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– ఈరోజు రాష్ట్రంలో కరెంట్ పరిస్థితి చూస్తే ఏ సమయాన వస్తుందో, లేదో తెలియదు. కాని ముఖ్యమంత్రిగారు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి ఒక్క మంచి పనిని మాత్రం చేయించడం జరిగింది. క్రికెట్ వరల్డ్‌కప్ టెస్ట్ మాచ్ వున్నప్పుడు మాత్రం కరెంట్ పోకుండా ఉంది. ఆ ఒక్క మంచి పని జరిగింది. ఏ సమయాన కరెంట్ ఉంటుందో, ఏ సమయాన పోతుందో తెలియదు, ఈ రాష్ట్రంలో కరెంట్ ఉత్పత్తిని ఏవిధంగా పెంచాలో సరిగా ఆలోచించడం లేదు. మొన్న పవర్ ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రిగారు సమావేశాన్ని ఏర్పాటు చేసి నన్ను పిలిచినప్పుడు నేను చెప్పడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఎంత కరెంట్‌ను జనరేట్ చేస్తున్నారో అందులో 50 శాతం కరెంట్‌ను సబ్సిడీ రేటుపై సరఫరా చేయడం జరుగుతోంది; ప్రభుత్వం ఎగ్రికల్చర్ కోసం యూనిట్‌కు 5 పైసలు, డొమెస్టిక్ కన్‌జప్షన్‌కు 75 పైసల చొప్పున సరఫరా చేయడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలలో అంటే ఎక్కడైతే పంచాయతీలు బిల్లు కట్టలేని పరిస్థితిలో ఉన్నామో అలాంటి చోట్ల స్ట్రీట్ లైట్లకోసం ఫ్రీగా ఎలక్ట్రిసిటీ సప్లయిచేయడం జరుగుతోంది; ఇక మేజర్ పంచాయతీలు వున్న చోట రూరల్ ఎలక్ట్రిసిటీ సప్లయి స్కీము క్రింద 5 పైసలకు యూనిట్ చొప్పున సప్లయి చేస్తున్నారు. ఈ విధంగా 50 నుండి 60 శాతంవరకూ సబ్సిడీపై కరెంట్ సరఫరాచేయడం జరుగుతోంది. ఒక పౌర్-టి వినియోగదారులకు రూ. 2.80 పైసలకు యూనిట్ చొప్పున ఇచ్చి సబ్సిడీద్వారా వస్తున్న నష్టాన్ని భర్తీచేసుకోవడం జరుగుతోంది. అయితే ఇప్పుడు ప్రైవేట్ సెక్టార్‌లో మీనే పవర్ ప్లాంట్స్ వస్తుంటే వారికి ఏం చెపుతున్నారంటే ఎలక్ట్రిసిటీ బోర్డు మార్జిమం ఏ రేటుకు కరెంట్ సరఫరాచేస్తుందో ఆ రేటుకంటే తక్కువగా మీనే ప్లాంట్స్‌వారు సరఫరా చేయకూడదని చెప్పడం జరిగింది. అందుకు కారణం ఏమిటని అడుగుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వారికి పవర్ జనరేషన్‌పై కాన్‌సెంట్రేషన్ లేదు 23 యం.ఓ.యు లపై ఫిబ్రవరి 18వ తారీఖున అర్ధరాత్రి సంతకం చేయడం జరిగిందని. మనవిచేస్తున్నాను. ఇందులో తప్పనిసరిగా కోట్లాది రూపాయల కుంభకోణం ఉందని మేము చెప్పడం జరిగింది. అందువల్ల వాటిని క్యాన్సల్ చేయమని మేము అడిగినా కేన్సల్ చేయలేదు. అయితే ఇదే విషయాన్ని తరువాత దగ్గుపాటి వెంకటేశ్వరరావుగారు చెప్పడం జరిగింది, అంటే ఇందులో ముఖ్యమంత్రిగారికి కోట్లాది రూపాయలు ముడుపులు ముట్టాయని వారు చెప్పిన తరువాత వాటిని కేన్సిల్ చేయడం జరిగింది. మేము చెప్పినప్పుడు వినలేదు కాని వారు చెప్పినప్పుడు కేన్సిల్ చేయడం జరిగింది. ఈ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి కావాలనే పవర్ ప్రాజెక్టుల విషయంలో ఆరోజు మేము చెప్పింది నిజమైంది, కుంభకోణం వుంది కాబట్టి యం.ఓ.యు.లను కేన్సిల్ చేయమని మేము

అసెంబ్లీలోనూ, బయటా చెప్పడం జరిగింది, ఈ విషయమై మేము అసెంబ్లీనుంచి వాకౌట్ చేయడం కూడా జరిగింది. ఆ తరువాత యం.ఓ.యు.లను కేన్సిల్ చేసిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ప్రైవేట్ సెక్టారులోని మినీ పవర్ ప్లాంట్స్‌వారు తక్కువ రేటుకు వారినుంచి ఎలక్ట్రిసిటీ బోర్డే తక్కువ ధరకు తీసుకొని సరఫరా చేయవచ్చుకదా? ఈవిధంగా వారినుంచి ఎలక్ట్రిసిటీ బోర్డే తక్కువ ధరకు తీసుకొని చేయవచ్చుకదా? ఈవిధంగా చేయడంవల్ల ఎలక్ట్రిసిటీబోర్డు నష్టాలనుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయని మనవిచేస్తున్నాను. ఇంత చెప్పినా ఎందుకు అలా చేయడంలేదంటే దీని వెనక ఏదో ఒకటి ఉంది, ఏదో మాయమంత్రం ఉందని, దానివల్లే మేము చెప్పింది చేయడంలేదని మనవిచేస్తున్నాను. కరెంట్ పరిస్థితి చూస్తే ఈవిధంగా ఉంది; ఇక సంపూర్ణ మద్య నిషేధం అమలు విషయానికివస్తే రాష్ట్రంలో సంపూర్ణ మద్యనిషేధాన్ని విధించడంవల్ల సుమారు 1200 కోట్ల రూపాయలమేరకు రాష్ట్రానికి రావలసిన ఆదాయం దెబ్బతినడం జరుగుతుందని గతంలో చెప్పడం జరిగింది. కాని మద్యపాన నిషేధం ఏవిధంగా అమలుజరుగుతోందో మనందరికీ తెలుసు. రాష్ట్రంలో నిషేధం ఖచ్చితంగా అమలుకావాలంటే భారతదేశం మొత్తం మీద నిషేధాన్ని విధించాలని ముఖ్యమంత్రిగారు అన్నారు, అంటే అక్కడ కూడా బ్లాక్‌లో అమ్ముకోవాలన్న ప్రయత్నమేమో మాకు అర్థం కావడంలేదు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలుచేయడంలో మీకు చిత్తశుద్ధి వున్నట్లయితే ఎందుకు ఆరుగురు కమిషనర్స్‌ను మార్చారని ప్రశ్నిస్తున్నాను. నిజాయితీగా పనిచేసే అధికారులను ఎక్సయిజ్ అండ్ ప్రొహిబిషన్ డిపార్ట్‌మెంట్‌లో ఎందుకు ఉండకుండా చేస్తున్నారని అడుగుతున్నాను..

(అంతరాయము)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– ప్రొహిబిషన్ విషయంలో ఎప్పుడూ చిత్తశుద్ధి, చిత్తశుద్ధి అని అంటున్నారు. ప్రొహిబిషన్ పాలసీ అమలుకు అన్ని పార్టీలవారూ కొఆపరేట్ చేయాలి, స్పిరిట్‌గా ప్రొహిబిషన్ అమలు అయ్యేటట్లు చూడవలసిన బాధ్యత అందరిపై ఉంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పి.డి. ఆక్ట్ క్రింద కేసులోవున్న జగ్గారావుగారికి అనకాపల్లినుంచి పోటీచేయడానికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చారే, అలాంటప్పుడు చిత్తశుద్ధి అంటే ఏమిటని అడుగుతున్నాను. వారు స్మగ్లింగ్ కేసులో పి.డి.ఆక్ట్ క్రింద శిక్ష విధించబడి జైలులో ఉంటున్నారు..

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వారు బార్‌షాప్స్ ఉన్నవారికి టికెట్స్ ఇస్తే వారు మంత్రులు కూడా అయ్యారు. వారికి టికెట్ ఇచ్చినవారిలో సారా కాంట్రాక్టర్లు కూడా
5.20 ఉన్నారు. నేను మనవి చేసేది ఏమిటంటే, మాకన్నా వాళ్లపార్టీలోనే సారా కంట్రాక్టర్లకు
సా. టికెట్లు ఇవ్వడం జరిగింది. మీరు బయట పెడతారా? చెప్పమనండి. ఎవరెవరు సారా కంట్రాక్టర్లు ఉన్నారో ఎంక్వయిరీ చేయమనండి. మేము కాదని అనడంలేదు. మద్యనిషేధ విషయంలో నేనేదో అంటే వారికి బాధ కలిగింది. ఎక్సయిజ్ మినిష్టరుగారు ప్రొహిబిషన్ కేసులు ఎత్తివేయడం జరుగుతోంది. దీనిమీద రేపు కూడా డిస్కషన్ ఉంది. మంత్రుల

కార్మిలో ఇతర రాష్ట్రాల నుండి మద్యం వస్తున్నది. నిజంగా మీరు చర్యలు తీసుకోవాలని అనుకొంటే తప్పకుండా తీసుకోవచ్చు. అటువంటి వారిని ఎందుకు అరెస్ట్ చేయడంలేదు? మంత్రులు ఎం.ఎల్.ఏలు చేస్తున్నారు అని పేపర్లో వస్తున్నది. మంత్రులు ఇన్వాల్వ్ అవుతున్నారు. ఇప్పుడు సంపూర్ణ మద్యనిషేధం ఉన్నా సారా ఎక్కడబడితే అక్కడ దొరుకుతోంది అని మనవి చేస్తున్నాను. సంపూర్ణ మద్యనిషేధం పేరుకు మాత్రమేగానీ అది అట్టర్ ఫెయిల్యూర్ అయిందని దాని ఛైర్మన్ అల్లాడి కుప్పుస్వామిగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు కూడా చెప్పడం జరిగింది. రవీంద్రభారతిలో జరిగిన కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రిగారి ఎదురుగానే చెప్పడం జరిగింది. రాష్ట్రంలో ఈ విధమైన పరిస్థితి ఉంది. యస్.బి. రామారావుగారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అట్టర్ ఫెయిల్యూర్ అయింది.

రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని ప్రకటించారు. కానీ 15 వందల కోట్ల రూపాయల వరకూ ప్రజల మీద పన్నులు వేశారు. ఎలక్ట్రిసిటీ పరిస్థితి చూస్తే, ఆంధ్రప్రదేశ్ 'అంధేరా ప్రదేశ్' గా మారిందని మీదృష్టికి తెస్తున్నాను. 1985 సంవత్సరానికి ముందు కావలసినంత కరంటు మన రాష్ట్రంలో ఉండేది. ఇంకా బయటి రాష్ట్రాలకు కూడా కరంటు సప్లయి చేసేవాళ్ళం. 83 నుండి 87 వరకూ కరంటు లేకుండా ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యాము. మరల కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తరువాత కొన్ని ప్రాజెక్టులకు పర్మిషన్ తీసుకున్నది. వాటిని మరల మీరు ఏమాత్రం పట్టించుకోవడంలేదు.

•

ఈరోజు రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. రైతుల సమస్యల విషయంలో ప్రతి రైతులు, పొగాకు రైతులు, మిర్చి పండించే రైతులు ఎంతో బాధపడుతున్నారు. దీనివిషయంలో ఈరోజు ఒక డెలిగేషన్ ధిల్లీపోవడం జరిగింది. వారు వెంకటస్వామి గారితోనూ, చిదంబరం గారితోనూ, జగన్నాథ్ మిశ్రా గారితోనూ మాట్లాడడం జరిగింది. ప్రస్తుతం ప్రతి మద్దతుధర 1500 రూ.లు ఉండగా సెంట్రల్ ఇన్వాల్వ్ అయి దానిని 1750 రూపాయలకు పెంచింది. ఇంకా కూడా ప్రతి కొనడానికి ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. వారిపార్టీ ఎం.పి. శోభనాద్రీశ్వర రావు కూడా అక్కడకు వెళ్లడం జరిగింది. దీనికి సేల్స్‌టాక్స్ కూడా మాఫీ చేయమని కోరడం జరిగింది. మిర్చిని నాబార్డ్ తరఫున తీసుకుంటూ 50 శాతం సెంట్రల్ గవర్నమెంటు, 50 శాతం స్టేట్ గవర్నమెంటు భరించాలని చెప్పడం జరిగింది. మేరు రైతుల గురించి చెబుతున్నారు గానీ అమలుపరచడం లేదు. మహిళల గురించి, యూత్ గురించి కూడా చెప్పడం మాత్రమే జరుగుతోంది.

ఈరోజు పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో కూడా, వారి బడ్జెట్ స్పీచ్‌లోనే ఫైనాన్స్ మినిస్టరుగారు, ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ అయినాయని చెప్పడం జరిగింది. కానీ ముఖ్యమంత్రిగారు దీనిని రాజకీయం చేయాలని, వచ్చే పార్లమెంటు ఎలక్షన్లలో దీనిని ఒక మ్యానిఫెస్టోగా చేత పట్టుకోవాలనే ఉద్దేశ్యంతో ఈరోజు ఈ తీర్మానంపెట్టి సుమారు 4, 5 గంటలు అసెంబ్లీ టైమ్ వేస్ట్ చేయడం జరిగిందని మీదృష్టికి తెస్తున్నాను. వారే ఈ బడ్జెట్ బుక్‌లో వ్రాసిన తరువాత తీర్మానం

పెట్టవలసిన అవసరం ఎందుకు కలిగిందని అడుగుతున్నాను. కేవలం ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని చేసింది తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, చంద్రబాబు నా రక్తంలో 30 శాతం కాంగ్రెస్ బ్లడ్ వుందని ప్రధానమంత్రి గారితో చెప్పడం జరిగింది. రామారావుగారు సెంటర్ను, ప్రధానమంత్రిని క్విట్టిస్నెడ్ చేసేవారు కాబట్టి అదే విధానంలో పోవాలంటే మంచిది కాదని తెలియజేస్తున్నాను. ఇది పులిని చూచి నక్క వాత పెట్టుకున్నట్లుగా వుంటుంది తప్ప మరొకటి కాదు. జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లలో ప్రజలు తీర్పు ఇస్తారు. మీకు ఒక్క పార్లమెంటు సీటు కూడా రాదు అని తెలియజేస్తున్నాను. రేపు తెలిసి వస్తుంది. ప్రజలు గమనిస్తున్నారు. రామారావుగారిని మోసం చేసింది కాక ప్రజలను కూడా మోసం చేస్తున్నారు. ప్రజల వద్దకు పాలన, శ్రమదానం, పవర్ విషయం, యూత్ పాలసీ, మహిళా పాలసీ పేరుతో దగా, మోసం చేస్తున్నారు. మీకు ప్రజలు తప్పకుండా తగిన బుద్ధి చెబుతారని తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వర రావు (ఖమ్మం):- అధ్యక్షా, రాజ్యాంగబద్ధంగా ప్రతి సంవత్సరం శాసనసభ తొలి సమావేశాం గవర్నరు ప్రసంగంతో ప్రారంభం కావడం అనవాయితీగా వస్తోంది. అది కానిస్టిట్యూషనల్ అబ్లిగేషన్. ఈసారి కూడా గవర్నరుగారి ప్రసంగం ముందు పెట్టవలసి వచ్చింది. సిట్టింగ్ మెంబర్ వనిపోతే మరొక సందర్భం అయితే దానికి ఇంకా ప్రాధాన్యత ఇచ్చేవారం. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని మూవ్ చేశారు; ప్రభుత్వ విధాన ప్రకటన గవర్నరుగారి ప్రసంగం ద్వారా తెలియజెప్పడం జరుగుతుంది. చంద్రబాబుగారి ప్రభుత్వం ఒక క్లాపద్ధతిలో గవర్నరు ప్రసంగం ద్వారా తన ప్రభుత్వ విధాన ప్రకటన చేశారని నేను భావిస్తున్నాను. ఇందులో ఏమయినా కొన్ని అంశాలు చేర్చబడకపోతే అవికూడా మీదృష్టికి తెస్తాను. కొన్ని కొత్త విషయాలు; నూతన పోకడలతో గవర్నరు ప్రసంగం ప్రభుత్వ విధాన ప్రకటనల అంశాలను మీదృష్టికి తెచ్చి మేము బలపరిచే అంశాలు గురించి చాలా స్పష్టంగా చెప్పాలని అనుకొన్నాము.

యాదృచ్ఛికంగా నిన్న ధాతనామ సంవత్సర ఉత్సవాల సందర్భంగా హోం మినిస్టరుగారు రవీంద్రభారతిలో ఉంటే కలవడానికి వెళ్ళాను. అక్కడ నాగఫణి శర్మ పంచాంగం చెబుతున్నారు. నేను కూడా వినడం జరిగింది. రాబోయే సంవత్సరంలో ఎంత బాగుంటుందో బాగోదో వదిలిపెట్టండి; పంచాంగంలో రాబోయే సంవత్సరంలో చాలామంది వర్షాలు కురుస్తాయని పంటలు బాగా పండుతాయని, కేంద్ర రాష్ట్ర సంబంధాలు చాలా బాగుంటాయని నీలకడ అయిన ప్రభుత్వం ఉంటుందని వారు సెలవిచ్చారు. రాజకీయ పంచాంగం లాగే చెప్పారు. మాకున్న నమ్మకాల గురించి వదిలిపెట్టండి. అక్కడ వెంకట రెడ్డిగారు కూడా కూర్చున్నారు. దివాకర రెడ్డిగారు కూడా ఉన్నారు. పనుపు బాగా పండుతుందనీ, ఎరువు పంటలు పండుతాయనే చెప్పారు. మంత్రులు విన్నారు. ముఖ్యమంత్రిగారు విన్నారు. పంచాంగశ్రవణంలో చాలా అనందం కలిగింది. గవర్నరు గారి ప్రసంగంలో కూడా..

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ:

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– వెంకట రెడ్డిగారు వచ్చారు. గాంధీ భవన్‌లో కూడా ఇదే పంచాంగం చదివారనీ, ఇదే విషయాలు చెప్పారనీ అయన చెప్పారు:

శ్రీ పి. నాగేశ్వర రావు:– అది కూడా కరక్టే. గాంధీ భవన్‌లో కూడా పంచాంగం చదివించుకున్నారు. అయనే చెప్పారు

శ్రీ గాదె వెంకట రెడ్డి:– అది మీకు అనుకూలంగా లేదు. మాకు అనుకూలంగా ఉంది.

5.30 సా. శ్రీ పి. నాగేశ్వర రావు:– నాకు తెలిసిన మేరకు కొద్దిగా అర్థిక ఒడుదుడుకులున్నప్పటికి పంటలు బాగా పండుతాయనీ, వర్షాలు బాగా కురుస్తాయనీ, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని చెప్పారు.

ఇక్కడ, మనకు సంబంధించినంత వరకు, చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం వచ్చి 6 నెలల్నైంది. It is a continuity, no doubt about it. ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా రామారావుగారికి అధికారం వచ్చింది. దురదృష్టవశాత్తు ఆ పార్టీలో చోటు చేసుకున్న పరిణామాల వల్ల మెజారిటీ ఎం.ఎల్.ఎ.లు చంద్రబాబు నాయుడుగారిని బలపరచడంవల్ల ప్రజాస్వామ్య ప్రక్రియలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారు. వారి పరిపాలనలో ఇది తొలి గవర్నరు ప్రసంగం. వారు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి యంత్రాంగాన్ని స్ట్రీమ్‌లైన్ చేయడానికి ప్రయత్నం చేశారు. Whether one may like it or not... చాని ఎఫెక్ట్ ఏమిటి అనేది గ్రామీణ ప్రాంతాలలో మాడవలసిన అవసరం ఉంది.

ప్రజల వద్దకు పాలన క్రింద ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకువెళ్ళారు గతంలో వారు కూడా ఈ పద్ధతిలో చేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా చేసింది. గ్రామీణ ప్రాంతాలలో అధికారులంతా కలసి వచ్చి మీకు ఏమి సమస్యలున్నాయని అడిగి, మళ్ళీ ఇంకొకసారి వచ్చి, ఆ సమస్యలను కొద్దిగా తీర్చగలిగాము, కొద్దిగా తీర్చలేకపోయాము, ఆర్థిక వెసులుబాటు ఉన్నప్పుడు తీరుస్తాము అని చెప్పగలిగే విధంగా ఒక ప్రయత్నం జరిగింది. పేద ప్రజలు, సామాన్య రైతాంగం, కార్మానాలలో పనిచేసే కార్మిక వర్గం, అధికారుల దగ్గరకి వెళితే, ఇంటర్వ్యూలు దొరకని పరిస్థితులలో అధికారులే గ్రామీణ ప్రాంతాలలోకి వెళ్ళి మీ కోర్కెలు ఏమిటని అడిగే ఒక కొత్త సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టడం చాలా హర్షణీయం. అంతకు ముందు కూడా "ప్రజల ముంగిట ప్రభుత్వం" కార్యక్రమంలో మంత్రులు, సామంతులు వెళ్ళడం, వేల సంఖ్యలో మీటింగులు జరగడం మనం చూశాం.

But this is a quite different experiment. నాకు తెలిసిన గ్రామీణ ప్రాంతాలలో ఒక సంచలనం కలిగించింది. ఈ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నది. మన సమస్యలపైన అడగడానికి ప్రయత్నం చేస్తున్నదనే అంశం

లేవనెత్తబడింది. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయనే అంశం కాకుండా, ఇది మంచి ప్రక్రియ. ప్రజల కోసం ప్రభుత్వం కాబట్టి ఈ ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకు వెళ్లడం అనేది ఒక మంచి ప్రయత్నంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే, ఈ 3 నెలలలో 3 సార్లు ప్రజల వద్దకు వెళ్ళారు. దానివల్ల ప్రజల స్పందన ఉంది కాబట్టి గవర్నరుగారి ప్రసంగంలో ప్రజల వద్దకు పాలనను పొందుపరచడం అనేది అత్యంత సముచితమైన అంశం.

శ్రమదానం: శ్రమదానం ఎంత బాగా చేశారు, ఎన్ని కోటానుకోట్ల పనులు చేశారు అనేదానికన్నా ఈ శ్రమదానం యొక్క కాన్సెప్ట్ గురించి అలోచించాలి. ఒక దానికి గీటురాయి కావాలంటే, బావి మట్టి పళ్లెం కట్టించాలంటే ప్రభుత్వమే చేయాలనే అలోచన వచ్చే రోజుల్లో చిన్న చిన్న పనులను గ్రామీణ ప్రాంతాలలోనే చేసుకోగలుగుతాము. ప్రజలను ఇన్‌వాల్వ్ చేయడం ద్వారా ఈ శ్రమదానంవల్ల కొన్ని పనులు చేయగలుగుతాము అనే విశ్వాసాన్ని, కొత్త చైతన్యాన్ని, వర్క్ చేయడం తప్పు కాదు అనే భావనని, ఒక ప్రయత్నం ద్వారా, ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ముఖ్యమంత్రిగారు ప్రజలలో కలిగించారు. ముఖ్యమంత్రిగారు మొదట నుంచీ శ్రమ పడుతునారు, శ్రమ పెడుతున్నారు. ఇప్పుడు కూడా కష్టపడండని వారి పార్టీ వారికి చెబుతున్నారు. It is a good concept అదానిని ఆహ్వానిస్తున్నాము. ప్రజల ఇన్‌వాల్వ్‌మెంట్ ఉండడం అనే దానిని మేము హర్షిస్తున్నాము. చాలా కాలం నుంచీ, అంటే ఇక్కడ కూర్చున్న వారు అధికారంలో ఉన్నపుడు, ఈనాడు అధికారంలో ఉన్నవారు మా వద్ద కూర్చున్నప్పటి నుంచి కూడా మేము వాదిస్తూ వచ్చాము. "అయ్యా, చాలా కాలం అయిపోయింది, రేషన్ కార్డు లేవు, చిన్న కుటుంబాలు పెద్దవి అయిపోయాయి, పిల్లలు పుట్టారు, పెద్దవాళ్లయ్యారు వారికి పెళ్ళిళ్లయ్యాయి, వారు వేరుగా వెళ్లిపోతున్నారు, రేషన్ కార్డులు కావాలని" మా నోరు అరిగేలాగ చెప్పాము. ఆందోళన చేశాము First time there is an effort. 14 లక్షలో, 16 లక్షలో అన్నారు. కొన్ని లక్షోపలక్షల మందికి ఫ్యామిలీ డివైడ్ అయితే, వేరే ఏమీ లేని వారికి, న్యాయబద్ధంగా రావలసిన వారికి తెల్లరంగు కార్డులు ఇచ్చే ప్రయత్నం కొనసాగింది. ఇంకా రావలసినవి ఉంటే ఆలోచించాలి. ఏమైన అర్హులు కాని వారుంటే ఆలోచించాలి. మొన్న ఆ ప్రయత్నం కూడా పెద్ద ఎత్తున జరిగింది గ్రామీణ ప్రాంతాలలో. దేనిని కూడా గవర్నరుగారి ప్రసంగంలో పొందుపరచడం చాలా హర్షణీయం. ఎందుకంటే గతంలో ఎవరూ సాహసం చేయలేదు. ఒకసారి బోగస్ కార్డులను ఏరివేస్తామని, అర్హులైన వారికి కార్డులు ఇస్తామని చెన్నారెడ్డిగారి కాలంలో ప్రయత్నం చేశారు కాని విఫలం అయింది. ఆ తరువాత దానిని ముట్టుకోవడానికే భయపడ్డారు. ఆంజనేయులు కూడా ప్రయత్నం జరిగింది. అయితే అది మంచి ఫలితాల వైపు సాగింది. దానిని కూడా హర్షించాలి.

అలాగే కార్డులు పొందగోరేవారి గరిష్ఠ ఆదాయ పరిమితిని రు. 6,000/-గా నిర్ణయించారు, అది న్యాయబద్ధంగా లేదు, హేతుబద్ధంగా లేదని మేము చెప్పాము. ఎందుకంటే, 1983లో రు. 6,000/-కు, 1996లో రు. 6,000/-కు చాలా తేడా

ఉంది. అన్ని పార్టీలవారితో మీటింగు పెట్టారు, చర్చలు జరిపారు. ఈ ప్రభుత్వ హయాంలో ఆదాయ పరిమితిని రు. 11,000/- పెంది, ఆ లోపు ఆదాయం ఉన్న వారికి కార్డులు ఇస్తామని చెప్పడం న్యాయబద్ధంగా ఉందని మేము భావిస్తున్నాము.

మద్య నిషేధం:- మద్యనిషేధంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా లేదా అని నేను లోతుకు వెళ్లదలచుకున్నాను. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన అనంతరం విధించిన తరువాత ఇంకా పర్మిట్లు ఉన్నాయని ఒక చిన్న మీటింగులో ప్రపోక్ చేస్తే, పర్మిట్లను కూడా రద్దు చేశారు.పారిటివ్డెరక్షన్లో స్వాప్ తీసుకున్నారు, అని నేను భావించాను. సారా దొరకడంలేదా? గ్రామీణ ప్రాంతాలలో అది కుటీర పరిశ్రమ అయిందని అందరికీ తెలుసు. లేక ఐ.ఎం.ఎఫ్.ఎల్ దొరకడంలేదా? డబ్బు ఎక్కువ పెడితే దొరుకుతోంది. దాని నివారణకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. బోర్డర్లు సీల్ చేయాలి. ఇతర రాష్ట్రాలతో మనకు గల బోర్డర్లను సీల్ చేయాలి. లేనట్లయితే ప్రజలను ఈ అలవాటు నుంచి మార్చబోయే పరిస్థితి లేదు. కొన్ని ఉద్యమాలు వచ్చాయి. ఈ మహమ్మారిని అరికట్టి నియంత్రించే విషయంలో ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలి. వారికి కూడా బాధ్యత ఉంది. ప్రజల బాధ్యత మీదే ఆధారపడి దీని ప్రయోగం సఫలం కావడమో, విఫలం కావడమో అనేది ఉంటుంది. సఫలీకృతంచెప్పే ప్రయాణించాలి. ఇంకా లోటుపాట్లు ఉంటే, నాకు తెలిస్తే చెబుతాను. ఫలానా చోట వీచ్చల విడిగా అమ్ముతున్నారని చెప్పాను. ఐ.ఎం.ఎఫ్.ఎల్. బాగా ఎక్కువైపోయిందని చెబుతున్నాను. అవినీతి పెరిగిపోయిందని చెబుతున్నాను. కంట్రోలు చేసే విషయంలో ఇన్వాల్వ్మెంటు ఉండాలనే దాంట్లో కూడా నేను బాధ్యత వహిస్తాను. కాని, దీంట్లో ప్రజలు ప్రత్యక్షంగా ఇన్వాల్వ్ అయ్యే సందర్భంగా వారికి రక్షణ కావలసిన అవసరం ఉంది. రక్షణ లేని పరిస్థితిని నేను చూస్తూన్నాను.

ఉదాహరణకు విశాఖపట్నం జిల్లాలో నర్సీపట్నంకు దగ్గరలో జరిగిన విషయాన్ని తెలియజేస్తాను. ప్రజలు వారికై వారు స్పందించి సారా కాచే వాళ్లను పట్టుకున్నందుకు ఆడవారిని నగ్నంగా ఊరేగించి క్రొట్టారు. ఆ తరువాత ఈ నేపథ్యంలో ఒక మర్డర్ జరిగింది. స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన వారు ఈ సంఘటనతో సంబంధంలేని వారు కేసులలో ఇరుక్కుని ఉన్నారు. నేను అడుగుతున్నాను. ఎవర్నైతే మీకు సహకరిస్తున్నారో, వారికి రక్షణ కల్పించాలి అని. కొంత మంది గూండాలున్నారు; వారు గతంలో ఈ వ్యాపారం చేసిన వారు లేకపోతే, అవినీతితో సంబంధం ఉన్నవారు. వారు సంఘ విద్రోహక శక్తులు. అటువంటి వారు ప్రజాస్వామ్య శక్తులమీద, స్వచ్ఛంద సంస్థల మీద దాడులు చేసి, అడవారిని అగౌరవం చేసిన సందర్భంగా వారిని శిక్షించి ప్రజలకు రక్షణ కల్పించే ప్రయత్నం చేస్తే, వారు ఈ అక్రమ సారా తయారీ దారులను పట్టుకోవడానికి ముందుకు వస్తారు. లేకపోతే మనకెందుకులే అని అనుకుంటారు. వారికి విషయం తెలిసినా పట్టించలేని పరిస్థితులను అనేక సందర్భాలలో చూస్తూన్నాము. చాలామట్లు గ్రామీణ ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారు, గుడుంబా కాస్తున్నారు. తెలిసినా పట్టుకోవడానికి అవకాశం లేదు.

గవర్నరుగారి ప్రసంగంలో ఇది పాక్షికంగా విజయం సాధించిందని చెప్పి ఉంటే బాగుండేదని నేను మాత్రం భావిస్తున్నాను. వాస్తవాన్ని వాస్తవంగా అంగీకరించి, రాబోయే కాలంలో దీనిని పగడ్బందీగా అమలు చేయడం కోసం ఏమి చర్యలు తీసుకోవాలో చెబితే బాగుండేది. కాంప్రిసెన్సో వచ్చి టోటల్ ప్రొహిబిషన్‌కి కమిట్ అయ్యాము. మొత్తం 5.40 స్టా. చేశామనే పద్ధతి బాగా లేదు. ప్రభుత్వం అమెండ్‌మెంట్ చేస్తే బాగుంటుంది. మనకు డిప్రెస్డ్ ఫారెస్ట్స్ ఉన్నాయి. దాదాపు 35 లక్షల వరాలని, పొక్కార్డ్స్ ఏదో అంటున్నారు. లక్షల ఎకరాల్లోతే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు పని లేని వారు ఉన్నారు. మాకు భూమి కావాలనే తపన ఆంధ్ర దేశంలో, భారతదేశంలో పేద ప్రజలలో ఉంది. ఈ భూమి కావాలనే వ్యవసాయ కార్మికులకు, పేద కార్మికులకు దీనిని ఇచ్చారు. కొన్ని ఫల వృక్షాలను సోషల్ ఫారెస్ట్స్‌వారు నాటడానికి వీరికి ఇస్తే, వారు చెరువు గట్ల మీద మొదలయిన చోట్ల ఈ కొబ్బరి మొక్కలు వాటిని వేస్తున్నారు. అవి అన్నీ ఎండి పోతున్నాయి. ఇప్పుడు ఏమీ లేవు. ప్రజలకు దానిలో ఇన్‌వాల్‌మెంట్ అనేది ఉండాలి. ఆ ఫల వృక్షాలు మీద వచ్చే ఆదాయం వారే అనుభవించడానికి అంటే వారు తమకు యాజమాన్యపు హక్కు వచ్చిందని, భూమి మీద హక్కు ఉంది అనడానికిగాను వన సంరక్షణ సమితి పేరు మీద ఒక కొత్త ప్రయోగం చేయడానికి ముఖ్యమంత్రి, ఇతర కమ్యూనిష్టు వామ పక్షాలు దానిని నమ్మిన వారు ఇన్‌వాల్వ్ అవ్వడానికి ప్రయత్నం జరిగింది. ఇది ఎంతో పెద్ద ఎత్తున జరగాలి. కాని ఆగిపోయింది. ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు వదిలిపెట్టినా ఆ తరువాత అయినా ఈ 35 లక్షల ఎకరాలలో వీలయితే కోటి ఎకరాలలో ఈ ఫల వృక్షాలను సోషల్ ఫారెస్ట్రీవారు పెంచడం ద్వారా ఇకలాజికల్ బ్యాలెన్స్ మార్చడంతో పాటు పని అనేది లభిస్తుంది. సెంట్రల్ గవర్నమెంట్ నుండి మన దగ్గరకు వచ్చే మొక్కకి అప్పుడు 75 పైసలుండేది. ఇప్పుడెంత ఉందో తెలియదు. చేసినందుకు వారికి కూలి రావడానికి తద్వారా చెట్లు పెంచడానికి పని దొరకడానికి ఫలసాయాన్ని నూటికి నూరు శాతం అనుభవించడానికి చేసే ప్రయత్నాలు మేము హర్షిస్తున్నాము. దానిని ఇంతటితో ఆపకుండా, ముఖ్యమంత్రి మన పని అయ్యిందనే కార్యక్రమం కాకుండా, ఏ పేద ప్రజలయితే ఆశపడి భవిష్యత్తులో మాకు భూములు వస్తాయనే భావించారో, వారికి సంపూర్ణంగా భూమి దక్కడానికి ప్రయత్నం చేయమనండి. మీగులు భూములు ఉన్నాయి. కోర్టులలో లిటిగేషన్స్ ఉన్నాయి. వట్టానికి ఏమి సవరణ తెస్తారనే అంశం అక్కడ ఉంచమనండి. తెచ్చేటప్పుడు తెమ్మనమనండి. మీగులు భూములు పంచడం కోసం ప్రయత్నం జరుగుతోంది. దానిని హర్షిస్తున్నాను. చాలా కాలం తరువాత బ్యాన్ లిఫ్ట్ చేశామని అన్నారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి 3 లక్షలు ఇళ్ల స్థలాలు ఇచ్చామని అంటున్నారు. లక్షోపలక్షల ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం పథకం తయారుచేసి పెట్టారు. నా నియోజక వర్గంలో కొత్తగా డీల్ చేశారు. విజయవాడలో 5,000 మందికి పట్టాలను రెవెన్యూ మినిస్టర్ పంచిపెట్టారు. 30, 40 సం"ల నుండి ఆక్యుపేషన్‌లో ఉన్న పేద వారిని గెంటేద్దామనే ఆలోచన కాకుండా ఉన్న వారికి 70, 80 గజాలయినా చిన్న మునిసిపాలిటీ అయితే 100 గజాలయినా ఆ పేదవారికి పట్టాలు ఇవ్వాలని, వారికి హక్కులు కావాలని ఆందోళన చేసినప్రయత్నం ఫలించనందుకు నాకు అసంతృప్తిగా ఉంది. చాలా చోట్ల పేదవారు పట్టాలు లేకుండా వున్నారు. ఆక్యుపేషన్‌లో వున్నారు. వారికి పట్టాలు ఇచ్చే దానిలో ఈ ప్రభుత్వం జాగ్రత్త వహించి ముందుకు పోవాలనే కోరుతున్నాను. ఎలక్షన్ ఇయర్ అని జనార్ధనరెడ్డి చెప్పారు. Everybody is noticing [illegible] గనుకని సహజంగా ప్రజలను

అకట్టుకోవడానికి ఇటువంటివి రాజకీయాలలో తప్పు కాదు. ప్రజలకు సేవ చేస్తే ఎక్కువ ఓట్లు వస్తాయనే సాధారణంగా ప్రయత్నం చేస్తారు. రాజకీయాలలో అది అంతర్భాగము. ఎలక్షన్స్ వస్తున్నాయి నిజమే. దానిని దృష్టిలో పెట్టుకొనే వుమెన్ పాలసీఅని అన్నారు. చాలా మంది ఆడవారిలో చైతన్యం వచ్చింది. ఇప్పుడు వారు మా వాటా మాకు కావాలని అడుగుతున్నారు. బహుశా టికెటు కూడా అడుగుతున్నారేమో మంచిదే ఎన్నిటికెట్లు ఇచ్చారో ఇవ్వలేదో అనేది కాదు. సమాజంలో సగ భాగం ఉన్న ఆడవారికి సామాజిక, ఆర్థిక హక్కులు ఇవ్వకుండా ఏ దేశమూ బాగు పడదు. ఆ కాన్సెప్ట్‌కి కొంత ప్రయత్నం జరుగుతోంది వుమెన్ ఫోరమ్స్ ఇటువంటి చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ప్రయత్నం సఫలీకృతం కావాలి. ఇదీ మొదట్నోనే ఉంది. ఇది చేస్తామని చెప్పి చెయ్యకుండా ఉంటే ఇబ్బందులు వస్తాయి. ఆ పాలసీని ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేయాలి. ఇక యూత్ పాలసీ విషయానికివస్తే, నిరుద్యోగులకు భృతి కల్పిస్తామని ఒక సందర్భంగా అన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు ఎన్ని ఉన్నాయనేది ప్రతీఒక్కరికి తెలుసు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేని సందర్భంగా నిరుద్యోగులకు భృతి కల్పించకపోయినా ఉద్యోగం కోసం వారికి ఎక్కడయినా ఎంప్లాయిమెంట్ నుండి కాల్ లెటర్ వస్తే, ఇంటర్వ్యూకి వెళ్లడానికి వారి వద్ద డబ్బులు లేని పరిస్థితి కూడా ఉంటుంది. కాని ఇప్పుడు బస్సులలో అటువంటివారు ఇంటర్వ్యూకి వెళ్లడానికి ఫ్రీగా ప్రయాణించేందుకుగాను ఉత్తర్వు జారీ చేశారు. ఇక ప్యాకెక్జుల విషయానికి వద్దాము. కేంద్ర ప్రభుత్వం 5 ప్యాకెక్జులకు సంబంధించి ప్రెస్ నోట్‌మెంట్ గురించి నేను చెప్పలేను, కాని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇక మైనారిటీస్ విషయానికి వస్తే ఎన్నో పథకాలు పెట్టారు. వారికి కమ్యూనిటీ హాల్స్, షాదీ ఖానాలు అని చెప్పరు. ఒక విషయం గురించి నేను చెప్పదలచాను. ఏదయినా క్రింది స్థాయినుండి అమలు జరగాలి. అలా జరగడం లేదు. నాకు తెలిసిన మేరకు ఎం.పి.ఫండ్ క్రింద గత సంవత్సరం, వీరు చెప్పిన తరువాత ఈ షాదీ ఖానా పేరు మీద కమ్యూనిటీ హాలు కోసం రు. 5,00,000/-లు గిరిప్రసాద్‌గారి ఫండ్ నుండి ముస్లింల కొరకు ఇచ్చారు. వీరు ఏమీ ఇస్తారనేది నాకు తెలియదు. మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తారో లేదో కొని ఇంతవరకూ ప్రారంభించబడలేదు. మున్సిపాలిటీవారు తీర్మానం చేసి ఫలానా చోట స్థలం ఇస్తామని చెప్పినా అమలు జరపడం కోసం ప్రయత్నం చేయలేదు. బాబూఖాన్‌గారు మాకు ఇన్‌చార్జ్ మినిస్టర్, వారికి, ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాము. డబ్బు విషయం కాకుండా అమలు జరిగేందుకు ప్రయత్నం చేయాలి. డబ్బు ఎక్కడి నుండి వచ్చినసరే అమలుపరచడం కోసం ప్రయత్నాలు చేయాలి. మనం ఎవరి కోసం ఏ పాలసీ చెప్పామో అనేదానికన్నా ఆ పాలసీ క్రింది స్థాయి నుండి అమలుజరుగుతుందా లేదా అనేది ప్రధానమయిన సమస్య. దాని మీద ఆధారపడి ప్రజలు తీర్పు ఇస్తారు. ఇందాక మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మాకు ఏమీ రాదని కాంగ్రెస్ వారు అన్నారు. వారికి ఏమీ వస్తుందో తెలియదు. ఈ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీవారు ఏమీ అనుభవాలు గడించారో నాకు తెలియదు కాని నాకు తెలిసినంతమేరకు, చెప్పిన మాటలు ఆచరించే పార్టీకి తప్పకుండా ప్రజలు మద్దతు పలుకుతారు. రామారావుగారికి అందరూ మద్దతు పలికారు. మొన్ననే వారి సంతాప తీర్మానంలో కూడా చెప్పాను. సమాజంలోని వివిధ వర్గాలవారికి మనం ఇచ్చే హామీలు ఎంతమేరకు నెరవేర్చ గలుగుతామనేదాని మీదే అంతా ఆధారపడి ఉంటుంది. వాటిని చిత్తశుద్ధితో నెరవేరిస్తే,

ప్రజలను ప్రభుత్వం ఆకట్టుకోగలుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇక కరెంటు విషయానికి వస్తే, ఈ సంవత్సరం పవర్‌కి చాలా లోటు ఉంది. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో నీరు లేదు. 13 గంటలు యధేచ్ఛగా, నిరాటంకంగా విద్యుత్ సప్లయి ఉండాలని ఇప్పటి అధికారం పక్షంవారు ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంటే చంద్రబాబు నాయుడుగారు, అశోక గజపతిరాజుగారు, మాధవరెడ్డిగారు మేము అంతా అప్పుడు కలిసి ఆందోళన చేశాము. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. కనీసం 9 గంటలయినా అన్-ఇంటరప్టెడ్ సప్లయి అందించాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. రెండు తులలో మొదట్లో ఉన్న ఆందోళన ఇప్పుడు లేదు. నేను కూడా ఒకప్పుడు ఆందోళన చేసి ముఖ్యమంత్రిగారికి కూడా అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. There is some improvement. రోజు ఏదో తెప్పించుకుని ఏదో ప్రయాత్నాలు చేస్తున్నారు. అది మంచిదే. అక్కడక్కడ కొన్ని లోపాలు జరుగుతున్నాయి. ఈనాడు నేను గమనించాను. చదువుకునే పిల్లలు తెల్లవారుజామున 5 గంటలకు కరెంటు పోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉదయం ఆరు గంటలకుకాని తెల్లవారదు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. కనీసం మధ్యాహ్నం అయినా కరెంటు కోత విధిస్తే ఇబ్బంది ఉండదు. పరీక్షలకు వెళ్లే పిల్లలుంటారు, ఈ విధంగా ఉదయం 5 గంటలకే పవర్‌కట్ ఉంటే ఏలా? 6 గంటలకు పవర్ కట్ చేయమనండి. ఈ విధంగా తెల్లవారకముందే చేయడం అన్యాయం. ఇది పరీక్షల సీజన్. హైదరాబాదులో నేను చూస్తున్నాను. సాయంత్రం ఐదున్నర గంటలకే వీధి దీపాలు వెలుగుతూ ఉంటాయి. ముఖ్యమంత్రిగారు వెళ్లేదారిలో కూడా అలాగే ఉంటుంది. నేను అప్పుడప్పుడూ జూబ్లీహిల్స్‌నుంచి వారి ఇంటి వైపు వెళుతూ ఉంటాను. నేను చూశాను. అప్పుడు వెలగడం అనవసరం. ఇది ఎండాకాలం కదా, అప్పుడు బాగానే ఉంటుంది. ఆరు, ఆరుంపావుకి వెలిగితే ఫరవాలేదు. ముందే వెలగడం వల్ల వేస్టేజీ ఎక్కువ అవుతుంది. అంతేకాకుండా సెక్రటేరియట్ ప్రక్కన కూడా చూస్తూ ఉన్నాము. అక్కడ కూడా ఉదయమే పవర్ కట్, ఏడు గంటలవరకూ పవర్ ఉండదు. చదువుకునేవారి విషయం కాబట్టి అరగంట సేపుపవర్‌కట్ తగ్గించ మనండి. సాయంత్రం ఆరు, ఆరున్నర 5.50 కల్లా చీకటి పడుతోంది. పరీక్షల సమయం కాబట్టి ఈ ఒక్క నెల అయినా సా. సాయంత్రి వేళ్లల్లో కరెంట్ తీయకుండా ఉండాలని కోరుతున్నాను. వర్షాలు పడడం లేదు. వర్షంపైన ఆధారపడిన ప్రాజక్టులు మనం కట్టుకొన్నాము. ముందు మాపు మనకే ఉంటే హైడల్ ప్రాజక్టులకు బదులు గ్యాస్ బేస్‌డ్ ప్రాజక్టులు, నాఫ్తా బేస్‌డ్, బొగ్గు మొదలైన వాటి గురించి ఆలోచించే వారం. అలా చేసి ఉంటే ఇప్పుడు ఇబ్బంది పడే వారం కాదు. మినీ హైడల్ ప్రాజక్టుల గురించి మీటింగ్స్ పెట్టుకొన్నాము. హిందూజా వారు విశాఖపట్టణంలో 1040 మేగావాట్ల ప్రాజక్టు కడతామంటే మా పార్టీతో సంప్రదించి కన్‌సల్ట్ చేసి చెప్పాము. ఎ.పి.ఎస్.ఇ.బి.ని చేతన్నెనంతవరకు నీర్వీర్యం చేయకుండా చేసినట్లయితే వి ఆర్ కమిటెడ్ టు ఇట్. నీర్వీర్యం చేస్తే వి వీల్ ఫైట్ అగేనెస్ట్ ఇట్. ఈ రాష్ట్రాభివృద్ధి కోసం ఈ ప్రాజక్టులు కావాలీ వస్తే, ఎవర్నైనా పెద్దలు వచ్చి ఏర్పాటు చేస్తామని చెపితే అందులో న్యాయబద్ధంగా కౌంటర్ గ్యారెంటీ ఇచ్చి భవిష్యత్తులో ఇంత రేటుకి కొంటాము అంత రేటుకి కొంటామనే హామీ, లాభాలు పెద్ద పెద్ద వారికి ఇచ్చే లాభాలు షరతులు లేకుండా మన రాష్ట్రాభివృద్ధికి చేసే ప్రయత్నాలకు మేము చేయూత నిస్తాము. గతంలో ఈ ఎలక్ట్రిసిటీ పబ్లిక్ సెక్టార్‌లోనే ఉండాలని కోరాము. కాని, నేడు

రాష్ట్రాభి వృద్ధి నిమిత్తమై నేను ప్రయివేటు సెక్టార్‌లో పెట్టినా ముందుకు పొమ్మని చెపుతున్నాము. మంచి వైపుకి ప్రయాణము చేయాలి. అందుకని పవర్‌కి సంబంధించి గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలను మేము బలపరుస్తున్నాము.

, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగా లేదు. First time in the history of Andhra pradesh Assembly. ఈ బడ్జెటు సాంక్షిటో క్వశ్చన్ చేసే విధంగా సుమారు 600 కోట్ల రూపాయలు హ్యూజ్ చేశాము. because we could not mobilise funds. నాకు ఆశ్చర్యం వేసింది. విమర్శించాము. కానీ తప్పని పరిస్థితులలో హ్యూజ్ చేశారు అని భావించాము. కానీ మొబిలైజేషన్ వైపు ప్రయత్నం చేయాలి. ఎందుకని ఇటువంటి అత్యాశలకి పోయాం? సేల్స్ టాక్స్ వస్తుందనీ, ఇంకా వేరే రూపంలో వస్తుందని ఎందుకు పొరపడ్డాము. We are answerable to the public. నిన్న బడ్జెటు ప్రసంగములో చెప్పారు. ఈ బడ్జెటుకి సాంక్షిటీ ఏమిటి? వారు ఇక్కడ అధికారంలో ఉన్నప్పుడు చెప్పారు. diversion to the tune of 600 crores of rupees అని 600 కోట్లు డైవర్షన్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు. దీనిని బాగు చేసుకోవాలి. రిసోర్సెస్ మొబిలైజ్ చేసుకోవాలి. మొబిలైజ్ చేసే వైపు చిత్తశుద్ధితో జరిపే ప్రయత్నం ఈ గవర్నర్‌గారి ప్రసంగంలో కనిపించ లేదు. సెంటర్ స్టేట్ రిలేషన్స్ చదివి వివరకు మేము బలపరిచామని చెపుతున్నాను. కానీ, మొబిలైజేషన్ విషయంలో ఎక్కడ ట్యాప్ చేస్తే మంచిదో ఆలోచించి సైంటిఫిక్ అవుట్‌లుక్‌తో, ఉన్న వారిపై పన్నులు వేసే విధానం చేయాలి. సామాన్య ప్రజలపై ఈ భారం పడకూడదు. పన్నులు వేయకుండా ఏ ప్రభుత్వం మన లేదు. పన్నులు వేయవలసిన చోట వేయాలి అని కోరుతున్నాను.

ప్రత్తి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పొగ్రున్న శ్రీ కొడేల శివప్రసాద్ రావుగారు చెప్పారు. అన్ని పార్టీల వారం కలిసి, రైల్ రోకో, రాస్తా రోకోలు చేయల్సిన పరిస్థితి వస్తోంది. ప్రతి రైతు దివాళా తీసాడు పొగాకు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ పంటలు పండించే వారికి గిట్టుబాటు ధర ఇవ్వడానికి మన చేతుల్లో ఉన్న మేరకు మన మార్కిఫెడ్ ద్వారా ఏ మేరకు సహాయం చేస్తున్నామనే అంశం తెలియాల్సి ఉంది. గవర్నర్ ప్రసంగంలో ఈ రైతాంగం పడే బాధలు వారికి రెమ్యునరేటివ్ ప్రైస్ రానటువంటి అంశాల్ని ఇంకా స్పష్టముగా ఒప్పుకోవడం ద్వారా చెప్పాల్సింది. ఎందుకంటే ఇది సెంట్రల్ గవర్నమెంటు పైన, సి.సి.ఐ. పైన ఆధారపడి ఉంది. దీన్ని మరింత స్పష్టముగా చెప్పి ఉంటే బాగుండేది.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్స్ పంచినందుకు చాలా సంతోషంగా ఉంది. ల్యాండ్ రిఫాం చట్టంలో ఇంకా మార్పులు తేసుకువచ్చి పేద ప్రజలకు ఇవ్వాలి. మినిమం వేజస్ ని ఒక అనార్గనైజ్‌డ్ సెక్టర్‌గా గుర్తించాలి. కానీ అవేవీ ఈ ప్రసంగంలో చోటు చేసుకోలేదు.

షాప్ వర్కర్స్ గురించి, సినిమా కార్మికుల గురించి, కార్పెంటర్స్ గురించి, వీవర్స్ గురించి అసలేమీ చెప్పలేదు. బలహీన వర్గాల పార్టీగా చెప్పుకోనే మీ పార్టీ బలహీన వర్గాలకు సంబంధించిన అంశాల గురించి చోటు వేసుకోలేదు. డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం చాలా చోట్ల ఉంది. మెదక్, రంగారెడ్డి జిల్లాలలో వర్షాలు వస్తే ఆ నీటిని ఉపయోగించుకొని పంటలు పండించుకోవడానికి కరెంటు లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కరువు కాటకాలు ఉన్నాయి. డ్రాట్ కండీషన్స్ ఉన్నాయి. రెవిన్యూ విలేజ్‌ను ఒక యూనిట్‌గా తీసుకొని మంచినీరు సప్లయి చేసే విషయమై ప్రయత్నం లోపించింది అంటున్నాను. గవర్నర్ ప్రసంగంలోని చివరి భాగాలను మేము వెక్కం చేస్తున్నాం. సర్కారియా కమీషన్ ద్వారా సెంటర్ స్టేట్ రిలేషన్స్‌ని రీ మాడిఫై చేయాలని, రాష్ట్రాలను మునిసిపాలిటీలుగా మార్చి అన్నీ తమ గుప్పెట్లో పెట్టుకొని ఫెడరల్ స్ట్రక్చర్ అని, యూనిటరీ నేచర్ అనీ, చెపుతూ క్రమ క్రమేణా Education, forests and everything has been taken away by the Centre. ప్రతీ దానికి కేంద్ర ప్రభుత్వం దగ్గరకి వెళ్ళాల్సి వస్తోంది. ఇది మా డబ్బు మేము ఇవ్వకపోతే ఎక్కడికి పోతారు? మేము అప్పు ఇవ్వక పోతే ఏమి చేస్తారు? అని ఒక ఎక్స్‌పరిమెంట్ చేశారు. రిజర్వ్ బ్యాంకు ద్వారా చెదిరించడానికి ప్రయత్నం చేశారు. మనకు 1012 కోట్ల రూపాయలు కేంద్రం నుంచి రావాల్సిన అవసరం ఉన్న సందర్భంలో రిజర్వ్ బ్యాంకు వాట క్రింద 127 కోట్ల రూపాయల అప్పు ఉంది. ఓ.డి. ఉంది. "We don't honour your cheques" అంటే ఈ స్టేట్ గవర్నమెంటుని ఎంత అగౌరవ పరచడానికి ప్రయత్నం చేశారో తెలుస్తోంది. తమ గుప్పెట్లో అధికారం ఉందని మనకు ఇవ్వాల్సిన వాటాను బిగపట్టుకొని రిజర్వ్ బ్యాంకు ద్వారా బెదిరించడం జరిగింది. సెంటర్ స్టేట్ రిలేషన్స్ ఉపయోగ పడిందా? నాకు తెలిసిన మేరకు ఇట్ షుడ్ బి రీ కోడిఫైడ్. అందుకే నేను గవర్నర్‌గారి ప్రసంగాన్ని బలపరుస్తున్నాను. 22వ పేజీలో ఉన్న దానిని చదవుతాను. దానిని మా పార్టీ తరపున 6.00 సా. అభినిస్తున్నాను. 22వ పేజీలో Sir, there was mention about recent disclosures of corruptionఇది కూడా అవసరమైందే. దేశం అంతా హవాలా హవాలా అంటూ వుంటే, మన గవర్నరుగారు కూడా ఆ వివాదంలో పడతారేమోనన్న అనుమానాస్పద పరిస్థితుల కలగనీయలేదు. కేంద్రానికి, రాష్ట్రానికి వున్న రాజ్యాంగపు స్టేటస్‌ను ఈరోజు మన గవర్నరుగారు నీలబెట్టుకుంటూ వున్నారు. అయితే రాజ్యం అంతా తమ చెప్పుచేతల్లోనే వుండనుకోవడం పద్ధతి మంచిదీకాదు. ఈ రాష్ట్ర, కేంద్రాల మధ్య సమస్యయం అన్నది రాష్ట్రాన్ని స్ట్రెంతెన్ చేసేదీలా వుండాలి.

Regarding Centre State Relations, in the third paragraph it was mentioned that "my Government is committed to upholding the right of the State and it status as originally envisaged in our Constitution.

The Government is deeply concerned about centralisation of powers - administrative, legislative and financial, in the Union Government. It is a mistaken notion that the country is strong only when the Centre is powerful. The Government believes that the harmonious Centre State Relations are crucial for the preservation of the unity and the integrity of our country, specially with its diverse linguistic, religious and cultural identities. అధ్యక్షా, మనకు చాలా అనుభవాలు వచ్చాయి. భాష, కులం, మతం అన్న భేదభావాలు మొన్న బాబ్రీ మసీదు అనుభవంతో దేశాన్ని పీల్చి పీప్పి చేసే ప్రమాదమని తెలియడేసింది. కనుక సెంటర్, స్టేట్ రిలేషన్స్ బాగా వుండేలా వుండాలి. లేకపోతే రాష్ట్రం ముక్క చెక్కలయ్యే ప్రమాదం వుంది. ఇక్కడ కూడా ఒకప్పుడు ప్రత్యేక తెలంగాణా, ప్రత్యేక ఆంధ్రకావాలంటూ గొడవలు చేశారు. ప్రత్యేక్ష రాయల సీమను కూడా కోరేవారే. దేశ సమైక్యతను కాపాడటమే మన లక్ష్యం. అందులో నూతన ఒరవడిని సృష్టించే విధంగా గవర్నరుగారు ప్రసంగించారు. అందుకు నేను హర్షిస్తున్నాను.

Sir, our State is endowed with rich natural resources. గోదావరి నది మా జిల్లాలో దాదాపు 200 కి.మీ. ప్రవహిస్తున్నది. ఆ ప్రవాహం మూలంగా వరంగల్ జిల్లా ఏటూరు నాగారం నుంచి, పాపికొండల వరకూ, ఈస్టు, వెస్టు గోదావరి జిల్లాలు గోదావరి వరదల వల్ల కోటాను కోట్ల రూపాయల నష్టం జరుగుతున్నది. అలాగే లక్షలాది క్యూసెక్కుల నీరు కోల్పోతున్నాం ఈ ముంపు మూలంగా, మన పరిస్థితి ఎలా ఉందంటే "అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని" అన్నట్లుగా వుంది. మనకు వచ్చే నీటిని మనం ఉపయోగించుకోలేక పోతున్నాం. మనకు 2 వేల సంవత్సరం వరకు కృష్ణాజలాలపై హక్కులు ఉన్న, ప్రాజెక్టులు లేక మనం దానిని ఉపయోగించుకోలేకపోతున్నాం. అయినా కొన్ని ప్రాజెక్టులను సాధించి పెట్టినట్లుగా ప్రకటించబడిన మంత్రిగారి ప్రకటనకు మేము హర్షం ప్రకటించలేదు. కారణం అవి ఇంకా కేంద్రం నుండి క్లియర్ అయి రాలేదు. ప్రెస్ రిలీజ్ మాత్రమే చేయబడింది. అది అప్పు. ఈ విషయం అలా వారు చెప్పడం తప్పే, వారే కాదు నేనూ చెపుతున్నాను. ప్రెస్ రిలీజ్‌మీద ఆధారపడి మోసగిస్తున్నారా? once you declare that these are cleared.. ఇక యిప్పుడు ఎలక్షన్ కమీషన్ మనకు అడ్డు వస్తున్నది. మరి ఈ విషయంలో ఏమి సమాధానం చెపుతారు? ఈ ప్రాజెక్టులు రాలేదు. మరి సాధించిందేమిటి? It is an issue before the people, it is an issue before the electorate. వారికి మీరు సమాధానం చెప్పాలి. అందరూ ప్రాజెక్టులు వచ్చాయని భ్రమపడ్డారు. ఏదో వరుసగా చెప్పుకుపోవడం కాదు. వాళ్ళకు సమాధానం చెప్పాలి. Sir, it was rightly mentioned that our State has a vast reservoir of natural and human resources. The Government is committed to the full development of these

resources to usher in an era of accelerated growth which would qualitatively transform the lives of all sections of the society. My Government seeks your support and co-operation to achieve this sacred task. మన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నా ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమానికీ మీ అందరి సహాయం రావాలని శ్రీ వెంకయ్యగారు అన్నారు. మరి రాష్ట్రంలో ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడంకోసం ఏ మేరకు ప్రయత్నం చేస్తున్నారో, అలాంటి మంచి, ప్రభావాన్ని ప్రయత్నాలన్నిటికీ మా సంపూర్ణ మద్దతు మీకు ఎప్పుడూ వుంటుంది. అది ఎలక్షన్స్ కోసం చేయడం కాదు ఎన్నికల ఎప్పుడు వుంటే అది పాయింట్ గా పోరాటంలో మాకు ఎప్పుడూ లేదు అయితే ప్రతి మంత్రిత్వశాఖా మా పార్టీ పార్టీ ఏర్పాటుగా ఉండాలని That is not the point. It is temporary phenomenon. But we always uphold the larger interests and overall development of the State. Sir, it is because of the struggle that we have gone through. Sir, we may not achieve power, but... మా పాలనను మేము ఎప్పుడూ శక్తివంతంగా నిర్వహించాము మా త్యాగం ఎప్పుడూ వృధాపోలేదు. నిజం రాచరిక వ్యతిరేక పోరాటంలో మాకు చాలా చారిత్రక బాధ్యత వుంది. అలాంటి నాయకులు మావద్ద వున్నారు అట్టడుగున వున్న పేదలు చప్పట్లు వేసుకునే స్థితిలేని చెప్పులు వేసుకునే పరిస్థితిని, హోటల్‌లో సమానంగా కూర్చునే పరిస్థితినీ కల్పించాము. అయితే యింకా కొంత అంటరానితనం వుందనుకోండి అయినా అగౌరవ పరచే పరిస్థితులు చాలా వరకు నేడు నశించాయి.

Mrs. Indira Gandhi, when she was in minority during the Congress split, asked the support from both the Communist Parties. We supported her. పూర్వం పరిస్థితులను మరిచిపోకూడదు. ఇన్ కండిషనల్‌గా ఎవరికో సపోర్ట్ చేసి నమస్యలేదు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నది రాష్ట్ర, కేంద్ర మధ్య వుండవలసిన సంబంధాల విషయంలో కొంత సహనంతో మూవ్ చేయాలి. మరదృష్టవశాత్తూ సెషన్స్ సమయం తగ్గిపోయింది ఎక్కువ మాట్లాడలేకపోతున్నా, గవర్నరు ప్రసంగంలోనే మంచిని పంచిగా శిరసావహించే పార్టీ మా పార్టీ. మార్పులు జరుగుతూ వుంటాయి అందరూ మంచినీ ఎప్పుడూ బలపరిచాలనే, మేము బలపరుస్తున్నామనే తెలుపుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వేంకటేశ్వర రావు - అధ్యక్షా గవర్నరుగారు సభలో చేసిన ప్రసంగానికి సంబంధించి, విధానానికి సంబంధించి మాసినట్టయితే అది వారి ప్రభుత్వ విధానాలను ప్రతిబింబించేదిగా వుంటుంది అందులో అయిన అనేక విషయాలను తప్పకుండా నేను కొత్త రూపంలో గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ తీర్మానంపై నా సవరణలు యిచ్చాను ఈ సవరణలు ఆమోదించడం ద్వారా గవర్నరుగారి ప్రసంగాన్ని మరింత బలపరచినట్లు అవుతుంది

1. మొట్టమొదటిగా గత 5 సంవత్సరాలుగా దేశంలోనూ, రాష్ట్రంలోనూ సరళీకృత నూతన ఆర్థిక విధానం, నూతన పారిశ్రామిక విధానం అన్న పేరుతో శ్రీ పి.వి. నరసింహా రావుగారు తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రవేశపెట్టారు. వాటియొక్క మంచి ప్రభావం కాని చెడు ప్రభావం కాని తప్పనిసరిగా ఈ దేశంలోని అన్నీ రాష్ట్రాల పైన పడుతుంది. ఆ విషయంలో రాష్ట్రం అతీతం కాదు. అది ఏరకంగా పడుతుందో మనవిచేస్తాను. ముఖ్యంగా మన రాష్ట్ర ఆర్థిక ధోరణి పరిశీలించినట్లయితే 1980-81 ధరల ఆధారంగా తలసరి ఆదాయం తగ్గుతూ వచ్చింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక ధోరణిలో సమీక్ష భాగం అని నేను చెబుతున్నాను. 1990-91లో తలసరి ఆదాయం 1779 రూపాయలు ఉండగా 1991-92 నాటికి 1788 రూపాయలు మాత్రం ఉన్నట్లు చెప్పారు. ఇది 1992-93లో 1761 రూపాయలకు పడిపోయింది. ఇది తగ్గుతా వస్తుందా? పెరుగుతా వస్తుందా అని అడుగుతున్నాను. తలసరి ఆదాయం పడిపోయింది అనేది చాలా స్పష్టంగా చెబుతున్నాను. 1996-97లో కొంత పెరిగింది అని చెప్పి మాపించారు. ఏది ఏమైనా 1994-95 వచ్చేసరికి 1855 రూపాయలకు పడిపోయింది 1996-97లో ఉన్నటువంటి పరిస్థితికంటే. ముందు ఉన్నటువంటి పరిస్థితిని చూసినట్లయితే తలసరి ఆదాయం పడిపోయింది. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి నూతన ఆర్థిక విధానాలే దాని ప్రభావం ఈ రాష్ట్రం మీద కూడా పడింది. వారియొక్క దుష్పలితం ప్రత్యక్షంగా అనుభవిస్తున్నాము. ప్రతి సంవత్సరం నిత్య జీవితవసర వస్తువుల ధరలు, పారిశ్రామిక వస్తువుల ధరలు, ఏధరలు చూసినప్పటికి 18 నుంచి 20 శాతం వరకు పెరుగుతున్నాయి. మన అంచనాలు కూడా తెలియ చేస్తున్నాయి. వ్యవసాయ రంగం నుంచి వచ్చే స్థూల ఆదాయం తగ్గుతుంది. ప్రస్తుతం ధరల ప్రకారంచూస్తే ఈ రంగం నుండి 1991-92లో వ్యవసాయ ఆదాయం 36.8 శాతం వచ్చింది. అదే 1992-93, 1993-94 సంలో 34.4 శాతానికి వచ్చింది అంటే ఆదాయం పడిపోయింది. 1994-95లో ఎదో కొంత 35, 36 శాతం అనుకొంటే 1996-97 వచ్చే సరికి మరింత పడిపోయింది. అంటే దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ క్రమక్రమేణా సంక్షోభంలో కూరుకుపోతుంది. దానిలో భాగంగా ఈ రాష్ట్రం కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుందని చెప్పవలసిన అవసరం ఉంది. నా ప్రక్కన ఉన్న సోదరులు (కాంగ్రేస్ వారు) తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అప్పుల భారంతో మునిగిపోయిందని చెబుతున్నారు. 1990 నాటికి అప్పులను కలుపుకొంటే 4 వేల కోట్ల రూపాయలు అప్పువుంటే కాంగ్రేస్ ప్రభుత్వం హయం 10 వేల కోట్ల రూపాయలకు పెరిగింది. ఒక్క 5 సంవత్సరముల కాలంలో 6 వేల కోట్ల రూపాయల అప్పుపెరిగింది. ఈ కొత్త ఆర్థిక విధానాలవల్ల దేశం ముందుకు పొతుందా వెనుకకు పోతుందా అని నేను అడుగుతున్నాను. నూతన సరళీకృత ఆర్థిక విధానం వల్ల పారిశ్రామిక విధానాల వల్ల వచ్చిన ఫలితమే కాని నా సోదరులు చెప్పినట్లుగా తెలుగుదేశం పరిపాలనలో పెరిగిపోవడం కాదు. ఈ రాష్ట్రంలో 5 సంవత్సరాలలో మొత్తం 6 వేల కోట్ల రూపాయలు అప్పు పెరిగింది. ఇవాళ కేంద్ర ప్రభుత్వంయొక్క ఆదాయ పరిస్థితి ఎలా ఉంది అంటే ఒక లక్ష, 10 వేల కోట్ల రూపాయలు ఆదాయం ఉంటే, వడ్డీతో అసలులో కొంత

భాగం కట్టడానికి 12వేల కోట్ల రూపాయలు అవసరం అయింది అంటే మన ఆర్థిక మంత్రిగారు కానీ ప్రధాన మంత్రిగారు కానీ ఇతర దేశాల నుంచి అప్పులు తెమ్మకోకపోతే వారి జీతాలు కూడా రావు. మన అప్పుల భారం చూసినట్లయితే గత కాలంలో కలిపి మూడు లక్షల కోట్ల రూపాయలు ఉంటే ఒక్క 5 సంవత్సరాల కాలంలో 5 లక్షల కోట్ల రూపాయలకు దేశంయొక్క అప్పు పెరిగింది. మన దేశ జనాభా 85 కోట్లు ఉంటే తలసరి అప్పు మన అందరి తలలు తాకట్టు పెట్టి కేంద్ర ప్రభుత్వం అంత అప్పు తీసుకొచ్చింది. దాని వల్ల అనేక వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయినాయి. నిరుద్యోగం పెరిగింది. పరిశ్రమలు మూతపడ్డాయి. లక్షలాది మంది కార్మికులు బజారున పడ్డారు. వ్యవసాయ కార్మికులు, పారిశ్రామిక ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులంతా సహా సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితి వచ్చింది. అందుకని నూతన ఆర్థిక విధానం వల్ల మనకు 400 కోట్ల రూపాయలు కొత్త విదేశీ వనరులు లభిస్తాయి అని చెప్పుకోవడం ఏదయితే ఉన్నదో క్రమక్రమేణ అదే పరిస్థితి ఉంటుందని చెప్పడానికి వీలులేదు కాబట్టి వాటియొక్క దుష్పలితాలు రాష్ట్రం మొత్తం మీద ఎలాపడతాయో చెప్పవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద కుడా ఉంది కేంద్ర ప్రభుత్వం అనుసరించే ఆర్థిక విధానం వల్ల ఎట్లా రాష్ట్రాలు సంక్షోభంలో పడుతున్నాయో కనీసం ఆ రాష్ట్రాలు చెప్పుకోవాలి గవర్నరుగారి ప్రసంగంలో ఆ అంశం లేనందుకు సవరణ చేయాలని చెప్పి నేను ప్రతిపాదిస్తున్నాను. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం వైఖరి ఎలా ఉన్నదో ఇటీవలి ఉదాహరణ ఒకటి చాలు. రాష్ట్రానికి వివిధ వనరులు ద్వారా 1012 కోట్ల రూపాయలు రావాలి. 1012 కోట్ల రూపాయలు రావలసి ఉంటే కేవలం 120 కోట్ల రూపాయలు ఓవర్ డ్రాఫ్టు తీసుకొన్నారు అని చెప్పి రిజర్వు బ్యాంకు నోటీసు ఇచ్చే దశకు పోతే అది కేంద్ర ప్రభుత్వంయొక్క పక్షపాత వైఖరి కాదా అని నేను అడగుతున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో వరదలు వానలు వచ్చిన సందర్భంగా జరిగిన నష్టానికి కేవలం 21 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చి నేతులు దులుపుకొన్నారు అంటే కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏరకంగా భావించాలని చెప్పి నేను అడుగుతున్నాను. ఒక్క 5 సంవత్సరాల వ్యవధిలోనే 5 లక్షల కోట్ల రూపాయలు అప్పులు ఉంటే 10 లక్షల కోట్ల రూపాయలు దేశం అప్పుల భారంలో మునిగింది. ఇతర దేశాల నుంచి అప్పులు తెమ్మకోకుండా జీతాలు కూడా తీసుకోలేనటువంటి పరిస్థితికి మన ప్రభుత్వం పోయింది. దానియొక్క దుష్పరిణామం మన రాష్ట్రం మీద పడింది. దానియొక్క వివక్షత మన రాష్ట్రం మీద పడింది. ఆ వ్యాఖ్యాన్ని కూడా గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొనక పోవడం సరైంది కాదు. అంతే కాకుండా ఈ రోజు సామాన్య ప్రజలు ముఖ్యంగా శ్రామిక వ్యవసాయ కార్మికులు సంఘటిత, అసంఘటిత పారిశ్రామికులు, ప్రభుత్వ ఉద్యోగులు తాత్కాలిక ఉద్యోగులు రోడ్ల మీద పడి రోజులు తరబడి ఆందోళన చేయుటకు కారు ఇవ్వాళ రిలేనిరాహార దీక్షలు, అమరణనిరాహార దీక్షలు చేస్తున్నటువంటి పరిస్థితి మనం చూస్తున్నాము. మన రాష్ట్ర ఆర్థిక సంక్షోభ వైఖరికి కారణం చెప్పగలిగామా అని నేను అడుగుతున్నాను. ఇదంతా నూతన ఆర్థిక విధాన దుష్పలితాలు కావా అని నేను అడుగుతున్నాను. ఇలాంటి విషయాలు కూడా గవర్నరుగారి ప్రసంగంలో చేర్చనందుకు నేను ఈ ప్రసంగానికి సవరణను ప్రతిపాదిస్తున్నాను. ఇప్పుడు రాష్ట్ర విద్యుత్‌బోర్డు విషయంలో ప్రభుత్వ విధానాలు, చెటపటాయింపులు ధోరణి ఎలా ఉన్నదో చెప్పి దానికి ప్రయత్నిస్తాను. విద్యుత్ ఉత్పాదనలో

6.20 సాం. పనిచేసేటటువంటి కాంట్రాక్ట్ లేబర్ సిస్టమ్‌ను రద్దుచేయాయలని చెప్పి చట్టం చెపుతూ ఉంది. అందులో ఉత్పాదక రంగములో ఉన్నటువంటి వారిని తాత్కాలిక ప్రాతిపదిక మీద ఉంచకూడదు వారిని పెర్మనెంట్ చేయాలని చట్టం నిర్దేశిస్తూ ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకనో ఆ విషయాన్ని తత్సారం చేస్తోంది. దీనిలో సంప్రదింపులు జరిపారు, వారిని తీసుకుంటామని చెప్పారు. మళ్లీ ఈ నాటికి కూడా ఆ కార్మికులను రెగ్యులరైజ్ చేయని పరిస్థితి ఉంది. వారిని మిమ్ములను పీకిపారేస్తామని చెప్పే పరిస్థితికి పోతూ ఉన్నారు. కాబట్టి ఈ విషయాన్ని దీనిలో చేర్చాలి, మేము సవరణ ప్రతిపాదించాము. పోతే ఇప్పుడు మనము ముఖ్యంగా కొత్తగా ఇరిగేషన్ ప్రాజక్టులు ఏవయితే ఉన్నాయో, ఈ ఇరిగేషన్ ప్రాజక్టులు వీరు చెప్పారు. పేదలకు భూములు పంచాలని మీరు దీనిలో చాలా స్పష్టంగా చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి – మనది వ్యవసాయక దేశం కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తగిన సౌకర్యం కల్పించే గ్రామీణ ప్రాంతములో అర్థిక పరిస్థితి బాగుపడితే తప్ప రాష్ట్రం బాగుపడదని చెప్పి చెప్పిన వాక్యం చాలా స్పష్టముగా చెప్పారు, సంతోషం. మేము ఆహ్వానిస్తున్నాము, అందుకే అభినందిస్తున్నాము. అందులో తొలిదశగా ముఖ్యమంత్రిగారు నీజామాబాదు జిల్లాకు వెళ్లి వ్యధాగా పడి ఉన్న 12 వేల ఎకరాల భూమిని, అందులో ఒక ఆరు వేల ఎకరాలను అక్కడికక్కడే పట్టాలు ఇచ్చి వచ్చినందుకు నేను మా పార్టీ తరపున అభినందిస్తున్నాను. మంచి చర్య. అదే పిధంగా చల్లపల్లి వెళ్లి 2500 మందికి ఇళ్లపట్టాలు – అది కోర్టులో ఉందనే పేరుతో చల్లపల్లి రాజా దక్కకుండా చేయాలనే ప్రయత్నం చేస్తే కోర్టులో దెబ్బలాడుతూనే 2500 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చివచ్చారు, మేము ఆహ్వానిస్తున్నాము. ఇదేనా అని నేను అడుగుతున్నాను ఈ రాష్ట్రములో ఉన్నటువంటి పాలం. కాదు, ఇంకా ఉంది. ఈ రాష్ట్రములో అందరం ఆందోళన చెందుతూ ఉన్నాము. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వం దాకా భూసంస్కరణల గురించి నోక్కి నోక్కి చెపుతున్నారు. ఈవేళ కేంద్రం మొన్నీమధ్యే ఒక ఆర్డరే వేసింది రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని. కాని మన రాష్ట్రములో భూసంస్కరణల చట్టానికి ఏ రకంగా బూజు పట్టిందో నేను చెప్పవలసిన పనిలేదు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చి దాదాపు 10 సంవత్సరాలు అయింది. దానిని అమలుజరిపితే ఇంకా ఏడు లక్షల ఎకరాల పాలం మనకు దొరుకుతుంది. ఆ వైపు నుంచి మీరు ప్రయత్నం చేయాలని చెప్పి నేను రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. ఆ రకంగా ఇవ్వడం వల్ల కనీసం మూడు లక్షల కుటుంబాలకు నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. దానితోపాటు దేవాలయ భూములు ఉన్నాయి. దేవాలయ భూములు గ్రామీణ ప్రాంతములో ఉన్నటువంటి భూస్వాములు చేతుల నుంచి – ఒకవేళ బలహీనుల చేతిలో ఉంటే వారికే ఇస్తామని చెప్పారు. బాగానే ఉంది. ఇళ్లస్థలాలకు స్థలం లేని దగ్గర ఆ భూములను కూడా ఇళ్లస్థలాల క్రింద ఇవ్వవచ్చునని తీవ్ర తీసుకువచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అది ఒక రకమైన మంచి చర్య. దానితోపాటు ప్రభుత్వ మీగులు భూములు ఉన్నాయి. చాలా చోట్ల ఇడివరకే వారు పదిలిపెట్టిన పాలాలు. సీలింగ్ క్రింద పెట్టబడిన పాలాల పట్టాలు ఏమో రైతుల చేతిలో ఉన్నాయి. భూములు వారి చేతిలో ఉన్నాయి. గత సంవత్సరం వర్షం జరిగినప్పుడు ఏ జిల్లాలో ఎంత ఉందో సాధారణంగా లెక్క ఇచ్చాము. ఆ భూములను

కూడా స్వాధీనం చేసుకొని వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇ రకంగా రైతులకు ఇవ్వవలసిన అవసరం ఉంది. పోతే ఫారెస్ట్ భూములు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో ఫారెస్ట్ భూములు ఎన్ని ఉన్నాయో లెక్క వేయమంటే చెట్లు పెరగకుండా ఇతర ఉత్పత్తులు లేకుండా ఉన్నవి 90 లక్షల ఎకరాల దాకా ఉందని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో 35 లక్షల ఎకరాలను వసంరక్షణ సమితులు ఏర్పాటు చేసి ఇస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటే అమ్మ పెట్టాపెట్టదు ఏడుక్కు తినినివ్వదని కేంద్ర ప్రభుత్వం వేఫ్ సెక్రటరీని ప్రాసిక్యూట్ చేస్తామని చెప్పి అడవుల పెన్న ఉన్నంతవంటి వారి యొక్క అధికారాన్ని ఉపయోగించుకొని చెదిరించింది కేంద్ర ప్రభుత్వం. ఇది ఏ రకమైన సబబు. కేంద్ర ప్రభుత్వం యొక్క వివక్షతా ధోరణి కాదా? లేకపోతే దీనిలో దురుద్దేశం లేదా ఈ ప్రభుత్వం ఎక్కడ బలపడుతుందోనని భయం కాదా అసీ చెప్పి నేను అడుగుతున్నాను. అయితే వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేసి వాతావరణం సమతుల్యం పాటించే దానికి చెట్లు పెంచడం, దానితోపాటు దాని మీద వచ్చే ఆదాయం అనుభవిస్తూ అవి కొట్టుకోకుండా అనుభవించేదానికి అవసరమైన సూచనలు చేస్తున్నారు. చాలా మంచి చర్య. అటవీ ప్రాంతములో మామిడి చెట్లు పెంచుకూడదని ఉంది. దానికి సవరణ తెచ్చారు. మామిడి చెట్లు పెంచడం ద్వారా మూడు నాలుగు సంవత్సరాలలో ఆదాయం వస్తుంది, కుటుంబానికి ఉపయోగపడుతుంది. నేరేడు పళ్లు, ఇలాంటి కొన్ని అవసరమైన మొక్కలు పెంచడానికి ఒక మంచి చర్య జరిగింది. అది ఆహ్వానించదగిన పరిణామమని చెప్పి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే, 8,500 చోట్ల మాత్రమే చేశారని చెప్పారు, ఇంకా చాలా చోట్ల చేయవలసిన అవసరం ఉంది. సుక్షేత్రమైన కొలాలు ఉన్నాయి. అక్కడ అడవీ పెరగదు, నిరుపయోగంగా ఉన్నాయి. కాబట్టి దీనిని వెంటనే మీరు చెప్పిన దానిని చెప్పినట్లుగా ఆచరణలో పెట్టినందుకు అభినందిస్తూ ఈ కృషి ఇంటటితో ఆగిపోరాదు, అది మరింత ముందుకు పోవాలని చెప్పి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక పోతే భూములకు సంబంధించినంతవరకు భూసంస్కరణల చట్టములో ఒక భాగం ఉంది. ఇదివరకు భూసంస్కరణలు వచ్చిన చోట కొత్తగా ఇరిగేషన్ ప్రాజక్టులు వస్తే దానికి కూడా సీలింగ్ పరిమితి నిర్ణయం చేయాలని చెప్పి చట్టములో ఒక భాగములో ఉంది. అది కూడా చేసినట్లయితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగుచేసే దానిలో భాగంగా మరికొంత అదనంగా పొలము దొరుకుతుందని చెప్పి, ఈ పని కూడా చేయాలని చెప్పి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా కొన్ని విషయాలు చూస్తే కేంద్ర ప్రభుత్వం యొక్క వైఖరి ఎంత తప్పుగా ఉందో తమకు మనవి చేస్తున్నాను. వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నాయి. ఈ వ్యవసాయ ఉత్పత్తులకు మారెక్కట్ సౌకర్యం సంపాదించవలసిన బాధ్యత ఎవరిది? వెంకటరెడ్డిగారు ఉన్నారు ఇక్కడ. బాపిరాజుగారు, ఇంకా లక్ష్మీనారాయణగారు, చాలా మంది ఉన్నారు. ప్రధానంగా మన దేశం వ్యవసాయక దేశం. ఈ దేశం వ్యవసాయకంగా అభివృద్ధి చెందితేనే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందితేనే కొద్దోగొప్పో నిరుద్యోగసమస్య పరిష్కారమవుతుందని చెప్పి, ఇంత లింక్ ఉందని చెప్పి మనము పదేపదే చెపుతున్నాము. వ్యవసాయ ఉత్పత్తులలో ముఖ్యంగా పత్తి ఉంది. ఒక రైతు పత్తినీ బాగా పండించాలంటే రు.10 వేలు పెట్టుబడి పెడతాడు. మినిమమ్ రు 5 వేలు,

మేగ్నిమమ్ రు· 10 వేలు, గత సంవత్సరం మన రాష్ట్రములో మూడు 18 లక్షల ఎకరాలలో పత్తి వేస్తే 27 లక్షల బేళ్ల పత్తి వచ్చింది· కాస్త ధర ఉంది· ఈ సంవత్సరం 24 లక్షల ఎకరాలలో వేశారు కాని ఉత్పత్తి మాత్రం 22 లక్షల బేళ్లకే పడిపోయింది· కారణం ఈ సంవత్సరం వాతావరణం సరిగా లేకపోవడం, దానికితోడు పురుగు మందులు, ఎరువులు వగైరా వాటిని వినియోగించకపోవడం···

(ఇంటరప్షన్స్)

పత్తికి గిట్టుబాటు ధర కాబట్టివలసిన బాధ్యత ఎవరిది? ఇప్పుడు మన దేశములో 125 లక్షల బేళ్ల పత్తి అవసరం· దానికితోడు మరొక 10 లక్షల బేళ్లు నిల్వ ఉంచుకోవలసిన అవసరం ఉంది· గత సంవత్సరం పత్తి ఎగుమతి చేయలేదు· దాని ఫలితంగా 176 లక్షల బేళ్ల పత్తి ఈ దేశములో నిల్వ ఉంది; పండిన పంటంతా కలుపుకుంటే, 10 లక్షల బేళ్లను మన అవసరాలకు పోను 10 లక్షల బేళ్ల పత్తిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి అవకాశం ఉంది· అందులో మన పత్తికి మంచి ధర ఉంది, కిలో రు· 40 అంటున్నారు కాని కేంద్ర ప్రభుత్వం····

(ఇంటరప్షన్స్)

ఆర్డరు వస్తే వచ్చిన తరువాత ఇస్తారా? వారి సమాధుల మీద ఇస్తారా, మీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు· నేను చెప్పేది అవాస్తవం అయితే మీరు చెప్పండి, నాకు ఏమీ అభ్యంతరం లేదు· ఎక్కువ మంది పేద రైతాంగము కావడం వల్ల ఈ వేళ బ్యాంకులు కాని, సహకార సంఘాలు కాని రైతులకు అవసరమైన అప్పులు కేవలం 30 శాతం మాత్రమే ఇస్తున్నాయి, 70 శాతం ప్రైవేటు పెట్టుబడిదారుల మీద అధారపడి బ్రతుకుతున్నారు· అందులో ఈ పత్తికి ఏనాడో ఇవ్వవలసింది, గత సంవత్సరం ఆర్డర్ వచ్చింది· ఇంతవరకు లేదు

6·30 సా· అధ్యక్షా, సి·సి·ఐ· అని మూడు అక్షరాల పేరుతో గవర్నమెంట్ ఇండియా ఒక సంస్థను ఏర్పాటుచేసింది, దాని పూర్తిపేరు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా· అది ఒక ఏజెన్సీ, ఏజెన్సీ అంటే దాని విధి ఏమిటి? ఏజెన్సీ అంటే మార్కెట్‌లోకి వచ్చి పత్తిని కొనుగోలు చేయాలి; రైతులకు వచ్చే ధర తగ్గిపోకుండా చూడాలి· కాని సి·సి·ఐ· పత్తిని కొనుగోలుచేయకపోవడంవల్ల ఆర్థిక ఇబ్బందులవల్ల గుంటూరులో ఒక రైతు, మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక రైతు, అదిలాబాద్ జిల్లాలో ఒక రైతు ఆత్మహత్య చేసుకొన్నారు· ధరలేక రైతుల పరిస్థితి హృదయవిదారకంగా ఉంది· ఈ విషయంలో ప్రభుత్వం ఏమిచేస్తోందని రోశయ్యగారి నాయకత్వాన కాంగ్రెస్‌వారు విజయవాడలో పెద్దఎత్తున ఆందోళన చేశారు· అయితే వారు ఏం చేశారో చెప్పకపోతే బాగాలేదు· ఎందకు పత్తిని కొనుగోలు చేయలేదంటే కోయంబత్తూరులో వున్న మిల్లు యాజమాన్యంతో లాలూచీపడి ఎగుమతి చేయడానికి వీలు తీసుకోలేదు· ఇది యథార్థమైన విషయమని

మనవిచేస్తున్నాను. ఏప్రిల్ నెలలో ఎగుమతి చేస్తామంటే అప్పటికి 70 శాతం మంది రైతులు తమ అవసరాలకు ఏదో ఒక ధరకు అమ్ముకోవలసివస్తోంది. ఈ పరిస్థితి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకుండా చేతులు ఎత్తివేయడం ఎరకమైన న్యాయమని అడుగుతున్నాను. మార్కెటింగ్ విషయంలో ఈ ప్రభుత్వం కూడా ఏంచేస్తోందని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రత్తిని విదేశాలకు ఎగుమతి చేయకుండా, సైగా ఇతర దేశాలనుంచి 5 లక్షల బేళ్లను దిగుమతి చేసుకొవడం ఏ రకమైన న్యాయమని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వంకూడా ఈ విషయంలో తరుగు ఏమీ సంబంధం లేదన్నట్టు వ్యవహరించడం ఏవిధంగా సమంజసమని అడుగుతున్నాను రాష్ట్ర ప్రభుత్వానికి మేము సలహా ఇచ్చాం, రాష్ట్ర ప్రభుత్వమైనా మార్క్‌ఫెడ్ ద్వారా కొంత ప్రత్తిని కొనుగోలు చేసినట్లయితే ఆ కారణంగా అయినా కాటన్ కార్పొరేషన్ ఇండియా మార్కెట్లోకి వస్తుందని చెప్పాం కాని వారు కొనడానికి తటపటాయించారు. కేంద్రమంచేమో 2500 రూపాయలకు కొనవలసిన ప్రత్తిని 2000 రూపాయలకు కొనడం వల్ల అమ్మనివ్వకుండా చేశారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య. అందువల్ల ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఏమీ బాధ్యతలేదని చెప్పడం సరైందికాదని మనవిచేస్తున్నాను.

అట్లాగే మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాలలోను మిర్చి పండించడం జరుగుతుంది. ఈ పంటలను మార్కెటింగ్ చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంది. ముఖ్యంగా శ్రీలంకకు, ఇతర బంగ్లాదేశ్‌కు దియ్యాన్ని ఎగుమతిచేస్తాం. లంకతో మన వాణిజ్య ఒడంబడిక 1986 జనవరితో తీరిపోయింది. మనం ఇప్పుడు మార్చిలో వున్నాం. ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఏం చేస్తోందో అర్థం కావడంలేదు. వివాదాలతో వాణిజ్య ఒప్పందం తీరిపోయాక తిరిగి ఒప్పందాన్ని చేసుకోకపోవడంవల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి రైతు పంటను పండించేందుకు 20 నుంచి 25 వేల రూపాయలవరకు పెట్టుబడి పెడితే అమాంతంగా 4 వేల రూపాయలు ఉన్నచోటి మిర్చి ధర 2500 రూపాయలకు పడిపోయింది. ఈ విషయాన్ని కూడా గవర్నరుగారి ప్రసంగంలో తడమనందుకు నేను సవరణను ప్రతిపాదించాను.

ఇక పొగాకు విషయంలో కూడా ఇన్ని ఎకరాలకంటే ఎక్కువ పండించకూడదని ప్రభుత్వం ఒక నిష్పత్తిని నిర్ణయించింది. ఐ.టి.సి. అందే ఒక పెద్ద గుత్త సంస్థ. దానికి అనేక పరిశ్రమలు ఉన్నాయి. అది కూడా ఆర్థిక వ్యవస్థను నడుపుతోంది వారు సరుకును కొనుగోలు చేయకుంటే మన ప్రభుత్వం ఏమీ చేయలేని దయనీయ పరిస్థితిలో ఉంది. ఫలితంగా ఈరోజున మిర్చి రైతులుగానీ, పొగాకు రైతులుగానీ ఆత్మహత్యలకు పాల్పడవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఇక వైద్యరంగం విషయానికి వస్తే మందుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి, మందుల కంపెనీలను నియంత్రించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. గత ఐదు సంవత్సరాలుగా చూస్తే మందుల ధరలు ఆరు రెట్లు పెరిగిపోయాయి.

ఈనాడు ఉస్మానియా హాస్పిటల్ పరిస్థితి చూస్తే అధ్వాన్నంగా ఉంది, ఎప్పటికి ఈ ప్రభుత్వం మునిసిపాలిటీలకు కూడా డబ్బు చెల్లించలేని పరిస్థితి ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో నీళ్లు బంద్ అయితే మేమంతా అది ప్రభుత్వమే, ఇది ప్రభుత్వమే ఇలా చేయడం ఏమిటని మేమంతా గోలచేస్తే కోట్ల విజయభాస్కరరెడ్డిగారు కొంత డబ్బు కూ్చారు. ఈనాటి పరిస్థితి కూడా అందుకు భిన్నంగా లేదు. ఉస్మానియా హాస్పిటల్‌కు మందులు అరువుగా ఇచ్చేవారు లేరు, 80, 90 లక్షల రూ.ల దాకా బకాయిలు ఉన్నాయి. రోగులే అవసరమైన మందులు కొని తెచ్చుకోవాలట. గాంధీ హాస్పిటల్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది. అట్లాగే తిండి పరిస్థితి కూడా ఉంది. ఇక నిమ్స్ విషయానికివస్తే గతంలో రామారావుగారి ప్రభుత్వం వున్నప్పుడు పేదవారికి రేషన్‌కార్డ్స్ ఆధారంగా 10 పర్సెంట్ వరకు ఉచిత వైద్యంచేసి ఆ ఖర్చును భరించాలన్నారు కాని, నిమ్స్ అది కూడా భరించే పరిస్థితిలో లేదు. దానిని సమర్థవంతంగా అమలుజరిపే దశలో కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యమా అని అక్కడ వుండే డైరెక్టరు కూడా పోయారు. ఫలితంగా నిమ్స్ ఎంత అధ్వాన్న పరిస్థితిలో ఉందో మనం చెప్పలేము. లక్షల రూపాయలు, కోట్ల రూపాయలు కావాలంటున్నారు. వైద్యం విషయంలో మనం ఎక్కడ ఉన్నామసే అడుగుతున్నాను.

ఇక గవర్నర్ ప్రసంగంలో శాంతిభద్రతల విషయం నామమాత్రంగా తడిమి ఊరుకొన్నారు. ఈవేళ రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు శాంతిభద్రతల పరిస్థితి కొద్ది మంది చేతులలో ఉంది. శాంతిభద్రతల విషయంలో అసలు ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో అర్థంకావడంలేదు. రాజకీయ పక్షాలవారిమీద దాడులు జరుగుతున్నాయి, నల్లగొండ జిల్లాలో 5, 6 గ్రామాలలో కాంగ్రెస్‌వారు బాంబులతో దాడులుచేస్తే పట్టించుకొనేవాడు లేడు. అదేరకమైన పరిస్థితి గుంటూరులో ఉంది, తెలుగుదేశం వారిమీద వారు దాడిచేస్తే వారిపై వేరు బాంబులతో దాడిచేశారు. ఎక్కడినుంచి వస్తున్నాయి ఈ బాంబులు, ఈ బాంబుల సంస్కృతి ఏమిటని అడుగుతున్నాను. దేశం మొత్తంమీద మన రాష్ట్రంలో విప్లవ పార్టీ అని ఒకటి ఉంది, అది కమ్యూనిస్టు పార్టీనుంచి విడిపోయిన వారితో ఆ పార్టీ ఏర్పడింది. వర్గ శత్రువుల నిర్మూలనద్వారా, సాయిధ పోరాటంద్వారా ఈ దేశంలో సోషలిజాన్ని సాధిస్తామని చెప్పుకొనే విప్లవ పార్టీ ఈరోజున 60 ముక్కలైంది. వారు ఎన్ని ముక్కలైనా మాకేమీ అభ్యంతరం లేదు. అసంతృప్తిలో వున్న ప్రజలను సంఘటిత పరచి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి మార్పు తేవాలే తప్ప తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం వస్తుందని చెప్పి ఈరోజు ఏంచేస్తున్నారో మీ దృష్టికి తెస్తున్నాను. నిన్నకాక మొన్న వరంగల్ జిల్లాలో అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ, రామారావు పార్టీతో సహా కాంగ్రెస్ పార్టీ, సి.పి.ఐ. పార్టీ మొదలైన పార్టీలకు చెందిన 22 మందిని ఒక చోటికి రమ్మని వారిని బస్సులో తీసుకువెళ్లి తెల్లవార్లూ తోమి, వాళ్లను బెయిన్ వాష్ చేసి వదలిపెట్టారు. వాళ్లను తమాషాగా కిడ్‌నాప్ చేశారట, కిడ్‌నాప్ చేసి ఏమీ చేయకుండానే వదలిపెట్టారట. ఇలాంటి పరిస్థితులు వుంటే అసలు ప్రభుత్వం ఉందా అని అడుగుతున్నాను. ప్రభుత్వ ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఏంచేస్తోందని అడుగుతున్నాను. పోలీసు శాఖగాని, సి.ఐ.డి. శాఖగానీ సామాన్యుడు ఏ తప్పు చేయకున్నా వాడి ఇంటిలో ఆ

అముంత ఉందని, ఈ ముంత ఉందని వారి చేతులు విరగ్గొడుతుంటే, అలాంటి పోలీసు శాఖ నక్సల్బెట్టిను ఏం చేస్తోందని అడుగుతున్నాను. వారు దేశభక్తులు కాదని నేను అనడంలేదు, కాని వారు దారి తప్పారు. వారు దారి తప్పారని స్పష్టంగా చెబుతున్నాను. వారు వర్గ రహిత సమాజం కావాలన్న సిద్ధాంతం పేరుతో, క్లాస్ ఎనిమీ ఎలిమినేషన్ పేరిట అంటే వర్గ శత్రువులను నిర్మూలించడం పేరిట జనాన్ని చంపివేయడం [illegible] అడుగుతున్నాను. మావో ఈజ్ ఆవర్ చైర్మన్ అని చైనా మీడియాలో ఎంతో ఎత్తిపొడుపు వ్యంగ్యం వెక్కిరింపు వంటి పేరు పొరాలు వేస్తుకోవాల్సిన అవసరం ఉంది. చైనా బుద్ధిస్టు కూడా మనిషి ప్రాణాలు తీయలేదు, మనిషి ప్రాణానికి విలువనిస్తారు. మనిషి ప్రాణాన్ని అర్థికపరమైన శిక్ష విధించడం జరిగేటి తప్పితే ఎంతో దుర్మార్గమైన నేరాలకు చాల్లాలే తప్ప బాహ్య శిక్ష అనేది లేదు.

6-40 సా. పెడ్డార్స్‌లో అనే ఒక అమెరికా రచయిత చైనా కమ్యూనిస్టులను ఉద్దేశించి వెళ్ళేకరోస్ తేసుకొని వెళ్ళి అయిదు అడుగుల పొడి చూపుతో గాండ్రిస్తూ ఒకే వాక్యంలో తిరిగి ఇదున రాసిన విప్లవ పరిభాషను ఉటంకిస్తూ [illegible] విప్లవ వదవరా? స్టాలిన్ చెప్పాడు. స్టాలిన్ చెప్పిందే మావోయిజం గింజుకొని [illegible] అశాజ్యోతి విప్లవం బాగా ఒరుగుతున్నట్లులోపే పిలవాటుగా ఉంటే [illegible] మన పార్టీలో కూడా అమ్మకు అయ్యకు కూడా పెట్టిన, [illegible] కూడా చేతకాని వారు జులాయిగా తిరిగే వాళ్ళు దీనికి కనిపిస్తే, [illegible] చేపించకపోతే అని చెప్పారు. ఈ నక్సల్బెట్టి ఉద్యమం పెరిగి [illegible] ఈ మిలిటెంట్స్ ఎవరు? ఏ పరిస్థితిలో వీరిని [illegible] ఆలోచించుకోమని కోరుతున్నాను. ఇదేకాక కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు లెనినిస్టు ఉధయ కమ్యూనిస్టు పార్టీలు కూడా [illegible] తుపాకీ పట్టుకుని [illegible] అడుగు పెట్టలేని దశ తోంద్ర [illegible] మీద ఉరి శిక్షలు కూడా వేసింది, కాంగ్రెసు ప్రభుత్వం అనండి [illegible] ఇది ఏ రకమైన దేశ భక్త అనే అడుగుతున్నాను. [illegible] గ్రామం మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు 70 సంవత్సరాల వాడుడు 21 సంవత్సరాలు పెనిడెంబుగా ఉన్నాడు. అయన పేరు గత్తా రెడ్డి. అయిన [illegible] అయినందుకు గాను ఆ ఊరిలో హరిజన సమక్షంలో తుపాకులు మూపించి [illegible] జరిపించి తుపాకుల గొట్టాలతో వీపులు పగలగొట్టారు. అయిన స్నేహం పరిభ్రమించడానికి వ్యతిరేకంగా తుపాకీ పట్టుకుని పోలీసులు. వాళ్ళకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. మేమా దేశ ద్రోహులం, మీరా? ఎట్లా దేశ భక్తులయ్యారు నక్సల్బెట్టి అనే అడుగుతున్నాను ఇదే రకమైన పరిస్థితి స్వేచ్ఛగా కొనసాగుతుందా? అనేక ఉదాహరణలు. వరంగల్, నల్గొండ జిల్లాలో ఎవరిని శత్రువులుగా ఎంచుకుంటే వారిని ఎవరయితే ప్రజల కష్టనష్టాలలో పాల్గొంటారో, వారి కష్ట నష్టాలు పంచుకుని ఉద్యమాన్ని

సమీకరిస్తున్నారో వారిని శత్రువులుగా చేసుకుని చేస్తున్నారు. పోలీసు యంత్రాంగం ఉన్నదా? ఎక్కడున్నదో తెలియడం లేదు. పోలీసు యంత్రాంగాన్ని పటిష్ఠంచుకునే నాయకులే లేరు. చాలా ఊర్లలో రాజ్యం లేదు. అధికార పార్టీ, అనధికార పార్టీలను కూడా ఆలోచించమని, ప్రతి పక్షాలను ఆలోచించమని కోరుతున్నాను. ఇది ఏ రకమైన న్యాయం? ప్రభుత్వం కొన్ని పనులు చేసింది. ఇవ్వాళ అనేక సాంఘిక భద్రతలు కలిగించే విషయాలలో బలహీన వర్గాల బియ్యం, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించడమే కాకుండా ఆచరణలో తీసుకువచ్చిన పార్టీ తెలుగు దేశం పార్టీ చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం. మరి ఈ కార్యక్రమాల నన్నిటిని వదిలిపెట్టి వర్గ శత్రు నిర్మూలన పేరుతో ఎన్నికలు బహిష్కరించండి లేకపోతే వీపులు పగలకొడతాము అని స్వేచ్ఛగా తిరిగే హక్కు ఎవరికీ ఇవ్వలేదు. దీనితోబాటు పోలీసు యంత్రాంగం కూడా వాస్తవమైన కేసులలో దొంగ పలుకుబడి చిత్రీకరించి వీపులు పగలగొడతారని ఆ పోలీసు యంత్రాంగం కూడా నిర్లిప్తంగా ఊరుకుంది. వాళ్ల చేతులు కట్టేశారు. దాని కారణం పోలీసు యంత్రాంగం చెబుతోంది. నిషేధం ఎత్తి వేశారు కనుక అంటున్నారు. నిషేధం ఎత్తివేసే ఆయుధాలు పట్టుకుని వారిని తిరగమనలేదే. నిషేధానికి మా పార్టీ వ్యతిరేకం కాదు. నిషేధాలతో సమస్యలు పరిష్కారం కావు. ఏ సమస్యలను బలహీన వర్గాల వారిని ఎత్తుకోమని చెబుతున్నారో ఆ సమస్యల పరిష్కారం చేయడం ద్వారా చేయాలి. కానీ వీళ్ల చేసే పని ఏమిటి? ఎక్కడయినా అమాయకులు దొరికితే వాళ్లను మీలిషెంట్లు కాల్చేసేది. ఏ ప్రభుత్వం వచ్చినా రక్షణ యంత్రాంగం కావాలి. ఒక పోలీసు కాన్‌స్టేబుల్ కాళ్లూ చేతులు విరగగొడుతున్నారు. ఇది ఏ రకమైన విప్లవం? పోలీసుల యొక్క మనో నిబ్బరం దెబ్బ తీయడం కాదా? మనం చేసే పని ఏమిటి? వాళ్లెవరూ దొరకకపోతే మీలిషెంట్లను పట్టుకుని కాల్చేని మన ఎన్‌కౌంటర్‌లో వచ్చిపోయాడని చెప్పే పరిస్థితి. ఈ సమస్యలు పరిష్కారం కావు. నేను అధికార పార్టీకి, ప్రతిపక్ష పార్టీలకు మనవి చేసేది ఒక్కటే – దీనికి వ్యతిరేకంగా నిలబడాలి. పౌర హక్కుల నాయకులు ఉన్నారు. అమాయకులను, పోలీసులను చంపితే మాట్లాడరు. అమాయక రైతులను చంపితే మాట్లాడరు. గత 50 సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొని కష్టపడి పని చేసేవారిని కాల్చి చంపుతుంటే మాట్లాడరు. అప్పుడు వారికి పౌర హక్కులు కనపడవు. ఇవి పౌర హక్కులు కావా? అదే విధంగా పోలీసు కూడా నిషేధం ఉంటే చేస్తాము అనడం తప్పు. నిషేధం ఉన్నా కాదు. ప్రభుత్వం చట్ట బద్ధంగా నిషేధం ఎత్తివేసి పరిష్కారం చేయండి. నిషేధం పెట్టి పరిష్కారం చేయలేరు. వారి సమస్యలు తీసుకుని పరిష్కారం చేయాలి. అందుకుమీరు చేస్తున్న విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లి, ప్రచారంలోకి తీసుకువెళ్లి చేయాలి. అది వీళ్లు వదిలిపెట్టారు. వాళ్లేమో వర్గ శత్రు నిర్మూలన పేరుతో ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. లేకపోతే ఎవరయినా అమాయకుడు దొరికితే ఎన్‌కౌంటర్ అంటున్నారు. ఈ రెండూ పరిష్కార మార్గాలు కావు. ఇకపోతే ఏదయినా నిజాయితీ కలిగి చిత్తశుద్ధి కలిగిన పోలీసు ఆఫీసర్లు ఉంటే వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. పోలీసు ఉద్యోగుల మనో నిబ్బరం ఎక్కడుంటుంది? ఈ పరిస్థితులు శాంతి భద్రతలను కాపాడుతాయా? రేపు ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయా అని అడుగుతున్నాను. మీ యంత్రాంగాన్ని స్ట్రీమ్‌లైన్ చేయకపోతే కాదు. అందుకు ప్రజల పాత్ర ఉండాలి, పార్టీ కూడా సహకరించాలి. దానితోబాటు

ఎవరినయితే వర్గ రాహిత్య సమాజం అంటున్నారో వాళ్ళు సీరియస్‌గా ఆలోచించే అవసరం ఉంది. అమాయకులను పట్టుకుని చంపే వెఱ్ఱి తోలగిపోవాలి అలాగే పోలీసు యంత్రాంగం చట్ట విరుద్ధంగా తిరిగే వారిని అదుపులో పెట్టాలి. నిషేధం ఎత్తేశారని వదిలి పెట్టకూడదు. మేము ఏమీ చేయలేమంటే అదేమి వెఱ్ఱి? ఇది సమర్థనీయమా? కాలట్టీ ఈ పరిస్థితిని గూర్చి ఒక్క మాట కూడా దీనిలో వ్రాయలేదు. కాబట్టి దీనికి నేను సవరణ ప్రతిపాదించాను. అఖరిలో నేను మనవి చేసేది ఒక్కటే. ఈ ప్రభుత్వం చాలా సంక్షేమ కార్యక్రమాల్ని చేపట్టడమే కాకుండా దానిని ఆచరణలోకి తీసుకు వచ్చి అనేక చర్యలు తీసుకుంది. ఈ చర్యలు తీసుకు వచ్చినందుకు మా పార్టీ తరఫున హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అందులో మినహాయింపు లేదు. మీరు అన్న ఒక మాట వాస్తవం. ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వానికి పట్టీ లేదు. ప్రకాశం జిల్లా, చిత్తూరు జిల్లా, నల్గొండ జిల్లాల్లో గుక్కెడు మంచినీళ్ళ కోసం అలమటిస్తున్నారు. దానికి మీరు ఒక్క మాట వ్రాయలేదు. ఏమి చేస్తారో చెప్పలేదు. దీనిని కూడా ఆలోచించాలని మనవి చేస్తూ మేము ఈ గవర్నరుగారి ప్రసంగానికి కొన్ని సవరణలు ప్రతిపాదించామని తమకు మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పురషోత్తమ రావు:– అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారేదయితే రాష్ట్ర ప్రభుత్వం యొక్క కార్యక్రమాల విషయం కాని సంక్షేమ కార్యక్రమాల విషయం కాని ఎన్నో విషయాలు ప్రసావించడం జరిగింది. ఒక్కటీ మాత్రం వాస్తవం. గత ఆరు మాసాల నుంచి మన ముఖ్యమంత్రిగారు రాష్ట్రాభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్నారు. భవిష్యత్తులో ఒక చరిత్ర మనం నిలుపుకోవాలి అనే దృష్టితో వారు కష్టపడి పని చేసిన దానికి మన అందరితరపునా అభినందనలు తెలియజేస్తున్నాను. దానికి తగ్గట్టు క్రింది అధికార యంత్రాంగం కూడ పనిచేయాలి. అయితే ఆచరణలో కొన్ని సెట్‌బ్యాక్స్, అవకతవకలు, పొరపాట్లు జరిగినా కూడా ఉద్దేశాలు మాత్రం మంచివే. ఈ ఉద్దేశాలను మనం గమనిస్తే రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ ముందుకు పోవలసిన తరుణంలో కొన్ని కొన్ని విషయాలలో మనం వెనుకడుగు వేసిన విషయం వాస్తవం. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇంప్లిమెంట్ చేసే విషయంలో లోపాలు ఉన్నాయి. ఏది ఏమయినా కూడా గత 6 మాసాల నుంచి కొంత పురోభివృద్ధి చెందిన విషయం మనం అందరమూ గుర్తించవలసిన అవసరం, మననం చేసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ఎలక్షన్లు అన్నీ అయినా కూడా – వీరి హయాములో కాకపోయినా నోటిఫైడ్ ఎలెక్షన్స్ ప్రాంతంలో ఇప్పటి వరకూ ప్రజాప్రతినిధుల పరిపాలన లేకుండా అధికారుల పరిపాలన నడుస్తున్నది. ఎలక్షన్ కమీషన్‌కు కాని రాష్ట్ర ప్రభుత్వానికి కాని అనేకసార్లు చెప్పడం జరిగింది. అసెంబ్లీలో కూడా మేరు చెప్పినప్పుడు ఆలోచన చేయండని చెప్పాము. రిజర్వేషన్స్ కష్టం అవుతుంది కోర్టుకు పోయినా కష్టం అవుతుంది. దీని విషయంలో సెట్‌బ్యాక్స్ వస్తాయి అని చెప్పినప్పుడు ఆదరాబాదరాగా చట్టాలు చేయడం వల్ల రిజర్వేషన్స్‌లో సరి అయిన విధానం లేకపోతే ఇవ్వాళ మనం నోటిఫైడ్ వేలేజీలలో ఎలక్షన్లు జరిపే పరిస్థితి లేదు. మండల ఎం.పి టి.సి మెంబర్లు కాని, జడ్.పి మెంబర్లు కాని ఆఫీసర్లు కాని ఎం.పి.టి సర్పంచులు కాని దేనికి కూడా

ఎలక్షన్లు ఇంతవరకూ కాలేదు. 7, 8 మాసాలు గడుస్తున్నా ఇంకా కోర్టులో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆరోజున చట్టాలు చేసేటప్పుడు పవర్ఫుల్ ప్రకారం చేయలేదు. ఆదరబాదరాగా చేయడం వల్ల ఫెయిల్యూర్ అయ్యాము. అక్కడ పరిపాలన సరిగా నడవడం లేదు. గవర్నరుగారి ప్రసంగంలో డీసి విషయంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటామన్న విషయం చెప్పలేదు. దానిలో కొంత లోపం కనపడుతోంది. రెండు రూపాయలకు కిలో 5.50 బియ్యం పథకం అనుకోండి, బోగస్ ఫొటోగ్రాఫ్ విషయంలో కానీ రాజకీయంగా సా. మాసినా ముందుకు తీసుకెళ్లలేకపోతున్నామనే విషయం అందరికి తెలుసు. అయినా కూడా ఈ ప్రభుత్వం 13 లక్షలు, లేదా 14 లక్షల రేషన్ కార్డులు ఇస్తామని డిక్లేర్ చేసింది. ముఖ్యంగా మా తెలంగాణా ప్రాంతంలో మండలానికి 400, లేదా 500 కార్డులు ఎలాట్ చేసి ప్రజల వద్దకు పాలన అనే దానిలో ఊరికి 10, 15, లేదా 20 కార్డులు ఈ పీదంగా ఇచ్చుకుంటూ, తరువాత వెరిఫికేషన్ చేస్తామని చెప్పినప్పుడు ప్రజల నుంచి కొద్దిగా కిరసన వ్యక్తం అయింది. ఇప్పుడు కూడా ఆదిలాబాద్ ప్రాంతంలో 20 శాతం లేదా 25 శాతం కూడా కార్డులు డిస్ట్రిబ్యూట్ కాలేదు. మనం ఏదయితే మంచి ఉద్దేశ్యంతో కార్యక్రమం పెట్టామో అది ఇంప్లిమెంటేషన్ వరకు వచ్చేసరికి అధికారులు సరైన సమయంలో ఎలిజబుల్‌టీకి గుర్తించకుండా ఊరికి 5 లేక 10 కార్డులు ఇవ్వడం జరుగుతోంది. నా స్వంత గ్రామంలో 5 కార్డులు ఇస్తామని వస్తే "ఇస్తే అందరికి ఇవ్వండి, 5 కార్డులు ఇవ్వవలసిన అవసరం లేదని" చెప్పిన సందర్భాలు వున్నాయి. ఇప్పటికయినా పార్లమెంట్ ఎన్నికలు వచ్చినా కూడా 30వ తారీఖు వరకు మనకు అవకాశం వున్నది కాబట్టి కోర్టులో రిమోట్ ఏరియాలలో, ఫార్వర్డ్, బ్యాక్‌వర్డ్, ఏరియాలలో దీని ఇంప్లిమెంటేషన్ తక్కువగా వేశాము కాబట్టి, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం వున్నది కాబట్టి, ఇప్పటికయినా గుర్తించి కార్డ్స్ పంపిణీ చేయాలి. 50 శాతం వరకు మహబూబ్ నగర్‌కో కార్డ్స్ ఇచ్చామని చెప్పారు. కొన్ని తెలంగాణా జిల్లాలలో 15 శాతం లేదా 20 శాతం వరకు యిక్కడ జరిగింది. వీటిని గుర్తించి మనం కార్యక్రమాలు చెయ్యాలి.

ఇక మద్యపాన నిషేధం విషయంలో ఎంత చిత్తశుద్ధి వున్నా కూడా బార్డర్ ఏరియాలలో దీని ఇంప్లిమెంటేషన్ జరగడం లేదు. మహారాష్ట్ర బార్డర్ ఏరియాల నుంచి రోజు లక్షల రూపాయల చిలుక వేసే సుచ్చాన్ని ఇంకా మన దగ్గరకు తరలించి అమ్మే పరిస్థితి వున్నది. ఈ విషయాన్ని ఎన్నోసార్లు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో కానీ, ఇంకా వేరే సందర్భాలలో కానీ ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. దీనిని అరికట్టే విషయంలో అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నది. కారణం ఏమిటంటే ఆదాయం కోసం చేస్తున్నారు. ఆదాయం అంటే రాష్ట్ర ఆదాయం కాదు, అధికారులు ఆదాయం కోసం చేస్తున్నారు. చెక్ పోస్టులు ద్వారా కానీ, ఇన్‌స్పెక్షన్లలో కానీ, వ్యాన్‌లలో కానీ మహారాష్ట్ర బార్డర్ ఏరియా నుంచి వచ్చే మద్యాన్ని ఇంకా మనం ఆపలేకపోతున్నాం. దానిని మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ మూసి చూడనట్లు వ్యవహరించడం జరుగుతున్నది. ఇది సత్యం. ఇప్పటికయినా దీనిని

దృష్టిలో పెట్టుకోవాలి. ఒక చెప్పు వస్తుంది. రాకి పోతుంది. అయినా దీనిని కంట్రోల్ చేయలేకపోతున్నామనే కండోశన వున్నది. అందుచేత దీనికి ఒక ప్రత్యేక కార్యక్రమం గాని చేయవలసిందిగా కోరుతున్నాను.

ముఖ్యంగా వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాము క్రింద ముఖ్యమంత్రిగారు ఇప్పటికే రు. 4 లక్షలు విడుదల చేశామని చెప్పడం జరిగింది. మంజూరు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. కట్టవలసిన దానిలో ఎన్నో నిబంధనలు వున్నాయి. ఉడ్ పెట్టవద్దనో, లేకుండా స్లేడ్ ఇంత వుండాలనో ఇలా నిబంధనలు వున్నాయి. హౌసింగ్ కార్పొరేషన్‌లు ఇన్ని నిబంధనలు పెట్టడంతో ఈ ప్రోగ్రాము నత్త నడక నడుస్తున్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆలోచన చేయాలి. మంజూరు ఇచ్చినా కూడా ఇప్పుడు మార్చి నెల నడుస్తున్నది. 20 శాతం కూడా మా ఓల్డ్‌లో పూర్తి కాలేదు. కారణం డబ్బులు లేక కాదు. లేని, పోని నిబంధనలు పెట్టి ఎక్కడో మారుమూల ప్రాంతాలలో ఇళ్లు కట్టుకునే వారికి 36 నిబంధనలు పెట్టి పెండింగ్ పెట్టే పరిస్థితి వున్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నిబంధనలను ఒకసారి రెరిఫికేషన్ చేసి అక్కడున్న లోకల్ పరిస్థితులను బట్టి, అక్కడున్న వ్యవహారాన్ని బట్టి ఇళ్ల కార్యక్రమాలు చేపడితే బాగుంటుంది. ఎక్కడనో కోస్తా జిల్లాలో అక్కడున్న ఇంటి స్థలం గురించి కానీ, అక్కడి దరల గురించి కానీ, ఇక్కడి వ్యవహారాలు చూసి రాష్ట్రం మొత్తం మీద ఆ విధంగా ఇంప్లిమెంట్ చేస్తాము అంటే మాత్రం ఈ స్కీము విజయవంతం కాదు. ఈ స్కీములో మన ఇన్వాల్వ్‌మెంట్ తక్కువగా వుంటుంది.

భూ సమస్య విషయంలో గవర్నర్ ప్రసంగంలో తక్కువ చెప్పడం జరిగింది. ప్రజలు దీని మీద చాలా ఆశోపహతులున్నారు. సీలింగ్ భూములు కానీ, సర్‌ప్లస్ భూములు కానీ, అటవీ భూములు కానీ పంపిణీ చేస్తామన్నారు. కానీ ఈ ప్రసంగంలో వాటికి కొంత కొరత ఏర్పడ్డదీ. 1980వ సంవత్సరం కన్నా ముందు, సెంట్రల్ యాక్ట్ రాకముందు గిరిజనులకు కానీ, వేరే వాళ్లకు కానీ అటవీ భూములు సాగుచేసే వాళ్లకు ఎంతో మంది ముఖ్యమంత్రులు పాస్ యివ్వడం జరిగింది. పట్టాలు ఇస్తాము, సాగు చేసుకునే హక్కు కల్పిస్తాము, పాసు పుస్తకాలు ఇస్తాము, దాని మీద లోనులు తీసుకోవచ్చు, డెవలప్‌మెంట్ జరుగుతుందని చెప్పడం జరిగింది. 1980వ సంవత్సరం కన్నా ముందు నుంచే సాగు చేస్తున్న భూములకు ఇవాళ మన దగ్గర రికార్డులు లేవు. వాళ్లకు పాసు పుస్తకాలు ఇచ్చే పరిస్థితి లేదు. లోను ఇచ్చే పరిస్థితి లేదు. బాపులు ఇచ్చే పరిస్థితి లేదు. 1985–86వ సంవత్సరంలో ఎన్.జి. రామారావుగారు మా దగ్గర పెద్ద ఫౌండేషన్ సోన్ చేయడం జరిగింది. 1980వ సంవత్సరం కన్నా ముందు సాగు చేసే వాళ్లకు పట్టా సర్టిఫికేట్స్ ఇస్తామన్న తరువాత సెంట్రల్ యాక్ట్ వచ్చింది చేయలేకపోతున్నామన్నారు. దీనికి కారణాలు ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. ఈ భూమి సమస్య తీవ్రతను గమనించి ఆలోచన చేయాలి.

ఇక లా అండ్ ఆర్డర్ విషయంలో కానీ, తీవ్రవాద సమస్య విషయంలో కానీ వీటన్నిటికీ మించి భూ సమస్య వున్నది చాల ముఖ్యం 1980వ సంవత్సరం కన్నా ముందు రిజర్వ్ ఫారెస్ట్‌ను కాస్తు చేసుకుంటున్న చిన్నకారు, సన్నకారు రైతులందరికి కూడా

పట్టాలు ఇచ్చే కార్యక్రమం జెనుకకు పోతున్నది. ఎందుకనేది ఒకసారి ఆలోచించవలసిన అవసరం వున్నది. గిరిజన ప్రాంతాలలోని గిరిజన భూములను పరిరక్షించడానికి గిరిజన ప్రాంతాలలో చట్టాలు వున్నాయి. ఆ ప్రాంతాలలో పి.ఎ.ఒ.లను కానీ, వేరే అధికారులను కానీ గిరిజనులనే నియమించాలి. కానీ 1800 గిరిజన గ్రామాలు వుంటే 200 మంది పి.ఎ.ఒ.లు వున్నారని మంత్రిగారు చెప్పడం జరిగింది. నూటికి నూరు శాతం వున్న ప్రాంతాలలో కూడా గిరిజన అధికారులు లేకపోవడంతోటి ఇప్పటికీ కూడా భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాం అమలులో కూడా అశ్రద్ధ జరుగుతున్నా కూడా కొన్ని, కొన్ని గ్రామాలలో నూరు శాతం గిరిజనులు వున్నా కూడా దానిని ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించడం లేదు. ఎప్పుడో 1952 సంవత్సరంలో అప్పుడున్న చట్ట ప్రకారంగా కొన్ని, కొన్ని గ్రామాలు చేయడం, మరి ఆ గ్రామలలో వున్న గిరిజనులు ఇతరులకు అభూములు అమ్ముకుంటారు. వేరే ప్రాంతం నుంచి మహారాష్ట్ర నుంచి కొద్దిగా డెవలప్ అయి వేరే లంబాడీలు కానీ, వేరే వాళ్ళు ఎన్క్రోచ్ చేస్తున్నారు. గిరిజనుల భూములు అయినా కూడా ఏజెన్సీ ప్రాంతం కాదు కాబట్టి వాళ్ళు వచ్చి కొనుగోలు చేసుకునే వాళ్ళు వున్నది. కాబట్టి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం వున్నందున వాళ్ళందరు ఈ గ్రామాలకు వచ్చి గిరిజనులను పంపించి వేసి, వాళ్ళకు భూములు లేకుండా చేసి, వాళ్ళ భూములు కోనుగోలు చేసి ఆర్థికంగా పరిపుష్టి అవుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో తీవ్రవాదుల ప్రాబల్యం ఏ విధంగా తక్కువ అవుతుంది? దాని వల్ల శాంతి, భద్రతల సమస్య తలెత్తుతున్నది దీనిని గమనించాలని ఎన్నోసార్లు చెప్పాము. కానీ గిరిజనులు ఎక్కువగా వున్న గ్రామాల గురించి ఇప్పటికి కూడా మనం పట్టించుకోవడం లేదు. ఐ.టి.డి.ఎ. వున్నా, ఏది వున్నా మనం ఏజెన్సీ ప్రాంతాలను లెక్క పెట్టుకోవడం లేదు. ప్లేయిన్ ఏరియాలలో కూడా అసలు గిరిజన భూములు, వంద శాతం గిరిజనులు వున్న గ్రామాలను మనం లెక్కలోకి తిసుకోకపోవడంతో ఈ కార్యక్రమాల విషయంలో అశ్రద్ధ వహిస్తున్నాము. అదే విధంగా వరల్డ్ బ్యాంక్ రు. 360 కోట్లు సహాయం చేయడంలో ఎక్కడెక్కడనో చెక్డ్యామ్లు కుడుతున్నాము. ఫారెస్ట్ డెవలప్మెంట్ విషయంలో వన సంరక్షణ అనే కార్యక్రమం పెట్టాము; 1980వ సంవత్సరం కన్నా ముందు గ్రామాలలో కూడా భూములు కాస్తు చేసుకోడానికి పీలు లేదు చెట్లు పెట్టండి, 50 శాతం రుణం మీకు ఇస్తామని చెప్పడం జరుగుతున్నది. దీనికి ప్రజల నుంచి వ్యతిరేకం వస్తే దానిని గమనించి మనం ఆ భూములను లెక్కకు తీసుకోకుండా ఇంకా వున్న వేరే ల్యాండ్స్లో కూడా చెట్లకు పనికి రాని భూములు వున్నాయి. లోతట్టు భూములు వున్నాయి. అలాంటి దగ్గర కూడా మనం చెట్లు పెట్టాలి. ఎరువు భూములు వుంటే చెట్లు పెంచే కార్యక్రమాలు తీసుకోవాలి. కానీ జిగురుగా వుండే బ్లాక్ స్టాయిల్ భూములలో ఈ కార్యక్రమం ఫెయిల్యూర్ అవుతుంది. అటవీ శాఖ అధికారులు చూడడంలేదు. ఏదో వరల్డ్ బ్యాంక్ డబ్బులు ఇచ్చింది, డబ్బులు వస్తున్నాయి గదా చెట్లు పెడదామనే ఉద్దేశ్యంతో పెడుతున్నారు. అది ఫెయిల్యూర్ అవుతున్నది.

నిరుద్యోగ భృతి గురించి కూడా ఆలోచించాలి. తమిళనాడులో ఇస్తున్నారన్నారు. ఇవాళ మనం కోట్ల రూపాయల సబ్సిడీ ఇస్తున్న తరుణంలో రు. 100 లేక రు. 120 ఇస్తారని నిరుద్యోగులు ఆశపడి వుంటారు. ఈ ముఖ్యమంత్రి ఏదో విధంగా నిరుద్యోగ భృతి ఇస్తారనే ఆలోచనతో అందరు వుంటారు. మరి దానికి ఎందుకు చెయ్యరంజ వేసారో అర్థం కావడం లేదు. ఏదో చిన్న, చిన్న రాయతీలు ఇచ్చి ఈ నిరుద్యోగ భృతిని డిస్కౌంట్ చేయలేం. ఇప్పటికయినా వారికి మంచి పేరు రావాలంటే, ప్రభుత్వం చెప్పిన విశ్వాసం కలగాలంటే తమిళనాడులో ఇచ్చినట్లు నిరుద్యోగ భృతి రు. 100 రు. 110 లేక రు. 120 ఎంతో కొంత డిస్కౌంట్ చేసి యివ్వవలసిన అవసరం వున్నది. నెలకు ఎంతో కొంత యివ్వవలసిన అవసరం వున్నది.

అదే విధంగా ఇరిగేషన్ విషయానికి వచ్చినప్పుడు పెద్ద, పెద్ద ప్రాజెక్టుల విషయంలో చాలా సార్లు మాట్లాడడం జరిగింది. తెలంగాణా ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కానీ, వరద కాలువల విషయంలో ఎడారిని తలపించే అవుతున్నది. గ్రౌండ్ వాటర్ వున్న దగ్గర ఒక్కటే పద్ధతి ప్రకారంగా కెనాల్స్ ద్వారా, ప్రాజెక్టుల ద్వారా జరుగుతున్నది ఎలక్ట్రిసిటీ విషయంలో కానీ, ఇరిగేషన్ పొటెన్షియల్ విషయంలో కానీ తీవ్ర నిరశన తెలంగాణా ప్రాంతంలో వున్నది. దీనిని గమనించవలసిన అవసరం వున్నది. ప్రాంతీయ విభేదాలు తేసుకువచ్చే అవసరం మాకు లేదు. రాయలసీమ వాళ్లకు నీరు వుందని భయపడో, వాటిని బెదిరిస్తేనో డబ్బు వున్న ప్రాంతమనో కార్యక్రమాలు వస్తాయి. బ్యాక్‌వర్డ్ అయిన తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నది. డెవలప్ అయిన దానిలోనే కార్యక్రమాలు వస్తున్నాయి. తెలంగాణా ప్రాంతం వాళ్లకు బెదిరించే శక్తి లేదు. డబ్బు ఖర్చు పెట్టే శక్తి లేదు. అందుచేత ప్రాజెక్టులు వెనక్కు పోతున్నాయి. దీనిలో నిర్లక్ష్యం జరుగుతున్నదనే ఆలోచన కూడా చేయవలసిన అవసరం వున్నది. భారీ వర్షాల కారణంగా తెలంగాణాలో కానీ, ఆంధ్రా ప్రాంతంలో కానీ భూములలో ఇసుక మేట వేసి పంటలకు అక్కరకు రాకుండా పంటలు నష్టం జరిగితే రు. 20 కోట్లు లేక రు. 25 కోట్లు ఖర్చు పెడుతున్నామని ఏదో సా. ఎకరానికి రు. 250 లు విలువచేసే ఫెర్టిలైజర్స్ యూరియా డి.ఎ.పి., ఇస్తామని చేతులు దులుపుకుంటే అయ్యే కార్యక్రమం కాదు. ఎన్నో వందల వేల ఎకరాల పంటలు, తికి వచ్చిన వరి, సన్‌ఫ్లవర్ దెబ్బతిని ఎంతో నష్టపోయినప్పుడు ఇచ్చే సహాయం విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత అని ఒకరి మీద ఒకరు వేసుకోడంతోనే సరిపోతుంది. మరల వర్షాకాలం వస్తుంది. రైతులందరు మరచిపోతారు. ఇప్పటికే 7, 8 మాసాలు అయింది. ప్రజలందరు ఎదురు చూశారు. 1986-87వ సంవత్సరంలో తుఫాను వచ్చినప్పుడు పొక్కారుకు రు. 200, రు. 300ల వరకు నెట్ ఎమౌంట్ కూడా యివ్వడం జరిగింది. ఇవాళ మరి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఏదో ఎరువులు ఇస్తాము అంటారు. అది కూడా ఎన్ని ఎకరాలకో కాదు, ఒక్కటే ఎకరానికి ఇచ్చారు. రు. 250 లు సబ్సిడీ ఇస్తామని మాత్రం చెప్పడం జరుగుతుంది. దీని మీద ప్రజలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. ఇంకా రెండు సంవత్సరాలు అయినా కూడా ఆ కొట్టుకుపోయిన భూములు అక్కరకు రావు. ఇసుకమేట వేయడంతో ఆ ఇసుకను తీసుకోలేని పరిస్థితులలో రైతులు వున్నారు. పంటలు నష్టపోయిన వారికి ఏమీ యివ్వలేకపోయాము.

ఇకపోతే విద్యుత్ విషయంలో చాలా మంది చాలా విషయాలు చెప్పడం జరిగింది. ఈ సంవత్సరాంతానికి ఇంకో 2000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తామన్నప్పుడే ప్రాజెక్ట్, ప్రభుత్వ రంగంలో ఏది అవసరం వుంటే అది నిర్ణయం తీసుకోమని ఎప్పుడో చెప్పాము. విద్యుత్ ఉత్పాదన కోసం మనం దీర్ఘ కాలికమైన చర్యలు తీసుకోవాలి. ఇవాళ పరిస్థితి మాస్టూ వుంటే చాలా అధ్వాన్నంగా వున్నది. సబ్ స్టేషన్స్ కట్టలేకపోతున్నాం. పోల్స్ దివాళా తీసే పరిస్థితి వున్నది. కండక్టర్స్ లేవు. మ్యాచింగ్ మెటీరియల్ వుండదు. పోల్స్ వుండవు. మనం అన్నీ శాంక్షన్ ఇచ్చినా కూడా సెలల తరబడి కనెక్షన్స్ రావు. ఇగ్రికల్చర్ కోసం వంద కిలోమీటర్లు కండక్టర్ మా జిల్లాకు మంజూరు అయితే కేవలం 30 లేక 40 కిలో మీటర్లు వరకు అది వచ్చింది. మరి మిగతా ఎక్కడి నుంచి ఎక్కడికి పోతుందో చెల్లయని పరిస్థితి వున్నది. విద్యుత్ విషయంలో గత 6, లేక 7 మాసాల నుంచీ ప్రొడక్షన్ లేదు. ఉన్న చానీలో కూడా ఏదన్నా సర్వే చేసి కొత్త కనెక్షన్స్ ఇద్దామనుకున్నా కూడా డబ్బు కొరతతోనే ఈ కార్యక్రమాలు అన్నీ దెబ్బతిన్నాయి.

ఇక శాంతిభద్రతల విషయంలో తీవ్రమైన సందిగ్ధం వున్నది. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో రోజు కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నవి అనేది అందరికి తెలుసు. ప్రభుత్వం తీవ్రవాదుల మీద బ్యాన్ పెట్టడం జరిగింది. ఇంకా ఏదో కార్యక్రమాలు చేసినా కూడా ఇప్పటికి కూడా ప్రభుత్వ యంత్రాంగానికి సరైన విధంగా ఆలోచన లేదని మనవిచేస్తున్నాను. స్పెసిఫిక్‌గా మనం కార్యక్రమలు తీసుకుని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆలోచన చేసినప్పుడే సమస్య పరిష్కారం అవుతుంది. మారుమూల ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేయరు. రవాదారులు వేయరు. అక్కడ సంక్షేమ కార్యక్రమాలు చేయరు. ఇప్పటికీ కొన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేవు. మేము తీవ్రవాదులను ఏదో చేస్తాము, ఇంకేదో చేస్తాము అనడం తప్పించి ఏమీ చేయడం లేదు. ప్రజలను చైతన్యపరచి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే తప్ప ఈ సమస్యలు పరిష్కారం కావని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. గిరిజనుల విషయంలో కానీ, ఇరిగేషన్ విషయంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నా కూడా కొన్ని సగం, సగం చేసి విడిచి పెడుతున్నారు. బావులు త్రవ్వరు. నీరు వుండదు. ఎలక్ట్రిసిటీ వేస్తాము, అన్ని కార్యక్రమాలు చేస్తాము అంటారు. లిఫ్ట్ ఇరిగేషన్ పెడతాము అన్నప్పుడు అక్కడ నీరు వున్నదా, లేదా అన్నది కూడా చూడాలి. చెక్‌డ్యాంలు కడుతాం అన్నారు. కృష్ణా ప్రాంతంలో వేల చెక్‌డ్యాంలు కట్టారు కానీ శ్రీకాకుళం, విశాఖపట్నం మొదలుకుని ఆదిలాబాద్ వరకు ఒక డ్యాం క్రింద ఎకరం భూమి కూడా సాగు కావడం లేదు. అదే ఇ.ఎ.వై., అని జె.ఆర్.వై. డబ్బు వచ్చిందని చెప్పి ఏదో అధికారుల అంచనా ప్రకారంగా కార్యక్రమాలు చేసినప్పుడు, మనకు లెక్కలలో చూసినప్పుడు అన్ని వేల ఎకరాలు, ఇన్ని వేల ఎకరాలు సాగుకు వస్తున్నదని చెప్పడం జరుగుతున్నది. కానీ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో ప్రభుత్వం దెబ్బతిన్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని క్రింది స్థాయిలో నుంచి చేసే కార్యక్రమాలు అన్నీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయా, లేదా అనే విషయం మరొకసారి సమీక్షించుకోవలసిందిగా కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి, ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో మా పార్టీ పాల్గొంటూ కేవలం ఆ ప్రసంగంలో కొన్ని విషయాలను సరైన పద్ధతిలో పొందుపరచని విషయాలను మాత్రమే ముఖ్యమంత్రిగారి దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకువస్తున్నాను. మొట్టమొదట ఎన్.టి. రామారావుగారు ప్రవేశ పెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం విషయంలో సిటీలో కార్డుల కొరకు ఆ నాటి నుంచి కొట్టాడుకుంటూ వస్తే ప్రభుత్వం మారిన తరువాత చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వ హయంలో ఈ రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి రేషన్ కార్డులు ఎంపిక చేసి ఒక పర్మ్యులర్ ఇష్యూ అయింది. కానీ ఇంకా నా నియోజక వర్గంలో అన్నిశీతన్నా ఇంకా 970 కార్డుల కొరకు దరఖాస్తులు సబ్‌మిట్ చేస్తే ఇంతవరకు ఒక్క కార్డు కూడా డిస్ట్రిబ్యూట్ చేయలేదు. ఇది కేవలం వారి ఆఫీసర్లకు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ వలన నాకు తెలిసింది. ఎలిజిబుల్ వున్న వారికి తప్పకుండా కార్డులు ఇవ్వవలసిన బాధ్యత వున్నది. అది మాతోపాటుగా వచ్చి ఎంక్వయిరీ చేస్తే తెలుస్తుంది. కూలికి పెట్టినప్పుడు వాళ్ళని ఎంక్వయిరీ చేసి వాళ్ళు వేరని డిక్లేర్ చేస్తే దానికి తర్వాత ఏమీ వున్నది? ఇవే ఓటర్ ఇన్‌స్క్రిప్షన్స్? ఒక వైపు ప్రజల వద్దకు పాలన అంటున్నాం. ప్రజలు మన దగ్గరకు వస్తే ఏమో పాలన లేదు అంటున్నాం. ఇది ఎంత వరకు సమంజసమో ముఖ్యమంత్రిగారు అర్థం చేసుకుని ప్రజల వద్దకు పాలన అనే విషయంలో కరు దిద్దుబాట్లు తీసుకోవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. ప్రజల వద్దకు పాలన ప్రవేశపెట్టినప్పుడు నేను మొదటి విడత ప్రజల వద్దకు పాలనలో పాల్గొన్నాను. రెండవ విడతలో కూడా పాల్గొన్నాను. కానీ మొదట చేసిన వాగ్దానాలు రెండవ విడత వరకు కూడా అమలు కాలేదు. రెండవసారి చేసిన వాగ్దానాలు కూడా అమలుకాలేదన్న విషయం తెలిసి మూడవ విడతలో ప్రజల వద్దకు పాలనలో నేను పాల్గొనలేదు. కారణం ఏమిటంటే అక్కడున్న సమస్యల విషయంలో నియోజక వర్గం శాసన సభ్యుడికి సంబంధం వున్నది. తరువాత ప్రభుత్వం లేక యొక్క ప్రజా ప్రతినిధుల తరపు నుంచి మేము చేస్తున్నాం అని ప్రచారం చేసిన దానిలో ప్రయోజనం ఏమిటో చెప్పండి. ఎప్పుడయితే ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్ళి ఆ పాలన ప్రకారంగా వాళ్ళు అడిగిన సమస్యలను పరిష్కరిస్తే ఆ పాలన సమర్థనీయంగా వుండేది. కానీ కేవలం ప్రజల వద్దకు పాలనే కానీ, పాలన వచ్చినప్పుడు మాత్రం ఏమీ చేయడం లేదు. ఇలాంటి పరిస్థితులలో ప్రజల వద్దకు పాలన ఎంత వరకు విజయవంతం అవుతుందనేది ప్రభుత్వం అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. మూడుసార్లు ప్రజల వద్దకు పాలన 7.10 నిర్వహించారు కాని, ప్రజల సమస్యల్లో అయిదు శాతం అయినా ఈ ప్రభుత్వం రా. ప్రజల వద్దకు పాలన ద్వారా పరిష్కరించలేకపోయింది. దీని గురించి నేను ఘంటాపథంగా, ఛాలెంజ్‌గా చెప్పగలను.

ఇకపోతే "హ్యూమిలియేషన్" అన్నారు. మనం గురుకుల పాఠశాలల్లో చదువుకొనేటప్పుడు చెప్పేవారు, ఆచరించి, విచారించి, పనిచేయాలని. కాని ఇక్కడ ఆచరణ లేదా అంతా ఉత్త ప్రచారమే. ఈ హౌజ్‌లోనే హ్యూమిలియేషన్ గురించి డిక్లేర్ చేశారు. ఇదే

హౌజ్‌లో ఎంత మంది శాసనసభ్యులు త్యాగేవాళ్ళు లేరు. ఎంత మంది అడ్మినిస్ట్రేటర్స్ త్యాగే వారు లేరు; ఈ బిల్లు పాస్ చేసిన మహానాయకులు, ఆ పార్టీ వాళ్ళు కానివ్వండి, ఏ పార్టీ వాళ్ళు అయినా సరే ఎంత మంది త్యాగము మానివేశారో చెప్పగలిగే స్థితిలో ఈ ప్రభుత్వం ఉందా అని ప్రశ్నిస్తున్నాను; ఎందుకు మోసం చేస్తున్నారు అధ్యక్షా? మీరు త్యాగినా, మిమ్మల్ని రేయిడ్ చేసే అధికారం ఎక్సైజ్, పోలీసు వాళ్ళకు లేదు కాబట్టి, మిమ్మల్ని ఏమి చేయరు, కాని పాపం మీకు ప్రజలే దొరుకుతారు కేసులు పెట్టడానికి, ఏదో పాపం క్రింద, మీద పడి, సాయంత్రం త్యాగకపోతే సర్వీస్ సిస్టమే పనిచేయని వాళ్ళు, మందు తెమ్పుకొని త్యాగితే, వాళ్ళను అరెస్టు చేస్తున్నారు; త్యాగే వాడు అది తప్పు అని తెలుసుకోవాలి గాని, ప్రభుత్వం గాని, భగవంతుడు కాని, రాక్షసుడు గాని అడ్డు పడితే ఆగేది కాదు. దానిని ఆపే ప్రసక్తే లేదు. త్యాగేవాడే నిర్ణయం తీసుకోవాలి.

ఈనాడు సిటీలో రాత్రిపూట... నేను మిమ్మల్ని తీసుకొని వెళ్ళి చూపిస్తాను. ఎంత మంది ఆఫీసర్లు త్యాగి డ్యూటీ చేస్తున్నారో, అంతకన్నా ఇంకా ఏమీ కావాలి ఎగ్జాంపుల్, మీకు.

ఎంప్లాయిమెంట్ గురించి చెప్పారు. యూత్ పాలసీ గురించి చెప్పారు; 1947వ సం.లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్‌లో తమ పేర్లను రిజిస్టర్ చేయించుకొన్న వారికి కూడ ఇంతవరకు ఉద్యోగాలు రాలేదు; ఏజ్ బార్ అయిపోయి, ఉద్యోగాలు లేక ఫుట్‌పాత్‌ల మీద బ్రతుకుతున్నారు; ఫుట్‌పాతుల మీద పాన్‌షాప్‌లు, స్మోకిర్ దుకాణాలు, పెట్టుకొని జీవిస్తూ ఉంటే, మొన్న హైకోర్టు థీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలో ధర్మాసనం ఫుట్‌పాత్‌లన్నీ ఖాళీ చేయాలని, రోడ్లు అన్నీ క్లియర్‌గా ఉండాలని, తాము వచ్చేటప్పుడు ట్రాఫిక్ జామ్ కాకూడదని చెప్పి జడ్జిమెంట్ వచ్చింది; ఆ జడ్జిమెంట్ కాపీ ప్రభుత్వానికి అందినా, ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. మాట్లాడి వాళ్ళు వెళ్ళి అధికారులను అడిగితే, మాకేమీ తెలియదు, హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది, అక్కడకు పోయి అడగండి అని చెపుతున్నారు; ఆఖరకు ఫుట్‌పాతల మీద దుకాణాలు పెట్టుకొని బ్రతికే పరిస్థితి లేనప్పుడు ఇక యూత్ ఎట్లా బ్రతకాలి? హైకోర్టు జడ్జిమెంట్ గురించి రాష్ట్ర క్యాబినేట్ ఒక డెసిషన్ తీసుకోవాలి; ఏజ్ బార్ అయిపోయి ఉద్యోగాలు రాని వారు ఎంతో మంది ఉన్నారు; వారందరికీ "తెలుగుదేశం గుళికలు" ఇవ్వదలుచున్నాం, వాటిని వేసుకొని పోల్యూటెడ్ వాటర్ త్రాగి చావండి, మీ చావు చేయబడును" అని బోర్డులు పెట్టుకోండి; అప్పుడు ఆ జడ్జిగారికి బాధలుండవు, ఇటు ప్రభుత్వానికి బాధలుండవు; ట్రాఫిక్ గురించి గత అసెంబ్లీలో కూడ మాట్లాడటం జరిగింది; అయితే ఇంతవరకు దాని గురించి పట్టించుకొనే లేదు. గత అసెంబ్లీలో మాధవరెడ్డిగారికి చేబితే, ఈ సమావేశాలు పూర్తి కాగానే ఒక మీటింగ్ పెడతానన్నాడు. కాని ఇంతవరకు ఆ మీటింగ్ పెట్టనే లేదు. ఈరోజు హైకోర్టు జడ్జిమెంట్ వచ్చింది, ప్రభుత్వానికి నోటీసులు వచ్చాయి. మీరు ఏదో పేద వాళ్ళకు సహాయం చేస్తున్నామని చెపుతున్నారు? ఎవరికి చేశారు? పెద్ద పెద్ద ఇన్‌ఫ్లుయన్స్ ఉన్న వారే బ్రతుకుతున్నారు; పేద వాళ్ళకు ఎటువంటి అవకాశలు కల్పించడం లేదు.

మా దగ్గర స్వీపర్ కాలనీ, 100 ఇళ్లతో ఉన్నది. వాళ్లంతా అడిగారు – మేమంతా 60 సంవత్సరాల నుండి ఇక్కడ ఉంటున్నాం, ఒక్కొక్క రూమ్ గల పోర్షన్స్‌కు 500 కట్ చేస్తున్నారు, మా పేర్ల మీదే పట్టాలివ్వమని అడిగారు. 1800, 2000 రూ.లు ఖర్చు తెచ్చుకొనే స్వీపర్ల నుండి 500 రూ.ల చొప్పున ఇంటి అద్దె తీసుకొంటే, వాళ్లు ఎట్లా బ్రతకాలి? వారిని గురించి పట్టించుకొనే నాథుడే లేడు. మరి మీరు పేద ప్రజలకు ఎక్కడ సహాయం చేస్తున్నారు? ఇదేమీ న్యాయం? ఎక్కడ మీరు ప్రజల గురించి మాట్లాడుతున్నారో చెప్పండి. త్తరువాత నా నియోజకవర్గంలోని ధూల్‌పేట్ గుడంబాకు చాల ప్రసిద్ధి చెందింది. నిజాం ప్రభుత్వ కాలంలో రెండు నయాపైసలకు ఒక లీటర్ ఆల్కహాల్ ఇస్తే, ఆ ఆల్కహాల్‌ను తీసుకొని వారు గుడంబా తయారుచేసి అమ్ముకొనేవారు. ఆ కాలం నుండి ఇప్పటివరకు వారు దానినే జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్నారు. అక్కడ కొన్ని వందల కుటుంబాలున్నాయి. గతంలో 1983 సం.లో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నేను తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు, ఆయన వేషం మార్చుకొని వచ్చి, అక్కడ ఉన్న స్థితిగతులను స్వయంగా చూసి తమ్ముడూ, ఈ కుటుంబాల వారికి ఏదైనా చేయాలి లేకపోతే, ఈ సమాజంలో వెలివేసినట్లు ఉంటారనీ బాధపడి, అప్పుడు ప్రొహిబిషన్ లేదు, ఈ కుటుంబాల పిల్లలకు ఎడ్యుకేషన్ ఇవ్వాలి, వీరి జీవన పరిస్థితులు మార్చాలని, అప్పటి ఎక్సైజ్ మినిస్టర్‌గా ఉన్న కేవన్‌రెడ్డితోనూ మాట్లాడి, కలెక్టరుకు ఆదేశాలిచ్చారు. ఈ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనాలని చెప్పినా, ఇంతవరకు పరిష్కార మార్గం గురించి ఆలోచించనే లేదు. ఎక్సైజ్ వాళ్లు పోలీసు వాళ్లు వాళ్ల వాళ్ల ప్రాణాలు తింటున్నారు. అటువంటప్పుడు మీరు ప్రజల గురించి ఏమి మాట్లాడుతున్నారు, ఏమి చేస్తున్నారని అని మీ ద్వారా అడుగుతున్నాను. మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, అతి తొందరలో ప్రొహిబిషన్ సమర్థవంతంగా అమలు జరగాలంటే త్యాగని అధికారులను వేసినపుడే, దానికి పరిష్కారం దొరుకుతుంది.

అధ్యక్షా, గవర్నర్ స్పీచ్‌లో ఎడ్యుకేషన్ గురించి చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలలు పెడుతున్నాం అంటున్నారు, కాని ఈవేళ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఎన్ని పాఠశాలలు కిరాయి బిల్డింగ్స్‌లో ఉంటున్నాయో లెక్క కట్టారా? ఎన్ని పాఠశాలల్లో పర్నిచర్ వుంది, ఎన్ని పాఠశాలల్లో పిల్లలు ఎట్లా కూర్చుంటున్నారు. ఎన్ని పాఠశాలలో బ్లాక్ బోర్డులున్నాయి, ఎన్ని పాఠశాలల్లో మూత్రశాలలు ఉన్నాయి, ఎన్ని పాఠశాలల్లో త్రాగేందుకు నీళ్లు ఉన్నాయి, ఎన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నారు అనే విషయాల గురించి ఎప్పుడైనా ముఖ్యమంత్రిగాని, ఎడ్యుకేషన్ మినిస్టర్ గాని, ఎడ్యుకేషన్ సెక్రటరిగాని ప్రత్యక్షంగా చూశారా అని అడుగుతున్నాను. ఇంది ఎంత అన్యాయం, ఎంత ఘోరం అధ్యక్షా? మేము కొత్తగా పాఠశాలలు పెడుతున్నాం అని చెబుతున్నారు. ఒక దిక్కు ఉన్న పాఠశాలలకు పక్కా బిల్డింగ్‌లు, సదుపాయాలు లేవు, మరో ప్రక్క కొత్త పాఠశాలలు తెరుస్తామని చెప్పుకోవడం ఆచారం లేదు, విచారం లేదు, అంతా ప్రచారమే, ఈ చెడమైన ధోకా ఎందుకు? ఈ పాఠశాలల గురించి ఎక్కడా చెప్పలేదు.

ఇకపోతే వ్యవసాయం గురించి కూడ ఎక్కడా మాట్లాడలేదు. గతంలో జిల్లా కలెక్టరును అడిగితే వారు ఏమన్నారంటే, మాకు కొత్తగా బడ్జెట్ రాలేదు కాబట్టి, మేము కొత్త అప్లికేషన్స్ తీసుకొనే పరిస్థితి లేదు అని చెప్పారు. ఈ బడ్జెట్‌లో కూడ దాని గురించి మాట్లాడలేదు.

వికలాంగుల గురించి ఒక్క శబ్దం లేదు గవర్నర్ ప్రసంగంలో అంటే వికలాంగులకు సమస్యలు లేనట్లా? ఎందుకంటే వాళ్లు ఓట్లు వేయరు కదా అని ముఖ్యమంత్రిగారు కూడ సభలోకి రావటం లేదు. వికలాంగుల గురించి శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా వారికి తెలియచేసుకొంటున్నాను.

1985వ సంవత్సరంలో నా నియోజకవర్గమైన మహారాజ్‌గంజ్ నుండి రిప్రజెంట్ చేసిన జి. నారాయణరావుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు, 500 మంది గుడిసెలు వేసుకొని, పట్టాలిప్పించమని కోరారు. దానిని తరువాత హౌజింగ్ స్కీమ్ క్రింద అడాప్ట్ చేస్తూ, 1985లో స్కీమ్ మొదలుపెడితే ఇంతవరకు కంప్లీట్ కాలేదు. దానికి ఎవరు బాధ్యులు? ఎవరిని అడిగినా పట్టించుకొనే నాథుడు లేడు. కలెక్టరు దృష్టికి తీసుకొని వెళ్లితే, ఫండ్స్ రెండు లక్షల రూపాయలు మాత్రమే మిగిలాయి, మిగతా డబ్బు రాగానే కంప్లీట్ చేస్తామని చెప్పారు. కలెక్టరు ఆ విషయం చెప్పి 8 నెలలు అయిపోంది, ఇంతవరకు దానిని గురించి పట్టించుకోలేదు. ఒక వైపున ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తాం, పట్టాలిస్తామని చెబుతూ, మరో వైపు ఇన్‌కంప్లీట్‌గా, రూఫ్ లేకుండా ఉన్న ఇళ్ల గురించి పట్టించుకొనే నాథుడు లేడు. ఇళ్లు కట్టిస్తున్నామని అంటున్నారు. వారిని దగా చేస్తున్నారా? Roofs without doors and windows, colonies without amenities. What are the facilities you are providing? You must say what you are doing so that people will come to save your political life. Whatever you say, you must implement them in the society, then only we will survive in the society.

7.20 p.m.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):- అధ్యక్షా, గవర్నరు ప్రసంగానికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపన మన ప్రియతమ ముఖ్యమంత్రిగారి ద్వారా జరిగి, వెనుకబడిన ప్రాంతాల, నిరంతరం కరువుకు గురయ్యే ప్రాంతాల ప్రజల జీవితాలలో క్రాంతికిరణాలు నింపిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దశాబ్దాల తరబడి పాలకవర్గంగా వ్యవహరించిన పక్షం ఆ ప్రాంతాన్ని నిరాదరణ చేయడం ద్వారా 1952లో ఖోస్లాకమిటీ రిపోర్టు ప్రకారం 1972 పెంబ్రల్ వాటర్ కమీషన్ రిపోర్టు ప్రకారం రెన్ట్ కెనాల్ ఎక్స్‌టెన్షన్ ద్వారా నాగార్జునసాగర్ ఎష్యూర్డ్ వాటర్‌ను పోగొట్టుకునే పరిస్థితి కలిగింది. మన చరిత్ర పరిశీలిస్తే వదేశీయుల ప్రాంతాలు, సముద్రతీర ప్రాంతాలలో జనావాస వ్యక్తుల ఆధిపత్యం ద్వారా వెనుకబడిన ప్రాంతాల పై ఆధిపత్యం సంపాదించారు. వారప్పా, మొహంబదారోల వల్ల యివి తేటతెల్లం అవుతాయి. మెట్టప్రాంతాలైన నందికొండ, నాగార్జునకొండ ప్రాంతాలలో

చెనుకబడిన ప్రాంత ప్రజల పాటల రూపంలో వెలికివచ్చాయి. గతంలో పాలించినవారు యితర ప్రాంతాలకు నీరును తరలించడం ద్వారా శాశ్వత మెట్టప్రాంతాలైన కనిగిరి, కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు మొదలైన ప్రాంతాలకు శాశ్వతంగా బవిష్యత్తు సమాధి చేయడం జరిగింది. 1983లో ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయ్యేక మా ప్రకాశం జిల్లా శాసనసభ్యులం అంతా రిప్రజెంట్ చేయగా కృష్ణా జలాలకు ఇన్‌వెస్టిగేషను డివిజను ఖమ్మంలో ఏర్పాటు చేశారు. 1989లో రూ. 600 కోట్ల ప్రాథమిక అంచనాతో 4 లక్షల 38 వేల ఎకరాలు ప్రకాశం జిల్లాలో మెట్టతాలూకాలైన, నెల్లూరు జిల్లా ఉదయగిరి, కడప జిల్లా బద్వేలుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడగలదని శ్రీశైలం డ్యాం నుంచి 18 టిఎంసిలు కొట్టడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు నీరు అందివ్వవచ్చునని 1989 సెప్టెంబరులో ఆఖరు అసెంబ్లీలో చివరి ప్రశ్నకు పూజ్యులు కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారు సమాధానం యివ్వడం జరిగింది. తర్వాత ఆ ప్రాజెక్టు సర్వే నత్తనడక నడిపింది. రూ. 600 కోట్ల అంచనా రూ. వెయ్యికోట్లకు చేరుకుంది. ఎట్టకేలకు మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు గత 5వ తేదీన శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు క్రియరెన్సు సాధించే విషయంలో చెనుకబడిన ప్రాంత ప్రజలు చాలా ఆశలు పెంచుకుని వున్నారు. కేంద్రప్రభుత్వం తక్షణమే మంజూరు చేయల్సిన పెండింగు ప్రాజెక్టుగా ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది. ఇది కార్యరూపం దాల్చడానికి కేంద్రప్రభుత్వం అనుమతి యివ్వాలి. యు.కె. వారు కొంతమంది అప్పు యివ్వడానికి సిద్ధంగా వున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తూ, పెండింగు ప్రాజెక్టులు సాధించుకోడానికి అసెంబ్లీ సభ్యులం అందరం కలిసి కృషి చేయాలని మనవి చేస్తూ, మనం ఏకగ్రీవంగా ఎటువంటి అభిప్రాయభేదాలు లేకుండా ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను.

వ్యవసాయరంగానికి 9 గంటలు విద్యుత్తును యిస్తున్న ఈ పరిస్థితులలో, శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాలు యింకిపోయిన ఈ పరిస్థితులలో విద్యుత్తును యివ్వడం ద్వారా రాష్ట్రప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎంతో సమర్థవంతంగా వ్యవహరించారని చెబుతూ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యుత్తుబోర్డు వనరులు మొత్తం యింకిపోయే పరిస్థితి కనబడుతోంది. చాలాచోట్ల పిల్‌ఫిరేజ్ జరుగుతోంది. మా రైతాంగం పూర్తిగా కరెంటు యిచ్చి, విద్యుత్తు రేటును పెంచినా ఫరవా లేదని అనుకుంటున్నారు. 5 పైసలకు ఒక యూనిటు పడింది. ఏ వస్తువైనా బజారులో 5 పైసలకు రాదు. 5 పైసలకు వచ్చే కరెంటుకు కూడా పే చేయకుండా పిల్‌ఫిరేజ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో కరెంటు షాక్‌లవల్ల పందులతో బాటు మనుషులు కూడా చనిపోతున్నారు. ఇటువంటివి తగ్గేలా చర్యలు తీసుకోవాలి. ట్రాన్సరాబాదులో మీటరు తిరగడం లేదు. మరి విద్యుత్ బోర్డు ఎట్లా బ్రతుకుతుంది? ఆలోచించాలి. విద్యుత్తులేదని, కండక్టరు యివ్వడం లేదనీ అంటే విద్యుత్తుబోర్డు ఏం చేస్తుంది? ఇది అన్ని పక్షాలవారూ ఆలోచించాల్సిన విషయం.

గవర్నరుగారి ప్రసంగంలో కుటుంబనియంత్రణ కార్యక్రమం గురించి ప్రస్తావన రాలేదు· కేంద్రం అయినా, రాష్ట్రం అయినా కుటుంబ నియంత్రణ కార్యక్రమం సక్రమంగా అమలు చేయకపోతే ఎన్ని సబ్సిడీలు, స్కీములు పెట్టినా, ఎన్ని యిళ్ళు కట్టించినా, ఎన్ని బస్సులూ రైళ్ళూ వేసినా చాలవు· జానాభా విపరీతంగా పెరిగిపోతోంది· దీనిపై అత్యంత శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను· ప్రకాశం జిల్లాలో ఈనెల 4 – 5 తేదీలలో బటన్‌హోల్ అనే క్రొత్త విధానం ద్వారా రామకృష్ణా రడ్డి అనే ఆయన బెంగుళూరు లయన్సుక్లబ్బు ఆధ్వర్యంలో గవర్నమెంటు ఆసుపత్రిలో 500 ఆపరేషన్లు నిముషాలలో చేశారు· పేషంటు ఈ విధానం అమలు జరిగేక ఒక అర్ధగంటలో నడిపి వెళ్ళవచ్చు· బెడ్‌లో వుండాల్సిన అవసరం లేదు· ఈ సిష్టం ఎడాప్టు చేయడం ద్వారా ప్రతి జిల్లా కేంద్రంలో కూడా కుటుంబ నియంత్రణను విజయవంతంగా సాధించవచ్చు· ప్రజలలో కుటుంబనియంత్రణ పట్ల అవేర్‌నెస్ వచ్చింది· దీనికి ప్రచారం యివ్వాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది·

ప్రత్తి, పొగాకు విషయానికి వస్తే, వేల, కోట్ల రూపాయలు కేంద్రానికి సెంట్రల్ ఎక్సయిజు ద్వారా పోతోంది· గతంలో 1985లో ఘోరమైన పరిస్థితి పొగాకు, ప్రత్తి రైతులకు సంభవించింది· 1985వ సంవత్సరంలోనే ప్రత్తి రైతులు ఆకలి చావులకు 7·30 గురికావడం జరిగింది· ఈనాడు మనం విదేశాలకు ప్రత్తి ఎగుమతి చేయకపోతే రా· ప్రత్తి రైతుల పరిస్థితి చాలా దారుణంగా వుంటుంది· కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించలేదు· డెలగేట్స్ పెట్టారు· పొగాకు ఎకరాకు నాలుగు క్వింటాళ్ళు దిగుబడి ఇచ్చేది కనీసం రెండు క్వింటాళ్ళు దిగుబడి కూడా రాలేదు· తీవ్రమైన ఆందోళన పరిస్థితులలో రైతాంగం వున్నది· కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ ప్రత్తి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను·

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనందున నా నియోజక వర్గంలో గత 5 సంవత్సరాలుగా వంద స్కూళ్ళకు పైగా క్లోజ్ అయ్యాయి· తరువాత లాస్ట్ మూమెంట్‌లో రిక్రూట్ చేశారు· సంవత్సరం క్రితం టీచర్ పోస్టులు భర్తీ చేసినప్పటికి కూడా ఇంకా కొన్ని పోట్ల క్లోజ్ అయిన స్కూల్స్ వున్నాయి· అతి త్వరగా టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఇప్పుడు రిటన్ టెస్ట్ కండక్ట్ చేస్తున్నారు·

అదే విధంగా బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమం చాలా చక్కగా జరుగుతున్నది· ఒక నియోజకవర్గంలో వెయ్యి ఇళ్ళు ఇస్తే ఇంకా కావాలని పేద ప్రజలు కోరుతున్నారు· ఇంకా ఎక్కువగా కేటాయిస్తే ఈ కార్యక్రమం ఇంకా స్పీడుగా జరుగుతుంది· అందువేత వీల్లైనంతవరకు దృష్టిని కేంద్రీకరించవలసిందిగా కోరుతున్నాను· ప్రజల వద్దకు పాలన, శ్రమదానం కార్యక్రమాలను మనం ఎంత చక్కగా ఉపయోగించుకుంటే అంత చక్కగా ఉపయోగపడుతుంది· ఇది అవసరం లేదు, పనికి రాదు అనే వాళ్ళకు పనికి రాదు· ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ వినూత్నప్రక్రియ ద్వారా ఏ ప్రభుత్వాలు చేయలేనటువంటి సాహసమైన కార్యక్రమం మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రవేశ పెట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో కొన్ని

చోట్ల టీచర్లు జీతాలు తీసుకుంటూ స్కూళ్లకు వెళ్లని వాళ్లు కూడా ఇప్పుడు స్కూళ్లకు వెళ్లడం జరుగుతున్నది. మేము ఎంత ప్రెజర్ చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు ఓపన్ చేసిన పరిస్థితులు లేవు. న్యూట్రీషన్ ఫుడ్ పెట్టే పరిస్థితి కూడా లేని సెంటర్స్ కూడా పని చేయడం మొదలు పెట్టాయి. ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండానే పోత్సహిస్తున్న కార్యక్రమాలు చిత్త శుద్ధితో అమలుజరపడానికి శాసన సభ్యులము అధికారులకు ఎండార్స్ చేస్తే అక్కడ ఇంప్లిమెంట్ చేసే అధికారి మటూ ప్రజలు తిరిగినా పట్టించుకోని పరిస్థితులు గతంలో మనకు కనపడేవి. అదే ఇప్పుడు ప్రజలు అధికారులను నిలదీయడం ద్వారా వాళ్లు భయంతో పనులు చేసే పరిస్థితి కనబడుతున్నది. ఆర్.టి.సి. బస్సులు కావాలంటే డిపోకు వెళ్లి గొడవ చేసినా కానీ బస్సులు వేయని పరిస్థితి వుండేది. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు బస్సులు సక్రమంగా నడుస్తున్నాయి. విద్యుత్ తొమ్మిది గంటలపాటు రైతాంగానికి వచ్చిందటే ఇది అతి ప్రధానమైనది. వైద్య రంగ విషయంలో కొంత మంది డాక్టర్స్ గ్రామాలనే చూడలేదు. అలాంటిది ఇవాళ గ్రామాలకు కూడా డాక్టర్స్ తప్పకుండా వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ఇంత చక్కటి కార్యక్రమాలను దూషించడం అనేది రాజకీయంగా ప్రాపగండ కోసం ఉపయోగించుకుంటున్నారని నేను అనుకుంటున్నాను.

మద్యపాన నిషేధం విషయంలో కేవలం అధికార పార్టీ మీదనో, లేకపోతె ప్రభుత్వం మీదనో నిందలు వేయడం మాత్రం తగదు. రామస్వామీగారు చెప్పారు శాసనం చేసే వాళ్లలోనే కొంత మంది త్రాగే వాళ్లు కూడా వున్నారుఅని ముందు మన నుంచి స్పందన రావాలి. పోలీసు అధికారులు స్వతం కొంత మంది మద్యం సేవించి డ్యూటీ చెస్తూ వుండే పరిస్థితులు ఎలా వుంటాయో అర్థం చేసుకోవాలి. మహిళలు ఉద్యమం తీసుకువచ్చారు. దానితోనే వాళ్లు తృప్తిపడిపోయారు. సారా బట్టీలు పెట్టుకుని గు. ఎలు బెల్లంతో రు.200లు సంపాదించుకోవమ్మనుకునే వాడిని ఎవరు ఆపగలరు. కనీసం కొంత మంది ప్రజలు గ్రామాలలో కమిటీలుగా ఏర్పడి ముందుకు రావాలి. దీనికి ఎవ్వరయినా, ఎం.ఎల్.ఎ.లు అయినా మద్దతు ఇస్తే తప్పు పట్టాలి. ఈ ఇష్యూలో కేవలం ట్రెజరీ బెంచీలలో వున్న శాసన సభ్యులేనే తప్పుపట్టడం కాకుండా ప్రతిపక్షంలో వుంగి విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యుల ముందు కూడా ఈ ఇష్యూ వున్నదనేని గుర్తించాలని మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా కరువు పీడిత ప్రాంతమయిన మా జిల్లాలో ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో తుఫాను సంభవించేది. కోస్తా తీర ప్రాంతంలో తుఫాను అంటే అక్కడి ప్రజల గుండెలలో రైళ్లు పరుగెత్తుతాయి. కానీ పోయిన సంవత్సరం మాత్రం నవంబర్ నెలలో తుఫానులు లేవు. అందుచేత జనవరి నెలకే జలాశయాల్లో నీరు ఇంకి పోయింది. వాగులు, వంకలు ఎండి పోయాయి. పశువులకు త్రాగడానికి నీరు లేదు. చిత్తూరు, నెల్లూరు, కడప, మహబూబ్‌నగర్ లాంటి జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొని వున్నది. ఈ విషయంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక మీద స్పందించాలని కోరుతున్నాను. కేవలం కరువు జిల్లాగా ప్రకటిస్తే కాదు. కొన్ని చోట్ల మంచి నీరు ట్రాన్స్‌ఫోర్మేషన్ అవసరం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ఆలోచించి త్రాగునీటి కోసం, పశుగ్రాసం కోసం

ఎక్కువగా నిధులు కేటాయించి ప్రజలను ఆదుకోవాలని కోరుతూన్నాను. గవర్నరు ప్రసంగంలో ఇంత మంచి కార్యక్రమాలు పొందుపరచిన సమర్థుడైన ముఖ్యమంత్రి, ఇంత డైనమిక్‌గా పని చేసే ముఖ్యమంత్రి మనకు లభించినందుకు, ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సి.ఎం.గారు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:– అధ్యక్షా, అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ కె. బాపిరాజు:– బి.ఎ.సి. మీటింగ్‌లో కూడా క్లియర్‌గా మాట్లాడడం జరిగింది. వెండింగ్‌అప్ కూడా వుంటుందని చెప్పారు.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– గవర్నరు ప్రసంగం మీద వెండింగ్‌అప్ వుండదు.

శ్రీ కె. బాపిరాజు:– వెండింగ్‌అప్ వుంటుందయ్యా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రవీంద్రారెడ్డిగారు మాట్లాడండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):– శుష్క వాగ్దానాలతో, ఆచరణ సాధ్యం కాని హామీలను రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో వుంచుకొని చంద్రబాబు నాయుడుగారి తెలుగుదేశం ప్రభుత్వం గవర్నరుతో ఈ ప్రసంగం చేయించింది. అధ్యక్షా, 1975వ సంవత్సరం నుంచీ నేను ఈ శాసన సభలో సభ్యుడిగా వున్నాను. మధ్యలో ఒక టర్మ్ లేను.

శ్రీ కె. విద్యాధరరావు:– గవర్నరుగారు పాలసీ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అది నాకు తెలుసు.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– గవర్నరుగారు వదివారని చెబుతున్నాము.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, గతంలో జరిగిన గవర్నర్ ప్రసంగం పుస్తకాలను నేను లైబ్రరీలో చూసాను. విద్యాధరరావుగారు చెప్పినట్లు ప్రభుత్వంయొక్క పాలసీ స్టేట్‌మెంట్ అనుకొంటే It is a policy statement of the Government and he is the Chief Minister. ఇది ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వేసిన రాజకీయమైన ప్రసంగం తప్పితే వేరే కాదు.

7.40 రా. మొట్టమొదటగా గవర్నరుగారి ప్రసంగంలో నందమూరి తారకరామారావుగారి గురించి ఒక వాక్యం చెప్పడం జరిగింది. దానిని కాంట్రోవర్సీ చేయాలని నా అభిప్రాయం కాదు కాని, ఎన్.టి. రామారావుగారు అనుమాన పరిస్థితులలో చనిపోయారని చెప్పి వారి క్యాబినెట్‌లో మంత్రి, రామారావుగారి ప్రియ పుత్రుడు శ్రీ హరికృష్ణగారు సి.బి.ఐ. ఎంక్వైరీ కాని, జుడిషియల్ ఎంక్వైరీ కాని వేయించమని అడిగారు. ముఖ్యమంత్రిగారు కూడా ఒక సందర్భంలో నాకు కూడా ఈ చావును గురించి అనుమానంగా ఉందని చెప్పడం జరిగింది. మరి మీరు ఎందుకు న్యాయ విచారణ కాని, సి.బి.ఐ. విచారణ కాని జరిపించకుండా వెనుకంజ వేశారని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

చాలా మంది చూసే ఉంటారు – రామారావుగారు బ్రతికి ఉన్నపుడు ఆమెని టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అయన క్యాటగరికల్‌గా చెప్పారు. నా కుటుంబ సభ్యులు చేసిన ద్రోహం వల్ల ఈనాడు అధికారం కోల్పోయానని చెబుతూ, నాకూ, నాకుటుంబ సభ్యులకూ ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇప్పుడేమో వారి చావును వీరు రాజకీయంగా సొమ్ము చేసుకోవాలనుకుంటున్నారు. ఇది రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం.

(అధికార పక్ష సభ్యులు 'హవాలా, హవాలా' అని బిగ్గరగా అన్నారు)

హవాలాకు కూడా వస్తాను. ఏది ఏమైనా రాబోయే పార్లమెంటు ఎన్నికలలో చంద్రబాబు నాయుడుగారు రామారావుగారి రాజకీయ వారసత్వం పుణికి పుచ్చుకుంటారా లేకపోతే శ్రీమతి లక్ష్మీ పార్వతిగారు, శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు గార్లలో ఎవరు రాజకీయ వారసత్వం పుణికి పుచ్చుకుంటారనేది రాబోయే పార్లమెంటు ఎలక్షన్లు తేల్చి చెబుతాయి.

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, నాకు చాలా మాట్లాడాలని ఉంది కాని సమయం తక్కువ వుంది. అయినా నేను ముందే చెప్పాను. ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పించడంలో మా మిత్రులు చంద్రబాబు నాయుడుగారు చాలా సిద్ధహస్తులు. వారు గతంలో ఒక 5 సంపత్సరాలు మాతో ఉన్నారు. ఈ హామీలు రాబోయే పార్లమెంటు ఎలక్షన్లు వరకేనని ప్రజలు గుర్తిస్తారు, గుర్తించారు కూడా, దానికి తగిన జవాబు కూడా చెబుతారు. అందుకు ఉదాహరణగా ఒకటి చెబుతాను.

హౌసింగ్: హౌసింగ్ గురించి వారు చెప్పారు. దాదాపు 3 లక్షల ఇళ్లను ఈ రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా మార్చి 31 లోపల కట్టిస్తానని చెప్పారు. మేము కూడా సంతోషం వెలిబుచ్చాము. అప్రిషియేట్ చేశాము. తీరాచూస్తే, అందులో 70,000 ఇళ్లు ఐ.ఎ వై. క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శాంక్షన్ చేసినవి. అవి పోగా, మా ప్ర త్వం ఆఖరులో ఒక రు. 70.00 కోట్లను హౌసింగ్ కార్పొరేషన్ దగ్గర ఉంచింది. ఈ బ్బుతోనూ, మరియు కేంద్ర ప్రభుత్వం ఐ.ఎ.వై. క్రింద ఇచ్చిన ఇళ్లు తప్ప, బడ్జెట్ అలొకేషన్ ఏమీ లేదని నాకు అర్థమైంది. నేను కూడా శాసన సభలో వారి నిర్ణయాన్ని అప్రిషియేట్ చేశాను. అంతే కాకుండా వారు చెప్పిందేమిటంటే, ఎన్నడూ లేని విధంగా మైనారిటీస్‌కు 30,000 ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. నేను ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పడం జరిగింది. మా జిల్లాలో దాదాపు 861 ఇళ్లు మైనారిటీస్‌కు కేటాయించినవి ఉన్నాయి. మీ శాసన సభ్యులు కాని, మా శాసన సభ్యులు కాని లబ్ధిదారుల జాబితాను ఇవ్వనందువల్ల శాంక్షన్ కాకుండా ఉండిపోయాయి, దయచేసి మాక్కూడా కేటాయించండి, లేకపోతే మీ పార్టీ శాసన సభ్యులక్కూడా కేటాయించండని చెప్పడం జరిగింది. అంటే వీరు చేసే అచరణ సాధ్యం కాని హామీలలో ఇది ఒకటి. అంటే, మా జిల్లాలో మైనారిటీలకు ఇవ్వవలసిన 861 ఇళ్లు ఎవరికీ ఇవ్వకుండా అలాగే ఉన్నాయి. ఇట్లా ఎన్ని జిల్లాలో ఎన్ని వున్నాయో?

అసలు ఈ 2,30,000 ఇళ్లలో ఐ.ఎ.వై. క్రింద శాంక్షన్ చేసిన ఇళ్లు కాకుండా మిగతా ఇళ్లలో ఎన్ని పూర్తి చేశారు? మార్చి 31కి కంప్లీట్ చేస్తామని చెప్పారు. ఎన్ని కంప్లీట్ అయ్యాయి, ఎన్ని ఏ ఏ స్టేజీలలో ఉన్నాయి? నిజంగా మీరు ఈ ఫ్లోర్ మీద చేసిన హామీ అచరణలోకి వస్తుందా అనేది చెప్పాలి.

(అంతరాయం)

అధ్యక్షా, పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు నిర్వహించామని గొప్పగా చెప్పారు. అందులో "ఈ సంస్థలకు ఒక తెగులుగా పరిణమించిన నామినేషను పద్ధతిని ఏసర్పించడం ద్వారా ఈ సంస్థలను వాస్తవ ప్రాతినిధ్యం గల సంస్థలుగా మేము చేయగలిగాం" అని చెప్పారు.

మాకు తెలిసినంతవరకు ఎన్నికులు జరిగిన గ్రామ పంచాయతీలలో వారికి సంబంధించిన కార్యకర్తలను పి.ఐ.సి.లుగా వేయమని మంత్రిగారు ఆదేశాలు ఇచ్చారని చెప్పడం జరిగింది.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్: ఫ్లోర్ లీడర్ జనార్ధన్ రెడ్డిగారు లేవి మీరు ఒక పథకం క్రింద మహిళలను వేస్తామని అన్నారు, మహిళలను వేయమని అడిగారు. ఐ అష్యూర్డ్. 1/3వ వంతు తప్పకుండా వేస్తాను. మిగతా వారిని నాన్ అఫిషియల్స్‌ను వేస్తానని సూచించాను. It is on the record.

మరి రవీంద్రారెడ్డిగారు నేను చేశానని చెబుతారేమిటి? మీరు ఇచ్చే మంచి సూచనలు తీసుకుంటున్నాను.

(శ్రీ జి. అప్పల సూర్యనారాయణ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు నా పేరు తీశారు. గౌరవ మంత్రిగారు మేము చెప్పినట్లు చేశామని చెప్పడం జరుగుతోంది. మేము ఎప్పుడు చెప్పామో తెలియదు కాని – సర్, మొదట నుంచీ తెలుగుదేశం పార్టీ వచ్చినప్పటి నుండి, ముఖ్యంగా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మేము ఏమైనా మంచి సలహా ఇస్తే వారు చేశామంటారు, అది కాని చెడుగా జరిగితే కాంగ్రెసు వారు చెడితే చేశామని అంటారు. కాబట్టి మేము ఎప్పుడూ కూడా నామినేట్ చేయమని చెప్పలేదని మనవి చేస్తున్నాను.

డా।। డి.ఎల్. రవీంద్రా రెడ్డి:– ప్రజల వద్దకు పాలన మరియు శ్రమదానం. ప్రజల వద్దకు పాలన అనే దానిని వారి మామగారు గతంలో 'ప్రజల ముంగిట పాలన' అని పెట్టారు. ప్రజల ముంగిట పాలన లోనే 'బ్లడ్ లెస్ కూప్' చేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. దానినే ముఖ్యమంత్రిగారు ప్రజల వద్దకు పాలన అని పేరు మార్చి పెట్టారు. నాకు అర్థం కాని విషయం – ప్రజల వద్దకు పాలనలో ఇన్ని లక్షల సమస్యలు పరిష్కరించామని చెబుతున్నారు. మరి సెక్రటేరియట్/ట్యాంక్‌బండ్‌ల వద్ద ఎన్ని గుడారాలు కావాలంటే అన్నీ ఉన్నాయి. ఏ సమస్యలు పరిష్కరించారో చెప్పండి?

ఇక శ్రమ దానం: గతంలో చంద్రబాబు నాయుడుగారు కూడా వారి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 1984వ సంవత్సరంలో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం అని పెట్టారు. అందులో 50 శాతం విలేజర్స్ కంట్రీ బ్యూషన్ గానూ, 50 శాతం గవర్నమెంటు కంట్రీబ్యూషన్ అని చెప్పారు. వాటితో పాల సహకార భవనాల నిర్మాణం, పాఠశాల భవనాల నిర్మాణం, రోడ్లు వేయడం వంటి పథకాలను పెట్టారు. దీనిని అసరాగా చేసుకుని ఇండెనీరు 50 శాతం కంట్రీబ్యూషన్‌ను ఎస్టిమేట్స్‌లో ఎన్‌హాన్స్ చేయడం జరిగింది. మీరు 7.50 రికార్డ్ చూడండి, రామారావుగారు కడప జిల్లాకు వచ్చినప్పుడు గ్రామీణ పథకాల [illegible] కోసం కేటాయించిన నిధులు దాదాపు 2, 3 కోట్ల రూపాయలమేరకు అప్పుడు మీ పార్టీలో వున్నటువంటి మంత్రి దుర్వినియోగం చేశారని మేము చెప్పడం జరిగింది. వెంటనే వారు బస్సులో అందరినీ తీసుకొనివెళ్లి పరిశీలించారు. We came to the conclusion that this is nothing but boosting up of the estimates and doing the works by the contractors themselves. వారు పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చారు. అట్లాగే ప్రకాశం జిల్లా ఐ.డి.సి.లో కొన్ని కోట్ల రూపాయల మిస్‌యూజేజ్ జరిగింది. తెలుగు గ్రామీణ పథకం క్రింద చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగితే మీ ప్రభుత్వంలోనే ఎంక్వయిరీ వేశారు. మీరే చెప్పారు, ఆ దుర్వినియోగంలో సంబంధం ఉందని చెప్పారు. అది ఎంతవరకు నిజమో మీరు రికార్డ్ చేస్తే తెలుస్తుంది, నేను సత్యదూరమైన మాట చెప్పడంలేదు...

Chairman:- Don't name the person.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, రికార్డులో ఉన్నదే చెపుతున్నాను తప్ప వేరే కాదు. గతంలో దుర్వినియోగం జరిగింది. అలాంటివి జరగకుండా శ్రద్ధ తీసుకోవాలనే ఉద్దేశంతో చెపుతున్నాను. మీరు చేస్తున్న శ్రమాదానం కార్యక్రమం మంచిదే. కాని రాజకీయ లబ్ధికొరకు కాకుండా చిత్తశుద్ధితో కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అందేట్టు చూడాలని కోరుతున్నాను.

(అంతరాయము)

ఇక మరో ముఖ్యమైన విషయం సంపూర్ణ మద్యపాన నిషేధం. దీనిగురించి నవ్వాలో, ఏడ్వాలో నాకు అర్థం కావడంలేదు. మీకు దమ్ము ఉండి మద్యపాన నిషేధాన్ని సంపూర్ణంగా అమలుచేయగలిగితే చేయండి, లేకపోతే తీసివేయండి. చాలా మంది చెప్పారు, నా దగ్గర డాక్యుమెంట్స్ ఉన్నాయి, నేను చూపిస్తాను.

(అంతరాయము)

మద్యపాన నిషేధాన్ని తొలగించివేస్తారని ప్రజలు అనుకొంటున్నారు. ఉన్న విషయం చెపుతుంటే ఎందుకు భుజాలు తడుముకొంటారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తానని ముఖ్యమంత్రిగారు అన్నారు, పాల్టీ పర్మిట్స్‌ను కూడా రద్దుచేశామని చెప్పారు. అధ్యక్షా, ఈస్ట్ గోదావరి జిల్లాలో విస్తృతంగా సారాను కాస్తుంటే అరుణ్ కుమార్ అనే వ్యక్తి ప్రజల వద్దకు పాలన కార్యక్రమం సందర్భంలో కుండలను ప్రదర్శిస్తే అప్పుడు ఏమీ చర్య తీసుకోలేదు. కాని నెక్స్ట్ డే నో, ఆ నెక్స్ట్ డేనాడో ముఖ్యమంత్రిగారు ఆ జిల్లాకు వస్తే సారా విచ్చలవిడిగా దొరుకుతోందని ప్రజల వద్దకు పాలన సందర్భంలో ఒక వ్యక్తి చూపించారు. అలాంటప్పుడు దీనిని అరికట్టడానికి ఏమి చర్య తీసుకొన్నారని ముఖ్యమంత్రిగారిని అడిగితే ఆ వ్యక్తిని ఇమిడియట్‌గా అరెస్ట్ చేయమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. ఆ వ్యక్తిని అరెస్టు చేశారు, జుడిషియల్ కస్టడీకి పంపించారు.

The agitation was started by people of East Godavari. There was spontaneous response because of the total failure of the prohibition. The police were forced to file a petition before the first class magistrate to released the accused.

అధ్యక్షా, అందుకు సంబంధించిన పేపర్లన్ని మీకు పంపిస్తాను. ఎ.పి.పి., రాజమండ్రి, కేసును ఫైల్ చేస్తే ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏమని పేర్కొన్నారో మీకు తెలియజేస్తున్నాను.

This is nothing but indictment by the Chief Minister. అశోక్‌గజపతిరాజుగారికి ఇంగ్లీషు బాగా వచ్చు కాబట్టి ఇది ఇండిక్ట్‌మెంట్ కాదని వారు అనవచ్చు· There is no prima facie case against the accused. Nothing was seized from the accused, and the material placed before me on behalf of the accused shows that the accused demonstrated the flow of arrack in the State before the Nodal Officer. But there is no prima facie case that the accused actually is in possession. For demonstration purpose the accused is in possession. The material placed before me on behalf of accu sed shows that at the instigation of the Chief Minister the accused is arrested. By perusing all material on record I think it is not proper to prolong judicial custody of the accused and also direct the investigating officer not to file improper case before the court without themselves satisfying that there is prima facie case against the accused and wasting the time of the court in this case. Hence the accused is directed to be released. ఈ పేపర్స్ మీకు పంపిస్తాను, ఈస్ట్ గోదావరి జిల్లాలో చాలా ఇంటెన్స్‌ ఎవోక్ చేసిన కేసు ఇది· ఒక్క ఈస్ట్ గోదావరి జిల్లాలోనే కాదు, రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ సారా ఉంది, ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ ఉంది, ఏ లిక్కర్ కావాలన్నా డోర్ డెలివరీ చేస్తున్నారు· గంతంలో లిక్కర్ త్యాగాలంటే బార్స్‌కు వెళ్ళి త్యాగవలసివచ్చేది, ఇప్పుడు బార్లకు వెళ్లనవసరంలేకుండా డోర్ డెలివరీ చేస్తున్నారు· కాబట్టి వీరు మద్యనిషేధాన్ని ఏమేరకు సఫలీకృతం చేస్తారో అర్థం కాని పరిస్థితి ఉంది· అన్నింటినే మించి వీరు చేసే తప్పులలో కమిషనర్‌ను మార్చడం ఒకటి· వీరు చేసే పనులు ఎలాంటివో చిన్న ఉదాహరణ చెపుతాను· మా జిల్లాలో జిల్లా స్థాయిలో ప్రొహిబిషన్ కమిటీని ఏర్పాటుచేశారు· మాజిల్లాకు అప్పుడు ఇన్‌ఛార్జ్ మంత్రి జనార్ధన్‌రెడ్డిగారు, ఇప్పుడు సీతారాంగారు మాకు ఇన్‌ఛార్జ్ మంత్రి· మా మంత్రి వీరారెడ్డిగారు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యుల – అందరం ఇన్‌కెమెరా మీటింగ్‌లో ఉన్నాం· ఇన్‌కెమెరా మీటింగ్‌లో మేము ఏ ఎక్స్‌టెంట్‌కువోయామంటే జిల్లాలో నాటుసారా పిచ్చలపిడిగా ఉంది, మీరు ఒక పారలల్ ఎకానమీని రన్‌చేస్తున్నారు, ఇది శాంతిభద్రతలకు భంగకరంగా ఉందనే అభిప్రాయానికి వచ్చాం· You all know that this illicit liquor is flowing in parts of Rayalaseema and other faction-ridden villages. This illicit liquor is adding to the faction fights ఇల్లిసిట్ లిక్కర్ విపరీతంగా వుంది కాబట్టి మానవ హక్కులకు భంగకరమైనా ఫరవాలేదు కాని పోలీసులారా, దయచేసి థర్డ్ డిగ్రీ మెథడ్స్‌ను ఉపయోగించి అయినాసరే సారాను కంట్రోల్ చేయండి, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టాఫ్ మీద మాకు నమ్మకం పోయింది అని ఎస్·పి·గారికి చెప్పి మేమంతా ఎస్·పి· గారికి· బ్లెథెంట్‌గా బ్లాంక్ చెక్ ఇచ్చాం·

అయితే ఆ తరువాత పోలీసుల వ్యవహారం మాస్ ఎక్సయిజ్ సిబ్బందే చాలా మేలు అనిపించింది. ఎక్సయిజ్ వారు పట్టుకొంటే పది రూపాయలు తీసుకోని వదిలిపేస్తే వీరు పట్టుకొంటే లక్షల రూపాయలు తీసుకొంటున్నారు లంచగొండితనం విపులవిడిగా పెరిగిపోయింది. కడప జిల్లాలో సారాయి ఏరులై పారుతోంది. Inspite of the sweeping powers given to the Police nothing has happened. I am sorry to say. నేను ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే మనం 1500 కోట్ల రూపాయల ఆదాయాన్ని పోగొట్టుకొని సంపూర్ణమద్యపాన నిషేధాన్ని విధించాం. అలాంటిప్పుడు నిషేధం ఖచ్చితంగా అమలుకానప్పుడు నిషేధం అనవసరమన్న అభిప్రాయం ప్రబలిపోతోంది. I do not know whether over a period of time this corruption will be nationalised by Chandra Babu Naidu so that even God cannot remove this at one stroke. You have started.

(Interruptions)

We will see where you end.

Chairman:- It is always better not to generalise. It is better to give specifically.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- నేను ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే Inspite of powers given to police nothing has happened. We feel that Excise and Prohibition people are better than police. నిషేధం అమలుపట్ల మీకు చిత్తశుద్ధి వుంటే నిజాయితీపరులైన, సమర్థులైన అధికారులను మీరు నియమించండి. మద్యపానానికి సంబంధించిన కేసుల్ని కాంగ్రెస్‌వాడు పట్టించండి అని ముఖ్యమంత్రిగారు అన్నారు. నేను పోలీసు ఆఫీసర్సుకు, ఎక్సయిజ్ ఆఫీసర్సుకు లిస్ట్‌తో సహా ఇచ్చాను, పార్టీలతో సంబంధంలేకుండా ఏ ఊరిలో ఏ వ్యక్తులు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారో వివరాలు ఇచ్చాను. అయినప్పటికీ Nothing has happened. No action has been taken. ఇంత డబ్బును పోగొట్టుకొని మద్యపాన నిషేధాన్ని విధించినప్పుడు నిషేధం అమలులో ఈవిధమైన నిర్లక్ష్యం వహించడం 8-రర న్యాయం కాదని మీద్వారా ప్రభుత్వానికి విన్నవించు కొంటున్నాను. రా. అధ్యక్షా, ఇంత డబ్బు పోగొట్టుకొని ఈ విధంగా వ్యవహరించడం న్యాయం కాదని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. సంపూర్ణ మద్యపాన నిషేధం గురించి నేను చెప్పిన దానికంటే గవర్నర్‌గారు, పాపికొండల గోపాలకృష్ణయ్యగారు, అల్లాడి కుప్పుస్వామి తదితరులు మాట్లాడినప్పుడే చెప్పారు. ప్రభుత్వంలో ల్యాక్సిటీ ఉందని సమర్థవంతముగా యింప్లిమెంట్ చేయమని. ఇదంతా రికార్డులలో ఉంది.

ల్యాండ్ రిఫార్మ్స్‌ల గురించి నేను చెప్పాలనుకొంటున్నాను: మార్చి 31, 1991 నాటికి మీ దగ్గర ఉన్న మిగులు భూమి నంతా భూమిలేని నిరుపేదలకు పంచమని భారత ప్రధాన మంత్రిగారు చెప్పడం జరిగింది: ఆ భూమిని వారికి ఇచ్చేస్తే పావర్టీలైన్ క్రింద ఉన్న ప్రజల గురించి మరియు వారికి ఏవిధంగా ఆల్టర్‌నేట్‌గా సహాయం చేయాలన్న ఆలోచన కలుగుతుంది కానీ ఇది ఎందుకో అమలుజరగడం లేదు: కమ్యునిస్ట్ సోదరులు చెప్పినట్లుగా నా పార్టీ సిద్ధాంతం చెప్పడం లేదు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఒకటి ఉంది. దయచేసి ప్రభుత్వం ఆ సుప్రీం కోర్టు తీర్పుని యింప్లిమెంట్ చేసే పరిస్థితిలో ఉందా అని అడుగుతున్నాను: అన్నీ క్యాచీ స్లోగన్స్ ఇస్తున్నారు: వన సంరక్షణ సమితి అని చెప్పారు: జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంటు అని. ఇవన్నీ గతంలో వచ్చాయి: ఇవన్నీ చేసినా ఏ మేరకు సఫలీకృతం కాగలరు? వీటో ఎన్నికలు వస్తున్నాయి రామారావుగారి గ్లామర్ మనకు ఇక లేదన్న ఉద్దేశ్యంతో క్యాచీ స్లోగన్స్‌తో ప్రజలను అట్రాక్ట్ చేసి స్వీటెన్ అవుదామని ఆలోచిస్తున్నారు తప్పితే యింప్లిమెంట్ చేయడానికి సాధ్యం కాని హామీలు అవన్నీ అని తెలియజేస్తున్నాను: ముఖ్యమంత్రిగారు To start with గతంలో మా కొలేగ్ కాబట్టి I thought that being an young man, he will definitely rise to the occasion and do something to the State. వారు కూడా సామాన్య ఒరవడిలోనే డెస్పరేట్‌గా ప్రతి నెలా కలెక్టర్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నారు. కలక్టర్స్ వారం రోజుల సమయం ఆ కాన్ఫరెన్స్ లోనే పోతోంది. I am not able to understand why should there be a Collector's Conference every month. I am not able to understand the administration. I do not know who is giving the suggestion to the Hon. Chief Minister. అధ్యక్షా, డెస్పరేట్‌గా అని ఎందుకు చెప్పానంటే ఎన్నికల ముందు చాలా చోట్ల శంకుస్థాపన రాళ్ళు వేశారు.

(అంతరాయం)

గతంలో కొన్ని ప్రభుత్వాలు చేసిన తప్పులే ఆయన కూడా చేస్తున్నారు: ప్రతి రోజో, వారానికోసారో కుల సంఘాల సమావేశాలు పెడుతున్నారు. That is nothing but a desparate attempt on behalf of the Chief Minister. Because he is losing his ground, I think he is making a desparate attempt to please every section of the society by calling caste-wise meetings at Hyderabad. అధ్యక్షా, 1963లో శ్రీ సంజీవ రెడ్డిగారు, పువ్వుల పల్లి సుందరయ్య, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, లెన్నెటి విశ్వనాధంగారు మొదల్నైన వారు ఉన్న సమయంలో జరిగిన డిబేట్‌కి నేడు జరుగుతున్న డిబేట్‌కి క్వాలిటీ తగ్గిపోతోంది. నేను ఎందుకు చెపుతున్నానంటే ఈ గవర్నర్ పుస్తకంలో ఒక వాక్యం ఇచ్చారు:

"ప్రజా ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వహిస్తున్న వారిలో అవినీతి నెలకొని ఉన్నట్లు ఇటీవల వెల్లడయింది. ఈ విషయం ఎంతో కలత కల్గించింది. ప్రజలు ప్రభుత్వ విధానంలో విశ్వాసం కోల్పోతున్నారు; ప్రభుత్వంపై తిరిగి విశ్వాసాన్ని కలుగజేయడం అనివార్యం. స్వచ్ఛమైన పరిపాలన ఉన్నత సిద్ధాంతాలను అనుసరించాలన్న విధానాన్ని నేరమయం కాకుండా చూడాలన్న కృత నిశ్చయాన్ని నేను పునరుద్ఘాటిస్తున్నాను."

(అంతరాయం)

1963 డిబేట్ చూస్తే అనాడే అవినీతి నెలకొని ఉందని ప్రతిపక్షనాయకులు వెల్లడించారు; అవినీతి ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే కాలంలో ఎలా ఉంటుందో అని చెప్పి;;

(అంతరాయం)

హవాలా దాని గురించి చెప్పాలంటే;;; హోర్డునన్నే ఒక గౌరవ శాసన సభ్యుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి హవాలా కుంభకోణంలో కూరుకుపోయాడనే చెప్పారు. కానీ ఆ శాసనసభ్యుని పార్టీ జనతాదళ్ తో పోత్తు కుదుర్చుకొని ఉంది. ఆ జనతాదళ్ పార్టీ నాయకుడు ఈ హవాల కుంభకోణంలో కూరుకుపోయాడు. మన ముఖ్యమంత్రిగారు లెఫ్టిస్ట్లతో ఎదో సంబంధం పెట్టుకొనే ఒక వేళ ఈ పార్టీ వస్తే ఇలా రాకపోతే ఆ పార్టీ వస్తే అది. అలా ఉంది రెండు తెలుగుదేశం పార్టీల పరిస్థితి. హవాల గురించి అర్థము చేసుకోండి. నేషనల్ ఫ్రెంట్ అంటే జనతాదళ్, లెఫ్ట్ల కాంబినేషన్. ఒకరు జనతాదళ్ పట్టుకొన్నారు ఇంకొకరు లెఫ్ట్ పార్టీలను పట్టుకొన్నారు. రేపు ఎన్నికల్లైన తరువాత మీకే తెలుస్తుంది. ఒకటి అధ్యక్షా. I Expect the Chief Minister to function with conviction and not with confrontation. I expect the Chief Minister to function with a conviction to do something good to the State and not with confrontation. కన్ఫ్రాన్టేషన్తో ఎప్పుడే ఏమి సాధించలేము. దయచేసి ఇది మీరు గుర్తు పెట్టుకోండి. పెండింగ్ ప్రాజక్టుల విషయమనో ఏదో ఒక ఇస్యూతో ప్రజలలోకి పోదామని వారు వారి సహచర శాసనసభ్యులు అనుకొంటున్నారు I think most of the elctors have decided by now. వారికి అనుమానం ఎందుకు వచ్చిందంటే శ్రీమతి లక్ష్మీపార్వతీగారు ఈస్ట్, వెస్ట్ గోదావరులలో పర్యటించినప్పుడు ప్రజల మద్దతు చూసి ఇప్పుడు ఏదో ఒక ఇస్యూ తీసుకొని ముందుకు పోకపోతే తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందన్న అభిప్రాయం కలిగినట్లు ఉంది; అందుకనే ముఖ్యమంత్రిగారు పెండింగ్ ప్రాజెక్టుల విషయం చెపుతున్నారు; ఏ ప్రాజక్టుకి ఎంత కావాలి, ప్రాజక్టుకి టెక్నికల్ క్లియరెన్స్ మొదల్నైన విషయాల గురించి ఆలోచన చేయకుండా చెప్పడం జరుగుతోంది;

(అంతరాయం)

కడప డిల్లాలో రోలింగ్ ట్రాన్స్‌ఫారంలు లేవనీ, కాలిపోయిన ట్రాన్స్‌ఫారంలను రీ ప్లేస్ చేయాలంటే చాలా ఇబ్బంది ఔతోందని ముఖ్యమంత్రిగారు కడపకు వచ్చిన సందర్భంలో విన్నవించగా So far the Board has given only 120 transformers to Cuddapah district as rolling stock as against 400 transformers. పి.పి.ఎస్.ఇ.బి. వారు ఆర్థిక సంక్షోభంలో ఉండి, బిల్స్ పే చేయని పరిస్థితిలో ఉంది. ట్రాన్స్‌ఫారంలు రీపేర్స్ చేయడం లేదు, నేను గతంలో కూడా చెప్పాను ఓవర్ లెట్‌లో విద్యుచ్ఛక్తి ఎవరు ఉత్పాదన చేయలేరు At the same time I have been persistently telling the Government to improve the sub-transmssion system. ఉన్న విద్యుచ్ఛక్తిని మనం సద్వినియోగం చెసుకోవాలి. సబ్ ట్రాన్స్‌ఫారం సిస్టమ్స్‌ని మనం ఆధునికరింపుకోవాలి. లైన్ లాస్ లేకుండా ట్రాన్స్‌మిషన్ లాస్ లేకుండా 8.10 మాసుకోవాలి. అడిషినల్ ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కడ పెడితే ఉన్న విద్యుచ్ఛక్తి రా. వినియోగింపుకోవచ్చన్నదానిని ఆలోచించండి. ఇక హావాల కుంభకోణము గురించి మీరు చెప్పారు.

(అంతరాయం)

ఈనాడు భారత దేశంలోని రాజకీయాలలో హవాలా కుంభకోణం బయటకు వచ్చింది. సుప్రీంకోర్టు వారు దానిని సూపర్‌వైజ్ చేస్తున్నారు. ప్రధాన మంత్రిగారు సి.బి.ఐ.ని పూర్తిగా సుప్రీంకోర్టు కంట్రోలలోకి తెచ్చి దానిని ఇన్వెస్టిగేట్ చేయిస్తున్నారు.

(అంతరాయం)

అయ్యా, నన్ను చెప్పనీయండి. ఒకటి మాత్రం నేను చెప్పగలను. అయ్యా, ముఖ్యమంత్రిగారు మీ పార్టీ శాసన సభ్యులపై మీకు కంట్రోలు లేదు. మమ్మలను చెప్పనీయండి. తరువాత మీరు జవాబులు చెప్పండి. ఏమిటిది?

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చక్కగా మాట్లాడుతున్నారు. ఓపికగా వినండి. ఇక్కడ ముఖ్యమంత్రిగారి యట్టిట్యూడ్ కోసం మాట్లాడవలసి యట్టిట్యూడ్ అన్నది పార్లమెంట్ ఎలక్షన్స్‌లో చూపితే తప్పుకాదు. ఈ రోజు యిలా శాసన సభలో చూపితే ముఖ్యమంత్రిగారు యట్టిట్యూడ్ అవరు. పార్లమెంట్ ఎలక్షన్స్‌లో కష్టపడితే ఛాన్స్ దొరుకుతుంది. ప్రస్తుతం డిమీవెస్ చేయకండి.

శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి:– అధ్యక్షా, యిలా డా. శివరాంగారు అంతరాయం కల్పించడం భావ్యంకాదు. మేము చెప్పేది వినమనండి. హవాలా కుంభకోణంలో లెఫ్ట్ పార్టీలు తప్పితే వేరే ఎవరూ ఇన్వాల్వ్ కాలేదు. ఆ విషయం అందరికీ తెలుసు. ఊరికే

ఆషామాషీగా మాట్లాడటం కాదు. ఈ హవాలా కుంభకోణం తరువాత, అయ్యా యిది ఆషామాషికాదు. నేను తమాషాకు చెప్పడం లేదు. దిగజారిపోతున్న నైతిక విలువలను దేనిద్వారా అందరూ గుర్తించారు. నేను చెప్పేది.....

(అంతరాయం)

అయ్యా, ముఖ్యమంత్రిగారూ మీకు మీ పార్టీపై కంట్రోలు లేనట్టుంది. Iamprepared for any enquiry. దిగజారిపోతున్న నైతికవిలువల గూర్చి, అవినీతి గూర్చి ఈ హవాలా కుంభకోణం ద్వారా బాగా బయటకు వచ్చింది. దీని గూర్చి దేశంలో ఒక డిబేట్ ప్రారంభం అయింది. ఒక విషయం మీరు ఆలోచించండి.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఒక మంచి సలహా యిస్తున్నాను, ఎందుకలా బాధ్యతా రహితంగా మాట్లాడుతారు. ప్రభుత్వం మీ చేతులలోనే వుంది. అటువంటప్పుడు ఎంక్వయిరీ వేసుకోండి. నాకెటువంటి అభ్యంతరం లేదు. I am not defending anybody. Law will take its own course. According to a conservative estimate made by a private agency 1989 నుండి 1994 వరకూ ఎన్నికలలో దాదాపు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడింది. అందులో హవాలా ధనం ఎంత? మిగతా డబ్బు ఎంత? ఎలా? ఏవిధంగా వచ్చిందో కాస్త ఆలోచించండి. ఇలా మధ్యలో డా. శివరాంగారు మాట్లాడితే ఎలాగండీ. సమాజం బాగా కుళ్ళిపోయింది. I am not making any allegations against anybody. I am telling about the system. I am expecting much from our young Chief Minister. I expect that he will perform his duties in a fair way. మీరు హవాలా, హవాలా అంటున్నారు కాని కర్నూలు డిల్లాలో డ్రింకింగు వాటర్ స్కీములో మీరు టెండర్స్ పిలిచారు. అది గుర్తు చేసుకోండి. ఎల్ అండ్ టి ని మాత్రమే ప్రీ క్వాలిఫైడ్ చేశారు.

(అంతరాయం)

అయ్యా, దయచేసి వెరిఫై చేయండి. 200 పర్సంట్ ఎక్సెస్ యిచ్చారు. దానిని క్యాన్సిల్ చేయండి. ఎందుకంటే యిదే ఎల్ అండ్ టి కంపెనీ వారు సత్యసాయిబాబా ట్రస్టు వారికి వాటర్ వర్క్స్ చేస్తే డీ ఫాల్డ్ అయింది. దాదాపు వారు 70, 50 కోట్ల రూపాయలు నష్టపోయారు. అవిషయం గమనించి, వెరిఫై చేసి తప్పును దిద్దుకోండి. నేనెవరి పైనా నేరం మోపడం లేదు.

ఇక పోతే కాశీ రెడ్డిగారు చెప్పినట్లుగా యిందులో కుటుంబ నియంత్రణ గూర్చి ఒక్క వాక్యం కూడా లేదు. మనం ఎంత అభివృద్ధి చెందినా జనాభా సమస్య గూర్చి ఆలోచించకపోతే అభివృద్ధి సాధించేదేమీ వుండదు. ప్రజల కనీస అవసరాలైన కనీస విద్య. వైద్యం, ఆరోగ్యం వంటి విషయాలపై కూడా గవర్నరుగారి ప్రసంగంలో లేదు. మరీ ఈ విషయాలను కూడా గమనించాల్సి వుంది. ఈ ప్రసంగంలో మానవతా విలువలను, అవినీతిని గురించి ప్రసంగించారు. కాబట్టి ఈ సమయంలో దీనిని గూర్చి చెప్పాల్సి వచ్చింది. At least now, a debate has started in the country. I would like to suggest to the Government to raise to the occasion and do something good to the people.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there is time for debate. There is what is called the mood of the House also. The Chief Minister may be called for. We sat for 12 hours. Let us conclude. Tomorrow we are having general discussion. After that, there will be discussion on Appropriation Bill also on which issues can still come up. There are adequate opportunities available to the Members. I request that the Chief Minister may be called.

8.20 p.m. | శ్రీ ఎన్. వందుబాబునాయుడు:- అధ్యక్షా, గవర్నర్‌యొక్క అడ్రస్ పైన చాలా మంది సభ్యులు మాట్లాడారు. అదే విధంగా ప్రభుత్వం యొక్క పాలసీ గురించి కూడా మేము క్లియర్‌గా చెప్పడం జరిగింది. చాలా మంది గౌరవ సభ్యులు ప్రభుత్వం చేసిన కృషిని అభినందించారు ఒక్క కాంగ్రెస్ పార్టీ వారు తప్ప, అందుకో మాకు అర్థం అవుతుంది రాజకీయ దురుద్దేశంతో ఏ మంచి పని చేసిన దానిని చెడుగా వక్రీకరించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడారు తప్ప, నా దగ్గర పైపైమెరుగా మాట్లాడినప్పుడు మీరు మ్యాగ్నిమమ్ చేశారని ఒప్పుకొన్నారు. ఇక్కడకు వచ్చేటప్పటికి మాత్రం పార్టీ పరంగా మాట్లాడాలి కాబట్టి వ్యతిరేకంగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఏది ఏమైనప్పటికి...

(అంతరాయం)

జనార్ధన్‌రెడ్డిగారికి మంచికి చెడుకి వ్యత్యాసం తెలియదు. మంచికి చెడుకి భావం రెండు ఒకటే అని నేను మీకు తెలియచేస్తున్నాను. నేను ఒకటే రిపీటెడ్‌గా చెబుతున్నాను. గౌరవం ఉండాలి. వారు మాట్లాడినప్పుడు ఏవిధంగా కూర్చొన్నానో కూడా వారికి తెలుసు. ఈ రోజు రవీంద్రారెడ్డిగారు చెప్పినవి విన్నాను, జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినవి కూడా విన్నాను. ఈ యొక్క హౌస్‌లో హుందా తనంగా డిబేట్ జరగాలి గౌరవంగా మనం ఒకరిని ఒకరు గౌరవించుకొనే పరిస్థితి రావాలి, సంప్రదించుకొనే పరిస్థితి రావాలి, ప్రతి దానికి లేచి

మాట్లాడడం లేకపోతే కొంత ఇబ్బంది కరంగా మాట్లాడడం మనుష్యులను దెంపు చేసే విధంగా మాట్లాడడం మంచిది కాదు అని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ అర్గ్యుమెంట్ చెప్పుకోవడం మీ ప్రతిపక్షం హక్కు అది ఎప్పుడూ ఉంది. అయితే సమాధానం చెప్పే హక్కు కూడా మాకు ఉంది. అది వినవలసిన ధర్మం కూడా మీ పైన ఉంది. ఈ రోజుకి ముఖ్యమంత్రి: అయి 6 నెలల 20 రోజులు అయింది 6 నెలల 20 రోజులలోనేను చేపట్టిన కార్యక్రమాలు కాని మిగిలిన విషయాలు కాని మీరు చూస్తే ఈ రోజు గర్వంగా చెప్పగలను నేను మొత్తం వ్యవస్థను చూర్చగలను అని కాని రాష్ట్రాన్ని మార్చి వేస్తానని కాని చెప్పడం లేదు. ఒక మంచి టీగ్‌నింగ్ చేయాలి కష్టపడి పనిచేయాలనే ఉద్దేశ్యంతో నేను రాత్రి పగలు పనిచేస్తున్నాను అందరు కూడా పనిచేస్తున్నారు. ఒక మంచి సాంప్రదాయానికి నాంది పలికే ఉద్దేశ్యంతో అపోజిషన్ పార్టీ లీడర్సును కూడా అనేక ఇస్యూస్ మీద మొదట వాళ్ళు సూచనలు తీసుకోవడం, ఆ సూచనలు పనికి వస్తే వాటిని నేను ఇంప్లిమెంటు చేస్తున్నాను అని మీకు తెలియచేస్తున్నాను. అదే మాదిరిగా అడ్మినిస్ట్రేషన్‌లో ఒక నీతివంతమైన సమర్థవంతమైన మార్గంలో ముందుకు పోతున్నాను. రవీంద్రారెడ్డిగారు కలెక్టర్సు కాన్ఫరెన్సు ఎందుకు పెట్టారని చెప్పారు. శ్రీ చెన్నారెడ్డిగారి టైములో ఒకసారే కలెక్టర్సు కాన్ఫరెన్సు పెట్టారు. జనార్దన్‌రెడ్డి గారి టైములో ఒకసారే కలెక్టర్సు కాన్ఫరెన్సు పెట్టారు. విజయభాస్కరరెడ్డిగారి టైములో రెండు సార్లు కలెక్టర్సు కాన్ఫరెన్సు పెట్టారు. అడ్మినిస్ట్రేషన్ టోన్‌అప్ చేయడానికి ఇంకా స్పీడ్ వొడిషన్ తేసుకురావడానికి 5 సార్లు కలెక్టర్సు కాన్ఫరేన్సు పెట్టాము. మామూలుగా పిలవడం కాదు టార్గెటు ఫిక్సు చేసి ఆ టార్గెట్ వాళ్ళు అచీవ్ చేశారా లేదా; అనేది నేను రెవ్యూ చేస్తున్నాను. డెవలప్‌మెంటు యాక్టివిటీస్‌ను కాని మిగిలినవి మనం మాసుకొంటే ప్రజలకు ఎన్నో ఆశలు కలిగాయి. మొదటిసారిగా ప్రజలలో ఒక అవేర్‌నేస్ క్రియేట్ చేయగలిగాము. ఇంతవరకు ఉన్న ముఖ్యమంత్రులలో నేను యంగెస్ట్ ముఖ్యమంత్రిగా రావడం ప్రజలలోకి తిరిగే అవకాశం కల్గింది. నాకే ఒక్కొక్కసారి ఆశ్చర్యం వేస్తుంది. రవీంద్రారెడ్డిగారు కలెక్టర్సు కాన్ఫరెన్సు ఎందుకు పెట్టారు రెవ్యూ ఎందుకు పెడుతారు అంటారు. జనార్దన్‌రెడ్డిగారు ఊరూరా తిరిగివేస్తారు మీరు ఎందుకు పోతారు అంటే పోవద్దు అని ఒకరు అంటే, ఇక్కడ కూర్చోవద్దు అని ఇంకొకరు అంటారు. రెవ్యూలు పెట్టి వద్దు ఒకరు అంటారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు కాని సంక్షేమ కార్యక్రమాలు కాని ప్రజల సమస్యలు తీర్చడం కోసం కాని నేను ఈ విధంగా పోతున్నాను. ఇవి అన్నీ మీరు అర్థం చేసుకొని, దీని రిజల్టు ఏవిధంగా ఉన్నాయో మీరు ఆలోచించవలసిందని కూడా నేను మిమ్ములను కోరుతున్నాను. ఈ రోజు చాలా మంది మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలనను అవిషియేట్ చేశారు. ఒకరిద్దరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాత్రము మొదటిసారి వాళ్ళు కూడా ప్రజల వద్ద పాలనకు పోయారు. రెండో రోజు ఎన్ని సమస్యలు క్రియేట్ చేయాలో అన్నీ చేయడానికి ప్రయత్నం చేశారు. మూడవసారి సమస్యలు క్రియేట్ చేసినా ప్రజలు వినే పరిస్థితిలోలేరు. కాబట్టి మీరు స్థైలెంటుగా ఉండి, విషయాన్ని మరచి పోయినారని నేను మీకు తెలియచేస్తున్నాను. ప్రజల వద్దకు పాలనలో 58,107 గ్రామాలకు అధికారులు, అవధికారులు పోగలిగారు. అంతేకాకుండా ఫైనాన్సు కమిట్‌మెంటు నీడ్సు 56,702, అయితే వాళ్ళు ఎస్టిమేట్సు చేసి వేరియన్ నోర్మ్‌సెస్

ద్వారా 437 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది; నాన్‌ఫైనాన్సు కమిట్‌మెంటు సీడ్సు అయితే 1,34,305 ఐడెంటిఫై చేసి 90,650 సమస్యలు పరిష్కారం చేశాము; వీటిఅన్నిటికి రికార్డు ఇస్తాము మీకు అనుమానం అవసరం లేదు; ఇంకా కొంచెము ఇన్‌ఫర్మేషన్ రావాలి కంప్యూటర్ ప్రింటింగ్స్ తెప్పించి అవి అన్నీ వచ్చిన తరువాత ఏ ఊర్లో ఎక్కడ సమస్య పరిష్కారం చేశామే అవి అన్నీ కూడా మీకు ఇస్తాను; మీరు వెరిఫై చేసుకోండి; అని మిమ్ములను కోరుతున్నాను; ఫ్యామిలీ సీడ్సు అయితే 41,19,931 వస్తే 28,50,600 సమస్యలు పరిష్కారం చేశామని గర్వంగా నేను మీకు తెలియచేస్తున్నాను; నేను ఎన్ని రోజుల్లో ఎన్ని సమస్యలు పరిష్కారం చేశానని చెప్పడంలేదు. ప్రతిఒకరు అలోచించవలసిన విషయం; ఇప్పుడు 30 రూపాయలు ఓల్డు ఏజ్ పెన్షన్‌సు ఉంటే దానిని 75 రూపాయలు చేశాము; సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చే దానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా వేసుకొనే 9 లక్షల మందికి ఇస్తున్నాము; మొదటిసారిగా 450 రూపాయలు దాటిన అగష్టు నుంచి పెండింగ్‌లో ఉన్న అన్నిటిని గ్రామాల్లో డైరక్టుగా బెనిఫిషీర్స్‌కు యాండ్‌వర్ చేశాము; వారు అందరూ ఆనందంగా ఉన్నారు; ఓల్డుఏజ్ పెన్షన్ పొందేవాళ్లందరికి సరిగా వస్తుందా లేదా లేక కరప్షన్ జరుగుతున్నదా అనే ఆలోచనతో డైరక్టుగా ప్రజల వద్దకు పాలనలో 5 లక్షల 50 వేల మందికి డైరక్టుగా డిస్ట్రిబ్యూట్ చేశాం. మిగిలిన 3.5 లక్షల మందిలో ఎవరైనా ఎగిబ్షిస్టింగ్ లేకపోతే అవి క్యాన్సిల్ చేస్తున్నాము వాటిని మిగిలిన వాళ్లకు ఇవ్వమని చెప్పి డైరక్షన్ ఇచ్చాము; 9 లక్షల మందికి డైరక్టుగా డబ్బులు ఇస్తే వాళ్లు ఎంత ఆనందపడతారో ఒకసారి ఆలోచించమని మీమ్ములను కోరుకొంటున్నాను. అదే విధంగా మెటర్నిటీ బెనిఫిట్స్ కాని, పట్టాలు కాని, ఇవన్నీ కూడా

8.30 ఇంతకు మునుపు అధికారులు అంతా కూడా ఎక్కడెక్కడో మిడిల్ మెన్‌కి ఇచ్చేవారు.
రా. నేను హైదరాబాదులో చాలా మీటింగులలో చెప్పాను; మీరు ఎవరూ కూడా అనధికారులకు గాని, మధ్య దళారీలకు గాని ఒక పైసా కూడా ఇవ్వవద్దు. ఇస్తే మీకు కేన్సిల్ చేస్తానని చెప్పి నేను బహిరంగముగా చెప్పాను; ఎంత ఆనందముగా రిసీవ్ చేసుకున్నారంటే వారంతా కూడా, చేసుకోవడమే కారు డైరక్టుగా బెనిఫిషియరీలకు అస్సైన్‌మెంట్ గాని, డెలివరీ ఆఫ్ పొసెస్సెన్స్ కాని, అదే మాదిరిగా వారికి ఇవ్వవలసిన జాగాలు కూడా ఇస్తున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను. నా ఉద్దేశం ఒక్కటే – దళారీల వ్యవస్థ పోవాలి; నిజమైన పేదవారికి న్యాయం జరగాలి. అధికారులు కూడా గ్రామాలకు పోవాలి. ఇంతకుముందు మనకు ఒక సంప్రదాయం ఉంది. ఎన్నికలలో వెళ్లడం, తిరిగి ఎన్నికలు అయిన తరువాతనే మళ్లీ గ్రామాలకు పోయే సంప్రదాయం ఉంది. నేను ఈరోజు గర్వముగా చెప్పగలుగుతున్నాను; మా శాసన సభ్యులు కాని, మా ఎమ్పీలు కాని జడ్పిటిసిలు కాని, అందరూ కూడా గ్రామాలకు మూడు సార్లు, నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజల దగ్గరకుపోయి వచ్చారు; ఒకసారి శ్రమదానం క్రింద గ్రామాలకు పోయి వచ్చారు; మీరే అలోచించుకోవమ్మ. మీరు అధికారములో ఉన్న అయిదు సంవత్సరాలలో ఎన్ని సార్లు ప్రజల దగ్గరకు పోయారు, ఎన్ని సార్లు ప్రజల సమస్యలను పరిష్కారం చేశారని మీరు ఆలోచించుకోవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను; అదే విధంగా శ్రమదానాన్ని కూడా క్రిటిసైజ్ చేశారు; నాకు ఆశ్చర్యం వేస్తుంది. ఒక మంచి ఉద్దేశముతో, మంచి మనస్సుతో ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారంటే దానిని కూడా క్రిటిసైజ్ చేసే పరిస్థితికి మీరు వచ్చారంటే నాకు ఒకసారి

ఆశ్చర్యం వేస్తుంది; ఇదే కాంగ్రెస్ పార్టీ ఒక కాల్ ఇచ్చారు: శ్రమదానములో మేము పార్టిసిపేట్ చేయమన్నారు; అయితే కాంగ్రెస్ నాయకులు మాత్రము గ్రామాలలో పనిచేశారు: నేను వరంగల్లు జిల్లాలో నర్సంపేట వెడితే అక్కడ ఒక కాలేజీ బిల్డింగ్‌కి ఫౌండేషన్ వేశారు:...

(ఇంటరప్షన్స్)

బయగామ్, ఇంకా రెండు మూడు దిక్కులకు కూడా వెళ్ళాను: నేను అక్కడికి పోతే నాకు ఎంత ఆశ్చర్యం వేసింది అంటే అన్ని రాజకీయ పార్టీలు ఫ్లాగ్స్, బేనర్స్ కట్టుకొని శ్రమదానం చేశారు: మీ కాంగ్రెస్ వారు కూడా బ్రహ్మాండముగా శ్రమదానం చేయడమే కాకుండా బోర్డు పెట్టుకొని మరీ శ్రమదానం చేశారని చెప్పి నేను మీకు తెలియజేసుకుంటున్నాను: నేను ఎందుకు ఈ విషయం చెపుతున్నాను అంటే మీరు చెప్పినా వారు అక్కడ శ్రమదానం చేయకపోతే ప్రజలలో చులకనయిపోతారని, ప్రజలు వారిని ఎలిమినేట్ చేస్తారనే భయంతో వారు శ్రమదానం చేశారని నేను మీకు తెలియజేసుకుంటున్నాను: మనము హైదరాబాదులో కూర్చుని మాట్లాడతాము కాని గ్రామాలలో ఉండే వారు మాత్రము మన కంటె బాగా ఆలోచిస్తున్నారు: ఆ విధంగా పనులు చేశారని మీకు తెలియజేసుకుంటున్నాను: అంతేకాకుండా ఇంకా కొన్ని డౌట్స్ కూడా ఎక్స్‌ప్రెస్ చేశారు: శ్రమదానము మీద కొంతమంది మాట్లాడినప్పుడు, ఈ కార్యక్రమాన్ని, ముఖ్యంగా రవీంద్రారెడ్డిగారు మాట్లాడినప్పుడు గ్రామీణ క్రాంతి పథకం ఇదే మాదిరిగా ప్రారంభించారు ఇది అదే మాదిరిగా అవుతుంది అని అయన మాట్లాడడం జరిగింది: నేను ఒకటే మీకు హామీ ఇస్తున్నాను: గ్రామీణ క్రాంతి పథకం మాదిరిగా ఈ కార్యక్రమాన్ని మేము చేపట్టడం లేదు: ఎవరినీ ఫోర్స్ చేయలేదు, ఎవరిపైన ఒత్తిడి తేవడం లేదు: ఎవరైనా వాలంటరీగా వస్తే వారిచేత పనిచేయిస్తున్నాము తప్ప ఇంక ఎక్కడా రికార్డ్ల కోసం పని చేయించడం లేదని నేను మీకు తెలియజేసుకుంటున్నాను: ఈరోజు రాష్ట్రములో సుమారు 26 వేల పనులు స్టార్ట్ చేయడం జరిగింది: రు: 72 కోట్ల వర్క్ పనులు చేశారు: దీనిలో 50 శాతం ప్రజలే కంట్రిబ్యూషన్ చేశారని మీకు తెలియజేస్తున్నాను: ఇంకొక మాట కూడా అన్నారు మీరు; ఎన్నికల కోసం చేస్తారని: నేను ఒకటే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను: ఎన్నికలు ఏప్రిల్‌కి అయిపోతాయి, మేగ్సిమమ్ మే సెకండ్‌కి అవుతాయి: మే తరువాత శ్రమదానం కార్యక్రమాన్ని, ప్రజల వద్దకు పాలనను మూడు నెలలకు ఒకసారి చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం కోసం చేయకపోతే మీరే మాడమని చెప్పి మీకు తెలియజేసుకుంటున్నాను; ఇప్పుడే ఎస్టిమేట్స్ చేస్తున్నాను: ఏవయితే కెనాల్స్ ఉన్నాయో, ఫీల్డ్- కెనాల్స్ ఉన్నాయో,. డ్రెయిన్స్ ఉన్నాయో రైతులందరిని సమీకృతం చేసి ఆ పనులు అన్నీ కూడా శ్రమదానం క్రింద మే నెలలో చేయిస్తామని నేను మీకు తెలియజేసుకుంటున్నాను; ఆ విధంగా ప్రజల సమస్యలను:...

(ఇంటరప్షన్స్)

ఓకె జూన్ – జూన్‌లో పెడతాము. నేను ఈసారి మాత్రము కాంగ్రెస్ మిత్రులను కూడా పార్టిసిపేట్ చేయవలసిందిగా కోరుతున్నాను; ఇప్పటికైనా మీరు రీఎంట్ అవుతారని నేను అనుకుంటున్నాను; సిన్న చెప్పాను. ఈ సంవత్సరం పంచాంగములో క్లియర్‌గా చెప్పారు; అన్ని రాష్ట్రాలు సుభిక్షముగా ఉంటాయి, ఆ విధంగా కాంగ్రెస్ పార్టీకి పని ఉండదని చెపితే అది ఇప్పుడే చేద్దాము అనుకుంటూ ఈరోజు అసెంబ్లీలో చాలా మంది మిత్రులు రాలేదు; అంటే ముందుగానే రిలాక్స్ అయిపోయినట్లు ఉన్నారు. ఇప్పుడే రెస్ట్ తీసుకునేటట్లు ఉన్నారని చెప్పి నేను మీకు తెలియజేసుకుంటున్నాను;

(ఇంటరప్షన్స్)

ఆ అశలు ఏమీ వద్దు; ఈసారి మనము నవ్వే అవకాశాలు కూడా లేవు, అక్కడా లేదు, ఇక్కడా లేదు, ఎక్కడా ఉండదు; రెస్ట్ మాత్రం పూర్తిగా ఉంటుంది. ఆ బాధ ఏమీ అవసరం లేదు;

(ఇంటరప్షన్స్)

అదే మాదిరిగా ఈరోజు పెద్దలందరూ కూడా చెప్పారు. రెండు రూపాయల కిలో బియ్యం కోరకు రేసన్ కార్డ్‌ని విషయమై మీరు ఆలోచిస్తే 12 సంవత్సరాలుగా ఈ రాష్ట్రములో మాకు వైట్ కార్డ్‌ని కావాలి, పింక్ కార్డ్‌ని కావాలని అడిగారు; మేము కూడా ఏకీభవిస్తూ చేశాము; ఎన్నో సందర్భాలలో అడిగాము; ఎప్పుడూ కూడా మీరు కన్సీడ్ చేయలేదు; ఈరోజు, గోపాలకృష్ణారెడ్డిగారు చెప్పినట్లు ఉన్న కార్డులు కూడా కొన్ని తీసివేయడం జరిగింది; దీనిపైన ఏకీభవిస్తూ జరిగింది. తరువాత కొన్ని కార్డులు ఇచ్చారు; మొత్తం మీద రేటు పెంచారు. ఎన్ని చేయాలో అన్నీ చేసి మొత్తం ఆర్థిక వ్యవస్థను కాని, పేదవారికి గాని ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్ని ఇబ్బందులు పెట్టారని నేను మీకు తెలియజేస్తున్నాను; అదే మాదిరిగా ఫలితం కూడా అనుభవించారు; అదే మాదిరిగా ఇప్పుడు మిత్రులు జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడుతు ఒక మాట అన్నారు ఎక్కడా ఇవ్వలేదని. నేను ఒకటే చెపుతున్నాను. ఇప్పటికి 15,01,831 వైట్ కార్డ్‌ని ఇచ్చాము. అదే మాదిరిగా పింక్ కార్డ్‌ని 6,72,053 ఇచ్చాము. మొత్తము 21,73,844 కార్డ్‌ని ఇచ్చిన ఘనత కూడా తెలుగు దేశం పార్టీకే దక్కిందని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. నేను ఇంకో విషయం చెపుతున్నాను. మీకు ఇంకా అనుమానం ఉంటే కంప్యూటరైజ్డ్ బేసి ఏ ఊళ్లలో ఎక్కడ ఇచ్చామో టోటల్‌గా అడ్రస్‌లతో సహా అన్ని రాజకీయ పార్టీలకు కూడా పంపిస్తాను. నాకు అబ్జెక్షన్ లేదని చెప్పి నేను మీకు తెలియజేసుకుంటున్నాను; ఎందుకంటే నేను ఒట్టి మాటలు చెప్పడం లేదు; టోటల్‌గా కంప్యూటరైజ్డ్ చేస్తున్నాము. ఎందుకంటే ప్రజల పగ్గాలు పాలనప్పుడు కొంతమంది లేకుండా ఉండడం, ఇంకా కొంతమంది కార్డ్‌ని కావాలని అడగడం జరిగింది. ఆ అనామిలీస్ రెక్టిఫై చేయమన్నాము. ఇన్‌ఫర్‌మేషన్ రెండు మూడు గోజులలో వస్తుంది. నేను మీకు అందరికి కూడా ఎక్కడెక్కడ ఇచ్చామో కంప్యూటర్ ఫ్లాపీలో టోటల్ అడ్రస్‌లు

పంపిస్తానని చెప్పి మీకు హామీ ఇస్తున్నాను, పంపిస్తానని మీకు తెలియజేసుకుంటున్నాను; అదే మాదిరిగా హౌసింగ్ గురించి మాట్లాడారు. నేను ఇదే సభలో చెప్పాను; మొట్టమొదటిసారిగా మూడు లక్షల ఇళ్లు కడతామని ఆ రోజే చెప్పడం జరిగింది. అదే కాకుండా ఇంకొక 42 వేలు పెంచాము. అర్బన్ హౌసింగ్ క్రింద 50 వేలు కట్టాము. మొత్తం కలిసి నాలుగు లక్షల ఇళ్లు ఈ సంవత్సరమే స్టార్ట్ చేస్తామని మీకు తెలియజేసుకుంటున్నాను;;;

(ఇంటరప్షన్స్)

మీకు కనపడవు; అధ్యక్షా, వీరికి కనపడవు. నేను ఒకే విషయం చెపుతున్నాను. వారు దానిని కూడా డిస్‌ప్యూట్ చేస్తారని నాకు తెలుసు. ఆ లిస్ట్ కూడ మీకు సబ్మిట్ చేస్తాను; ఎక్కడెక్కడ ఏ స్టేజ్‌లో ఉన్నాయో కూడా నేను కంప్యూటరైజ్ చేస్తున్నాను; నాలుగు లక్షల ఇళ్లు ఏ ఏ స్టేజ్‌లలో ఉన్నాయో, ఏ ఏ గ్రామాలలో ఉన్నాయో టోటల్‌గా నేను మీ పార్టీకి లిస్ట్ పంపిస్తాను. మిమ్ములను వెరిఫై చేసుకోమని కోరుతున్నాను; ఎందుకంటె నాకు ఒక అనుమానం ఉంది; మీకు ఏవయితే ఉద్దేశాలు ఉన్నాయో వాటి గురించి పేపర్స్‌లో స్టేట్‌మెంట్స్ ఇచ్చేసి మళ్లా పట్టించుకోకుండా పోవడం మీకు అలవాటు, నా అలవాటు అది కాదు...

(ఇంటరప్షన్స్)

క్వశ్చన్ అడగడం, సమాధానం చెప్పడం కాదు లాస్ట్‌లో మీరు అడిగితే చెపుతాను; ఒక పద్ధతి ప్రకారం మనము అసెంబ్లీని నడుపుకోవాలి. మీరు అడక్కుండా నేను సమాధానం చెపుతాను, నన్ను చెప్పనివ్వండి. నాలో ఏమైనా తప్పులు ఉన్నా, డిస్‌ప్యూట్స్ ఉన్నా క్లారిఫికేషన్స్ అడగండి; నేను అన్సర్ చేయడానికి సిద్ధముగా ఉన్నాను. ఈ నాలుగు లక్షల ఇళ్లు ఏవయితే కడుతున్నామో టోటల్‌గా డేటా కూడా మీకు ఇస్తానని తెలియజేసుకుంటున్నాను;

ఈ రోజు హౌసింగ్ స్కీమ్స్ – ఒకసారి ఈ హౌస్‌లో చెప్పాను; మొట్టమొదటిసారిగా ఎండోమెంట్స్ లాండ్స్ కూడా అడ్వాన్స్ పొసెషన్ తీసుకొని ఇంటి జాగా ఇవ్వడం జరిగింది; అదే మాదిరిగా గవర్నమెంట్ లాండ్ ఎక్కడ ఉన్నా ఇంటి జాగాలకు పట్టాలు ఇచ్చాము; అంతేకాకుండా అస్సైన్‌మెంట్‌కు రు. 75 కోట్లు ఖర్చుపెట్టి లాండ్ ఎక్విజిషన్ తీసుకొని ఆ లాండ్‌కి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది; ఇప్పటికి 3,90,000 పట్టాలు రాష్ట్రములో డిస్ట్రిబ్యూట్ చేశాము. ఈ నెలాఖరుకల్లా 1,10,000 డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. ఆ విధంగా మేరు అలోచిస్తే అయిదు లక్షల ఇంటి జాగాలను ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూట్ చేసిన ఘనత మాకే దక్కిందని మీకు నేను తెలియజేసుకుంటున్నాను. కావాలంటే కంప్యూటర్ డాటా పంపిస్తాము, వేరిఫై చేసుకోండని మనవిచేస్తున్నాను. అదేమాదిరిగా ఇప్పటివరకు మేము

8.40 | 64,600 ఎకరాల భూమిని పంచడం జరిగింది, నేను కమ్యూనిస్టు మిత్రులతో
ప్రా. | కూడా చెప్పడం జరిగింది, రాష్ట్రంలో గవర్నమెంట్ ల్యాండ్‌ను 64,600 ఎకరాలు పంచాం, సర్‌ప్లస్ ల్యాండ్‌ను 8 వేల ఎకరాలు పంచాం. నిజాం షుగర్స్‌కు సంబంధించిన భూముల విషయంలో అందోళన చేశారు, ఎక్స్‌గ్రేషియా కూడా అందోళన చేశారు, ఎప్పటినుంచో పెండింగులో వున్న అంశాన్ని సాల్వ్‌చేసి సుమారు 80 కోట్ల రూపాయలు విలువచేసే 8 వేల ఎకరాల భూమిని వాళ్లకు ఇచ్చామని తెలియజేస్తున్నాను, ఆ పనిచేయడానికి మీకు మనసురాలేదు కాని మేము ఆ పని చేశామని గర్వంగా చెప్పుకొంటున్నాం అదేమాదిరిగా చల్లపల్లి రాజేశ్వరరావుగారి ఊరు, అక్కడ సుమారు 2500 పట్టాలు ఇంటి స్థలాలకొరకు ఒకేరోజు పంచారని తెలియజేస్తున్నాను. ఈవిధంగా రాష్ట్రంలో ఎప్పటినుంచో ఉన్న ఇష్యూస్‌ను ఫినల్‌గా చేశాం; ల్యాండ్స్‌ను డిస్ట్రిబ్యూట్ చేశాం. ఇక రెగ్యులరైజేషన్ ఆఫ్ హౌస్ సైట్స్ విషయంలో క్లియరీగా చెప్పాను, ఇంకా ఎక్కడైనా ఉంటే ఎం.ఎల్.ఏ.లు నా దృష్టికి తీసుకురండి. ఒకవేళ ఎక్కడైనా రెగ్యులరైజ్ కాకుండా ఉండివుంటే, జెనియన్ ఐర్‌లెస్ వుండే రెగ్యులరైజ్ చేస్తాము, హౌస్ సైట్స్ మిగిలివుంటే జనియన్‌గా అర్హులైన పేదవారికి ఇస్తాం తప్ప దీనిని ఆసరాగా తీసుకొని గవర్నమెంట్ భూములలో గుడిసెలువేస్తే వారిని క్షమించే ప్రసక్తిలేదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఎవరు గుడిసెలు వేస్తారో నాకు తెలియదు కాని వారిని మాత్రం క్షమించే ప్రసక్తిలేదని మనవిచేస్తున్నాను.

ఇకపోతే ఈరోజున 35 లక్షల ఎకరాలు జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ క్రిందికి తేసుకువచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇప్పటికి 750 గ్రామాలలో 5 లక్షల 30 వేల ఎకరాలను జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ క్రింద కవర్ చేశాం. వన సంరక్షణ సమితిని కూడా ఫామ్‌చేయడం జరిగింది. మా కార్యక్రమాల గురించి చాలా మంచికి చాలా అనుమానాలు ఉన్నాయి, ఎందుకంటే మీకు ఇంతకుముందెప్పుడూ ఇంత పెద్ద కార్యక్రమాలను చూసిన అలవాటు లేదు ఇంకా డిస్కౌండ్స్ ఉంటాయి, ఈ కార్యక్రమాలు అమలుజరిగి తీరుతాయి వాటికి డబ్బులు కూడా ప్రొవైడ్ చేస్తున్నాం. వరల్డ్ బ్యాంక్ ఫండ్స్‌ను ఇ.ఐ.ఏ.ఎస్, జె ఆర్.వై.కి గాని ప్రభుత్వం ఖర్చుపెట్టి డబ్బులను దానికి డెవర్‌చేసి ఖర్చు చేస్తున్నాం, రాబోయే సంవత్సరంలో సుమారు 150 కోట రూపాయల మేము ఖర్చుపెట్టాలని అలోచిస్తున్నామని కూడా తెలియజేస్తున్నాను రాబోయే 3 - సంవత్సరాలలో జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ క్రింద కార్యక్రమాలను కవర్‌చేయ వేస మని తెలియజేస్తున్నాను దీనికి కూడా సంబంధించి గవర్నమెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది. మీరు మాస్తున్నారు మేము రూరల్ ఎకానమీ గురించి ఎంతో కృషిచేసి ఒక అప్రోచ్‌ను పంపించడం జరుగుతుంది, కేంద్ర కుటుంబాల్లో కూడా స్త్రీయులకు చేస్తాము. ఇ చెమ్మ ... పెంచేవారికి ఎంపిక జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఫ్.ఓ.ఎ ఇచ్చిన వెంటనే ప్రకారం చేస్తున్నాం. రూల్ ప్రకారం పోయినవారికి వేరు ఎవరికి భయపడేది తెలియజేస్తున్నాను. కాబట్టి మిగతా ఇలాంటి మంచి కార్యక్రమాలలో పాలుపంచుకొమ్మని కోరుతున్నాను గనీందారెడ్డిగారు నాకు మంచి మిత్రులు, అందుకే

ఎలక్షన్స్ వస్తున్నాయి కాబట్టి రాజకీయంగా మాట్లాడుతున్నారు. కనీసం మంచిని అభినందించడం నేర్చుకొమ్మని వారిని కోరుతున్నాను. అట్లాగే ప్రొహిబిషన్‌గురించి చాలా మంది మాట్లాడారు, నేను కూడా ఒప్పుకొంటాను, ప్రొహిబిషన్ మాటికి నూరుపాళ్లు సక్సెస్ అయిందని నేను చెప్పలేదు. అయితే నేను కొన్ని గ్రామాలకు వెళ్లినప్పుడు ఆ గ్రామాలలో ఇంకా దొంగసారా అమ్ముతున్నారని నాతో చెప్పడం జరిగింది. సారాను అమ్మనీయకుండా అడ్డుకోవలసిందిగా నేను వారిని రెచ్చగొట్టడం జరిగింది. మేము మొట్టమొదటిసారిగా పాల్ట్ పర్మిట్స్‌ను కూడా రద్దుచేశాం, యాక్టును కూడా మార్చి, ఫస్ట్ టైం ఎవరైనా దొరికితే త్రీ టైమ్స్‌నుంచి సిక్స్ టైమ్స్‌వరకు ఫైన్ వేయాలని, రెండవసారి దొరికితే 6 నుండి 12 టైమ్స్ ఫైన్ వేయమన్నాం. అంతేకాకుండా 23 జిల్లాలలో 106 సబ్-కోర్టుల పెట్టి ఇలాంటి కేసులన్నింటినీ ట్రయల్‌చేస్తున్నాం. సంపూర్ణ మద్యపాన నిషేధం మాటికి నూరుపాళ్లు సక్సెస్ అవుతోందని మేము చెప్పడంలేదు. మేము సిన్సియర్‌గా చేయవలసింది చేస్తున్నాం, ఎక్కడైనా 5 నుంచి 10 శాతం ఫెయిల్యూర్స్ వుంటే అసలు బోటల్ ప్రోగ్రామే ఫెయిల్ అయిందని చెప్పడం మంచిదికాదు. మేము సిద్ధాంతపరంగా పోరాడుతున్నాం, దానిలో కొన్ని కష్టాలు ఉన్నాయని అందరికీ తెలుసు....

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– ప్రొహిబిషన్ బోటల్‌గా అమలు జరుగుతోందని మీ కాన్సెస్ పర్మిట్ చేస్తోందా?...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, నేను ఒకటే చెపుతున్నాను, సక్సెస్ అయిందో లేదో ప్రజల్లోకి పోదాం. మీరు ఒకటి గుర్తు పెట్టుకోండి, ఇదివరకు మనం నియోజకవర్గాలలోకి వెడితే పట్టపగలే త్యాగివచ్చేవారు, కాని ఈనాడు ఒకరో, ఇద్దరో దొంగతనంగా త్యాగవచ్చు తప్ప సంపూర్ణ మద్యపాన నిషేధంవల్ల అర్ధికంగా ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయి, మహిళలు బాగుపడ్డారు, ఎన్నో గ్రామాలు బాగుపడ్డాయని మనవిచేస్తున్నాను. ఈరాష్ట్రంలో మద్యపాన నిషేధం విఫలమైందన్న అభిప్రాయాన్ని కల్పించడానికి కొంతమంది కావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు మన రాష్ట్రానికి అనేక రాష్ట్రాలనుంచి దొంగతనంగా సరకు వస్తోంది. ఏది ఏమైనప్పటికీ ఎట్టి పరిస్థితులలోనూ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కంటిన్యూ చేయాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

అయితే ఈ సందర్భంలో ఎన్ని సమస్యలు ఎదురవుతున్నాయో మీకు తెలుసు. కొంతమంది రాజకీయంగా దీనిని ఫెయిల్ చేయాలని చూస్తున్నారు. అన్నీ తెలిసి మేము ముందుకువోతున్నాం. మీరు మద్యపాన నిషేధం ఫెయిల్ అయిందని ఎన్నోసార్లు విమర్శిస్తున్నారు కదా, ఒక్క కేసునైనా పట్టించారా అని అడిగితే రవీంద్రారెడ్డిగారు

ఏమన్నారంటే నేను చెప్పాను కాని ఏమీ చర్య తీసుకోలేదని అన్నారు. మీరు నాకు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వండి, నేను హామీ ఇస్తున్నాను, మీరు ఎక్కడికి పొమ్మంటే అక్కడికి పోలీసుల్ని పంపించి, ఏ మనిషి దగ్గరకంటే ఆ మనిషి దగ్గరకు పంపించి వేరిఫై చేయిస్తామని తెలియజేస్తున్నాను...

(అంతరాయము)

శ్రీ డి. నాగేందర్:- హోర్ట్ ఆఫ్ ది సిటీలోకి మద్యం వచ్చింది. 20 లక్షల విలువైన సరకుతో లారీ వస్తే మీరు ఏంచేశారో చెప్పండి. ఇంకా మాట్లాడతారేమిటి? ఎట్లాగా సిటీలోకి వచ్చింది?...

Chairman:- Please Co-operate with the Chair. You can seek clarification later.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మీ ద్వారా నాగేందర్‌గారికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఇది మంచి పద్ధతి కాదు. మధ్య మధ్య ఆ విధంగా లేవాలంటే ఎవర్నైనా లేవవచ్చు. మనం పద్ధతి ప్రకారం అసెంబ్లీని రన్ చేసుకొంటున్నాం, మీరు అడిగేదానికి సమాధానం చెపుతాను. మీరేమైన అడగాలనుకొంటే లాస్ట్‌లో అడగండి తప్ప మాటీమాటికి ఇలా అడ్డుపడడం మంచిదికాదు. వారి పార్టీ నాయకులే వారిని కంట్రోల్ చేయాలి, ఇంతకన్నా నేను చెప్పగలిగింది లేదు.

ఇకపోతే గౌరవ సభ్యులు ప్రొహిబిషన్ విషయంలో ఎన్నో మాటలు మాట్లాడారు కాని అక్రమ రవాణా, అమ్మకంగురించి ఏ రకమైన సమాచారం ఇచ్చారని అడుగుతున్నాను. ఇందాకా రవీంద్రారెడ్డిగారు ఒక మాట చెప్పారు, దానిగురించి కూడా ఆలోచించాలి. నేను గోదావరి జిల్లాలో పర్యటనకు వెళ్ళినప్పుడు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఒక విషయం అడిగారు. ప్రజల వద్దకు పాలన సందర్భంలో అరుణ్‌కుమార్ అనే వ్యక్తి సారా బాటిల్ తెచ్చి చూపిస్తే మీరు ఏమి చర్య తీసుకొన్నారని అడిగారు. దీనికి ఏవర్నైనా ఏం చెపుతారో ఆలోచించండి. దొంగసారా అమ్ముతున్నారని చెప్పి ఒక వ్యక్తి ప్రజల వద్దకు పాలన కార్యక్రమ సందర్భంలో సారా బాటిల్ తెచ్చి చూపించి, దానిని ఒక సాక్షిగా తీసుకొని దొంగసారా అమ్మే ప్రయత్నం చేస్తే అది చాలా భయంకరమైన పరిస్థితి అని మనవిచేస్తున్నాను. ఇది సాక్షిగా తీసుకొని దొంగసారా అమ్మే పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను. అలాంటి వ్యక్తులపై చట్టప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది, లా విల్ టేక్ ఇట్స్ ఓన్ కోర్స్. అతనిని అరెస్ట్‌చేసి చర్య తీసుకొంటే అందుకు అభ్యంతరం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. అరుణ్‌కుమార్ ఎక్కడ ఉంటారో నాకు తెలియదు. అతనిపై చర్య తీసుకొంటుంటే దానినిగురించి రవీంద్రారెడ్డి లాంటి వ్యక్తులు వక్రీకరించి మాట్లాడుతోంటే ఏం సమాధానం చెప్పాలో నాకు అర్థం కావడంలేదని మనవిచేస్తున్నాను.

8-50 నేను ఒక్కటే మిమ్మల్ని కోరేది. నేను అప్రిషియేట్ చేసి ఉండవచ్చు. నేను కూడా రా___ ఆరోజు ఒప్పుకున్నాను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నేను ఆ జీల్లా వెళ్లినప్పుడు ప్రతికా విలేఖరులు అడిగారు, మీరు అపొజిషన్‌లో ఉన్నా ఆ మాటే చెబుతారు కాని వేరే మాట చెప్పరు. మీరు అది గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి ఆ ఉద్దేశ్యం నేను చెప్పాను. దాని పైన యాక్షన్ తీసుకున్నారు, నేను ఒక్కటే అడుగుతున్నాను కాంగ్రెసు వారిని. ఎక్కడయినా ఉంటే పట్టిసిటీ కోసం మీరు చేసి తేవడం కాదు కావలసింది, జెన్యుయిన్‌గా పట్టీ ఇవ్వండి. ఆ విధంగా తప్పకుండా ఈ రాష్ట్రంలో టోటల్‌గా ట్రాన్సిటేషన్ పెట్టడానికి మీ వంతు కర్తవ్యం మీరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ మాదిరిగా చేస్తారని ఆశిస్తున్నాను.

అదే విధంగా వుమన్ ఎంపవర్‌మెంట్ గురించి జనార్ధన్ రెడ్డిగారు చెప్పారు. దానికి చెప్పారు ఎక్కడ ఉద్యోగాలు ఇస్తున్నారు అన్నారు. జనార్ధన్ రెడ్డిగారు మీకు అలవాటే మో దానీ నేను చెప్పను ప్రతి దానికి ఆర్డర్స్ ఇవ్వడం నా అలవాటు కాని ఇవిగో ఇవన్నీ జీ.ఓ.లు టోటల్‌గా ఏదయితే చెప్పారో మహిళలకు రిజర్వేషన్స్, ఆర్.టి.సి. బస్సులలో రిజర్వేషన్స్, ఫెయిర్ ప్రైస్ షాపులకు రిజర్వేషన్స్, అంతే కాదు వీళ్లకు కావలసిన ఆర్థిక సహాయం కాని కాలేజీల్లో సీట్లు కాని సెక్షన్ ఎకడమిక్ ఇయర్ నుంచి 33 1/3 వంతు రిజర్వేషన్స్ పెట్టుకుని అన్ని జీ.ఓ.లు ఇష్యూ చేశాము. ఇప్పటికే ఆర్.టి.సి కండక్టర్స్ రిక్రూట్‌మెంట్ 6 జిల్లాలో కంప్లీట్ చేశాము. మొత్తం 900 మందిని చేస్తే 245 మందిని కండక్టర్లుగా రిక్రూట్ చేశాము. వారందరికీ పోస్టింగ్సు ఇచ్చాము. నేను మీముల్లను ఒక్కటే అడిగింది. ఇన్ని జి.ఓ లు ఉన్నాయి. రేపే ఒక సెట్ మీకు పంపిస్తాను, ఎక్కడ ఏ డిపార్ట్‌మెంట్‌లో ఇంప్లిమెంట్ చేయకపోయినా నా దృష్టికి తేసుకు రండి, వాళ్ల పైన చూక్షన్ తీసుకుంటామని మీకు తెలియజేసుకుంటున్నాను. మాటలు చెప్పడం నా అభిమతం కాదు. ఏదయితే చెప్పానో అది చేసి చూపిస్తాను. మార్నింగ్ ఈ జీ.ఓ.లు ఇవ్వలేదని కూడా మీరు అన్నారు. టోటల్‌గా ఆ జీ.ఓ.లు మీకు పంపుతాను.

ఈరోజు వుమన్ ఎంపవర్‌మెంట్ గురించి ఈ ప్రభుత్వం ఎంతో చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం ఏమి చేయాలో అది కూడా ఆలోచన చేయాలని అది రేపు సపరేట్‌గా మాట్లాడదాము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏమేమి ఉన్నాయో అన్నిట్లో 33 శాతం రిజర్వేషన్స్ చెప్పాము నేను గర్వంగా చెబుతున్నాను. భారత దేశంలో ఒక ఆదర్శంగా చేస్తున్నామని మనను మాన మద్రాస్సు, కేరళ, కర్ణాటక చేశారు. నేను ఒక్కటే మాటి ఇస్తున్నాను. మనం ఏదయితే చేశామో దాని కేంద్ర దేశానికి ఆదర్శంగా తయారవుతున్నాము. అన్ని రాష్ట్రాలలో 1/3 రిజర్వేషన్స్ చేసే రోజు అతి కొద్ది కాలంలోనే వస్తుంది.

అదే మాదిరిగా లయూత్ పాలసీ గురించి క్వశ్చన్ వచ్చాయి. ఒక్కోసారి నాకు బాధ అన్పిస్తుంది మీ ముఖ్యమంత్రి చెన్నా రెడ్డిగారు ఉన్నప్పుడు సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. కేంద్రంలో మీ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి కోటి అన్నారు. ఎక్కడున్నాయి? అందుకని నేను ఏమీ చెప్పను. లక్ష ఇస్తాను. కోటీ ఇస్తాను అని

